31-01Pg1exHMNWJQEBPR:Layout 1 1/31/23 11:51 PM Page 1


ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

31-1-2023 మంగళవారం సంపుటి : 28 సంచిక : 361, పేజీలు : 10+6 వెల : 6.50


అమరరాజా ఫ్యాక్టరీలో భారీ అగ్ని ప్రమాదం 2లో

పాక్ మసీదులో పేలుడు 44 మంది మృతి


సోమవారం విశాఖలో జరిగిన ఉక్కు గర్జనలో మాట్లాడుతున్న మంత్రి అమర్‌నాథ్

## ఉక్కు ఉద్యమానికి ప్రభుత్వ మద్దతు

### భవిష్యత్ పోరాటాలను ముందుండి నడిపిస్తాం

### ఇది ముఖ్యమంత్రి మాటగా చెబుతున్నా

### విశాఖ ఉక్కు కేంద్రం హక్కు కాదు... తెలుగోడి హక్కు

### రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్

**గాజువాక (విశాఖపట్నం), జనవరి 30, ప్రభాతవార్త:** విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమానికి రాష్ట్ర ప్రభుత్వ మద్దతు ఉంటుందని, ఉక్కు కర్మాగార పరిరక్షణ కోసం భవిష్యత్తులో జరిగే ఉద్యమాలను ప్రభుత్వం ముందుండి నడిపిస్తుందని ఇది ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మాటగా చెబుతున్నానని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ స్పష్టం చేశారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కార్మిక సంఘాలు సోమవారం ప్లాంట్ ఆవరణ అయిన త్రిష్నా గ్రౌండ్స్‌లో నిర్వహించిన ఉక్కు ప్రజాగర్జన సభలో మంత్రి అమర్‌నాథ్ ప్రసంగించారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అన్న నినాదంతో ప్రారంభించిన ఆయన ప్రసంగం ఆద్యంతం కార్మికులకు భరోసాను కల్పిస్తూ ఉద్యమానికి మరింత ఊతమిస్తూ సాగింది. విశాఖ స్టీల్‌ప్లాంట్ మీద లక్షలాది మంది ఆధారపడి పనిచేస్తున్నారని, లాభాలలో కొనసాగుతున్న స్టీల్‌ప్లాంట్‌ను దొంగ చాటుగా ప్రైవేటుపరం చేయాలన్న కేంద్ర ప్రభుత్వం ఆలోచనను అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుకునేందుకు 7వందల రోజులకు పైగా కార్మిక సంఘాలు ఆందోళన చేస్తున్నా కేంద్ర ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోవట్లేదని అమర్‌నాథ్ ఆవేదన వ్యక్తం చేశారు. 60వ దశకంలో తెలుగు రాష్ట్రాలలోని ప్రజలు అనేక పోరాటాలు, ప్రాణత్యాగాలు చేసి అప్పటి ప్రధానుల మెడలువంచి ఉక్కు కర్మాగారాన్ని సాధించుకున్నారని ఆయన తెలియజే ≫2

**యుద్ధానికైనా సిద్ధంగా ఉన్నాం: దద్దరిల్లిన ఉక్కు ప్రజాగర్జన** 2లో

# అభివృద్ధిలో రాష్ట్రం దూకుడు

- 11.43% వృద్ధిరేటుతో ముందంజ
- బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు మరింత సాయం
- ఇప్పుడు జరుగుతున్నది పేదలకు, పెత్తందార్లకు మధ్య యుద్ధం
- 'జగనన్న చేదోడు' మూడోవిడత పంపిణీలో సిఎం జగన్

**వినుకొండ (పల్నాడుజిల్లా), జనవరి 30, ప్రభాతవార్త:** రానున్న ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలో తోడేళ్లందరూ ఒక్కటవుతున్నారని.. అయితే మీ బిడ్డలా సింహంలా ఒక్కడినే నడుస్తున్నానని సిఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. పేదలకు, పెత్తందారులకు మధ్య నడుస్తున్న యుద్ధం అన్నారు. మాట ఇస్తే నిలబడే వ్యక్తి ఒకవైపు ఉంటే, వెన్నుపోట్లు, మోసాలు చేసే తోడేళ్లు మరోవైపు ఉన్నారని సిఎం జగన్ పేర్కొన్నారు. జగనన్న చేదోడు పథకం కింద లబ్దిదారులకు మూడవ విడత సాయాన్ని సోమవారం పల్నాడుజిల్లా వినుకొండలో జరిగిన కార్యక్రమంలో విడుదల చేశారు.. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన బహిరంగ సభలో సిఎం ప్రజలనుద్దేశించి మాట్లాడారు. గతంలో మున లాయన పాలన ఉండేదని, వారందరూ దోచుకో, పంచుకో, తినుకో అన్న విధానంలో పనిచేశారని దుయ్యబట్టారు. కాగా, మీ బిడ్డ నా ఎస్సీలు, నా ఎస్టీలు, నా బీసీలు, నా మైనారిటీలు అంటూ అన్ని వర్గాల ప్రజలకుతోడుగా నిలిచాడని అన్నారు. 'నవరత్నాలు' ఇతర సంక్షేమ పథకాలతో రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నిరుపేద కుటుంబాలకు ఎంతో మేలు చేస్తున్నామన్నారు.

వినుకొండలో ఇవాళ్ల దేవుడి దయతో,మీ అందరి చల్లని దీవెనలతో మరో మంచి కార్యక్రమాన్ని ఇక్కడ నుంచి ప్రారంభించటం సంతోషంగా ఉందన్నారు. వెనుకబడిన కులాలను, వర్గాలను, వెన్నెముక కులాలుగామారుస్తామని మాటఇచ్చామని, ఈ మూడేళ్లలో నవరత్నాలు లోని ప్రతి పథకాన్ని రాష్ట్రంలోని ప్రతి వర్గాలకుటుంబానికి మేలు జరిగేలా ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. ఇచ్చిన మాట అమలుచేసే విషయంలో భాగంగా ఇవాళ సొంత దుకాణం ఉన్న రజక సోదరుడికి, నాయీ బ్రాహ్మణులకు, దర్జీ అక్కా ≫2


సోమవారం వినుకొండ సభలో మాట్లాడుతున్న సిఎం జగన్

## ఢిల్లీకి జగన్

### ప్రత్యేక విమానంలో పయనం

**విజయవాడ,జనవరి30,ప్రభాతవార్త ప్రతినిధి:** వాయిదా పడుతుకుందన్న సోమవారం నాటి సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఢిల్లీ ప్రయాణం యథాతథంగా కొనసాగింది. కాకుంటే అనుకున్న విమానంలో కాకుండా ప్రత్యేక విమానంలో సిఎం జగన్‌తో పాటు రాష్ట్ర ప్రభుత్వ అధికారులు ఢిల్లీ వెళ్లారు. షెడ్యూల్‌ప్రకారం సిఎం జగన్ ఢిల్లీ వెళ్లాలి. అయితే ఆయన ఢిల్లీ వెళ్లే విమానంలో సాంకేతిక లోపం తలెత్తింది. దీంతో విజయవాడ(గన్నవరం) విమానాశ్రయంలో టెకాఫ్ అయిన కొద్ది సేపటికి సురక్షితంగా పైలెట్లు ల్యాండ్ చేసారు. విమానం కచ్చితంగా నేటి సాయంత్రం ≫2

## సిఐడి విచారణలో విజయ్



### మళ్లీ ఫిబ్రవరి 16న హాజరు కావాలని ఆదేశం

**గుంటూరు లీగల్, జనవరి 30, ప్రభాతవార్త :** సరైన ప్రశ్నలకు సరైన సమాధానాలు అందించామని, సిఐడి పోలీసులు ఎటువంటి ఇబ్బందికి గురిచేయలేదని మాజీమంత్రి అయ్యన్నపాత్రుడి కుమారుడు టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయకుమార్ వెల్లడించారు. భారతి పే పేరిట సోషల్ మీడియాలో వైరల్ అయిన ఓ వీడియోకు సంబంధించిన కేసులో విజయ్‌కు సీఐడీ నోటీసులు ఇచ్చిన నేపథ్యంలో సోమవారం సిఐడి కార్యాలయంలో హాజరయ్యారు. ఉదయం 11.30గంటల నుండి సాయంత్రం 6.45వరకు విచారణ కొనసాగింది. ఉదయం ఆయన తండ్రి అయ్యన్న పాత్రుడుతో కలసి విజయ్ గుంటూరు వచ్చారు. విశాఖపట్నంకి చెందిన సీనియర్ న్యాయవాది ఈశ్వరరావు, గుంటూరుకు చెందిన మరో సీనియర్, యువన్యాయవాది మాగులూరి హరిబాబుల సమక్షంలో సిఐడి పోలీసులు పలు ప్రశ్నలు సంధించారు. విచారణ అనంతరం విజయ్ విలేకరులతో మాట్లాడుతూ అసంబద్ధమైన కొన్ని ప్రశ్నలకు తాను సమాధానాలు చెప్పలేదని, ≫2





E-book today at www.marutisuzuki.com or visit your nearest Maruti Suzuki dealership. | Maruti Suzuki vehicles are now available under CSD & CPC* | For bulk order, mail at: nishant.vijayvergia@maruti.co.in.

AUTHORISED DEALERS: NORTH ANDHRA: S.B. MOTORS: (RAJAHMUNDRY) CALL: 0883-2442410. SATTI BABU: (KAKINADA) CALL: 0883-2442410. JAYABHERI: (KRANTHI NAGAR) CALL: 7093915512, (VIZIANAGARAM) CALL: 8912505000. VARUN: (SIRIPURAM) CALL: 8912599999, (GAJUWAKA) CALL: 8912599999, (MURALINAGAR) CALL: 8912599999, (SRIKAKULAM) CALL: 8912599999, (RAJAHMUNDRY) CALL: 9985444777. E-OUTLETS: VARUN: (PENDURTHY) CALL: 8912599999, (RAJAM) CALL: 8912599999. JAYABHERI: (NARSIPATNAM) CALL: 8912505000, (ANAKAPALLE) CALL: 8912505000, (MADHURWADA) CALL: 8912505000. SATTI BABU: (TUNI) CALL: 0883-2442410. S. B. MOTORS: (AMALAPURAM) CALL: 0883- 2442410.

*Offer includes consumer offer, retail support, exchange offer, and ISL/ Corporate offer (wherever applicable) on Select models/ variants. *Terms & Conditions apply. The terms and conditions are subject to change without any prior notice. Accessories and features shown in the pictures may not be a part of the standard equipment and may vary according to the variant. The black glass is the vehicle is due to the lightning effect. Images used are for illustration purposes only. Colors shown may vary from actual body colors due to printing on paper. All offers are brought to you by Maruti Suzuki dealers only. Offers may vary from variant to variant. All offers shown are valid for limited period & for limited stock only. For more details, please contact your nearest ARENA dealership. ^Finance scheme/credit/down payment mentioned in the advertisement shall be at the sole discretion and terms and conditions specified by Mahindra financier only. Maruti Suzuki India Limited reserves the right to discontinue offers without notice. Above shown offers are applicable on MY-2022 models only. Above offers are valid till 31st January 2023.

31-01Pg2exHMNWJQE:Layout 1 1/31/23 11:54 PM Page 1





సోమవారం రాజ్‌భవన్‌లో మహాత్మాగాంధీ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న గవర్నర్ బిశ్వభూషణ్

# మహాత్మాగాంధీ జీవితం అందరికి ఆదర్శనీయం

## గవర్నర్ బిశ్వభూషన్ హరిచందన్

**విజయవాడ, జనవరి30, ప్రభాతవార్త ప్రతినిధి :** అహింసను మించిన ఆయుధం లేదని ప్రపంచానికి చాటి చెప్పిన మహాత్ముని జీవితం ఆచరణీయమని గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ అన్నారు. కేవలం భారతీయులే కాక ప్రపంచ వ్యాప్తంగా "అంతర్జాతీయ అహింసా దినోత్సవం" ఆయన జయంతిని. షహిద్ దినోత్సవంగా వర్ధంతిని జరుపుకోవడం భారతీయులుగా మనకు గర్వ కారణమన్నారు. సోమవారం మహాత్మాగాంధీ వర్ధంతి కార్యక్రమాలను రాజ్‌భవన్‌లో ఘనంగా నిర్వహించారు.

గవర్నర్ జాతిపిత గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా బిశ్వభూషణ్ హరిచందన్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ విశ్వవ్యాప్తంగా శాంతి, సహనం, నిబద్ధత నిజాయితీకి నిదర్శనంగా నిలిచారన్నారు. ఆయన అనుసరించిన విధానాలు జాతీయోద్యమాన్ని బలోపేతం చేసాయన్నారు. సత్యం, న్యాయం పట్ల విశ్వాసంతో యావత్ ప్రపంచానికి మార్గదర్శిగా నిలిచారన్నారు. అహింసా మార్గంలో శాంతిని నెలకొల్పడానికి గాంధీజీ చేసిన కృషి చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. భారతదేశ స్వాతంత్ర ఉద్యమానికి మార్గదర్శకత్వం వహించిన గొప్ప నాయకుడిని స్మరించుకోవడానికి, ఆయన కలలు కన్న భారతదేశ నిర్మాణం విషయంలో పునరంకితం కావడానికి జయంతి వేడుకలు ప్రేరణగా నిలుస్తాయన్నారు. మహాత్మాగాంధీ శాంతియుత పౌరహక్కుల ఉద్యమాల్లో భాగంగా 1930 నాటి ఉప్పు పన్నుపై దండి మార్చ్, 1942లో క్విట్ ఇండియా ఉద్యమం ఆలంబనగా బ్రిటీష్ పాలకులు భారతదేశాన్ని విడిచి వెళ్లాలన్న వత్తిడి తీసుకు రాగలిగారన్నారు. స్ఫూర్తిదాయకమైన గాంధీజీ ఆలోచనల ఫలితంగానే లక్షలాది మంది ప్రజల స్వాతంత్ర్య ఉద్యమాలకు సమిధలుగా మారారన్నారు. గాంధీజీ తన చివరి శ్వాస వరకు దేశంలో సామాజిక సమస్యల నిర్మూలనకు కృషి చేశారని, కుల వ్యవస్థ, అంటరానితనం నిర్మూలన, సమానత్వం, సామాజిక న్యాయం సాధన వంటి విషయాల్లో అలుపెరుగని పోరాటం చేశారని గవర్నర్ అన్నారు.

గాంధీ మార్గం నేటి తరానికి ఆదర్శనీయం కావాలన్నారు. గాంధీ ద్వారా పట్టుదల, ఆత్మనిబ్బరతను అలవర్చుకోవాలన్నారు. జాతీయాభిమానం మనలో వృద్ది కావాల్సి వుందన్నారు. రాష్ట్రం, దేశం సుస్థిర లక్ష్యాలను సాధించడానికి యువత గాంధీని స్ఫూర్తిదాయకంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ వారి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్‌పి సిసోడియా, రాజ్‌భవన్ సంయుక్త కార్యదర్శి సూర్యప్రకాష్, ఉప కార్యదర్శి నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో రాష్ట్రం దూకుడు

≫ చెల్లెమ్మలకు ఏలా రూ.10వేలు ఆర్థికసాయం చేసేలా జగనన్న చేదోడు పథకాన్ని తీసుకొచ్చామని అన్నారు. ఎక్కడా లంచాలకు తావులేని వ్యవస్థతో ఆర్థికసాయం అందిస్తున్నామని అన్నారు. అంతేకాకుండా వివక్ష లేకుండా పారదర్శకంగా లబ్ధిదారులకు అందజేస్తున్నామని తెలిపారు.. ఇవాళ రూ.330 కోట్లు నేరుగా ఖాతాల్లోకి జమచేస్తున్నామని వివరించారు.. మొత్తంగా జగనన్న చేదోడు పథకం కింద రూ.927 కోట్లు జమ చేసినట్టు అవుతుందన్నారు. ఎలాంటి అవకతవకలకు తావులేకుండా గ్రామస్థాయిలో పారదర్శకంగా జరుగుతోందన్నారు. వైకాపా ప్రభుత్వం మొత్తంగా 43 నెలల పాలనలో కేవలం బటన్ నొక్కి నేరుగా అక్కచెల్లమ్మల కుటుంబాల్లోకి చేర్పించిన సొమ్ము అక్షరాల రూ.1,92,937 కోట్లు ఇచ్చామని సగర్వంగా చేశానని సంతోషంగా తెలియజేస్తున్నానని అన్నారు. నాన్ డిబిటి ద్వారా రూ.3లక్షల కోట్లు నేరుగా అక్కచెల్లెమ్మల కుటుంబాలకు ఇవ్వగలిగానని చెప్పారు. బీసీలకు సంబంధించి, ఎస్సీలకు సంబంధించి, ఎస్టీలకు సంబంధించి, మైనారిటీలకు సంబంధించి మొట్టమొదటి వైకాపా ప్రభుత్వం ఇవాళ్ల వైఎస్ జగన్ నోటి నుంచి వచ్చే మాట నాబీసలు, నా ఎస్సీలు, నా ఎస్టీలు, నా మైనారిటీలు నావాళ్లు అని అనని రోజు లేదన్నారు.. ప్రతి రోజు ప్రభుత్వం వీళ్ల మంచి కోసం ఉందని నా.నా.నా అని సంబోధిస్తూ పాలన చేస్తున్నామన్నారు. వర్గాలుగా తీసుకుంటే రైతులు, అక్కచెల్లెమలు, అవ్వ, తాతలు, చదువుకుంటున్న పిల్లలు ఇలా ఎవరిని తీసుకున్నా.. ఏ ప్రాంతాన్ని తీసుకున్నా ప్రతి గడపకు ఇంతముందు ఏ ప్రభుత్వం చేయని విధంగా దేవుడి దయతో , ప్రజల ఆశీస్సులతో ప్రభుత్వ పాలన సాగుతోందన్నారు. జగన్న చేదోడు ద్వారా ఇవాళ ప్రయోజనగం పొందుతున్న నాయిబ్రాహ్మణులు 47,537 మంది, రజక సోదరులు 1,14,661 మంది, టైలర్ అక్కచెల్లెమ్మలు 1,67,951 మంది వెరసి 3.30లక్షల మంది ఇవాళ వారి కుటుంబాల్లో సంక్రాంతి వేడుకలు జరగబోతున్నాయని చెప్పటానికి గర్వపడుతున్నానని అన్నారు. వీరి గురించి ఎపుడూ కూడ గతంలో ఎవరూ ఆలోచన చేయలేదన్నారు. రాష్ట్రం దేశంలో జీడిపి ప్రకారం చూస్తే మన పెరుగుదల 11.43 శాతంతో జీఎస్‌డిపిలో దేశంలోనే మొట్టమొదటి స్థానంలో ఉందని చెప్పటానికి గర్వపడుతున్నానని అన్నారు. అన్ని రాష్ట్రాల కంటే ఎపి ప్రభుత్వం దేశానికి ఆదర్శంగా నిలుస్తోందన్నారు. అయితే ఇది నచ్చనవాల్లు రాష్ట్రం శ్రీలంక అవుతుందని అబద్ధాలు చెబుతున్న నేపథ్యంలో ఒక్కసారి ఆలోచన చేయండి అని అన్నారు. వాళ్ల హయాంలో ఎపుడూ జరగని విధంగాదేశానికి దిక్సూచిలా ఎపి ఎందుకు పరుగులు తీస్తుందో ఆలోచన చేయండి అని కోరారు. రాష్ట్రంలో ప్రతి రంగాన్ని చేయిపట్టుకుని నడిపిస్తేనే అభివృద్ధి వైపు పరుగులు పెడుతుందని, ప్రతి కుటుంబం బాగుపడుతుందన్నారు. ఇవాళ రాష్ట్రంలోకులాల మధ్య యుద్ధం జరగటం లేదని, క్లాస్‌వారు, పేదవారు ఒక వైపున ఉంటే పెత్తందారులు మరోవైపు ఉండి యుద్ధం జరుగుతోందన్నారు. ఇవాళ యుద్ధం జరుగుతుంది మాట ఇస్తే మాట నిలబడే వ్యక్తి ఒకవైపు, వెన్నుపోట్లు, మోసాలు చేసేవారు మరోవైపు ఉన్నారన్నారు. వైఎస్సార్సీకి పొత్తులు లేవని, ఎవరిమీద నిలబడదని అన్నారు. మీ బిడ్డ ఒక్కడే సింహంలా ఒక్కడే నడుస్తున్నాడని, తోడేళ్లందరూ ఒక్కటవుతున్నారని అన్నారు. అయితే భయపడేది లేదన్నారు. ఇంకా మంచి చేసే ఆలోచనలు, పరిస్థితులు ఇవ్వాలని , ప్రజల దీవెనలు కోరుకుంటున్నానని అన్నారు. ఈసందర్భంగా బటన్ నొక్కి 'జగనన్న చేదోడు' పథకం కింద బటన్ నొక్కి నేరుగా లబ్దిదారుల ఖాతాల్లో డబ్బులు జమచేశారు.

# సిఐడి విచారణలో విజయ్

≫ ప్రధానంగా పార్టీ సోషల్ మీడియా, ఐటిడిపి అంశాలతోపాటు, తెలుగుదేశం పార్టీ స్ట్రక్చర్ విధానాలు గురించి ఎక్కువ ప్రశ్నలు సంధించారని పేర్కొన్నారు. పార్టీ ప్రధాన కార్యదర్శి హోదాలో తాను పార్టీలో పని చేస్తున్నానని, అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పానని వివరించారు. తన ఫోన్ తీసుకోలేదని తెలిపారు. బీసీల సంక్షేమం చూస్తున్నామంటూ, బీసీలపై ప్రభుత్వం దాడులు చేస్తుందని ఆరోపించారు. ఇలా ఉండగా విజయ్ హాజరు నేపథ్యంలో సీఐడి కార్యాలయానికి వెళ్ళే మార్గంలో పోలీసులు ఉదయం నుండి ఆంక్షలు విధించారు. కార్యాలయానికి దూరంగానే తెదేపా శ్రేణులను ఆపేశారు. తెదేపా నేతలను పోలీసులు అడ్డుకోవడంతో అక్కడ స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకుంది. దీంతో అక్కడ పెద్దసంఖ్యలో పోలీసులు మోహరించారు.

ఈ కేసు పూర్వాపరాల్లోకి వెళితే, భారతి పేరిట సోషల్ మీడియాలో వైరల్ అయిన ఓ వీడియోకు సంబంధించిన కేసులో ఇదివరకు హైదరాబాద్‌లో విజయ్ నివాసానికి వెళ్ళిన ఏపిసిఐటి పోలీసులు అక్కడ హంగామా సృష్టించారని, విజయ్ ఇంట్లో లేకపోవడంతో చిన్నపిల్లలను, పనిమనిషిని భయ భ్రాంతులకు గురిచేశారని, పోలీసుల వైఖరిపై విజయ్ తరపున న్యాయవాది కోర్టును ఆశ్రయించడంతో న్యాయస్థానం సీఐడి పోలీసుల తీరును తప్పుపట్టింది. విచారణ చేయాలనుకుంటే ముందుగా 41(ఎ) నోటీసు జారీచేసి వెళ్ళాలని సూచించింది. దీంతో విజయ్‌పై చర్యలను తాత్కాలికంగా నిలిపేయాల్సి వచ్చింది. ఉన్నట్టుండి అదే కేసులో మళ్ళీ నోటీసులు ఇవ్వడంతో విజయ్ సోమవారం పోలీసుల ఎదుట హాజరు కావాల్సి వచ్చింది. సిఐడి సిఐ పెద్దిరాజు సహా మరో ఇద్దరు సిఐలు విజయ్‌ను విచారించినట్లు తెలిసింది.



సోమవారం విశాఖలో జరిగిన ఉక్కు ప్రజాగర్జనకు హాజరైన ప్రజలు

# ఉద్యమానికి ప్రభుత్వ మద్దతు

≫ శారు. అదేవిధంగా దేశంలో పలు రాష్ట్రాలలో సముద్ర తీర ప్రాంతాలు ఉన్నప్పటికీ విశాఖపట్నంలో ప్లాంటును ఏర్పాటు చేస్తే ఇక్కడ ఉత్పత్తి అయ్యే స్టీల్ ప్రపంచంలోని వివిధ దేశాలకు సులభంగా రవాణా చెయొచ్చన్న ఉద్దేశ్యంతో దేశంలోనే మొట్టమొదటి సముద్ర తీర ఉక్కు కర్మాగారాన్ని విశాఖలో ఏర్పాటు చేశారని ఆయన చెప్పారు. విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేట్‌పరం చేయటానికి గత రెండు సంవత్సరాలుగా కేంద్రం ప్రయత్నిస్తోందని దానిని అడ్డుకోవడానికి కార్మిక సంఘాలు ప్రజా సంఘాలు పోరాడుతున్న సమయంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని కార్మిక సంఘాల నాయకులు కలిసి సుదీర్ఘంగా చర్చించారని చెప్పారు. అప్పట్లోనే జగన్మోహన్‌రెడ్డి కార్మికులకు మద్దతు తెలియజేశారని ఇటీవల ప్రధాని మోదీ విశాఖ వచ్చినప్పుడు జరిగిన సభలో తమకు ప్రజాప్రయోజనాలు తప్ప మరే ప్రయోజనాలు లేవని స్పష్టం చేయడంతో పాటు, ప్రైవేటీకరణను నిలిపివేయాలని ప్రధానికి పలు సందర్భాలలో జగన్మోహన్‌రెడ్డి లేఖలు కూడా రాశారని అమర్నాథ్ తెలియజేశారు. స్టీల్‌ప్లాంట్ కోసం వేలాది ఎకరాలు భూమిని ఇక్కడ ప్రజలు వదులుకున్నారని, అనేకమంది నిర్వాశితులయ్యారని ఇప్పటికీ వారికి ప్లాంట్‌లో ఉద్యోగాలు లభించలేదని అమర్‌నాథ్ ఆవేదన వ్యక్తం చేశారు. కోవిడ్ సమయంలో ఆక్సిజన్ అందక అనేకమంది ప్రాణాలు కోల్పోయారని అటువంటి సమయంలో విశాఖ స్టీల్‌ప్లాంట్ ఆక్సిజన్‌ని సరఫరా చేసి, ఉక్కు కాదు ఊపిరి అని కూడా నిరూపించుకుందని అమర్‌నాథ్ చెప్పారు. ఇటువంటి స్టీల్‌ప్లాంట్‌ను విక్రయించాలన్న ఆలోచనకు వ్యతిరేకంగా ఏ సభలోనైనా ముఖ్యమంత్రి ప్రతినిధిగా గళమెత్తి మాట్లాడుతానని అమర్ స్పష్టంచేశారు. స్టీల్‌ప్లాంట్ ఉద్యోగులు ఇంత కాలంగా చేస్తున్న ఉద్యమానికి ప్రభుత్వ మద్దతు ఉందన్న విషయాన్ని అమర్‌నాథ్ గుర్తు చేశారు.

# యుద్ధానికైనా సిద్ధంగా ఉన్నాం

## దద్దరిల్లిన ఉక్కు ప్రజాగర్జన

**గాజువాక (విశాఖపట్నం), జనవరి 30, ప్రభాతవార్త:** విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఉక్కునగరం త్రిష్ణా గ్రౌండ్స్‌లో సోమవారం జరిగిన ఉక్కు ప్రజాగర్జనకు అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు. స్టీల్‌ప్లాంట్ కార్మికులకు, నిర్వాసితులకు న్యాయం జరుగుతుందని అంటే యుద్ధానికైనా సిద్ధంగా ఉన్నామంటూ నాయకులు ప్రకటించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా మూడు జిల్లాల వైసీపీ ఇంచార్జి, టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ, బండారు సత్యనారాయణమూర్తి, గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, పెందుర్తి ఎమ్మెల్యే అదీప్‌రాజ్, మాజీ ఎమ్మెల్యేలు చింతలపూడి వెంకటరామయ్య, విశాఖ జిల్లా పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, గాజువాక జనసేన ఇంచార్జి కోనతాతారావు, మాజీ జెడి లక్ష్మీనారాయణ పాల్గొని ప్రసంగించారు. వక్తలు మాట్లాడుతూ విశాఖ ఉక్కు కోసం 32మంది ప్రాణాలు కోల్పోయారని లాభాల బాటలో ముందుకెళ్తున్న స్టీల్‌ప్లాంట్‌ను ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వ గుండెల్లో ప్రకంపనలు తెప్పించిన ఈ ప్రజాగర్జన చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ఎంతోమంది కార్మికులు ఆధారపడి ఉన్న ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటపరం కానివ్వమని అవసరమైతే ఎంతటి పోరాటానికైనా సిద్ధంగా ఉన్నామన్నారు. విశాఖ ఉక్కు తెలుగోడి హక్కు అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

స్టీల్‌ప్లాంట్ జోలికి వస్తే సహించేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, అఖిలపక్ష నాయకులు, పోరాట కమిటీ సభ్యులు, ఉక్కు కార్మికులు, నిర్వాసితులు, కార్మిక కుటుంభాలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అమరరాజా ఫ్యాక్టరీలో భారీ అగ్ని ప్రమాదం

**చిత్తూరు, జనవరి 30 ప్రభాతవార్త:** యాదమరి మండలం మోర్ధానపల్లి గ్రామ సమీపంలోని అమరరాజా బ్యాటరీస్ ఫ్యాక్టరీలు సోమవారం రాత్రి భారీ అగ్నిప్రమాదం జరిగింది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంతో ఫ్యాక్టరీలు మంటలు చెలరేగాయి. అమరరాజా బ్యాటరీస్ ఫ్యాక్టరీలో బ్యాటరీలు తయారు చేయడానికి ఆసిడ్‌లు ఉపయోగించడంతో మంటలకు ఆసిడ్ తోడు కావడంతో ఒక్కసారిగా భారీ మంటలు వ్యాప్తి చెందాయి. అయితే ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరుగలేదని ప్రాథమికంగా ఫ్యాక్టరీ యాజమాన్యం నిర్ధారించింది. అయితే ఫ్యాక్టరీలో ఈ అగ్నిప్రమాదంలో భారీ ఆస్తి నష్టంజరిగింది. అమరరాజా ఫ్యాక్టరీలో అగ్ని ప్రమాదం జరిగిన విషయం తెలిసిన వెంటనే యాదమరి పోలీసులు, చిత్తూరు ఫైర్ అధికారులు సంఘటనా స్థలం చేరుకొన్నారు. ఎస్ఐ సుమన్‌తో పాటు ఫైర్‌ఆఫీసర్ కరుణాకర్‌లు అక్కడికి చేరుకొని ఫైర్ ఇంజన్లతో మంటలనుఅర్పడానికి శాయశక్తుల ప్రయత్నించారు. అయితే మంటలు అదుపులోకి రాకపోవడం ఫ్యాక్టరీ మొత్తం మంటలు వ్యాపిస్తుం డటంతో పలమనేరు, పాకాలల నుండి హుటాహుటిన ఫైర్ ఇంజన్లు రప్పించారు. ప్రస్తుతం మూడు ఫైర్‌ఇంజన్లు మంటలను అదుపు చేస్తున్నాయి.

# ఢిల్లీకి జగన్


≫ 5.03గంటలకు విజయవాడ నుంచి ఢిల్లీ బయలు దేరింది. అయితే విమానం గాలిలోకి ఎగిరి రూట్‌లో స్టడీ అవుతున్న సమయంలో పైలెట్ సాంకేతిక కారణాలున్నట్లు గుర్తించాడు. విమానంలో ఏసీ వాల్వ్‌లో లీకేజీవల్ల సమస్య ఏర్పడినట్లు సీఎంవో అధికారులు తెలిపారు. అధికారుల సూచనల మేరకు సిఎం జగన్ తన ఢిల్లీ పర్యటన వాయిదావేసుకునితననివాసగృహానికి చేరుకున్నారు. ఈ పూటే ఢిల్లీ వెళ్లడానికి ఒక దశలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసిన ప్రయాణాన్ని సీఎం జగన్ ఉదయానికి వాయిదా వేసుకున్నారు. ఆయన మంగళవారం ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5.30గంటల వరకు ఢిల్లీలోని లీలా ప్యాలెస్ హోటల్‌లో దౌత్యవేత్తలతో జరిగే కాన్ఫరెన్స్‌లో పాల్గొనాల్సి వుంది. సీఎంతో విమానాశ్రయ అధికారులు రాత్రి ఆయన ఢిల్లీ వెళ్ళడానికి ప్రత్యేక విమానం అందుబాటులోకి తీసుకుని వచ్చినట్లు సమాచారం అందించారు. దాంతో ఆయన ప్రత్యేక విమానంలో ఢిల్లీ చేరుకున్నట్లు సమాచారం.

# కోలుకుంటున్న తారకరత్న

## శరీర అవయవాలు స్పందిస్తున్నాయి..

## లైఫ్ సపోర్టులు తగ్గించారు: రామకృష్ణ

**కుప్పం, జనవరి 30 ప్రభాతవార్త :** బెంగళూరు నారాయణ హృదయాలయ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నటుడు నందమూరి తారకరత్న కోలుకుంటున్నట్లు దివంగత ఎన్టీఆర్ తనయుడు నందమూరి రామకృష్ణ పేర్కొన్నారు. సోమవారం బెంగళూరులో తారకరత్న ఆరోగ్య పరిస్థితులపై ఆయన మీడియాతో మాట్లాడారు. తారకరత్న శరీర అవయవ భాగాలైన గుండె, కిడ్నీ, లివర్ బాగానే పనిచేస్తున్నాయన్నారు. వెంటిలేటర్‌పైనే ఉన్నా కొంత మేర అతనే శ్వాస తీసుకుంటున్నాడని పేర్కొన్నారు. తారకరత్నకు లైఫ్ సపోర్ట్ సైతం కొంత తగ్గించి వైద్యులు పర్యవేక్షిస్తున్నారన్నారు. న్యూరాలజిస్ట్ వైద్య నిపుణులు దగ్గరుండి వైద్యం అందిస్తున్నారన్నారు. నారాయణ హృదయాలయకు చెందిన వైద్య బృందం సమిష్టి కృషితో బాగా పనిచేస్తున్నారన్నారు. సోమవారం మధ్యాహ్నం 1.30గంటలకు సిటి స్కాన్ చేశారని అయితే ఇంకా రిపోర్ట్ రావాల్సి ఉందన్నారు. ఈ రిపోర్ట్ రాగానే వైద్యులు తదుపరి చికిత్సలు నిర్వహిస్తారన్నారు. న్యూరాలజీకి సంబంధించిన సమస్యలనుంచి కోలుకునేందుకు కొంత సమయం పడుతుందన్నారు.



తాను కూడా 1987లో ప్రమాదానికి గురై న్యూరాలజీ సమస్యలు ఎదుర్కొన్నట్లు పేర్కొన్నారు. తారకరత్నను ఎక్మో ద్వారా చికిత్స అందించడం లేదన్నారు. తారకరత్న త్వరగా కోలుకోవాలని అతనికి అందరి ఆశీస్సులు ఉన్నాయని పేర్కొన్నారు. తారకరత్న కోలుకుంటుండడం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేశారు. కాగా ఆదివారం రాత్రి సినీ నటుడు మంచు మనోజ్‌కుమార్ కూడా బెంగళూరు చేరుకుని తారకరత్న ఆరోగ్య పరిస్థితులపై వైద్యులతో మాట్లాడారు.

### వారం - వర్జ్యం

**31-1-2023 మంగళవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
మాఘ మాసం, శుక్ల పక్షం, కార్తి శ్రవణం
దశమి మ.02-21; రోహిణి రా.02-41
వర్జ్యం సా.06-15 ల 07-56
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

### వార్తాఫలం

**మేషం:** విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. బ్యాంకు రుణాలు మంజూరు.

**వృషభం:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. విదేశీ ప్రయాణ సూచన.

**మిథునం:** శుభ కార్యాలకు హాజరవుతారు. కుటుంబంలో ఐకమత్యం లోపిస్తుంది.

**కర్కాటకం:** అకారణంగా ఆందోళనకు లోనవుతారు. విద్యార్థులకు శుభ యోగం.

**సింహం:** సామాన్యంగా ఉంటుంది. వివాదాలకు దూరంగా వుంటే మంచిది.

**కన్య:** ఉత్సాహంగా గడుస్తుంది. వృధా ఖర్చులను నియంత్రిస్తారు. గృహ ప్రాప్తి.

**తుల:** శత్రువులు మిత్రులవుతారు. అనుకోని సంఘటనలు జరుగుతాయి. చర్చలు వాయిదా.

**వృశ్చికం:** ధర్మ రక్షణకై పాటుపడతారు. ఆలోచనలు ఫలిస్తాయి. వాహన యోగం.

**ధనుస్సు:** కుటుంబ గౌరవం పెంపొందుతుంది. క్రయ-విక్రయాలు సామాన్యం.

**మకరం:** చిరు వ్యాపారులకు లాభం. ఆలోచనల్లో స్థిరత్వం ఏర్పడుతుంది.

**కుంభం:** స్త్రీలకు ఆరోగ్య సమస్యలు. దేశాంతర ప్రయాణ సూచనలున్నాయి.

**మీనం:** ఊహించని ఖర్చులు వచ్చిపడతాయి. భూ తగాదాలు తీరుతాయి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:30/01/23

DAY - SINGAM SERIES Dr No:172
1st Prize Rs.100000/- 734195
2nd Prize Rs.7000/- 24721
3rd Prize Rs.3500/-
15478 17203 39817 52818 68130
74275 80396 86544 91225 99462
4th Prize Rs.200/-
3149 4121 4617 5075 5580 6546 8300
9390 9765 9806
5th Prize Rs.100/-
0016 1642 2367 3522 3959 4294 4775
4972 5912 8629
6th Prize Rs.50/-
0022 1708 2828 5021 6492 7442 9238
0118 1761 3047 5226 6539 7678 9289
0214 1817 3053 5513 6563 7752 9389
0240 2119 3084 5593 6574 7879 9499
0337 2184 3549 5642 6617 7895 9522
0370 2198 3568 5727 6737 7965 9615
1014 2246 3744 5742 6813 8033 9662
1025 2257 3825 5942 6907 8066 9686
1038 2305 3872 6002 6908 8112 9831
1186 2382 4068 6126 7079 8299 9928
1384 2443 4090 6236 7084 8559
1464 2513 4217 6278 7259 8689
1507 2516 4474 6365 7333 8887
1530 2546 4506 6443 7344 9172
1583 2702 4673 6445 7385 9228

DAY - KUIL SERIES Dr No:172
1st Prize Rs.100000/- 336682
2nd Prize Rs.7000/- 51766
3rd Prize Rs.3500/-
06583 06942 14362 19689 65520
69896 70851 82803 83988 98594
4th Prize Rs.200/-
0301 0584 2893 3414 4284 4992 6254
8247 9435 9595
5th Prize Rs.100/-
0578 1147 2163 3836 3968 4145 4265
6539 7878 8587
6th Prize Rs.50/-
0018 1049 2651 4443 5794 7260 8613
0029 1349 2733 4473 5877 7339 8708
0069 1374 3050 4514 6056 7354 8991
0131 1435 3106 4639 6206 7500 9138
0187 1449 3114 4929 6404 7636 9212
0226 1504 3219 4978 6580 7748 9454
0279 1670 3228 5003 6598 7815 9520
0304 1886 3308 5035 6736 7826 9624
0529 1917 3336 5066 6783 7888 9861
0586 1943 3415 5115 6844 7968 9870
0659 1982 3552 5298 6863 8094
0803 1997 3575 5318 6988 8413
0841 2077 3719 5331 7121 8463
0934 2202 3800 5496 7173 8536
0956 2408 4154 5689 7234 8550

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:30/01/23

DAY - ROSA SERIES Dr No:172
1st Prize Rs.100000/- 689124
2nd Prize Rs.7000/- 63020
3rd Prize Rs.3500/-
23956 25967 27096 37867 79460
85250 88732 90815 96421 96628
4th Prize Rs.200/-
0342 2559 3986 4106 5651 8145 8555
8733 9200 9700
5th Prize Rs.100/-
1353 2222 3768 4022 4298 5135 5991
7705 7853 9619
6th Prize Rs.50/-
0221 1823 3047 4346 6524 7837 9126
0452 1913 3108 4540 6526 7983 9408
0486 1989 3163 4793 6667 8098 9597
0830 2000 3333 4848 6704 8111 9624
0917 2188 3434 4962 6748 8174 9677
1051 2195 3493 5212 6763 8218 9710
1056 2282 3577 5289 6843 8284 9884
1246 2464 3618 5328 6952 8316 9889
1268 2554 3638 5441 6979 8367 9957
1284 2650 3786 5505 7306 8378 9975
1334 2699 3813 5980 7371 8389
1364 2719 3958 5988 7436 8419
1374 2807 4292 6169 7490 8578
1590 2815 4306 6448 7535 8584
1628 3008 4312 6484 7684 9033

DAY - DEAR SERIES Dr No:172
1st Prize Rs.100000/- 539251
2nd Prize Rs.7000/- 12762
3rd Prize Rs.3500/-
02756 03411 19822 38297 41479
52621 63788 73515 82425 92503
4th Prize Rs.200/-
0501 4931 5417 5465 7815 8594 8755
9274 9401 9577
5th Prize Rs.100/-
3053 3243 3626 3637 3944 4237 5314
6523 7519 8900
6th Prize Rs.50/-
0056 1316 2785 4384 6222 8381 9398
0127 1357 2950 4458 6236 8382 9413
0242 1430 3027 4565 6383 8408 9467
0247 1466 3054 4646 6578 8424 9529
0445 1471 3267 4654 6649 8472 9551
0485 1749 3497 4783 6867 8583 9583
0607 1957 3608 5054 7020 8616 9717
0689 1984 3829 5186 7021 8692 9823
0861 2074 3834 5426 7149 8696 9835
0903 2143 4054 5615 7227 9023 9908
0934 2270 4151 5801 7281 9054
1047 2278 4244 5872 7565 9131
1126 2343 4312 5883 7848 9248
1140 2364 4326 6180 8104 9284
1267 2410 4334 6204 8210 9385

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:30/01/23

DAY - THANGAM SERIES Dr No:172
1st Prize Rs.100000/- 163837
2nd Prize Rs.7000/- 44159
3rd Prize Rs.3500/-
05770 07653 09626 12627 44405
48118 76863 80567 93405 97402
4th Prize Rs.200/-
0589 3680 4278 5405 6851 7514 7767
9038 9605 9876
5th Prize Rs.100/-
1921 2612 2688 2763 3187 4126 4286
7529 7818 9809
6th Prize Rs.50/-
0055 1400 2792 4544 6460 7891 9302
0222 1458 2808 4619 6775 8016 9368
0424 1606 2971 4638 6777 8060 9390
0629 1621 3182 4649 6834 8074 9419
0641 1782 3254 4705 7036 8288 9610
0653 1923 3275 5195 7104 8307 9630
0657 1931 3489 5421 7157 8311 9704
0762 1948 3515 5469 7182 8343 9786
0855 1958 3611 5486 7221 8388 9795
0859 2041 3782 5716 7304 8444 9970
0927 2069 3809 5779 7368 8652
1179 2231 3908 5781 7403 8838
1269 2374 3928 5788 7476 8938
1349 2666 4198 5943 7679 8976
1389 2785 4342 6373 7870 9068

DAY - VAIRAM SERIES Dr No:31
1st Prize Rs.50000/- 256479
2nd Prize Rs.7000/- 94986
3rd Prize Rs.3500/-
05441 13046 22039 28338 30550
43072 68733 93559 94315 94387
4th Prize Rs.200/-
0954 2715 3919 5059 6274 7498 8063
9090 9605 9649
5th Prize Rs.100/-
0476 1113 3032 3047 3499 4938 6616
8052 9348 9819
6th Prize Rs.50/-
0142 1699 3363 5261 6812 7796 9000
0209 1704 3364 5339 6830 7846 9049
0335 1821 3651 5344 6885 7859 9180
0422 1827 3738 5408 6900 7909 9230
0534 1943 4027 5446 6929 8300 9399
0566 2098 4194 5669 7052 8348 9419
0610 2224 4207 5771 7073 8363 9442
0784 2301 4623 5792 7128 8412 9641
0831 2394 4829 5887 7190 8440 9692
0880 2433 4870 5930 7250 8521 9818
0883 2546 4878 5956 7317 8558
1185 2680 5042 6061 7370 8616
1382 2683 5137 6085 7401 8633
1607 3041 5143 6595 7540 8702
1637 3334 5180 6722 7542 8867

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:30/01/23

DAY - NALLANERAM SERIES Dr No:172
1st Prize Rs.50000/- 371128
2nd Prize Rs.7000/- 49131
3rd Prize Rs.3500/-
02228 24691 37507 48175 50248
59167 61616 65604 70004 90435
4th Prize Rs.200/-
0099 0584 3956 4952 5198 5518 6420
7312 9631 9759
5th Prize Rs.100/-
1563 2665 2980 3274 3285 3809 4208
6456 7258 7462
6th Prize Rs.50/-
0020 1326 3150 4587 5748 7652 9201
0085 1427 3230 4651 5808 7790 9205
0284 1447 3366 4778 5967 7907 9212
0297 1577 3446 4871 6203 7941 9272
0339 1656 3478 4942 6370 8048 9340
0762 1993 3557 4965 6422 8317 9526
0786 2008 3563 5004 6651 8361 9610
0910 2037 3922 5030 6686 8505 9789
0914 2148 4047 5032 6696 8515 9872
0979 2171 4090 5071 6705 8884 9888
1129 2459 4141 5166 6881 8914
1199 2897 4280 5339 7002 8986
1261 2922 4343 5450 7269 9003
1262 3064 4429 5451 7420 9067
1323 3137 4484 5689 7510 9080

DAY - MANI SERIES Dr No:31
1st Prize Rs.50000/- 583535
2nd Prize Rs.7000/- 31730
3rd Prize Rs.3500/-
21516 28501 28998 51171 56105
56862 76054 76074 79302 81795
4th Prize Rs.200/-
0191 0499 0601 0677 2504 2827 2866
3457 5040 6246
5th Prize Rs.100/-
0077 0613 1684 3473 5943 7746 7940
8503 9200 9272
6th Prize Rs.50/-
0268 2238 3285 4526 5968 7219 8858
0388 2306 3409 4569 6063 7264 9262
0603 2346 3527 4587 6134 7719 9276
0686 2393 3538 4658 6137 7795 9392
0869 2463 3568 5091 6222 8126 9423
0987 2512 3639 5109 6268 8181 9468
1058 2596 3683 5242 6318 8315 9529
1301 2629 3799 5259 6411 8469 9611
1611 2651 3817 5302 6420 8489 9733
1650 2721 4096 5412 6485 8492 9946
1792 2734 4193 5526 6507 8703
1828 2814 4232 5539 6671 8705
2115 3002 4334 5775 6787 8785
2150 3082 4467 5851 6950 8793
2227 3220 4516 5946 7179 8797

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:30/01/23

DAY - KUMARAN SERIES Dr No:172
1st Prize Rs.50000/- 445243
2nd Prize Rs.7000/- 37517
3rd Prize Rs.3500/-
01459 19819 25508 28390 37945
46197 59159 68636 71641 91535
4th Prize Rs.200/-
0674 0786 1760 3712 5293 5975 7233
7555 7637 7796
5th Prize Rs.100/-
1731 1808 1984 4588 4914 5051 5225
7646 8252 9784
6th Prize Rs.50/-
0025 0859 2390 4076 5258 6592 8682
0034 0863 2564 4151 5340 6642 8714
0083 0931 2606 4227 5363 6699 8972
0146 1001 2807 4369 5396 6722 9010
0193 1122 2868 4371 5654 6738 9018
0222 1169 3077 4472 5804 6892 9058
0360 1265 3085 4502 5809 7239 9208
0376 1302 3107 4931 5985 7366 9429
0418 1309 3109 4942 6096 7549 9531
0532 1711 3487 4959 6124 7886 9959
0558 1754 3566 4994 6179 8244
0601 1900 3592 5036 6292 8266
0624 2034 3932 5068 6320 8307
0648 2080 3967 5120 6326 8411
0661 2373 4023 5230 6383 8527

DAY - VISHNU SERIES Dr No:172
1st Prize Rs.50000/- 857758
2nd Prize Rs.7000/- 52331
3rd Prize Rs.3500/-
00158 12575 13199 30225 30912
32339 40515 42826 65821 85724
4th Prize Rs.200/-
0804 1337 2249 3096 3467 3650 4650
8075 8616 9959
5th Prize Rs.100/-
2293 3743 4476 5591 6204 6652 9102
9482 9637 9745
6th Prize Rs.50/-
0187 1352 2811 4360 5794 7173 8855
0231 1491 2835 4383 5798 7191 8987
0337 1527 2838 4407 5828 7252 9087
0646 1884 3017 4590 5883 7467 9214
0701 1925 3101 4660 5946 7475 9259
0902 2159 3115 4774 6023 7514 9405
0975 2167 3340 4890 6072 7594 9506
0981 2320 3397 4927 6377 7657 9561
1004 2369 3430 4956 6383 7681 9795
1089 2396 3661 5445 6413 7682 9897
1123 2424 3709 5481 6445 7748
1165 2524 3927 5575 6807 7812
1289 2578 3965 5602 6978 8013
1327 2588 4017 5622 7056 8549
1328 2670 4061 5789 7059 8836

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:30/01/23

DAY - SWARNALAXMI SERIES Dr No:172
1st Prize Rs.50000/- 719835
2nd Prize Rs.7000/- 87534
3rd Prize Rs.3500/-
19604 21325 32189 43525 54225
54796 65849 76641 87932 98300
4th Prize Rs.200/-
0114 1502 1670 2651 2714 3942 5087
5983 9112 9953
5th Prize Rs.100/-
0449 1588 2492 4242 4462 5506 6654
7450 8768 9336
6th Prize Rs.50/-
0105 1737 3273 4615 5568 7607 9056
0213 1749 3284 4650 6354 7778 9153
0524 1844 3572 4660 6394 7910 9171
0534 1975 3677 4757 6471 7919 9185
0575 2209 3752 4766 6565 7983 9259
0729 2249 3790 4840 6760 8090 9317
0841 2252 3793 5023 6775 8117 9455
0872 2409 3869 5128 6776 8120 9509
0906 2652 3898 5198 6876 8173 9608
1062 2929 3913 5263 6948 8383 9753
1257 2950 4136 5328 7006 8721
1354 2974 4270 5358 7009 8857
1519 3070 4286 5428 7079 8941
1657 3150 4290 5429 7325 8962
1663 3151 4607 5513 7449 9033

DAY - LION SERIES Dr No:31
1st Prize Rs.50000/- 153612
2nd Prize Rs.7000/- 31807
3rd Prize Rs.3500/-
18488 29120 29553 31416 42200
53347 64933 75446 86314 97773
4th Prize Rs.200/-
0483 1652 3501 4477 5986 7133 7343
7991 9149 9251
5th Prize Rs.100/-
1510 3173 4923 4942 5451 5598 6342
7545 9847 9987
6th Prize Rs.50/-
0015 1104 2826 4167 5441 7059 9155
0060 1256 2949 4189 5621 7150 9262
0067 1280 2954 4194 5716 7526 9284
0122 1476 3019 4224 5912 7582 9289
0163 1492 3072 4280 6060 7659 9334
0193 1642 3138 4313 6116 7862 9455
0197 1827 3239 4524 6218 7926 9468
0246 1877 3261 4574 6229 8028 9564
0247 1910 3262 4764 6397 8197 9672
0274 2075 3471 4919 6554 8414 9816
0410 2199 3541 4922 6577 8568
0437 2295 3771 5037 6646 8633
0551 2412 3899 5218 6837 8846
0987 2558 4058 5314 6935 8885
1002 2724 4059 5425 7013 8969

# శివయ్య పండుగకు సమన్వయంతో పని చేద్దాం

## అధికారుల సమీక్షలో ఇఒ సాగర్‌బాబు



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఇఒ వికె సాగర్‌బాబు

**శ్రీకాళహస్తి,జనవరి 30 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి మహాశివరాత్రి తిరునాళ్ళకు ముస్తాబౌతుంది. సోమవారం పరిపాలనా భవనంలో ఇఒ వికె సాగర్‌బాబు, ఆలయాధికారులు,ఇంజనీరింగ్ శాఖతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా ఇప్పటి వరకు టెండర్లు పిలిచిన పనులు ఎంత వరకు వచ్చాయని, సాంస్కృతిక వేదిక పనులు ఎలా నిర్వహిస్తున్నారని ఆలయం లోపల పనులు ఏవేవి పూర్తి చేసారని ఇంజనీరింగ్ అధికారులతో చర్చించారు.

సమీక్షలు చేపట్టిన పనులకు సంబంధించి ఇఇ మురళీధర్‌రెడ్డి, డిఇఇ శ్రీనివాసులురెడ్డి వివరించారు. ఈ సందర్భంగా ఇఒ సాగర్‌బాబు మాట్లాడుతూ శివయ్య పండగ అందరి పండగ.ఈ పండగను మనమందరం సమన్వయంతో పని చేసి పూర్తి చేయాలని కోరారు.శివయ్య పండగ పూర్తి అయ్యే వరకు ప్రతి ఒక్కరు తమ సొంత ఇంట్లో కార్యక్రమాల్లా పూర్తి చేయాలని కోరారు.

**ఫిబ్రవరి 13నుంచి ఉత్సవాలు ప్రారంభం:**

ఫిబ్రవరి 13 నుంచి ప్రారంభమయ్యే ఉత్సవాల పనులు యుద్ధ ప్రాతిపదికపై సాగుతున్నాయి. ఇప్పటికే దేవస్థానం అధికారులు పనుల నిర్వహణలో తలమునకలై ఉన్నారు. ఆలయ ఇఒ వి కె సాగర్‌బాబుకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు కొత్త అయినా ఆయనా రేయింబవళ్లు నిద్రాహారాలు మాని పరుగులు తీస్తున్నారు. పనులు పూర్తి కావాలని ఇంజనీరింగ్ అధికారులు పరుగులు తీస్తున్నారు. భక్తుల బస సదుపాయాలకు, సాంస్కృతిక వేదిక రూపకల్పనతో పాటు పార్కింగ్, కొత్తగా సిసి కెమెరాల ఏర్పాటు, స్వర్ణముఖి నదిలో భక్తులకు స్నానాలు, అలాగే మరుగుదొడ్లు నిర్మాణం వేగంగా చేపట్టారు. గతంతో పోల్చుకుంటే ఈ ఏడాది పనుల్లో వేగం పెరిగింది. ఇప్పటికే దాదాపు పనులు పూర్తి కావచ్చాయని ఇంజనీరింగ్ అధికారులు ఇఒ అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పారు. గతంలో పని చేసిన ఇఒల హాయం కన్నా ప్రస్తుత ఇఒ హాయంలో ఇంజనీరింగ్ విభాగం సిబ్బంది వేగంగా పనుల నిర్వహణలో చొరవ చూపుతున్నారు. సిబ్బంది సంఘం ఇచ్చిన మాట ప్రకారం ఎవరి పరిధిలో వారు ఏర్పాట్లలో తలమునకలై ఉన్నారు. 13రోజుల పాటు జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు చురుగ్గా సన్నాహాలు చేపట్టారు. పట్టణంలోని నాలుగు మాడా వీధుల్లో గల మండపాల వద్ద శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో స్వామి అమ్మవార్లు ఊరేగించే కృష్ణారెడ్డి మండపం, పెండ్లిమండపం,బేరివారి మండపం వద్ద ఆకట్టుకునే విధంగా పందిళ్ళు వేయాలని కోరారు. అయితే ట్రాఫిక్ సమస్యతో ప్రారంభానికి ముందు ఏర్పాటుకు పోలీసులు సూచించారు.. ఆలయ కార్య నిర్వహణాధికారి వికె సాగర్‌బాబు ఎప్పటి కప్పుడు చెల్లింపుల్ని చేస్తూ ఓ వైపు ఫైళ్లపై సంతకాలు మరో వైపు సమీక్షలు ఇంకొక వైపు అతిధుల్ని ఆహ్వానించే కార్యక్రమాలు ఇంకొక వైపు ఆర్‌జెసి కాబట్టి ఇతర దేవాలయాల్లో పర్యవేక్షణలో తలమునకలై ఉన్నారు.

ఇక ఇంజనీరింగ్ విభాగం పనుల్ని ఇఇ మురళీధర్‌రెడ్డి సారథ్యంలో రథాలు, నారదపుష్కరిణిలో తెప్పలకు సంబంధించి పరిశీలన జరుపుతున్నారు. శివరాత్రి అంటే చుట్టుపక్కల గ్రామాలకు పండగ. మరో రెండు రోజుల్లో శివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం అవుతాయి.దాంతో అధికారులు ఎవరి పరిధిలో వారు పరుగులు తీస్తూ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. ఓవైపు భారీ ఏర్పాట్లు మరోవైపు నిధుల అందుబాటును పరిగణలోకి తీసుకొని చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే విస్తృతంగా సమీక్షలు జరిపి ఏర్పాట్లును పలుమార్లు పునః సమీక్షించుకున్నారు. వివిధ శాఖల అధికారులతో ఏర్పాట్లు గురించి చర్చించారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా విద్యుత్ సరఫరాకు ఎలాంటి అంతరాయం కల్గకుండా చర్యలు తీసుకున్నారు.అలాగే పోలీసు బందోబస్తుకు సంబంధించి వచ్చే సుమారు 900మంది పోలీసులతో బందోబస్తును ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నారు.

**సిబ్బందికి బాధ్యతల అప్పగింత:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్ని విమర్శలు,ఆరోపణలకు అతీతంగా నిర్వహించుటకు ఇఒ వికె సాగర్‌బాబు చర్యలు తీసుకుంటున్నారు.ఈ నేపధ్యంలో ఎక్కడికక్కడ సిబ్బందికి బాధ్యతలు అప్పగించారు. నిర్ణయాలు తీసుకోవటానికి సిబ్బందితో కమిటిలు ఏర్పాటు చేశారు. బాధ్యతలు తీసుకున్న సిబ్బంది సక్రమంగా విధులు నిర్వహించకుంటే వారిపై చర్యలు తప్పవని ప్రకటించారు.వచ్చిన భక్తులకు 'సుదర్శనం' ముఖ్యమని వివరించారు. ఇందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. కార్యాలయంలో ఫైళ్ల వేగంగా కదలటానికి ఎఇఒలు పర్యవేక్షణలో సిబ్బంది పని చేయాలని ఆదేశించారు.

సమీక్షా సమావేశంలో డెప్యూటీ ఇఒ ఎన్ ఆర్ కృష్ణా రెడ్డి, ఎసి మల్లికార్జున్ ప్రసాద్, ఇఇ మురళీధర్‌రెడ్డి, డిఇఇ శ్రీనివాసులురెడ్డి, ఎఇఒ సతీష్‌మాలిక్,సూపరింటెండెంట్‌లు నాగభూషణం యాదవ్, శ్రీహరి,టెంపుల్ ఇన్స్పెక్టర్లు హరి యాదవ్, సుదర్శనం,రాజేశ్వరి,సురేష్‌రెడ్డి, కిషోం రెడ్డి, వెంకటస్వామి,ప్రధానార్చకులు సంబంధం గురుకుల్, ఉప ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్, పౌరోహితుడు అర్ధగిరి స్వామి,శానిటరీ ఇన్స్పెక్టర్ రఘునాధ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ స్వరాజ్య దిశగా ఏపి

## గాంధీకి ఘనంగా నివాళులర్పించిన సిఎం జగన్

**విజయవాడ, జనవరి30, ప్రభాతవార్త ప్రతినిధి :** మహాత్మా గాంధీ ఆశించిన గ్రామీణ స్వరాజ్యానికి నిజమైన అర్ధాన్నిచ్చే రీతిలో రాష్ట్రంలో పరిపాలన సాగుతుందని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి వ్యాఖ్యానించారు. ఎటువంటి సంక్లిష్టమైన పరిస్దితులైనా శాంతియుతంగా,సహనంతో పరిష్కరించుకునే శక్తిని మనకు మహాత్మాగాంధీ అందించారన్నారు. ప్రజలంతా అభ్యున్నతి సాధించినప్పుడే మంచి సమాజ నిర్మాణం జరుగుతుందనే సందేశమిచ్చారన్నారు. మాటలకన్నా చేతలు ముఖ్యమన్న మహాత్ముని స్పూర్తితో ప్రజలంతా ముందుకు నడవాలన్నారు.

గాంధీ కలలను సాకారం చేసే రీతిలో తమ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా గాంధీజీ ఆశించిన గ్రామీణ స్వరాజ్య స్థాపనకు కృషి చేస్తున్నామన్నారు.జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహనరెడ్డి ట్విటరు ద్వారా జాతిపితకు నివాళిని అర్పించారు. ఇంటింటికి ప్రభుత్వ పధకాలు, గ్రామ గ్రామానికి ప్రభుత్వ సేవలు అందిస్తున్నామని పేర్కొన్నారు.గాంధీ స్పూర్తితో గిరిజన సంక్షేమానికి పెద్దపీట వేశామన్నారు. 1.50 లక్షల గిరిజనులకు 3.12 లక్షల ఎకరాల భూమి పంపిణీ, రైతుభరోసా కింద పెట్టుబడిసాయం అందిస్తున్నామని తెలిపారు. గిరిజనులకు భూమితోపాటు రైతుభరోసా క్రింద సాయం అందిస్తామన్నారు. పట్టాలు పొందిన గిరిజనులకు ఆదాయం పెరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు.

పంటలు పండించుకునేందుకు గిరిజనులకు ఆర్ధిక సహాయం అందిస్తామన్నారు. గిరిజనులకు ఫారెస్ట్ అధికారులతోపాటు కలెక్టర్లు దిశానిర్ధేశం చేస్తారని సీఎం జగన్ పేర్కొన్నారు.మన గ్రామాల్లో మన ఇంటి వద్దకే వచ్చి మన తలుపు తట్టి మనకు ఏ సహాయం కావాలన్నాకూడా వివక్షకు తావు లేకుండా, లంచాలకు తావులేకుండా మనకు మంచి చేస్తున్న గ్రామ, వార్డు సచివాలయాలు, వాలంటీర్ల వ్యవస్థ స్థాపించి రెండేళ్లుదాటిందన్నారు. గ్రామ స్వరాజ్యం మన అందరికీ కూడా కళ్ల ఎదుటే కనిపించేవిధంగా వీరందరూ సేవలు చేస్తున్నారన్నారు. వీరి సేవలను అభినందిసూ ప్రజలంతా ఏక కాలంలో వారిని చప్పట్లు కొట్టి అభినందించడం సంతోషంగా ఉందన్నారు.

ప్రజా సంబంధిత సేవ లకు సంబంధించి ఇప్పటికి అమలులో వున్న విధానాన్ని బట్టి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి.మండల కేంద్రాల్లోని తహసీల్దార్, మండల పరిషత్,వ్యవసాయ శాఖ,సహకార వ్యవస్థలపై ప్రజలు ఆధారపడాల్సి వచ్చేదన్నారు. చిన్న ధృవీకరణ పత్రానికి సైతం వారాలు తరబడాల్సి వచ్చేదన్నారు.ఇప్పుడా పరిస్థితి లేదన్నారు..ప్రతి సచివాలయంలో 10మంది వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు అందుబాటులో ఉంటారన్నారు.సచివాలయాలు ద్వారా పూర్తి పౌరసేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు.

# రైతుల నుండి ప్రతీ దాన్యపు గింజను కొనుగోలు చేయాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శి బొప్పన కిరణ్



రాజవొమ్మంగి సమావేశంలో మాట్లాడుతున్న సిపియం జిల్లా కార్యదర్శి బి.కిరణ్

**రాజవొమ్మంగి, జనవరి 30, ప్రభాతవార్త:** ప్రభుత్వం నుండి ప్రతీ దాన్యపు గింజను కొనుగోలు చేయాలని సిపియం రంపచోడవరం జిల్లా కార్యదర్శి బొప్పన కిరణ్ అన్నారు. సోమవారం అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలో సిపియం మండల కమిటీ, శాఖ కార్యదర్శుల సమావేశం మండల కమిటీ సభ్యుడు మేలిన రమేష్ అద్యక్షతన జరిగింది.

ఈసందర్భంగా కిరణ్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు మద్యంతరంగా నిలిపివేయడం తగదన్నారు.రైతు లవద్ధ ప్రతీధాన్యపు గింజను కొనుగోలు చేసి మద్ధత్తు ధరను ఇస్తామని చెప్పి ఇప్పుడు డివిజన్‌లో గల ఏడు మండలాల్లో లక్ష్యం పూర్తి అయ్యిందని కొనుగోలు నిలుపుదల చేయడం తగదన్నారు. కొనుగోలు తిరిగి ప్రారంబించకపోతే రైతులతో కలిసి ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు లోతా రామారావు, మండల నాయకులు కోండ్ల సూరిబాబు, కోసూరి అప్పలరాజు, కె.దొరబాబు, టి.శ్రీను, పుట్టా రామరాజు, పాల్గొన్నారు.

# అనుభవ పశువైద్య చింతామణి బహూకరణ



**తిరుమల, జనవరి 30ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ ధర్మవ్యాప్తిలోభాగంగా దేశవ్యాప్తంగా తిరుమల తిరుపతి దేవస్థానం గుడికో గోమాత కార్యక్రమం చేపట్టి, గోమాత పూజచేయడం వల్ల సకల దేవతలకు పూజలుచేసినట్లేనని విస్తృత ప్రచారం సాగిస్తోంది. గోమాతకు విశిష్ట స్థానంకల్పించి, ప్రతి గుడిలో,ఇంటా గోమాతలను కాపాడాలనే నినాదంతో యుగతులసీ ఛైర్మన్ కె.శివకుమార్ కృషి చేస్తున్నాడు. ఇందులో భాగంగానే పశువైద్యానికి, గోసంరక్షణకు సంబంధించిన విజ్ఞాన సర్వస్వంగా భావించే అరుదైన ఈ గ్రంధాన్ని సేకరించి టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డికి అనుభవ పశువైద్యచింతామణి బహుకరించారు. సోమవారం తిరుమలలోని ఇఒ కార్యాలయంలో శివకుమార్‌అందజేశారు. 1952లో అభినవ సహదేవ యేజెళ్ళ శ్రీరాములు రచించిన పశువైద్యచింతామణి గ్రంధాన్ని యుగతులసీ ఛైర్మన్ డిజిటలైజ్ చేయడంతోబాటు అన్ని భాషల్లో అనువదించి,త్వరలోనే పునర్ముద్రిస్తామని చెప్పారు.

# దివ్యాంగులకు ప్రత్యేక వాహనాలు

## ఎఎన్‌యులో ఎకోఫ్రెండ్లీ రవాణాకు శ్రీకారం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జనవరి30, ప్రభాతవార్త:** వివిధ అవసరాల నిమిత్తం వర్సిటీకి వచ్చే దివ్యాంగులకు, వృద్దులకు సౌకర్యవంతంగా ఉండేలా వర్సిటీ ఎకోఫ్రెండ్లీ బ్యాటరీ వాహనాలను ఏర్పాటుచేసింది. ఈ వాహనాలను వీసి ఆచార్య పి.రాజశేఖర్ సోమవారం ప్రారంభించారు. కమ్యునిటీ సోషల్ రెస్పాన్సిబులిటీ విభాగం సహకారంతో సుమారు రూ.14లక్షలు వెచ్చింది ఈవాహనాలు కొనుగోలు ఏర్పాటుచేశారు. కోయంబత్తూర్ నుంచి ఈ వాహనాలను తెప్పించారు. వర్సిటీలో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలలో భాగంగా ఎకోఫ్రెండ్లీ వాహనాలను అందుబాటులోకి తెచ్చారు. ఈ కార్లు ఉదయం 10గం. నుంచి వర్సిటీ మెయిన్ గేట్ వద్ద అందుబాటులో ఉంటాయి. వృద్దులు, దివ్యాంగులు వర్సిటీలోకి వచ్చేటప్పుడు వాటిని వినియోగించుకోవచ్చు. మెయిన్ గేట్ నుంచి పరిక్షాభవన్, వసతిగృహాలు, దూరవిద్యా కేంద్రం, ప్రిన్సిపాల్స్ కార్యాలయాలు వంటి ప్రాంతాలకు వెళ్లేందుకు వెసులుబాటు ఉంటుంది. విద్యా సంబంధ విషయాలలో ముందున్న వర్సిటీ సామాజిక సేవల్లో కూడా ఉన్నత స్థానానికి చేరుకోవాలనే ఆకాంక్షతో ఇటువంటి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్లు వీసి రాజశేఖర్ పేర్కొన్నారు.

కాగా వర్సిటీలో ఇప్పటికే సాయంత్రం సమయంలో వర్సిటీ నుంచి గుంటూరు, విజయవాడలకు విద్యార్ధులకు ఉచిత బస్ సౌకర్యాన్ని వర్సిటీ కల్పించింది. అలాగే విద్యార్థులకు ఆరోగ్యానికి ఆల్కలైన్ వాటర్ సౌకర్యాన్ని నిన్ననే ప్రారంభించింది. వీటి ద్వారా విద్యార్థులకు మెరుగైన సేవలు అందించే యూనివర్సిటీల్లో నాగార్జున యూనివర్సిటీ ముందుంటుందని పలువురు అధికారులు, ఉద్యోగులు వీసి ఆచార్య రాజశేఖర్‌కు ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.



బ్యాటరీకారును ప్రారంభిస్తున్న వీసి ఆచార్య రాజశేఖర్

ఈవాహనాలు ట్రాన్స్‌పోర్ట్ విభాగం పర్యవేక్షణలో నడువనున్నాయి. ఈ కార్యక్రమంలో సైన్స్, ఫార్మశీ కళాశాలల ప్రిన్సిపాల్స్ ఆచార్య గంగాధరరావు, ఆచార్య ప్రమీళారాణి, ఓఎస్‌డి సునీత, పాలకమండలి సభ్యులు, సిఎస్ఆర్ కోఆర్డినేటర్ ఆచార్య సరస్వతీ రాజు అయ్యర్, సిడిసి డీన్ ఆచార్య మధుబాబు, పీజీ, యూజీ పరీక్షల కోఆర్డినేటర్‌లు ఆచార్య ఉదయకుమార్, ఆచార్య సంధ్యాకోల్, దూరవిద్యా కేంద్రం డైరెక్టర్ డా॥నాగరాజు, పీజీ అడ్మిషన్ల డైరెక్టర్ హరిబాబు, ఆచార్య ఎస్.మురళీమోహన్, సిఎస్ఆర్ ప్రోగ్రాం అధికారి డా॥ఎం.వి.రమణ, ఇంజనీర్ కుమార్‌రాజు, డి.ఇ.ఇ కంకణాల సుబ్బారావు, సిఇ నర్సారెడ్డి, ఏసిఇ రెడ్డి ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

# జగన్ అంటే నమ్మకం.. చంద్రబాబు అంటే అబద్ధం

## లోకేష్ చెప్పే అబద్ధాలను ప్రజలు నమ్మరు

## టిడిపికి బిసిల గురించి మాట్లాడే అర్హత లేదు

## మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ

**సచివాలయం. జనవరి 30, ప్రభాతవార్త:** ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలల్లో 99 శాతం అమలు చేసిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి చెల్లు బోయిన వేణుగోపాలకృష్ణ అన్నారు. సోమవారం తాడేపల్లి వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో మంత్రి వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకుడిగా చంద్రబాబు పూర్తిగా విఫలమయ్యారనా న్నరు. బలహీన వర్గాలను మోసం చేసిన తెలుగుదేశం పార్టీకి బీసీల గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. చం ద్రబాబు హయంలో బిసిల అభివృద్ధికి తీసుకున్న చర్యలపైన, జగన్ హయంలో బీసీల సంక్షేమం, అభివృద్ధికి తీసుకున్న చర్యలపైన చర్చకు సిద్దమా అని టిడిపిని ప్రశ్నించారు. బీసీల స్దితిగతులు మారడానికి నాడు దివంగత నేత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి పునాది వేస్తే.. నేడు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి బిసిల అభివృద్ధి కృషి చేశారన్నారు. టిడిపి హయంలో బిసిలకు రుణాలు ఇవ్వలంటే లంచంతో పాటు జన్మభూమి కమిటీల చుట్టూ ప్రదక్షణలు చేసింది నిజం కాదాని ప్రశ్నించారు. చంద్రబాబు పరిపాలనలో బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు ఒక్క సెంట్ ఇంటి స్దలమైనా ఇవ్వలేదన్నారు. పసుపు-కుంకుమ పేరిట మోసం చేశారన్నారు. నేను ఈ మేలు చేశాను..నాకు ఓటు వేయండి అని అడిగే ధైర్యం చంద్రబాబు ఉందాని ప్రశి ంచారు. పేదల పక్షాన నిలిచిన ప్రజా నాయకుడు జగన్ అన్నారు. జగన్ సీఎం అయిన తరువాత దళారీ వ్యవస్థ లేదు, లంచాలకు అస్కారం లేదు, అర్హులైన లబ్దిదారులందరికి పారదర్శకంగా డిబిటి ద్వారా నేరుగా పథకాలు అందుతున్నాయన్నారు. 33 లక్షల మంది ప్రజలకు ఇళ్ల పట్టాలు అందించిన ఘనత సీఎం జగన్‌కు దక్కుతుందన్నారు. రాజ్యసభ సీట్లలో 50 శాతం మంది బీసీలకు స్దానం కల్పించిన ఘనత కూడా సీఎం జగన్‌దే అన్నారు. బీసీల పట్ల జగన్‌కు ఉన్న అంకిత భావాన్ని ఎవరూ ప్రశ్నించలేరన్నారు. ఏదో ఒక అబద్దాన్ని ఇటు లోకేష్.. అటు పవన్ కళ్యాణ్ ద్వారా ప్రజల్లోకి పంపే ప్రయత్నం చంద్రబాబు చేస్తున్నారని విమర్శించారు. యాత్రల ద్వారా లోకేష్ చెప్పే అబద్దాలను ప్రజలు నమ్మంన్నారు. జగన్ అంటే నమ్మకం.. చంద్రబాబు అంటే అబద్దం అనే వాస్తవాన్ని ప్రజలు తెలుసుకు న్నారని రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి చెల్లు బోయిన వేణుగోపాలకృష్ణ అన్నారు.

# వెంకన్న సేవలో యదుగిరి యతిరాజ నారాయణ రామానుజ జీయర్



**తిరుమల, జనవరి 30ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ ఏడుకొండల శ్రీవేంకటేశ్వర స్వామిని సోమవారం ఉదయం యదుగిరి యతిరాజ్ మఠం పీఠాధిపతి యదుగిరి యతిరాజ నారాయణ రామానుజ జీయర్ స్వామి దర్శించుకున్నారు. శిష్యులతో కలసి వచ్చిన స్వామికి ఆలయం మహద్వారం వద్ద ఆలయ డిప్యూటీ ఇఒ రమేష్‌బాబు స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు ఎఇఒ రవి, శ్రీనివాస్, పార్‌పత్తేదారు తులసీప్రసాద్ స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# ఇటు నిత్య కల్యాణం, అటు మృత్యుంజయ అభిషేకాలు

**శ్రీకాళహస్తి, జనవరి 30 ప్రభాతవార్త:** తిరుపతిజిల్లాలోని శ్రీకాళహస్తీశ్వరాలయం సోమవారం భక్తులతో కిట కిట లాడింది. ఆలయంలో సోమవారం శివయ్యకు ప్రీతి పాత్రమైన రోజు కాబట్టి దూర ప్రాంతాలు పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు అభిషేకాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు. కాగా ఆలయంలో నిత్యకళ్యాణం పచ్చ తోరణంలా పూజలు అభిషేకాలు నిర్వహించబడుతుంది. ఓ వైపు స్వామి అమ్మవార్లకు అభిషేకాలతో పాటు రాహుకేతుదోష నివారణ పూజలు, శనీశ్వరునికి ప్రత్యేకాభిషేకాలు, ఇక స్వామి అమ్మవార్లకు నిత్యకళ్యాణం,మృత్యుంజయస్వామికి అభిషేకాలతో పునీతమౌతుంది.

**నిత్యకళ్యాణంకు విశేష స్పందన:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రవేశిస్తే ఎనలేని మధురానుభూతి కల్గుతుంది.ఇక్కడి ఆలయ నిర్మాణమో స్వామి అమ్మవార్ల మహత్యమో కాని ఆలయంలోని కంచుగడప దాటితే ఇక బయటి ప్రపంచం గుర్తుకురాదు. ఆద్మాత్మిక చింతక కల్గుతుంది. ఇక ఆలయంలో ప్రవేశిస్తూనే ఎదురుగా చిన్మయముద్ర కల్గిన గురు దక్షిణామూర్తి దర్శనం లభిస్తుంది.

ఇక ఎడమవైపును ఆకాశ గణపతి, ఆకాశ గంగ దర్శనం లభిస్తుంది. పక్కనే స్వామి అమ్మవార్ల విగ్రహాలను ఏర్పాటు చేసి నిత్యకళ్యాణం నిర్వహిస్తున్నారు. సోమవారం ఆలయంలోని స్వామి అమ్మవార్ల నిత్యకళ్యాణోత్సవానికి విశేష స్పందన వచ్చింది.గణపతి పూజలు, నవగ్రహ పూజలు, యజ్ఞోపవీత పూజలు, మాంగల్యధారణ కార్యక్రమూలు నిర్వహించారు.

**మృత్యుంజయునికి షోడషాభిషేకాలు:**



శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన మృత్యుంజయ స్వామికి సోమవారం ప్రత్యేకాభి షేకాలు, అలంకారాలు నిర్వహించారు. ఆలయంలో వారంలో ప్రతి రోజూ ఏదో ఉత్సవం నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం నుంచి అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించారు.ఇక్కడి మృత్యుంజయ స్వామి ఆలయంలో వర్షాభావంతో ఈ ప్రాంతాలు తల్లడిల్లుతున్నపుడు ఇక్కడ స్వామికి పూజలు నిర్వహించే వారు.ఎవరైనా ప్రాణాపాయ స్థితిలో ఉన్నపుడు నివృత్తి కోసం పూజలు నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపధ్యంలో సోమవారం శివయ్యకు ప్రీతిపాత్రమైన రోజు కాబట్టి షోడషాభిషేకాలు నిర్వహించారు. స్వామికి పాలు, పంచామృతం, చందనం, విభూది, పచ్చకర్పూరంతో అభిషేకాలు నిర్వహించారు. ఈ అభిషేకాలకు భక్తుల నుంచి విశేష స్పందన వచ్చింది. అనంతరం పలు రకాల సుగంధ పరిమళపుష్పాలు,గజమాలలు, వెండి నాగాభరణలతో శోభాయమానంగా అలంకరించి ధూప,దీపనైవేద్యాలను మహా మంగళ హారతులిచ్చారు.

# 'మహిళా సాధికారత-మహిళ భద్రత ధ్యేయంగా' కుమారి ఆశ మాలవీయ సైకిల్‌యాత్ర

**తిరుపతి, జనవరి 30ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచంలోనే భారతదేశం మహిళలకు అత్యంత సురక్షితమైన దేశం అనే ఇతివృత్తం చాటిచెప్పేలా మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన కుమారి ఆశమాలవీయ సైకిల్‌యాత్ర చేపట్టింది. "మహిళా సాధికారత -మహిళ భద్రత ధ్యేయంగా" సైకిల్ యాత్రను ఒంటరిగానే ప్రారంభించింది. మూడవ ఏట తండ్రిని కోల్పోవడంతో తల్లి రాజుబాయి ప్రోత్సాహంతో ఫిజికల్ ఎడ్యుకేషన్ పూర్తిచేసిన, ఆశ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డు అట్ మౌంటేనీరింగ్‌ను సాధించింది.

# వేదవిశ్వవిద్యాలయం ప్రాంగణం మరింత ఆహ్లాదకరం

**తిరుమల,జనవరి 30 ప్రభాతవార్త ప్రతినిధి:** దేశంలో ఉన్న అన్ని వేదపాఠశాలలకు తలమానికంగా తిరుపతిలోని ఎస్వీ వేదవిశ్వవిద్యాలయాన్ని తీర్చిదిద్దే దిశగా మరింత ఆహ్లాదకరంగా ఉండేలా చూడాలని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య రాణిసదాశివమూర్తికి సూచించారు. వేదవిశ్వవిద్యాలయం ప్రాంగణంలో యజ్ఞవృక్షవాటిక, ఋషుల శిల్పాలతో కూడిన శిలావనం, ఔషధమొక్కలతో ధన్వంతర వనం, నవగ్రహవాటిక, నక్షత్రవనం, తామరచెరువు వంటి వినూత్నమైన అంశాలతో పచ్చదనాన్ని పెంపొందించడం ద్వారా విశ్వవిద్యాలయం ప్రాంగణంలో మరింత ఆహ్లాదకరమైన వాతావరణాన్ని పెంపొందించే అవకాశం కలుగుతుంది. దీనివల్ల వేదవిశ్వవిద్యాలయం ప్రాంగణం మరింతగా వేదసారాన్ని తెలియజెప్పేలా దోహదపడుతుందన్నారు. టిటిడి జెఇఒ సదాభార్గవి, వేదవిశ్వవిద్యాలయం ఉపకులపతి రాణిసదాశివమూర్తితో కలసి టిటిడి ఇఒ ధర్మారెడ్డి విశ్వవిద్యాలయం ప్రాంగణాన్ని తనిఖీ చేశారు.

# దశలవారీగా ఎస్వీయూ పరిధిలోకి దేశంలోని వేదపాఠశాలలు

## ఒకే రకమైన పాఠ్యాంశాలకు కార్యాచరణ

## వేదవిద్య సదస్సులో టిటిడి ఇఒ ధర్మారెడ్డి



**తిరుమల,జనవరి 30ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలోని శ్రీవేంకటేశ్వర వేదవిశ్వవిద్యాలయం పరిధిలోనికి దేశంలోని అన్ని ప్రైవేటు,ప్రభుత్వ వేదపాఠశాలలు దశలవారీగా తీసుకువచ్చే ప్రతిపాదనలు రూపొందిస్తున్నట్లు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. ఇందుకు వేదపాఠశాలలకు చెందిన ప్రతి ఒక్కరూ కృషిచేయాలన్నారు. తద్వారా మన ప్రాచీన జ్ఞానాన్ని ముందుకు తీసుకెళ్లడానికి బలమైన పునాది" అవుతుందని వెల్లడించారు. టిటిడి వేదపాఠశాలలన్నింటిలో ఒకే రకమైన పాఠ్యాంశాలు కలిగి ఉండేలా కార్యాచరణ ప్రణాళికను రూపొందించి, ఎస్వీ వేదవిశ్వవిద్యాలయంకు అనుబంధంగా ఉండేలా తీసుకువస్తామన్నారు. వేద విద్య, పరిపాలన అంశాలపై సోమవారం ఎస్వీ వేదవిశ్వవిద్యాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో టిటిడిజెఇఒ సదాభార్గవి, వేదవిశ్వవిద్యాలయం ఉపకుల పతి రాణిసదాశివమూర్తితో కలసి టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఇఒ మాట్లాడుతూ వేదవారసత్వాన్ని, విజ్ఞానాన్ని భావితరాలకు అందించేందుకు వేదవిశ్వవిద్యాలయం, వేదపాఠశాలల వేదపండితులు అందరూ సమిష్టిగా కృషి చేయాలని ధర్మారెడ్డి పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా ఉన్న టిటిడి వేదపాఠశాలలన్నింటిలో ఒకే రకమైన పాఠ్యాంశాలు కలిగి ఉండేలా కార్యాచరణ రూపొందిస్తున్నామన్నారు.

వేదపాఠశాలల్లో సమస్యల పరిష్కారానికి అకడమిక్ బాడీని ఏర్పాటుచేసి, నెలవారీగా సమావేశాలు నిర్వహించాలని ఇఒ ఆదేశించారు. ఒక్కోడీన్‌కు ఒక్కో సంస్థను కేటాయించి,టిటిడి వేదపాఠశాలలన్నింటీని తనిఖీ చేయాలని ఉపకులపతిని కోరారు.దీనివల్ల ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరించవచ్చని ఇఒ సూచించారు. అంతకుముందు ఎస్వీ వేదవిశ్వవిద్యాలయం, టిటిడి ఆధ్వర్యంలో నడిచే అన్ని వేదపాఠశాలల ప్రిన్సిపాళ్లు పాఠశాలల్లోని విద్యార్థులు బోధన సిబ్బంది అవసరాలు, మౌళిక సదుపాయాలు,ఖాళీగా ఉన్న పలు శాఖల భర్తీలు తదితర సమస్యలను ఇఒ ధర్మారెడ్డికి వివరించారు.


**ఎడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్**

CIN:- U67100MH2007PLC174759

రీటైల్ కేంద్రీయ & నమోదిత కార్యాలయం: ఎడెల్‌వీస్ హౌస్, Off CST రోడ్, కలీనా, ముంబాయి-400098

Edelweiss Asset Reconstruction

**అనుబంధం IV (రూల్-8(1) స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తుల కోసం)**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (యాక్ట్), 2002 క్రింద ఇందు పేర్కొనబడిన సెక్యూర్డ్ క్రెడిటార్ అధీకృత అధికారిగా ఉన్నారు మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క (రూల్ 3) ద్వారా చదువబడే విభాగము 13(12) క్రింద ఇవ్వబడిన అధికారములను నెరవేర్చే నిమిత్తం దిగువ తెలుపబడిన విధంగా రుణగ్రహీతలు తెలుపబడిన బకాయి మొత్తాన్ని ఈ ప్రకటన స్వీకరించిన (60) రోజులలోగా చెల్లించాల్సిందిగా నోటీసు ఇవ్వబడుచున్నారు.

తదుపరి, తెలుపబడిన అప్పగించిన వ్యక్తి ఆర్థిక ఆస్తులను **ఎడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్** వారికి మరియు దాని యొక్క స్వంత/దిగువ పేర్కొనబడిన వివిధ ట్రస్టుల ట్రస్టీ (ఇకపై EARC గా పేర్కొనబడినది) వ్యవహరిస్తున్న వారికి కట్టబెట్టడం జరిగినది. తనఖా ఒప్పందాల ప్రకారముగా, SARFAESI చట్టం, 2002 విభాగము 5 క్రింద, EARC కి నిర్ణయాధికారం ఇవ్వబడినది మరియు అన్ని హక్కులు, టైటిల్ మరియు ఆసక్తిని, సెక్యూరిటీ హక్కులు, గ్యారంటీలు, తాకట్టులు EARC వారికి రుణగ్రహీత పొందిన ఆర్థిక సహాయమునకు బదులుగా సెక్యూర్డ్ క్రెడిటార్ హోదాయందు కట్టబెట్టబడినవి. రుణగ్రహీత బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంట్రెస్టు (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యందు రూల్ 8 ద్వారా చదువదగు చట్టపు విభాగము 13 ఉపవిభాగము (4) క్రింద తెలుపబడిన అధికారములను వినియోగించేందుకుగాను దిగువ సంతకందారు రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలుపబడిన ఆస్తులను ప్రతీదానికి ఎదురుగా తెలుపబడిన తేదీల ప్రకారం స్వాధీనం చేసికొనియున్నారు.

చట్టపు విభాగము 13 ఉపవిభాగము (4) యందలి నిర్దేశితాలను అనుసరించి రుణగ్రహీత లభ్యంగాగల సమయంలోగా తనఖాపెట్టబడిన ఆస్తులను తిరిగి పొందవచ్చును. ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకం తెలుపబడిన ఆస్తికి సంబంధించి ఎటువంటి లావాదేవీలను జరుపరాదని హెచ్చరించడమైనది మరియు ఒకవేళ అలా జరిపిన పక్షంలో **ఎడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్** వారికి దిగువ తెలిపిన బకాయి మొత్తం మరియు తదుపరి వడ్డీ మొత్తాన్ని చెల్లించవలసి ఉంటుంది.

| అప్పగించిన వారి పేరు | ట్రస్టు పేరు | రుణ ఖాతా నెం. | రుణగ్రహీత పేరు & సహ-రుణగ్రహీత(ల) పేరు | బకాయి మొత్తం & డిమాండ్ ప్రకటన తేది | స్వాధీనత తేది | స్వాధీనత తరహా |
| --- | --- | --- | --- | --- | --- | --- |
| PHFL | EARC TRUST SC 438 | HM/0054/H/17/100307 | ఎర్రంశెట్టి నానిబాబు (రుణగ్రహీత), ఎర్రంశెట్టి సత్తిబాబు, ఎర్రంశెట్టి కోటసతి, ఎర్రంశెట్టి పాపమ్మ (సహ-రుణగ్రహీతలు) | రూ.8,93,865.58/- (రూపాయలు ఎనిమిది లక్షల తొంభై మూడు వేల ఎనిమిది వంద అరవై ఐదు పైసలు యాభై ఎనిమది మాత్రమే) & 22/01/2022 | 27.01.2023 | ప్రతీకాత్మక స్వాధీనత |

**ఆస్తి వివరములు:** విశాఖపట్నం, SRO నర్సీపట్నం పరిధిలోని నర్సీపట్నం మండలం, చెట్టుపల్లి గ్రామము & పంచాయతీ యందలి సర్వే నెం.443-3 యందు తనఖాపెట్టబడిన 161.33 చ॥గజములు లేదా 134.871 చ॥మీ॥ల విస్తీర్ణంగల భూమి యందలి 805 చ॥ఫీట్ల RCC ఇల్లు **సరిహద్దులు: తూర్పు:** పంచాయతీ CC రోడ్డు, **పడమర:** ముత్యాల లోవరాజు ఇల్లు, **ఉత్తరం:** ఇంటి త్రిమూర్తులుకు చెందిన ఖాళీ స్థలం, **దక్షిణం:** 30' వెడల్పు రోడ్డు.

ప్రదేశము: విశాఖపట్నం, ఆం.ప్ర.
తేది: 31.01.2023

అధీకృత అధికారి
ఎడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ తరఫున

వార్త

కవులూ రచయితలూ బతికినంత కాలం చచ్చినట్లు పడుండి, చనిపోయిన తర్వాత బతకడం ప్రారంభిస్తారు.

-ముని మాణిక్యం

# ఆర్థిక విధానాలపై ఆత్మపరిశీలనేది?

భారత్ ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా లేన్నట్లు, ఇది మరింత దిగజారే అవకాశాలున్నట్లు ఆర్థికనిపుణుల అంచనాలు ఆందోళన కలిగిస్తున్నాయి. అటుకేంద్రం, ఇటు రాష్ట్రాలు అప్పులఊబిలో దిగబడిపోతున్నాయి. రానురాను పరిస్థితి మరింత విషమించే అవకాశాలున్నట్లు ఆర్థిక నిపుణులు చేస్తున్న హెచ్చరికలను పాలకులు పరిగణనలోకి తీసుకుంటున్నట్లు కన్పించడంలేదు. దేశ వ్యాప్తంగా రాష్ట్రాల పరిస్థితి పరిశీలిస్తే అప్పుల్లో పంజాబ్ అగ్రస్థానంలో ఉంటే, రాజస్థాన్ రెండోస్థానంలో, ఆంధ్రప్రదేశ్ ఐదోస్థానంలోనూ, చివరి స్థానంలో కర్ణాటక ఉన్నట్లుచెప్తున్నారు. భారతేకాదు ప్రపంచవ్యాప్తంగా కూడా అనేక దేశాలు రుణభారంతో క్రుంగిపోతున్నాయి. యేడాదియేడాదికి అప్పులు పెరిగిపోతున్నాయి. 2019తో పోలిస్తే ప్రపంచవ్యాప్తంగా దాదాపు ముప్ఫై శాతంపైగా పెరిగినట్లు అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ నివేదికలో వెల్లడించింది. అయితే కొవిడ్ సంక్షేమ సమయంలో ప్రపంచవ్యాప్తంగా దేశాలు ఆదాయాలను మించి భారీగా అప్పులు చేయాల్సి వచ్చింది. అభివృద్ధి చెందిన దేశాల్లో దాదాపు నలభైవరకు అధికరుణభారాన్ని మోస్తున్నాయని నివేదికలు వెల్లడిస్తున్నాయి. అన్నింటికంటే ముఖ్యంగా వరుసగా కొవిడ్ విజృంభణతో ప్రభుత్వాలపై పెనుభారం పడింది. ప్రజారోగ్య సంరక్షణకు, పేదల ఆర్థికఅవసరాలకు ప్రాధాన్యత ఇవ్వడంతో వ్యయం ఊహించిన దానికంటే రెండురెట్లుగా పెరిగిపోయింది. 2018నాటికి జిడిపిలో 70.44 శాతం ఉన్న రుణభారం 2022 నాటికి 90.6శాతానికి చేరుకున్నది. ఇందులో కేంద్ర రుణాలు 60శాతం కాగా మిగిలినది రాష్ట్రాలవి. దేశంలో సగానికిపైగా రాష్ట్రాలు అప్పులో కూరుకుపోయాయని రిజర్వుబ్యాంకు నివేదికలు వెల్లడిస్తున్నాయి. 2019 మార్చి నాటికి రాష్ట్రాలు చెల్లించాల్సిన అప్పులు దాదాపు 48 లక్షల కోట్లుకాగా మొన్న 2022 నాటికి డెబ్బైలక్షల కోట్లకుపైగా చేరుకున్నాయి. ఇలాగే కొనసాగితే తీవ్ర ఆర్థికమాంద్యానికి దారితీస్తుందని మొన్న ప్రధానితో జరిగిన సమావేశంలో ఉన్నతాధికారులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇక తెలుగు రాష్ట్రాలపరిస్థితికి వస్తే ప్రధానంగా ఆంధ్రప్రదేశ్ పరిస్థితి తీవ్రఆందోళనకరంగా ఉంది. రాబడి కన్నా ఖర్చు పెరిగిపోతుంది. ఆదాయ, వ్యయాల మధ్య ఉన్న అంతరాయం పూడ్చేందుకు పాలకులు మితిమీరిన అప్పులు చేస్తున్నారు. ఇంకొకపక్క ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. మరొకపక్క నిర్మాణాత్మక అభివృద్ధి కార్యక్రమాలు కుంటుపడిపోతున్నాయి. పిట్టను కొట్టా పొయ్యిలో పెట్టా అన్నట్లు నెలనెలా జీతభత్యాలు చెల్లించడమే గగనమైపోతున్నది. ఒకటో తేదీ వస్తున్నదంటే జీతాల డబ్బుకోసం వెతికి ఏఖాతాలో ఉన్నా వెనకా ముందు ఆలోచించకుండా తెచ్చి సరిపెడుతున్నారు. ఇక అప్పిచ్చువారు ఎక్కడున్నారా అని వెతుకుతున్నట్లుగా ప్రభుత్వాల పరిస్థితిఉంది. అప్పులు ఇచ్చేపెద్దలు ఎలాంటి నిబంధనలు విధించినా అప్పులు పుట్టడమేమహాభాగ్యంగా భావించి వాటిని అంగీకరిస్తున్నారు. యేటా ఈ అప్పులకు వేలాది కోట్ల రూపాయలు వడ్డీ రూపేణా చెల్లించాల్సి వస్తుంది. మరొకపక్క కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ఆదాయాన్ని పెంచుకోవడంకోసం అన్నింటిపై పన్నులు వేస్తున్నారు. తాగే విస్కీపైన, చూసే సినిమాపైన పన్నులు పెంచడానికి ఏమాత్రం వెనుకాడడంలేదు. ఇటు ప్రత్యక్ష పన్నుల్లోనూ, అటు పరోక్ష పన్నుల్లోనూ తెలుగు రాష్ట్రాలే అగ్రస్థానంలో ఉన్నాయని చెప్పొచ్చు. వాహన పన్నులు, భూముల రిజిస్ట్రేషన్ పన్నులన్నీ ఎప్పటికప్పుడు పెంచుకుంటూనే ఉన్నారు. కొత్త పన్ను గూర్చి మార్గాన్వేషణ నిరంతరం జరుగుతూనే ఉంది. ఇప్పుడు ఎసిడి అంటూ విద్యుత్ వినియోగదారులపై డిపాజిట్లభారం మోపుతున్నారు. పెరిగిన ధరలతో అటు వ్యవసాయరంగం, ఇటు పారిశ్రామిక రంగాలకు కోలుకోలేని దెబ్బతగులుతుంది. వేలాది పరిశ్రమలు మూతపడ్డాయి. గత రెండేళ్లలో క్రిమిసంహారక మందులు, ఎరువుల ధరలు విపరీతంగా పెరిగిపోవడంతో పెట్టుబడులు ఎక్కువై, గిట్టుబాటుకాక వందలాది మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇక కేంద్ర పాలకులు పెంచిన డీజిల్, పెట్రోల్, గ్యాస్ ధరలతో ప్రజానీకం జీవనం దుర్భరమవుతున్నది. బతుకుభారం మోయలేనంత అసాధ్యంగా పెంచివేస్తున్నారు. ఈ ఆర్థిక భారంతో సామాన్యుల రాబడి మూడుపూటల తిండితినేందుకు సరిపోవడం లేదు. పేద, మధ్యతరగతి వర్గాల్లో కొనుగోలుశక్తి నశించి పొదుపు అదృశ్యమై సంపదంతా సంపన్నవర్గాల జేబుల్లోకి చేరిపోతుంది. అప్పుల్లో కూరుకుపోతున్నామని బాధ్యత కలిగిన నాయకులు ప్రభుత్వంపై విమర్శనాస్త్రాలు సంధిస్తున్నారు. ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెక్కించడానికి పన్నులు పెంచక వేరే మార్గం లేదనే పాలకులవాదనను పరిశీలించాల్సిందే. మారుతున్న పరిస్థితులు, అవసరాలు పెరుగుతున్న ఖర్చుల రీత్యా ముఖ్యంగా అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టేందుకు ఆదాయం పెంచుకోవాల్సిందే. కానీ అవి ప్రజలకు మోయలేని భారం కాకూడదు. కేవలం రాజకీయ ప్రయోజనాల కోసంప్రవేశపెడుతున్న పథకాలవిషయంలో పాలకులు పునరాలోచించాలి. ప్రభుత్వానికి ఆదాయం తెచ్చిపెట్టే ముఖ్యమైన ప్రభుత్వశాఖల్లో నిజాయితీ పరులైన అధికారులను నియమిస్తే రెవెన్యూ రాబడులు మరింతగా పెరిగే అవకాశం ఉందని ఆర్థికనిపుణులే అంటున్నారు. అప్పులు చేయడంకంటే అనవసరపు ఖర్చులు తగ్గించుకొని నిర్మాణాత్మకమైన అభివృద్ధి కార్య క్రమాలు చేపడితే తప్ప ఎన్నివేల కోట్ల అప్పులుతెచ్చినా, మరెన్ని వేల కోట్లరూపా యలు పన్నుల రూపంలో ప్రజ లపై భారం మోపినా ఆర్థిక సంక్షోభం నుండి బయట పడే అవకాశాలు లేవు. ఈ విషయాలన్నీ దృష్టిలో పెట్టుకొని బడ్జెట్ రూపకల్పన చేస్తే కొంతలోకొంతయినా ఈ నష్టాల ఊబి నుండి బయటపడగలుగుతారు.

మర్రి విత్తనమంత చిన్న పద్యంలో మహావృక్షమంత అనుభవాన్ని ఇవ్వగలవాడు మహాకవి.



బైరన్

రచయితల సంఖ్య పెరిగే కొద్దీ పాఠకులు సోమరులుగా మారడం సహజం.



గోల్డ్‌స్మిత్

## ప్రజావాక్కు



### సి.బి.ఐ.విచారణ జరపాలి!

నకిలీ నోట్ల కుంభకోణంలో పట్టుబడిన వైకాపా నాయకురాలు రసపుత్ర రజని గారిని బొందిలి కార్పొరేషన్ డైరెక్టర్ పదవి నుంచి తొలగించారు. అయితే ఆవిడ ముఖ్యమంత్రి సొంత జిల్లాలోనే నిరుద్యోగులకు ఉద్యోగాలుఇప్పిస్తానని, ఇంకా అనేక మోసాలకు పాల్పడినట్లు ఆరోపణలు వస్తున్నాయి. గతంలో ఆవిడకు ఆదర్శ మహిళ పురస్కారం అవార్డు ఇచ్చి ఘనంగా సత్కరించారు. పాలకపార్టీ మీడియాలో విశేష ప్రాచుర్యం కల్పించారు. పాలకపార్టీ పెద్దల సహాయ సహకారాలు లేకుండా అనేక నేరాలకు పాల్పడటం ఒక మహిళకు అసాధ్యం! పదవి నుంచి తొలగించారు కానీ ఆవిడపై కేసులు నమోద చేసి విచారణ జరిపించేందుకు ఎటువంటి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. నేరాల తీవ్ర దృష్ట్యా ఇప్పటివరకు వచ్చిన, వస్తున్న ఆరోపణలపై సి.బి.ఐ విచారణ జరిపించాలి. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కీలక పదవుల్లో ఉన్న నేతల మోసాలు బహిర్గతం కావడం అధికార పార్టీకి కోలుకోలేని దెబ్బ.

-ఉప్పలపాటి రాజా, గంగన్నగూడెం, ఏలూరుజిల్లా

### ఇసుక ప్రహసనం!

రాష్ట్రంలో ఇసుక సరఫరాపై అధికారంలోకి వచ్చిన నాటి నుంచిపాలకుల ఆర్భాటప్రచారం శృతిమించిపోయింది. అంతా పారదర్శకం, అవకతవకల్లేవు. అందరికీ అందుబాటులో ఇసుక అంటూ వారం వారం చిట్‌ఫండ్ కంపెనీ లెక్కన ప్రకటనలు గుప్పిస్తున్నారు. అయితే గత ఆరు నెలలుగా ఇసుక అమ్మకం డబ్బు ప్రభుత్వ ఖజానాకు చేరని వైనం పత్రికల్లో వచ్చింది. దీనిపై పాలకుల్లో ఉలుకూ పలుకూ లేదు. మరోవైపు రాష్ట్ర వ్యాప్తంగా నదీగర్భాల నుంచి అర్ధరాత్రివరకు అక్రమ తవ్వకాలు యధేచ్ఛగా కొనసాగుతున్నాయి. పాలక పార్టీలోనే ఈ అక్రమ దందాల్లోకొట్లాటలు వెలుగు చూస్తున్నాయి. గత ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేసి, బడాయి కబుర్లు చెప్పిన పెద్దలు ప్రస్తుత దుస్థితిపై పెదవి విప్పాలి.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### పాఠశాలల్లో పర్యవేక్షణ అవసరం

ప్రభుత్వ పాఠశాలలను పూర్తి స్థాయిలో పర్యవేక్షణ చేయాల్సిన అవసరంఉంది. చాలాచోట్ల ఆకతాయిలు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాలుగా మార్చుతున్నారు. మద్యం సేవించి విలువైన పాఠశాల సామాగ్రిని ధ్వంసం చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై పోలీసులు చర్యలు తీసుకొని విద్యాలయాల పటిష్టతను కాపాడాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

### అందరూ సహకరించాలి!

వై.ఎస్.వివేకానందరెడ్డి హత్యలో నిజం బయటకు రావాలని ఆరోపణలు ఎదుర్కొంటున్నఅవినాష్‌రెడ్డి, ముఖ్యమంత్రితోసహా ఆయన బంధువర్గం మొత్తం కోరుకుంటున్నారు. ఇప్పటికే హత్య జరిగి నాలుగు సంవత్సరాలు కావస్తున్నది. అనేక అడ్డంకులతో కేసు విచారణ ముందుకు సాగని పరిస్థితుల్లో కోర్టు ఆదేశాల మేరకు కేసు విచారణ పక్క రాష్ట్రానికి బదిలీ అయింది. ఈ పరిణామం అనేక అనుమానాలకు తావిస్తోంది. ఇప్పటికైనా వివేకానంద రెడ్డి బంధువుల కాల్ డేటా మొత్తం లోతుగా విచారిస్తే వాస్తవం బయటకు వస్తుంది. అందుకు సంబంధించిన వారందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి హత్యలో వారి ప్రమేయం లేదని, హంతకులను కాపాడే ప్రయత్నం జరగలేదని నిరూపించుకోవాలి.

-కె.కోటేశ్వరరావు, విశాఖపట్నం

### టిఆర్టీ నోటిఫికేషన్‌పై ఆశలు

ఎనభైవేల ఉద్యోగాల్లో భాగంగా ఇప్పటికే వివిధ ఉద్యోగాలకి ఆర్థికశాఖ అనుమతి ఇవ్వడం నోటిఫికేషన్లు జారీకావడం జరుగుతుంది. కానీ టెట్‌ముగిసి ఎనిమిదినెలలు అవుతున్నా ఉపాధ్యాయ ఖాళీల భర్తీకి టిఆర్టీ నోటిఫికేషన్ జారీకి ఆర్థికశాఖ అనుమతి ఇవ్వకపోవడం వల్ల నాలుగు లక్షల మంది అభ్యర్థులు నిరాశలోఉన్నారు. టీచర్లపదోన్నతులు బదలీలప్రక్రియ రాబోయే 40 రోజుల్లో పూర్తి చేసిన తర్వాత మళ్లీ కొత్తగా టీచర్ల ఖాళీలు వివరాలు వెల్లడిఅవుతాయి. కొత్తఖాళీలకు మార్చ్ లేదా ఏప్రిల్‌లో ఆర్థిక శాఖ అనుమతి ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తే మేలో టిఆర్టీ నోటిఫికేషన్ జారీ అయ్యే అవకాశం ఎక్కువ ఉంది. గత సంవత్సరంక్రితం ఆర్థికశాఖ అనుమతికోసం 9600 పోస్టులతో విద్యాశాఖ అధికారులు ఫైల్‌పంపినారు. ఆఫైల్ ఇప్పటికీ పెండింగ్‌లోఉంది.

-రావుల రామ్మోహన్ రెడ్డి, హైదరాబాద్

### టెట్ నిర్వహించాలి

తెలంగాణ ప్రభుత్వం ఇదివరకు చాలా వరకు నోటిఫికేషన్లను ఇవ్వడంజరిగింది. కావున అదేవిధంగా మరో టెట్‌ను నిర్వహించాల్సిన అవసరంఉంది. డిఎస్సీ, గురుకులాలకు సంబంధించి టిజిటి, పిజిటి రాయాలంటే ఖచ్చితంగా టెట్ అవసరం. కాబట్టి ఎన్‌సిఆర్‌టి ప్రకారం టెట్ అనేది సంవత్సరంగాను రెండుసార్లు నిర్వహించాల్సి ఉంటుంది. కానితెలంగాణఏర్పడినతర్వాత టెట్‌ను 2016, 2017, 2022 మాత్రమే నిర్వహించింది. దీనివలన చాలా మంది అభ్యర్థులు క్వాలిఫై కానీ వారు ఉన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం మరోసారి టెట్ నిర్వహించాలి.

-దేవులపల్లి రమేశ్, హైదరాబాద్

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com


# మూడు ఈశాన్య రాష్ట్రాలు దక్కేది ఎవరికి?

**ఎన్నికలు జరుగుతున్న మూడు ఈశాన్యరాష్ట్రాలలో త్రిపురలో మరొకసారి అధికారాని నిలబెట్టుకొని మేఘాలయ, నాగాలాండ్‌లో బలం పెంచుకోవాలని భారతీయ జనతాపార్టీ ప్రయత్నిస్తుంది. త్రిపురలో తిరిగి అధికారం చేజిక్కించుకోవాలని కమ్యూనిస్టులు మేఘాలయ, నాగాలాండ్‌లో స్థానిక ప్రాంతీయ పార్టీలు తమ ప్రాబల్యాన్ని నిలుపుకోవడానికి వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నాయి. త్రిపుర, మేఘాలయలో తృణమూల్ కాంగ్రెస్ కూడా తన అదృష్టాన్ని పరీక్షించుకోబోతుంది. కానీ ఈ మూడు రాష్ట్రాలలో ఏక ఒక్క రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ తన పూర్వపు బలాన్ని సాధించి నిర్ణయాత్మక శక్తిగా మారే అవకాశం లేకపోవచ్చు.**



డాక్టర్ తిరునావారి శేషు

భారతదేశంలోని ఈశాన్య రాష్ట్రాలు గిరిజన సంస్కృతికి సంప్రదాయాలకు నిలయాలు. భారత్‌కి సరిహద్దు రక్షణ భాగస్వామ్య ప్రాంతాలేకాదు చిన్న రాష్ట్రాలు కావడం వలన రాజకీయ అస్థిరతకు మారుపేరుగా మారిపోయినాయి. ఎనిమిది కీలకమైన ఈశాన్య రాష్ట్రాలు ఒక్కోక రాష్ట్రం ఒక్కొక్క ప్రత్యేకతను కలిగినవే. జనాభా జనసాంద్రత తక్కువగా ఉన్నా, అభివృద్ధిలో వెనుకబడి ఉన్నా, రాజకీయాలకు రాజకీయ పార్టీలకు మాత్రం ఈ ప్రాంతంలో కొదవలేదు. అసాంలో తరుణ్‌గోగోయ్, సిక్కింలో పవన్‌కుమార్ చామ్లింగ్, మేఘాలయ నుండి పిఎ సంగ్మ, నాగాలాండ్‌లో ఎస్‌ఏ జమీర్, త్రిపురలో మాణిక్ సర్కార్, అరుణాచల్ ప్రదేశ్‌లో గెగాంగ్అపాంగ్, మణిపూర్‌లో లాల్ తన్హావాలా లాంటి వారు ఈశాన్య రాష్ట్రాల నుండి భారతదేశ రాజకీయాల్లో తమ ప్రత్యేకతను నిలబెట్టుకున్నవారే. ఒకనాడు కాంగ్రెస్‌కి కంచుకోటగా ఉన్న ఈశాన్యరాష్ట్రాల్లో నేడు ఏఒక్క ఈశాన్య రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేని దయనీయస్థితిలోకి వెళ్లిపోయింది. 2014లో కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఈశాన్య రాష్ట్రాలలో బిజెపి బలం పుంజుకుంటుందనే చెప్పాలి. అసాం, త్రిపుర, మణిపూర్‌లలో బిజెపి సొంతంగా అధికారంలోకి వచ్చింది. అలాగే అరుణాచల్‌ప్రదేశ్ సిక్కిం, నాగాలాండ్, మేఘాలయంలో సంకీర్ణ భాగస్వామ్యం పార్టీగా వ్యవహరిస్తుంది. మిజోరంలో జోరాం తుంగ నాయకత్వంలోని మిజో నేషనల్ ఫ్రంట్ అధికారంలో ఉన్నప్పటికీ ఆపార్టీ కూడా ఎన్‌డిఏ భాగస్వామ్య పక్షంగా ఉండటంతో ఈశాన్య రాష్ట్రాలపై బిజెపి పూర్తిస్థాయిలో పట్టు సాధించింది అనే చెప్పాలి. ప్రస్తుతం ఈశాన్య రాష్ట్రాలలో ప్రాంతీయ పార్టీలు ప్రభుత్వఏర్పాటులో కీలక భాగస్వామ్య పార్టీలుగా మారి రాజకీయాలను ప్రభావితం చేస్తున్నాయి. త్రిపుర, మేఘాలయ, నాగాలాండ్ శాసనసభ ఎన్నికలకు ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసింది. మార్చి 2న ఎన్నికల ఫలితాలు వెల్లడి కాబోతున్నాయి. త్రిపురలో భారతీయ జనతాపార్టీ అధికారంలో ఉంటే మిగతా రెండు రాష్ట్రాలైన మేఘాలయ, నాగాలాండ్‌లో భారతీయ జనతాపార్టీ సంకీర్ణ ప్రభుత్వంలో భాగస్వామ్యపక్షంగా కొనసాగుతుంది. కాబట్టి ఈ మూడు రాష్ట్రాలను తిరిగి బిజెపి, బిజెపి భాగస్వామ్యపక్షాలు నిలబెట్టుకుంటాయా లేక త్రిపురలో లెఫ్ట్‌ఫ్రంట్ మేఘాలయలో తృణమూల్ కాంగ్రెస్ పాగా వేయబోతున్నాయా అనేది ఎన్నికల ఫలితాలు తేల్చబోతున్నాయి. మూడు ఈశాన్యరాష్ట్రాలకు జరుగుతున్న ఎన్నికలలో త్రిపుర శాసనసభ ఎన్నికలు రాజకీయ ప్రాధాన్యత గల ఎన్నికలుగా భావించాలి. ఎందుకంటే 2018లో జరిగిన త్రిపుర శాసనసభ ఎన్నికలలో పాతికేళ్ల వామపక్ష పాలనకు తెరదించి బిజెపి అనూహ్య విజయం సాధించింది. వరుసగా 20 సంవత్సరాలు త్రిపురకు ముఖ్యమంత్రిగా పనిచేసిన మాణిక్‌సర్కార్ నిరాడంబరత, అవినీతిరహిత పాలన అందించినా 2018 త్రిపుర శాసనసభ ఎన్నికలలో ఓడిపోరాటాన్ని కమ్యూనిస్టుపార్టీ జీర్ణించుకోలేపోతుంది. త్రిపురలో కమ్యూనిస్టులు సుదీర్ఘకాలం అధికారంలో ఉండటం వీరి పాలనా కాలంలో త్రిపుర పెద్దగా అభివృద్ధి చెందకపోవడం ఉపాధి, ఉద్యోగ అవకాశాలు మెరుగుపడకపోవడంతో యువతలో ఏర్పడిన సంతృప్తి గిరిజనులలో పట్టుకోల్పోవడంతో కమ్యూనిస్టులకు త్రిపురలో అనూహ్య ఓటమి ఎదురైంది. 2018 ఎన్నికలకు ముందు త్రిపురలో ఒక కౌన్సిలర్‌కానీ వార్డు మెంబర్ కానీ లేని బిజెపి శాసనసభ




ఎన్నికలలో మొత్తం 60శాసనసభ స్థానాలకుగాను 36 స్థానాలలో జయకేతనం ఎగురవేసి అధికారంలోకి రావటం సంచలనమే కానీ ఈ ఐదు సంవత్సరాల బిజెపి పాలనలో ముఖ్యమంత్రి బ్లిపవదేవ్ పేలవ పనితీరు పార్టీలో చెలరేగిన అసమ్మతి భాగస్వామ్య గిరిజన పార్టీ ఐ.పి.ఎఫ్.టితో సఖ్యతను కొనసాగించలేకపోవడంతో ముఖ్యమంత్రిని మార్చినా త్రిపురలో బిజెపి పరిస్థితి మెరుగుపడలేదు. కొత్త ముఖ్యమంత్రి మాణిక్ షా కూడా పరిస్థితిని చక్కదిద్దలేకపోయినారు. బిజెపి భాగస్వామ్యపక్షమైన గిరిజన ప్రాంతాలలో ప్రాబల్యం గల ఇండిజీనియస్ పీపుల్స్‌ఫ్రంట్ ఆఫ్ త్రిపుర ఒంటరిగా పోటీ చేయాలని నిర్ణయించుకోవడం బిజెపి విజయ అవకాశాలను దెబ్బతీసే అవకాశం ఉంది. ఎలాగైనా త్రిపురలో గెలిచి దేశంలో తన ఉనికిని కాపాడుకోవాలని కమ్యూనిస్టులు కాంగ్రెస్‌తో పొత్తుపెట్టుకుని గెలుపుకోసం సర్వశక్తులు ఒడ్డుతున్నారు. గ్రేటర్ తిప్రాల్యాండ్ నినాదంతో ఎన్నికలలో ఒంటరిగా బరిలోకిదిగుతున్న ప్రద్యుత్ మాణిక్యదేవ్ బర్మన్ నాయకత్వంలోని తిప్రామోతా పార్టీ తృణమూల్ కాంగ్రెస్ పార్టీలు బిజెపి కమ్యూనిస్టుల విజయ అవకాశాలను ప్రభావితం చేసే అవకాశంలేకపోలేదు. 1972లో రాష్ట్రంగా ఏర్పాటు అయిన మేఘాలయ రాజకీయ అస్థిరతకు సంకీర్ణ రాజకీయాలకు పెట్టింది పేరు. 60శాసనసభ స్థానాలు ఉన్న ఈ చిన్న రాష్ట్ర రాజకీయాలపై మేఘాలయ ముఖ్యమంత్రిగా లోక్‌సభ స్పీకర్‌గా పనిచేసిన పూర్ణో ఏ సంగ్మ కుటుంబానికి 1988 నుండి బలమైన పట్టు కొనసాగుతుంది. 2018 శాసనసభ ఎన్నికలలో మేఘాలయలో ప్రభుత్వ ఏర్పాటుకి ఏ పార్టీకి మెజార్టీ రాని పక్షంలో ఎన్‌పిపి, యుడిఎఫ్, పిడిఎఫ్, బిజెపిలతో కలిసి మేఘాలయ డెమొక్రటిక్ అలయన్స్ పేరుతో పిఏ సంగ్మా కుమారుడు కాన్‌రాడ్ సంగ్మా ముఖ్యమంత్రిగా ప్రభుత్వం ఏర్పాటు అయింది. కానీ ప్రస్తుతం మేఘాలయ శాసనసభకి జరుగుతున్న ఎన్నికలలో బిజెపి, నేషనల్ పుల్స్ పార్టీలు కూటమిగా కాకుండా ఒంటరిగా పోటీ చేయాలని నిర్ణయించుకోవడం మేఘాలయ మాజీ ముఖ్యమంత్రి ప్రస్తుత ప్రతిపక్షనేత ముకుల్ సంగ్మ తృణమూల్ కాంగ్రెస్‌లో చేరటం వలన టిఎంసి బలపడటంతో మరొకసారి శాసనసభ ఎన్నికలలో ఏ పార్టీకి మెజార్టీ వచ్చే అవకాశం కనిపించడం లేదు. 2018 అసెంబ్లీ ఎన్నికలలో 21 శాసనసభ స్థానాలు గెలిచి ఏకైక పెద్దపార్టీగా నిలిచినా మాజీ ముఖ్యమంత్రి ముకుల్ సంగ్మాతో పాటు అనేకమంది శాసనసభ్యులు పార్టీ ఫిరాయించడం వలన కాంగ్రెస్ పార్టీ బలహీనపడిందనే చెప్పాలి. ప్రధాన పోటీ మాత్రం ఎన్‌పిపి, తృణమూల్ కాంగ్రెస్, బిజెపిల మధ్యనే ఉండే అవకాశం ఉంది. మరొకసారి మేఘాలయలో సంకీర్ణసర్కారు ఏర్పాడే అవకాశం కనిపిస్తుంది. నాగాలాండ్ రాజకీయాలలో ఆది నుండి స్థానిక ప్రాంతీయ పార్టీలదే రాజకీయ ఆధిపత్యం. 2003లో ఏర్పాటు అయిన నాగా పీపుల్స్ ఫ్రంట్ నాగాలాండ్‌లో బలమైన రాజకీయ పార్టీగా కొనసాగుతుంది. 2018 శాసనసభ ఎన్నికలలో 26 శాసనసభ స్థానాలు గెలిచి ఏకైక పెద్దపార్టీగా అవతరించినా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేకపోయింది. ఎన్‌పిఎఫ్ నుండి బయటకు వెళ్లి నేషనలిస్టు డెమొక్రటిక్ ప్రోగ్రెసివ్‌పార్టీ నాయకుడు ప్రస్తుత ముఖ్యమంత్రి నిపురియో బిజెపితో కలిసి సంకీర్ణ సర్కారుని 2018లో ఏర్పాటు చేశారు. తర్వాత జరిగిన పరిణామాలలో ఎన్‌పిఎఫ్ కూడా ప్రభుత్వంలో చేరడంతో రాష్ట్రంలో ప్రతిపక్షంలేని పరిస్థితులు ఏర్పడినాయి. గతంలో ఈ రాష్ట్రంలో ఉనికిలో లేని బిజెపి 2018 శాసనసభ ఎన్నికలలో ఏకంగా 12 శాసనసభ స్థానాలు గెలవడంతో ఈసారి మరిన్నిస్థానాలలో విజయం సాధించిప్రభుత్వ ఏర్పాటులో కీలకం కావాలని భారతీయ జనతాపార్టీ ఆశిస్తుంది. ప్రధాని పోటీ మాత్రం ఎన్‌డిపిపి, ఎన్‌పిఎఫ్ మధ్యలోనే ఉండే అవకాశం ఉంది. 2003 తర్వాత నాగాలాండ్‌లో కాంగ్రెస్ క్రమంగా తన బలాన్ని కోల్పోతుందనే చెప్పాలి. ఎన్నికలు జరుగుతున్న మూడు ఈశాన్యరాష్ట్రాలలో త్రిపురలో మరొకసారి అధికారాని నిలబెట్టుకొని మేఘాలయ, నాగాలాండ్‌లో బలం పెంచుకోవాలని భారతీయజనతాపార్టీ ప్రయత్నిస్తుంది. త్రిపురలో తిరిగి అధికారం చేజిక్కించుకోవాలని కమ్యూనిస్టులు మేఘాలయ, నాగాలాండ్‌లో స్థానిక ప్రాంతీయ పార్టీలు తమ ప్రాబల్యాన్ని నిలుపుకోవడానికి వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నాయి. త్రిపుర, మేఘాలయలో తృణమూల్ కాంగ్రెస్ కూడా తన అదృష్టాన్ని పరీక్షించుకోబోతుంది. కానీ ఈ మూడు రాష్ట్రాలలో ఏక ఒక్క రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ తన పూర్వపు బలాన్ని సాధించి నిర్ణయాత్మక శక్తిగా మారే అవకాశం లేకపోవచ్చు. ●

# కంటి వెలుగుతో అంధత్వ నిర్మూలన

**బొల్లం బాలకృష్ణ**

సర్వేంద్రియానం నయనం ప్రధానంఅంటారుపెద్దలు. అంటేఅన్ని అవయవాలల్లోకెల్లా కన్ను అత్యంత ప్రధానమైంది. మనకు తెలియకుండానే మన కంటికి పలు సమస్యలు వచ్చిఉంటాయి. అవి దీర్ఘకాలికంగా పట్టించుకోకపోయినట్లయితే అవితీవ్రమైన కంటి సమస్యలుగా మారుతాయి. చాలా మంది కంటి ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తుంటారు. ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ గణాంకాల ప్రకారం తెలంగాణా రాష్ట్రంలోని 25 శాతంమంది ప్రజలు కంటిసమస్యలతో బాధపడుతున్నారు. తెలంగాణలో అంధత్వం నిర్మూలన కొరకైతెలంగాణరాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కంటివెలుగు కార్యక్రమం రాష్ట్ర ప్రజలకు ఒకవరం అని చెప్పవచ్చు. కంటివెలుగు పథకం ద్వారా రాష్ట్రంలో కంటిచూపు సమస్యలతో బాధపడుతున్న ప్రజలకు ఉచితంగా వైద్యసేవలు అందించేందుకు ఈ పథకం రూపుదిద్దుకుంది. అంధత్వానికి గురైన అన్నిప్రాంతాల ప్రజలకు, వారు ఎక్కడ నివసిస్తున్నా, ఏమి చేస్తున్నా, ఏ కంటి సమస్య ఉన్నవారైనా, నివారణ మార్గాలను, అత్యున్నత నాణ్యత కలిగిన వైద్యాన్ని ఖర్చులేకుండా అందుబాటులోనికి తేవడమే ఈ పథకం లక్ష్యం. ఈ పథకం ద్వారా ప్రభుత్వ ఖర్చుతో ఉచితంగా రాష్ట్రంలోని అన్ని జిల్లాల ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి, కళ్లద్దాలు, అవసరమైన వారికి శస్త్రచికిత్సలు, మందులను అందచేస్తున్నారు. అన్నివర్గాల ప్రజలకు ఎటువంటి కంటి సమస్యలు ఉన్నా ఉచితంగా వైద్యం అందించే కార్యక్రమం కంటివెలుగు పథకం. ఈ పథకాన్ని మొదటి విడత 15 ఆగస్టు 2018 మెదక్ జిల్లా తూప్రాన్ మండలంలోని మల్కాపూర్‌లో ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు ప్రారంభించారు. మొదటి విడతలో ఈ పథకం కోసం దాదాపు 107కోట్లు కేటాయించారు. మొదటి విడత విజయవంతం కావడంతో రెండో విడతకోసం దాదాపు200కోట్లు కేటాయించి2023 జనవరి18న ఖమ్మంజిల్లాలో ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవానికి తెలంగాణ ముఖ్యమంత్రితోపాటు ఢిల్లీ, పంజాబ్, కేరళ ముఖ్యమంత్రులు కూడా హాజరయ్యారు. జనాభా లెక్కించినట్లుగా ప్రతి ఇంటింటికి సర్వేకార్యక్రమం జరుగుతున్నది. ప్రభుత్వ కార్యాలయాల్లో కూడా క్యాంపులు నిర్వహించాలని ఇటీవల నిర్ణయించారు. ఎటువంటి అవకతవకలు, అక్రమాలకు ఆస్కారం లేకుండా ఆధార్ నంబర్ నమోదు చేసుకొని సర్వేలో గుర్తించిన బాధితులకు పరీక్షలు, ఉచితంగా మందులు, కళ్లద్దాలు ఇవ్వడం నిజంగా గ్రామీణ, పేద ప్రజలకు ఎంతో ఉపయోగకరం. గ్రామాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిగా, పట్టణాల్లో వార్డును పరిధిగా కంటివెలుగు క్యాంపులను నిర్వహిస్తున్నారు. ఈ క్యాంపులో ఒక మెడికల్ ఆఫీసర్, కంటి వైద్యుడు, ఏఎన్ఎంలు, సూపర్‌వైజర్లు, ఆశా వర్కర్లతో కూడిన ఆరు నుంచి ఎనిమిది మందితో కూడిన బృందం సేవలందిస్తుంది. ఈ వైద్యబృందం రోజుకు గ్రామీణ ప్రాంతాల్లో 250 మందికి, పట్టణ ప్రాంతాల్లో 300మదికి కంటి పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ పథకంలో 799 బందాల్లో 940 మంది మెడికల్ ఆఫీసర్లు, వెయ్యి మంది కంటివైద్యనిపుణులు మొత్తంగా 33వేల మంది సిబ్బందిని ఈ కార్యక్రమం కోసం కేటాయించారు. ఈ కార్యక్రమంలో కంటి ఆరోగ్యానికి, రక్షణ చర్యలు కూడా వైద్యసిబ్బంది సూచిస్తున్నది. ఈ కార్యక్రమాన్ని ఆదర్శంగా తీసుకొనిఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వైఎస్సార్ కంటివెలుగు పథకం, ఒడిశా ప్రభుత్వం సునేత్ర అనే పథకాలు రూపొందించాయి. ఇంత మంచి పథకాన్ని మరికొన్ని రాష్ట్రాలు కూడా ప్రారంభించే అవకాశం ఉంది. దేశం మొత్తం కూడా ఈ కార్యక్రమం అమలైతే భారతదేశం అంధత్వరహిత దేశంగా అవతరిస్తుంది. ●

# చైనాకి భారత్ ప్రత్యామ్నాయం అవుతుందా?

**బి. లలితానంద ప్రసాద్**

ఇటీవల జపాన్ ప్రధాని అమెరికా పర్యటన అనంతరం అమెరికా వారికి ప్రధాన వాణిజ్య భాగస్వామిగా జపాన్ని ఉభయ దేశాలు పరిగణిస్తున్నాయి. కానీ కొందరు విశ్లేషకులు అమెరికాకి జపాన్ కన్నా ఇండియాతోనే పటిష్టమైన సంబంధాల ద్వారా ఇండోపసిఫిక్ ప్రాంతంలో భవిష్యత్తు అంతా భారత్ చేతుల్లో ఉన్నట్లుగా అంచనా వేస్తున్నారు. గత ఆర్థిక చరిత్ర అంతా భారత్, చైనాలకు సంబంధించినదిగా ఉండేది. ప్రపంచ బ్యాంకు మారే డాలర్ విలువతో 1980లలో ఇండియా జిడిపి చైనా జిడిపిలో 60శాతం. 2001లో చైనా ప్రపంచ వాణిజ్య సంస్థలోచేరింది. అప్పటికి ఇండియా జిడిపి చైనాతో పోల్చితే 28 శాతం. అనేక సంవత్సరాల అనంతరం 21 శతాబ్దంలో వేగవంతంగా వృద్ధి చెందినా 2021 నాటికి మరింత దిగజారి చైనాతో పోల్చినప్పుడు అది 17శాతం మాత్రమే. జనాభాలో చైనాతో పోటీపడినా, అధిగమించనున్నా, ప్రపంచస్థాయి సైబర్ పరిశ్రమ వృద్ధి చెందినా తయారీ రంగంలో మాత్రం చైనా అగ్రగామిగా ఉండి ఆసియాలోనేగాక ప్రపంచంలోనే సుస్థిరమైంది. ఇండియా వెనుకబడింది. అసమతుల్యవృద్ధి, ఆధునిక రాజకీయ చోదకశక్తిగా ఆధునిక ప్రపంచ రాజకీయాలన్నింటినీ నడిపిస్తోంది. ఇది అనేకుల అవగాహన సామర్థ్యం మించిఉంది. తొలినాళ్లలో బ్రిటన్ తన పారిశ్రామిక విప్లవంతో ఏకకాలంలో తయారీలో ప్రపంచస్థాయి అధినేతగా 19వ శతాబ్దంలో గుర్తింపు పొందింది. మిగతా ఐరోపా, బ్రిటన్‌తో గల అనుసంధానంతో పాశ్చాత్య ఆధిపత్యం విశ్వవ్యాప్తమైంది. జపాన్ పారిశ్రామిక ఆరంభ విజయాలతో 19వ శతాబ్దం చివరికి ఆసియాలోని గొప్పశక్తిమంత సామ్రాజ్యంగా రూపొందింది. కొన్నిసార్లు దాన్ని ఆసియా బ్రిటన్‌గా పిలిచారు. ఈ ప్రాంతీయ ఆదికృత వారి తలకెక్కింది. తల బిరుసుతనం పెరిగింది. అది నిర్మూలన దిశగా సామ్రాజ్యవాదంగా పరిణమించింది. ఆధిపత్యానికై అంగలార్చింది. తహతహలాడింది. తగు రీతిలో పరిణామాలు చవిచూసింది. ప్రస్తుతం జపాన్ స్థానంలో అదే రీతిలోచైనా ఆవిర్భవించింది. అంతేగాక అదేవిధంగా వారి మార్గంలో ప్రాంతీయ ఆధిపత్యానికై ఎడతెగని ప్రయత్నాలు నిరంతరం చేస్తూనే ఉంది. గత 40 సంవత్సరాలలో ఇండియా కూడా చైనా లాగా వృద్ధిరేటు సమంగా సాధించగలిగి ఉంటే అది పది ట్రిలియన్ల డాలర్లకు చేరి ఉండేది. ప్రస్తుత 2.73 ట్రిలియన్లకు బదులుగా, ఈస్థాయి ఆర్థిక వ్యవస్థలో ఇక్కడి సైనిక వ్యయం పరిగణించినప్పుడు కొందరు దౌత్య, ఆర్థికవేత్తలు, ఇండోపసిఫిక్ ప్రాంతంలో చైనా ప్రమాదం ఏమీ లేదు అంటున్నారు. ఈరెండు దేశాల మధ్యసమస్త అంతరాలు ముగియడం ప్రారంభిస్తే అది ప్రాంతీయ ఆధిపత్యాల్లో మార్పుకు దారితీస్తుంది. దానితో చైనా సైతం ప్రపంచ రాకీయాలలో తమ స్థానానికి సంబంధించిన పునర్‌ఆలోచన చేయకతప్పదు. ఆసియాలో చైనా సంపన్నత అగ్రరాజ్యం అమెరికాకు సమస్యకాదు. వారి సమస్యఅంతా ఇండియా పేదరికంలో ఉండటమే. సమీప కాలంలో మధ్యంతర కాలంలో ఆసియా పెద్ద దేశాల నడుమ అసమత్వం



కారణంగా తమ పొత్తుదార్లతో కలిసి చైనా ఆకాంక్షల్ని, శక్తి సామర్థ్యాన్ని నియంత్రణలో ఉంచడమే. వారి శక్తి కేంద్రీకరణ అంతా తాత్కాలిక ప్రమాదంపైగాక మరింతగా దీర్ఘకాల ప్రాతిపదికగా ఉండాలని కొందరు అక్కడ కోరుకుంటున్నారు. ఇండియా అమెరికాలకు అనేక అంశాలలో పరస్పర అంగీకారం లేదు. ఉండకపోవచ్చు. కానీ అమెరికా జాతీయ ప్రయోజనాలు మాత్రం స్థిరంగా ఇండియా వృద్ధితో ముడిపడి ఉన్నాయనేది కాదనలేని వాస్తవం. ఇండియా ఆర్థికసామర్థ్యం ఇంతవరకు ప్రపంచస్థాయి ఇన్ఫర్మేషన్ సాంకేతికతతో కూడుకొని ఉన్నది. బెంగళూరు, హైదరాబాద్ లాంటి పట్టణాలు వీటికి కేంద్రాలైనా అంతిమంగా ఇవన్నీ నూతనఉన్నత, మధ్యతరగతి ఆవిర్భావానికి ప్రేరకాలైనాయి. అయితే సైబర్ సాంకేతికత ఒక్కటే ఇండియాకు అవసరమైన పునరుద్ధానికి సరిపోదు. ఇక్కడ మన పేదరికం గణనీయంగా తగ్గాలన్నా, పూర్తి నిర్మూలన జరగాలన్నా, అంతర్జాతీయస్థాయి అభివృద్ధి దిశగా పయనించాలన్నా చైనా లాగా ఇండియా కూడా ఒక గొప్ప తయారీ శక్తిగా రూపొందించాలి. ఏ సేవారంగం దీనికి ప్రత్యామ్నాయం ఎన్నటికీ కాబోవు. ప్రపంచ బ్యాంకు 2021లో అంచనాల ప్రకారం మనదేశంలో 360 మిలియన్ల పిల్లలు 14 సంవత్సరంలోపు వారు ఉన్నారు. వీరు చైనా కన్నా 112మిలియన్లు ఎక్కువ. ఐటి రంగం వీరిలో బహుకొద్ది మందికి మాత్రమే ఉద్యోగాలు కల్పించగలదు. కోట్లాదిమంది భారతీయ శ్రామికులు ఇంగ్లీష్‌మాట్లాడలేరు. లెక్క ల్లో పరిజ్ఞానం సాపేక్షికంగా తక్కువ. వీరందరికీ తగు శిక్షణలతో పరిశ్రమల్లో పని, వివిధరూపాల ఉపాధి కల్పనలు మాత్రమే దారిద్ర్య నిర్మూలన పరిష్కార మార్గాలు. పెట్టుబడిదారుల గుప్పెట్లో ప్రభుత్వాలు వీటికి ఎంతవరకు సుముఖంగా ఉంటాయనేది ప్రశ్నార్థకం. ప్రపంచమార్కెట్‌కు అనుగుణంగా తయారీ రంగం సంసిద్ధత ప్రయత్నాలు మొదలు పెట్టడానికి ఇంతదాకా ఇండియా పూనుకోలేదు. అరకొర మౌలిక సదుపాయాలు, ఖరీదైన విద్యుత్ సప్లయ్, ప్రేరకరాహిత్య అలసత్వ యంత్రాంగం, సంక్లిష్ట చట్టాలు, సర్వత్ర రాజకీయ జోక్యం, అవినీతి, బంధుప్రీతి, వ్యవస్థల్ని మించి వ్యక్తుల ప్రాబల్యం పెరగడం, సమస్త విలువలరాహిత్యం, సర్వత్ర ద్వంద్వ ప్రమాణాలు, కీలకస్థానాల్లో వారికి దార్శనికతాలోపం, ఉన్నత స్థానాల్లో వారి నడుమ నిరంతరం పరస్పర సంఘర్షణ వైఖరి లాంటివి అనేకం ఆసియా పారిశ్రామికీకరణలో ఇండియాని ముఖ్య భాగ స్వామి కాకుండా నిరోధించాయి. జపాన్, దక్షిణ కొరియా, తైవాన్, సింగపూర్, వియత్నం, చైనాలు అన్నీ ఇండియాని మించిపోయి పోటీలో ముందున్నాయి. ఇండియాకి ఇదంతా అనుకున్నా ప్రస్తుతం దేశీయంగా, అంతర్జాతీయంగా పలు సానుకూల అంశాలు ఉన్నాయి. అంతర్జాతీయంగా అనేక దేశాలు చైనా ఆధారితాన్ని తగ్గించు కోవాలని చూస్తున్నాయి. లేక ఉపసంహారానికి సిద్ధమై ఉన్నాయి. సంవత్సరాల తరబడి జాతీయ రహదారులు, రైల్ రోడ్స్, ఓడ రేవులు లాంటి వాటిపై పెట్టుబడులలో ఆయా నియంత్రణలలో సవరణలు, సంస్కరణలు లాంటి వాటితో దీర్ఘకాల ఆటంకాలను తొలగించే దిశగా పయనిస్తున్నాయి. తద్వారా విదేశీ పెట్టుబడులు ఆకర్షించే అవకాశాలు మెరుగైనట్లు కనిపిస్తున్నాయి. ఒకపక్క మన దేశం దేశీయ పెట్టుబడులను ఆకర్షించడానికి ప్రయత్నిస్తుంది. మరోపక్క అమెరికా విధాన నిర్దేశికులు గుర్తుంచుకోవాలి. ఇండియా ఆర్థిక అభివృద్ధి అమెరికాకి, ఇండో పసిఫిక్ ప్రాంతంలో మరింత కీలకంగా పరిగణించాలి. తదనుగుణంగా వారి విదేశీ వాణిజ్య విధానాలను రూపొందించాలి. ఇది ప్రపంచ నూతన బహుముఖ ఆధిపత్యపోరులో వారికి ఎంతైనా అవసరం. ఇందుకు ఇండియా ఉత్పత్తులు అమెరికా మార్కెట్లో అందుబాటులో ఉండేటట్లు ఉభయ దేశాలు చూడాలి. ●

## రాష్ట్ర సమగ్ర అభివృద్ధి ముఖ్యమంత్రి ఆశయం : ఉపముఖ్యమంత్రి బూడి

మాడుగుల జనవరి 30 ప్రభాతవార్త

రాష్ట్ర సమగ్ర అభివృద్ధి ఆశయంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పని చేస్తున్నారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు అన్నారు. ఈ రాష్ట్రంలో ప్రతి పేద కుటుంబం మాకు ఏ కష్టం వచ్చినా జగన్ బాబు ఉన్నారనే ధీమాతో ఉన్నారనీ ఆయన చెప్పారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ అందుకు నిదర్శనమే మేము గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి వెళుతున్నప్పుడు ప్రజలు ప్రభుత్వానికి బ్రహ్మరథం పడుతూ మా ప్రభుత్వం మా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిండు నూరేళ్ళు హాయిగా ఆరోగ్యంగా ఉండాలని దీవిస్తున్నారన్నారు. మాడుగుల నియోజకవర్గం దేవరాపల్లి మండలం బోయిల కింతాడ సచివాలయం పరిధిలో బోయిల కింతాడ పంచాయితీ శివారు కొత్తూరు గ్రామంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం సందర్భంగా కొద్దిసేపు ఉపముఖ్యమంత్రి విలేకరులతో మాట్లాడారు. గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా జగనన్న ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళి అభిప్రాయాలను తెలుసుకుంటూ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో బోయిల కింతాడ గ్రామ సచివాలయం పరిధిలో ఈ పంచాయితీకు ఇప్పటికే అనేక అభివృద్ధి పనులు నిమిత్తం సుమారు ఆరు కోట్ల యాభై లక్షల రూపాయలు నిధులు మంజూరు చేసి పలు అభివృద్ధి పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా బోయిల కింతాడ శివారు కొత్తూరు గ్రామంలో నాడు–నేడు పథకంలో రూ.18 లక్షలు నిధులతో అంగన్వాడీ భవనాలు పనులు ప్రారంభం చేశారు. ఇంకా కొన్ని అభివృద్ధి పనులు కొనసాగుతూ పూర్తి దశలో ఉన్నాయన్నారు. ఇంకా ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని అత్యవసరంగా గ్రామ పంచాయితీ అభివృద్ధి పనులు కొరకు మరో పది లక్షలు రూపాయలు, జలజీవన్ మిషన్ కింద ప్రతి ఇంటికి త్రాగునీరు అందిచుటకు మొదటి దఫా కింద ఈ గ్రామానికి అయిదు లక్షల రూపాయలు మంజూరు చేసి పనులు పూర్తి చేసి ఇంటింటికి కొళాయి ఇచ్చి ఇంకా అవసరం అయిన మేరకు మరొక ముప్ఫై లక్షలు రూపాయలు మంజూరు చేస్తూ దాదాపుగా రెండు గ్రామాలకు సుమారు ఒక కోటి అరవై లక్షల రూపాయలు నిధులు మంజూరుచేసి తక్షణం పనులు జరిపించడానికి అధికార్లుకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం ప్రతి సమస్యను ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో పరిష్కారం చూపుతామన్నారు. ప్రజలకు మరింత మెరుగైన ఫలితాలు, పరిపాలన, సౌలభ్యం అందించడమే ధ్యేయంగా ప్రణాళికా రూపొందించినట్టు మంత్రి చెప్పారు. ఈ సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో దేవరాపల్లి జడ్పిటిసి కరి సత్యం, మండల పార్టీ అధ్యక్షుడు బూరె బాబురావు, ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి భాస్కరరావు పలువురు ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## సేవ చేయడంలో వున్న తృప్తి అమోఘం



భీమునిపట్నం, జనవరి 30, ప్రభాతవార్త

ఒక స్త్రీ తన కుటుంబాన్ని చూసుకుంటూ ఇతరులు కొరకు తన సమయాన్ని కేటాయించి సాటి మనిషికి సేవ చేయడంలో వున్న తృప్తి అమోఘం.. అద్భుతం. ఆమె పేరు కొయ్య వెంకట లక్ష్మీ ఫౌండర్, ఛైర్‌పర్సన్ కైండ్ హార్ట్ లవ్ ఫౌండేషన్ విశాఖపట్నం జిల్లా, భీమునిపట్నం, తగరపువలసకు చెందిన కొయ్య వెంకట లక్ష్మీ గత 7సం.గా స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు ఎన్నో చేస్తూ ఎంతో మంది ని ఆదరించిన ఆదర్శ మహిళా సేవకురాలు మా మధ్యకు రావడం మాకు ఆనందంగా ఉందని ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ ఆమె చేసిన సేవలను ఫేస్ బుక్ ద్వారా పరిశీలించడం, కరోనా సమయంలో కూడా ప్రాణాలు లెక్క చేయకుండా తన స్నేహితులు సహకారంతో సేవలు అందించారన్నారు. ఆస్తులు వున్న సాయం చేసే అవకాశం వున్న చేయూత ఇవ్వలేని వారు ఎంతో మంది వున్నారని ఏమి లేకపోయినా రోజు కూలీ చేసుకుంటూ ఉన్న దానిలో కొంత సేవకు సమర్పించడం గొప్ప అవకాశం వారి కుటుంబానికి దేవుడు గొప్పగా ఆశీర్వదించాలని ఎన్ని అవాంతరాలు వచ్చిన వెనుకడుగు వెయ్యలేదు. సేవలో ముందుకు సాగిపోతు ఎంతో మందిని సేవలో పాల్గొనేలా చేసింది. గెలిచినప్పుడు వున్న ఆనందం వెల కట్టలేనిది. ఎందుకంటే తన చదువుకొని ఉద్యోగం కోసం ఎదురుచూపులు చూసింది కానీ ఫలితం శూన్యం. ఆనాడు తన తల్లి తండ్రి కూడా ప్రజలకు చేసే సేవా గుణం. నేను కూడా సేవ చేయాలని ఆశ నన్ను ముందుకు నడిపింది. అందరూ సేవ చేసే గొప్ప అవకాశం వుంది అందులో నిలిచే వారు కొంతమంది వుంటారు. గెలిచినప్పుడు మాత్రమే చప్పట్లు కొట్టి స్వాగతించడం అభిమానించడం అసమర్థుడు లక్షణం. గెలవడానికి ప్రయత్నిస్తున్నపుడు వెన్ను తట్టి ప్రోత్సహించడం మేధావి లక్షణం. నేను కైండ్ హార్ట్ లవ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేసే సేవలను గుర్తించి వారికి 2018 నుండి 2023 వరకు ఎంతో మంది 300 వందలకు పైగా అవార్డ్స్, అప్రికేషన్, నేషనల్ రికార్డ్స్, రివార్డ్స్, ప్రశంస పత్రాలు, పురస్కారాలు, నేషనల్ ఇంటర్నేషనల్, వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్, స్టేట్స్, ఆథర్ స్టేట్స్, కంట్రీస్‌లో కూడా ఎన్నో నంది అవార్డులు, రివార్డులు ఇలా ఎన్నో బిరుదులతో నన్ను సత్కరించడం జరిగింది. ఈ నూతన సంవత్సరంలో అభిలాష హెల్ప్ హ్యాండ్స్ వారు హైద్రాబాద్ రవీంద్ర భారతిలో ఈ వారంలో అందుకోవడం జరిగింది. నిన్నటి దినాన సాయంత్రం ఒంగోలు ప్రాంతంలో కే.ఆర్.ఫౌండేషన్ పి.గ్లోరియా స్పెషల్డిప్యూటీ కలెక్టర్, మిస్ ఇండియా హేమ ప్రియ, చౌదరి, పరిషత్ విద్య శాఖాధికారి ప్రకాశం జిల్లా, డాక్టర్ అసోసియేషన్ తెలంగాణ వైస్ ప్రెసిడెంట్ బి.నాగరాజు, కే.బుచేశ్వరరావు లిటిల్ చాంప్స్ అకాడమీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నేషనల్ ఐకాన్ అవార్డు 2023 నేషనల్ బెస్ట్ సర్వీస్ అవార్డ్–2023 సత్కరించడం జరిగింది. మదర్ థెరిస్సా నేషనల్ మహిళ రత్న పురస్కారం దక్కింది. ముఖ్య అతిథులు మధ్య తీసుకోవడం జరిగింది.

## కుష్టువ్యాధి నిర్మూలన అవగాహనతోనే సాధ్యం

### లంబసింగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని మారెమ్మ



చింతపల్లి జనవరి 30 ప్రభాతవార్త


కుష్టు వ్యాధి అంటువ్యాధి కానప్పటికీ వ్యాధి సోకిన వారితో దీర్ఘకాలం కలిసి ఉండడం వలన అంటుకునే వ్యాధి అని లంబసింగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని పి.మారెమ్మ అన్నారు. ప్రపంచ కుష్టు వ్యాధి నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం ఆ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కొమ్మంగి పంచాయితీ రింతాడ గ్రామంలో మల్టీ పర్పస్ హెల్త్ సూపర్‌వైజర్ శ్యాంసన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మల్టీ పర్పస్ హెల్త్ వర్కర్స్, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు ప్లకార్డులతో కుష్టువ్యాధి నిర్మూలనపై నినాదాలు చేస్తూ ఆ వ్యాధి పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారిణి మాట్లాడుతూ కుష్టు వ్యాధి బ్యాక్టీరియా సంబంధిత వ్యాధి అని, నెమ్మదిగా శరీర అవయవాలపై ప్రభావం చూపుతూ నెమ్మదిగా సోకే వ్యాధి అన్నారు. లక్షణాలు బహిర్గతం అయ్యేందుకు సుమారు 20 ఏళ్లు పడుతుందని, ప్రారంభ దశలో గుర్తిస్తే నయం చేసే అవకాశాలు ఉంటాయన్నారు, ముఖ్యంగా ఇది నాడీ, చర్మ వ్యవస్థలపై ప్రభావం చూపుతుందని అన్నారు. అవగాహన ద్వారా ఈ వ్యాధిని నిర్మూలించవచ్చునని ఆమె తెలిపారు. వైద్య ఆరోగ్య సిబ్బంది కాంతామని, సత్యవతి, వికాస్ రాజ్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార ధ్యేయమే గడప గడపకు మన ప్రభుత్వం

యలమంచిలి, జనవరి 30 ప్రభాతవార్త

మున్సిపాలిటీలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా కొత్తపాలెం వచ్చిన ఎమ్మెల్యే రమణమూర్తి రాజు కార్యక్రమం అనంతరం మున్సిపల్ శానిటరీ సచివాలయ కార్యదర్శులతో సమావేశమయ్యారు. ఇటీవలే మున్సిపల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్లు ఆయనకు తెలియజేసిన డస్ట్ బిన్ల పంపిణీ, వాటిలో కొన్నిటిని కొనకుండానే కొనుగోలు చేసినట్లుగా బిల్లులపై సంతకాలు చేసిన విషయం గురించి సోమవారం సమీక్ష నిర్వహించగా సచివాలయ కార్యదర్శులు సమాధానమిస్తూ తమ సచివాలయ పరిధిలో ఎన్ని డస్ట్ బిన్లు పంపిణీ చేశామో తమ వద్ద పూర్తి సమాచారమున్నదని కానీ ఆ సమయంలో ఆడిట్ జరుగుతుందని తమపై అధికారులు సంతకం పెట్టమని చెప్పడంతో పెట్టామనడంతో ఈ విషయంపై మున్సిపల్ కమిషనర్ తోట కృష్ణవేణిని వివరణ అడగగా అది ఇంజనీరింగ్ విభాగ పరిధిలో జరిగిందని బదులిచ్చారు. తదుపరి ఇంజనీరింగ్ విభాగ అధికారిని ప్రశ్నించగా రెండు దఫాలుగా కొనుగోలు చేశారని మొదటిసారి కొనుగోలు చేసిన వాటికే తాను సంతకం పెట్టానని రెండో సారి కొనుగోలు చేసిన డస్ట్ బిన్లకు అప్పటి అధికారి సంతకం పెట్టారని తెలపడంతో ఆగ్రహానికి గురైన ఎమ్మెల్యే తక్షణమే సంబంధిత ఉన్నతాధికారులకు ఫోన్ చేసి ఈ విషయంపై అతి త్వరగా విచారణ జరిపించాలని, తదుపరి చర్యలు తీసుకోవాలని తెలియజేశారు.


## భద్రత ప్రమాణాలు పాటించాలి



యలమంచిలి, జనవరి 30 ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో ఆర్టీసీ బస్టాండ్ ఆవరణ లో విద్యార్థులకు రోడ్డు ప్రమాదాలు గురికాకుండా ఉండడం కోసం తీసుకోవలసిన జాగ్రత్తలు, భద్రత గురించి సోమవారం పట్టణ ఎస్సై పాపి నాయుడు వివరించారు. ద్విచక్ర వాహనంపై ప్రయాణించేటపుడు తప్పనిసరిగా హెల్మెట్లు వాడాలని, డ్రైవింగ్ రూల్స్‌ను పాటించాలని విద్యార్థులకు సూచించారు. ముఖ్యంగా విద్యార్థులు ద్విచక్ర వాహనాలను అతి వేగంగా నడపరాదని దీనివల్ల ప్రమాదాలకు ఎక్కువ ఆస్కారం ఉంటుందని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు ముఖ్యంగా భద్రతా నియమాలను పాటించాలని సూచించారు విద్యార్థి దశ నుండే జాగ్రత్తగా ఉండాలని ముఖ్యంగా తల్లిదండ్రులు ఎన్నో ఆశలు పెట్టుకుని పిల్లలను ఉన్నత స్థానం లో చూడాలని ఉద్దేశంతో ఉంటారని, వారిని ఎటువంటి ఇబ్బందులు పెట్టకుండా వారి ఆశలను పూర్తి స్థాయిలో నెరవేర్చవలసిందిగా ముఖ్యంగా మీ తోటి వారికి కూడా ప్రయాణించేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలు ప్రైవేట్ కళాశాలలు, గవర్నమెంట్ కళాశాలలకు సంబంధించిన విద్యార్థులు, పట్టణ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో గాంధీ వర్ధంతి



నర్సీపట్నం జనవరి 30 ప్రభాతవార్త

జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా సోమవారం నర్సీపట్నం సరస్వతి జంక్షన్ వద్ద గల గాంధీ విగ్రహానికి ఆయన్ స్పాన్ వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ క్యాబినెట్ మెంబర్ వెలగా నారాయణరావు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా దేశానికి గాంధీజీ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ కుసుమంచి వెంకటకృష్ణ, సెక్రెటరీ శిరం లక్ష్మణ్, ట్రెజరర్ చెన్నా హరికృష్ణ, కమిటీ మెంబర్లు పాల్గొన్నారు.

## అన్నా క్యాంటీన్ ప్రారంభించిన ఎన్నారై కోమటి జయరాం

### రాష్ట్రానికి పట్టిన వ్యాధికి ఉత్తమ ఔషధమే చంద్రబాబు నాయుడు -రాష్ట్ర ముఖ్యమంత్రి, పర్యాటక మంత్రిపై తీవ్ర వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రి బండారు



యలమంచిలి, జనవరి 30 ప్రభాతవార్త

ప్రతీ పేదవాడి ఆకలిని తీర్చడం కోసమే టిడిపి జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజల కోసం మంచి పథకం ఏదైనా పెట్టాలని ఆలోచించినప్పుడు కలిగిన ఆలోచనే అన్నా క్యాంటీన్ అని టీడీపీ నాయకులు పేర్కొన్నారు. సోమవారం నియోజకవర్గ కేంద్రమైన యలమంచిలి పట్టణంలో గుఱ్ఱప్ప కళ్యాణ మండపంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎన్నారై, టీడీపీ యూఎస్ఎ కో–ఆర్డినేటర్ కోమటి జయరాం, మాజీ పార్లమెంటు సభ్యులు పప్పల చలపతిరావు, మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మూర్తి, అనకాపల్లి జిల్లా పార్టీ అధ్యక్షులు బుద్దా నాగజగదీశ్వరరావు, పాతపట్నం మాజీ ఎమ్మెల్యే జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లాలం భాస్కర్ రావు, నియోజకవర్గ పరిశీలకులు బొండా జగన్, రాష్ట్ర టీడీపీ కార్యదర్శి ధూళి రంగనాయకులు, జిల్లా మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజులు అన్నా క్యాంటీన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు మంచి ఉద్దేశ్యంతో పేదవారి ఆకలి తీర్చేందుకు గాను అన్నా క్యాంటీన్‌లను కట్టించి వాటి ద్వారా పేద వారికి ప్రతీ మధ్యాహ్నం భోజనం పెట్టాలనే మహోన్నత ఆలోచనతో ఈ పథకాన్ని ప్రారంభిస్తే వైసీపీ ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మటుకు వాటిని మూసివేయించడం దారుణమన్నారు. రాష్ట్ర పర్యాటక మంత్రి రోజాపై తీవ్ర వాఖ్యలు చేశారు. పప్పల చలపతి రావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ ఎన్నికల్లో విజయం సాధించిన నంతరం పేద ప్రజలంతా ఆహారం కోసం ఇబ్బంది పడకుండా ఉండాలన్న ప్రధాన ఉద్దేశ్యంతోనే కేజీ రూ.2లకు బియ్యాన్ని అందించారు. ఎన్టీఆర్ తదుపరి చాలామంది ముఖ్యమంత్రులు పరిపాలన చేపనట్టికి ఏ ఒక్కరు కూడా కిలో రూ.2లకు బియ్యం పథకాన్ని తొలగించలేదన్నారు. అదే విధంగా నారా చంద్రబాబు నాయుడు ఉన్నతంగా ఆలోచించి అన్నా క్యాంటీన్‌లు రూపొందించారని ప్రస్తుత ముఖ్యమంత్రి మటుకు చంద్రబాబు నాయుడు పెట్టిన పథకం అని పేదవారికి పెట్టే భోజనాన్ని ఆపించేయడం ఎంతవరకు సమంజసమన్నారు. అలాంటి మంచి కార్యక్రమాన్ని ఆపేసి డబ్బులు పంచుకుంటూ పోతే ప్రజలు మరలా గెలిపించేస్తారనే భ్రమలో ప్రస్తుత అధికార పార్టీ నేతలు ఉన్నారన్నారు. మాజీ జెడ్పిటిసి సభ్యులు లాలం భాస్కరరావు మాట్లాడుతూ ఎన్నారై కోమటి జయరాం విదేశాలలో ఉంటూ ఇక్కడ పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నారని కొనియాడారు. బుద్దా నాగజగదీశ్ మాట్లాడుతూ ప్రవాసాంధ్రులు అంతా కలిసి ఏదైనా మంచి కార్యక్రమం చేయాలని ఆలోచించుకుని ఆంధ్రప్రదేశ్‌లో ఉత్తరాంధ్ర ప్రాంతంలో పాతపట్నం, యలమంచిలి నియోజకవర్గాలను ఎంచుకుని అన్నా క్యాంటీన్‌లకు నిధులు సమకూర్చి పేద ప్రజల ఆకలి తీర్చలనే మంచి ఉద్దేశ్యంతో ఉన్నారన్నారు. అనంతరం ఎన్నారై టీడీపీ యూఎస్ఎ కో–ఆర్డినేటర్ కోమటి జయరాం మాట్లాడుతూ తమకు ఇంతటి చక్కటి అవకాశం ఇచ్చిన టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలియజేశారు. తామంతా విదేశాలలో ప్రశాంతవంతమైన జీవితాన్ని గడుపుతున్నామని తమ రాష్ట్రం గురించి ఆ లోచిస్తున్నప్పుడు మటుకు ప్రస్తుత ముఖ్యమంత్రి పరిపాలన చూసి ప్రజలు తామే స్వయంగా చేసుకున్న ఖర్మ అని అనుకున్నామన్నారు. రాష్ట్ర ప్రజలు టీడీపీ తరుపున తామెప్పుడు అండగా ఉంటామన్నారు. ప్రజలు ఆకలితో ఉండకూడదు అనే ఉద్దేశ్యంతో అక్కడ చేయాలన్న ఆలోచనతోనే ఈ అన్నా క్యాంటీన్‌ల ద్వారా ప్రజలకు సేవ చేయాలనుకున్నామన్నారు. ఈ సందర్భంగా తన ఆహ్వానాన్ని మన్నించి ఇక్కడ అన్నా క్యాంటీన్‌ల పునః ప్రారంభం కొరకు తమవంతు సహాయాన్ని అందించిన ఇన్‌ఛార్జ్ ప్రగడ నాగేశ్వరరావు, యలమంచిలి సీనియర్ నాయకులు పప్పల చలపతిరావులకు కృతజ్ఞతలు తెలుపు తున్నామన్నారు. కోలుకులూరు విజయ్ బాబు, కొఠారు సాంబశివరావు, కౌన్సిలర్ రామకృష్ణ, పట్టణ టిడిపి అధ్యక్షుడు గొర్లె నానాజీ, కార్యదర్శి రమణబాబు, రాంబిల్లి మండలాధ్యక్షులు దిన్‌బాబు, మాజీ వైస్ ఎంపిపి జి.నాగేశ్వరరావు(శేషు), నాలుగు మండలాల నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## శాంతి దూత మహాత్మా గాంధీకి ఘన నివాళి



గూడెంకొత్తవీధి జనవరి 30 ప్రభాతవార్త

గూడెంకొత్తవీధి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ బోయిన కుమారి మాట్లాడుతూ మహాత్మా గాంధీ ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని, శాంతి ద్వారా మాత్రమే ఏమైనా సాధించవచ్చు అని అహింసా మార్గాన్ని అవలంబించి, దేశానికి స్వతంత్రం తెచ్చిన ఘనత మహాత్మా గాంధీ వరిస్తుందని అందుకే ఆయన జాతిపిత అయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు కోర్ర సుభద్ర, బుజ్జిబాబు ఎంపీటీసీ పసుపులేటి నాగమణి, వైసిపి యువత అధ్యక్షుడు వంతల అరుణ్ కుమార్, డిడిఓ సెక్రెటరీ ముక్కలి రమణ, బోయిన వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## లోకేష్ యువగళం పాదయాత్రతో ప్రయోజనం ఏమిటి?

### తెలుగుదేశం పార్టీ నాయకులు ఆత్మ విమర్శన చేసుకోవాలి : వైసిపి మండల అధ్యక్షుడు బొబ్బిలి లక్ష్మణ్



గూడెంకొత్తవీధి జనవరి 30 ప్రభాతవార్త

గూడెంకొత్తవీధి తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర వల్ల ఒరిగేదేమీ లేదని తెలుగుదేశం పార్టీ నాయకులు ఆత్మ విమర్శన చేసుకోవాలని గూడెంకొత్తవీధి మండల వైసిపి అధ్యక్షుడు బొబ్బిలి లక్ష్మణ్ మీడియాతో అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సంక్షేమ పథకాలు అందిస్తూ నేరుగా ప్రజల ఖాతాలోకే నగదు జమ చేస్తున్న ప్రభుత్వం ఒక్క వైసీపీ ప్రభుత్వమేనని తెలుగుదేశం పార్టీ హయాంలో ఇచ్చిన హామీల్లో సగం హామీలు కూడా గత తెలుగుదేశం ప్రభుత్వం నెరవేర్చలేకపోయిందని ఇప్పుడు చేస్తున్న పాదయాత్ర వల్ల ప్రయోజనం ఏమిటి అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ వసుపరి ప్రసాద్, చింతపల్లి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ విరోజి త్రిమూర్తులు బొబ్బిలి లక్ష్మణ్‌తో పాటు మీడియా సమావేశంలో పాల్గొన్నారు.

## గిరిజన ఆశ్రమ పాఠశాలలలో విద్యాశాఖ అధికారి తనిఖీలు

### విద్యా విధానం గురించి ఆరా తీస్తూ మెనూ అమలు పరిశీలన



గూడెంకొత్తవీధి జనవరి 30 ప్రభాతవార్త

గూడెంకొత్తవీధి మండల కేంద్రంలో ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలలో విద్యాశాఖ అధికారి రమేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రవీణ్ ప్రకాష్ ఆదేశాల మేరకు జిల్లాలో పాఠశాలలను పర్యటించి విద్యార్థుల విద్యా విధానం గురించి ఆరా తీశారు. నేరుగా విద్యార్థులు వద్దకు వెళ్లి చదువు తీరుపై ప్రశ్నించారు. పదవ తరగతి విద్యార్థులు శత శాతం ఉత్తీర్ణత సాధించేలాగా ఉపాధ్యాయులు కృషి చేయాలని ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఉత్తీర్ణత కనబరచాలని అన్నారు. క్రమశిక్షణతో కూడిన విద్యను అందించడంలో ఉపాధ్యాయుల పాత్ర ప్రాముఖ్యమైనదని దానిపై ఉపాధ్యాయులు దృష్టి సారించాలని తగు సూచనలు ఇచ్చారు. ఉపాధ్యాయులందరూ నిర్దేశిత సమయంలో పాఠశాలలకు చేరుకొని విద్య బోధన లోటుపాట్లను సరిదిద్దాలని తెలిపారు. అనంతరం విద్యార్థులకు పెట్టే భోజన మెనూని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి చంద్రశేఖరరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముక్కలి గణేశ్వరరావు, సిఆర్‌పి దేవేంద్ర, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## చిరుధాన్యాల కొనుగోలుకు గ్రూపులు ఏర్పాటు : ఏవో మధుసూదన్‌రావు



గూడెంకొత్తవీధి జనవరి 30 ప్రభాతవార్త

గూడెంకొత్తవీధి రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలను అనుసరించి గూడెంకొత్తవీధి మండలం లక్కవరపుపేట పంచాయితీ కొత్తపాలెం గ్రామంలో అంతర్జాతీయ చిరుధాన్యాల 2023వ సంవత్సరంలో భాగంగా చిరుధాన్యాలు రాగులు, సామాలు, కొర్రలు, పంటలపై మండల వ్యవసాయ అధికారి మధుసూదన్‌రావు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జీకేవీధి మండలం మొత్తం చిరుధాన్యాలు 495 హెక్టార్లు విస్తీర్ణంలో రైతులు పండించారని లక్కవరపుపేట పంచాయితీ ఎల్.కొత్తపాలెం గ్రామంలో క్లస్టర్ ఏర్పాటు చేయనున్నట్టు 250 ఎకరాల పంట ఒక క్లస్టర్‌కు నియమింప బడుతుందని తెలిపారు. చిరుధాన్యాల పండించడం ద్వారా అత్యధిక పోషక విలువలతో పాటు అనేక అధిక దిగుబడులు సాధించడానికి అవకాశం ఉంటుందని, దానితో రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ఎంతగానో దోహద పడుతుందని అన్నారు. పండించిన పంటలను మండల వ్యవసాయ కార్యాలయంలో కొనుగోలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. చిరుధాన్యాలలో ఇంద్రావతి అనే రకం అత్యధిక మేలైన రకంగా తెలియజేశారు. చిరుధాన్యాల పంటకు ఫార్మర్ ప్రోడక్ట్ ఆర్గనైజేషన్ ఏర్పాటు చేయనున్నట్లు అన్నారు.

## నర్సీపట్నంలో బహుజన సమాజ్ పార్టీ భారీ ర్యాలీ



నర్సీపట్నం జనవరి 30 ప్రభాతవార్త

బహుజనుల రాజ్యాధికారమే ధ్యేయంగా రాష్ట్ర వ్యాప్తంగా జనవరి 26 నుండి వివిధ జిల్లాల్లో తలపెట్టిన బహుజనుల చైతన్య కార్యక్రమంలో భాగంగా నర్సీపట్నంలో సోమవారం సాయంత్రం అనకాపల్లి జిల్లా బహుజన సమాజ్ పార్టీ ఆధ్వ ర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. రాజ్యాంగ పరిరక్షణ కొరకు రాజ్యాధికారాన్ని సాధిద్దాం.. మనువాద మతోన్మా దులను అధికారంలోకి రాకుండా చేయడమే మన కర్తవ్యం, పాలితులుగా ఉన్న ప్రజలు పాలకులుగా మారాలి, బహుజనులు భారతదేశాన్ని పరిపాలించడమే ఏకైక లక్ష్యం అంటూ ర్యాలీ అధ్యంతం నినా దాలు చేశారు. పెద్ద బొడ్డేపల్లి బ్రిడ్జి నుండి శ్రీకన్య సెంటర్, అబిడ్ సెంటర్, ఏరియా ఆసుపత్రి మీదుగా సిబిఎం కాంపౌండ్ చేరుకుంది. అనంతరం బహిరంగ సభ జరగనుంది. ఈ బహిరంగ సభలో బహు జన నాయకులు బహుజనులను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఈ ర్యాలీలో బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు బక్కా పరంజ్యోతి, మాజీ ఎమ్మెల్యే, బీఎస్పీ సీనియర్ నాయకుడు లకే రాజారావు, కోశాధికారి కాకి ప్రసాద్, అనకాపల్లి జిల్లా ఇన్‌చార్జ్ బొట్టా నాగరాజు, నర్సీపట్నం నియోజకవర్గ కార్యదర్శి కొల్లు గంగాధర్, పలువురు బహుజనులు పాల్గొన్నారు.

## స్పందన ఫిర్యాదులు సత్వర పరిష్కారం : నర్సీపట్నం ఆర్డీవో జయరాం



నర్సీపట్నం జనవరి 30 ప్రభాతవార్త

స్పందనలో వచ్చే ఫిర్యాదుల సత్వర పరిష్కారం చూపుతామని నర్సీపట్నం ఆర్డీవో జయరాం అన్నారు. సోమవారం ఆర్డీవో కార్యాలయంలో స్పందన కార్యక్రమం నిర్వహించి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ స్పందన కార్యక్రమానికి వస్తున్న ఫిర్యాదులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలన్నారు. రైతులు పొలాలు తాకట్టుపెట్టుకొని బాధలు పెడుతున్న వారిపై చర్యలు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న నర్సీపట్నం ఎమ్మెల్యే



నర్సీపట్నం జనవరి 30 ప్రభాతవార్త

నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ సోమవారం కుటుంబ సమేతంగా తిరుమల తిరుపతి వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, జగన్ పరిపాలనలో ప్రజలకు మరింత మేలు జరగాలని, దానికి దేవుడు ఆశీస్సులుతో పాటు ప్రజలు మా కెప్పుడు తోడుంటారని తెలిపారు. ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్, సతీమణి కళావతి, కుమారులతో కలిసి వెంకటేశ్వరస్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.

## సిసి రోడ్ల నిర్మాణాలను పరిశీలించిన జనసేన కౌన్సిలర్ సౌజన్య



నర్సీపట్నం జనవరి 30 ప్రభాతవార్త

నర్సీపట్నం మున్సిపాలిటీ 9వ వార్డులో జరుగుతున్న సిసి రోడ్ల నిర్మాణాలను ఆ వార్డు జనసేన కౌన్సిలర్ అద్దేపల్లి సౌజన్య సోమవారం పరిశీలించారు. ఆర్థిక సంఘం నిధులతో మంజూరైన ఈ రోడ్ల నిర్మాణాలు చురుగ్గా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా సౌజన్య రోడ్డు నిర్మాణాలను పరిశీలించడంతో పాటు రోడ్డు నిర్మాణ పనులను నాణ్యతగా చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన టౌన్ అధ్యక్షులు అద్దేపల్లి గణేష్ ఉన్నారు.

## నర్సీపట్నం ప్రాంత ప్రజలకు అందుబాటులోకి ఎంఆర్ఐ స్కాన్



నర్సీపట్నం జనవరి 30 ప్రభాతవార్త

శ్రీకర్ స్కాన్ అండ్ డయాగ్నసిస్ మెడికల్ ల్యాబ్ వ్యవస్థాపకుడు డా.మహేష్ ఆధ్వర్యంలో 1.5టి.ఎంఆర్ఐ స్కాన్‌ను నర్సీపట్నం ప్రాంత ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. ఆదివారం ప్రముఖ కార్డియాలజిస్ట్ డా.అబ్బాయి అత్యాధునికమైన ఎం.ఆర్.ఐ స్కాన్ సెంటర్‌ను ప్రారంభించారు. అనకాపల్లి జిల్లాలోనే ప్రప్రథమంగా ఈ అత్యాధునిక స్కాన్ సెంటర్‌ను నర్సీపట్నంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డా.అబ్బాయి మాట్లాడుతూ నర్సీపట్నంలో ఎంతో మంది నిష్ణాతులైన వైద్యులు ఉన్నారని ఇన్వెస్టిగేషన్ ప్రక్రియలో ముఖ్యమైన ఎంఆర్ఐ స్కాన్ అందుబాటులో లేకపోవడంవల్ల పేషంట్లు తప్పనిసరి పరిస్థితుల్లో విశాఖపట్నం వెళ్లి స్కాన్ చేయించుకోవలసి వచ్చేదని, ఆందోళనకర పరిస్థితుల్లో ఉన్న పేషంట్‌కు సమయం వృధా అవ్వడం వల్ల ఇబ్బందికర పరిస్థితి ఏర్పడేదని అన్నారు. ఇప్పుడైతే ఎమ్మార్ స్కాన్ నర్సీ పట్నంలో అందుబాటులోకి రావడం ఎంతో ఆనందదాయకమన్నారు. నర్సీపట్నం చరిత్రలో ఇది ఒక వైద్య విప్లవమని, నర్సీపట్నంలో స్థానికంగానే మరింత మెరుగైన వైద్యసేవలు అందించడానికి వీలు కలిగిందన్నారు. స్కాన్ సెంటర్ వ్యవస్థాపకులు డా.మహేష్ మాట్లాడుతూ నర్సీపట్నం పరిసర ప్రాంత పేద ప్రజలకు అతి తక్కువ ఖర్చుతోనే సేవలందిస్తామని వెల్లడించారు. ముఖ్యఅతిథి ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ గొలుసు నరసింహమూర్తి, కౌన్సిలర్లు కోనేటి రామకృష్ణ, చింతకాయల రాజేష్, జడ్పిటిసి సుకల రమణమ్మ, పీసీసీ సభ్యుడు మీసాల సుబ్బన్న, సీనియర్ వైద్యులు డా.రాజశేఖర్, కార్యక్రమ సంధానకర్త డా.అధికారి గోపాలరావు డా.శ్రీదేవి, డా.కృష్ణ సుమంత్ పాల్గొన్నారు.

## స్వయంభు హుండీ ఆదాయం రూ.1,94,000

చోడవరం జనవరి 30 ప్రభాతవార్త

చోడవరంలో గల శ్రీ స్వయంభు విఘ్నేశ్వర స్వామి ఆలయంలో సోమవారం హుండీ లెక్కింపు నిర్వహించారు. రెండు నెలల పదిహేను రోజులకు గాను 1,94 వేల 814 ఆదాయం వచ్చినట్టు అధికారులు గుర్తించారు. ఆలయ ప్రాంగణంలో అనకాపల్లి దేవదాయశాఖ తనిఖీదారు ఎం.శ్రీధర్ పర్యవేక్షణలో స్థానిక దేవాదాయశాఖ కార్య నిర్వహణ అధికారి ఎస్వి సత్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో గత ఏడాది నవంబర్ 18 నుంచి ఈ ఏడాది జనవరి 30 వరకు రెండు హుండీలను లెక్కించారు. ఆలయ అర్చకులు శ్రీవారి సేవకులు పాల్గొన్నారు.

## ఘనంగా బాల నాగమ్మ పేరంటాలు తీర్థ ఉత్సవం

మాడుగుల, జనవరి 30 ప్రభాతవార్త

చీడికాడ మండలం బైలపూడి గ్రామంలో బాల నాగమ్మ పేరంటాలు తీర్థ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవానికి మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు పైలా ప్రసాదరావు హాజరై అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పైలా వెంట సర్పంచ్ జాజిమొగ్గల సత్యనారాయణ, జాజి మొగ్గల వెంకటరమణ, జాజిమొగ్గల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## మోదమ్మ తీర్థ పోస్టర్ను ఆవిష్కరించిన బూడి

మాడుగుల జనవరి 30 ప్రభాతవార్త

మాడుగుల మండలం ఎం.కోడూరు గ్రామంలో వేంచేసియున్న శ్రీ మోదకొండమ్మ అమ్మవారి తీర్థ మహోత్సవం ఫిబ్రవరి 5న నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించి సోమవారం ఉపముఖ్య మంత్రి బూడి ముత్యాలనాయుడు తారువా క్యాంపు కార్యాలయంలో ఉత్సవ పోస్టర్ను ఆవిష్కరించారు. పండుగ ఘనంగా జరుపుకోవాలని గ్రామ పెద్దలను కోరారు. తీర్థ మహోత్సవానికి హాజరు కావా ల్సిందిగా కమిటీ ప్రతినిధులు ఉపముఖ్యమంత్రిని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం అధ్యక్షుడు గొల్లవిల్లి సంజీవరావు, మాజీ అధ్యక్షుడు పడాల అప్పలనాయుడు, ఉత్సవ కమిటీ ప్రతినిధులు చింత వెంకటనారాయణమూర్తి, పడాల అప్పలరాజు, డైరీ డైరెక్టర్ శర్మ రెడ్డి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ముగ్గుల పోటీలు, ఎడ్ల బండ్లు పోటీలు, రేసుగుర్రం పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అదేరోజు మధ్యాహ్నం ఆలయం వద్ద అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఉత్సవ కమిటీ తెలిపింది. గ్రామ సర్పంచ్ గొల్లవిల్లి సంజీవరావు దంపతులు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తారని తెలిపారు. ఉత్సవానికి జయప్రదం చేయాలని కోరుతున్నారు.

## బదిలీపై వెళ్తున్న హెల్త్ అసిస్టెంట్‌కు ఘనంగా వీడ్కోలు

పాడేరు, జనవరి30,ప్రభాతవార్త

మినుములూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని డోకులూరు సచివాలయంలో గత ఎనిమిది సంవత్సరాలుగా పని చేసిన కాంట్రాక్ట్ హెల్త్ అసిస్టెంట్ కొర్ర జగన్నాథం హెల్త్ అసిస్టెంట్ల సాధారణ బదిలీ ప్రక్రియలో భాగంగా డోకులూరు సచివాలయం నుండి పెదబయలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అడుగులు పుట్టు సచివాలయానికి బదిలీ అయింది. దీంతో డోకులూరు సచివాలయం పరిధిలోని గొట్టిపల్లి చర్చి వద్ద స్థానిక ఎఎన్ఎం పుష్ప, హెల్త్ అసిస్టెంట్ లక్ష్మణరావు, ఆశ వర్కర్లు, సిహెచ్ డబ్ల్యూలు కన్నీటి పర్యంతమై వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మినుములూరు వైద్యాధికారి డా.వి.ప్రవీణ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్నాధం ఉత్తమమైన వైద్య ఆరోగ్య సేవలు ఈ ప్రాంతంలోని గిరిజన ప్రజలకు అందించారన్నారు. సభాధ్యక్షత వహించిన యూనియన్ నాయకులు శెట్టి నాగరాజు మాట్లాడుతూ కాంట్రాక్ట్ ఉద్యోగులు ప్రజలతో మమేకమై అతి మారుమూల గ్రామాల్లో గిరిజనులకు ఉత్తమ ఆరోగ్య సేవలు అందిస్తున్నారణడానికి ఈ వీడ్కోలు సభ ఒక నిదర్శనం అని, తోటి ఉద్యోగుల పట్ల, గ్రామాల ప్రజలపట్ల స్నేహాభావంతో, ఒక కుటుంబ సభ్యుడిలా ఒదిగి వుండే గుణం హెల్త్ అసిస్టెంట్‌కే సాధ్యమని మిత్రుడు జగన్నాధం నిరూపించుకున్నారన్నారు. స్థానిక సర్పంచ్ కురాబోయిని సన్నిబాబు, సిహెచ్ ఓ అన్నపూర్ణ, హెచ్‌వి వరలక్ష్మి, సరోజిని, ఎఎన్ఎం భాగ్యవతి, బుజ్జి, ఆశ వర్కర్స్, సిహెచ్‌డబ్ల్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ట్రైకార్ చైర్మన్ శతక బుల్లిబాబును పరామర్శించిన ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి



పాడేరు, జనవరి30,ప్రభాతవార్త

ట్రైకార్ చైర్మన్ శతక బుల్లిబాబు మాతృమూర్తి శతక కొండమ్మ మూడురోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. ఆ సమయంలో పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి అందుబాటులో లేకపోవడంతో అంత్యక్రియలకు రాలేకపోయారు. దీంతో సోమవారం ట్రైకార్ చైర్మన్ స్వగ్రామమైన సుకురుపుట్టు గ్రామంలో ఉన్న శతక బుల్లిబాబు నివాసానికి వెళ్లి ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి పరామర్శించారు. అలాగే చైర్మన్ బుల్లిబాబును, కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించి సంతాప సానుభూతి తెలియజేశారు.

## సమస్యలు పరిష్కారం చేయలేకనే, దీక్షలు భగ్నం

### ప్రజా సంఘాల ఐక్య వేదిక నేతల ఆగ్రహం -అక్రమ అరెస్టులను ఖండిస్తూ, నేడు నిరసన

### ప్రజాసంఘాల ఐక్యవేదిక -అక్రమ అరెస్టులకు ఖండిస్తూ ఫిబ్రవరి 1 తేదీన విద్యాసంస్థల బంద్

పాడేరు,జనవరి 30,ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఐటీడీఏ ఎదురుగా 43 రోజులుగా కొనసాగుతున్న శాంతియుత రిలే నిరాహార దీక్షలను పోలీసులు భగ్నం చెయడం అప్రజాస్వామికమని ఐక్యవేదిక కన్వీనర్ కూడ రాధాకృష్ణ, కో–కన్వీనర్ ప్రభుదాస్, గ్రీన్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మ పృథ్వీరాజ్, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు పాలికి లక్కు, గిరిజన సంఘం నాయకులు బుజ్జన్న, ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు ఎల్.సుందరరావు, లత, బి.నరేష్, స్వరూప, లలిత, అరుణ పేర్కొన్నారు. వారు మాట్లాడతూ సమస్యలు పరిష్కారం చేయలేకనే దీక్షలు భగ్నం చేశారని, ఉద్యమాలను అణిచి వేయడానికి ఉన్న శ్రద్ధ గిరిజన విద్యార్థుల మరణాల నివారణకు, గిరిజన సమస్యల పరిష్కారానికి పెట్టివుంటే బాగుండేదన్నారు. న్యాయబద్ధంగా శాంతియుతంగా కొనసాగుతున్నటువంటి రిలే నిరాహార దీక్షలు ఎలా భగ్నం చేస్తారని కనీసం నిరసన తెలుపుకునే అవకాశం కూడా లేకుండా చెయ్యడం వైసీపీ ప్రభుత్వానికి తగదని, అక్రమ అరెస్టులు ఖండిస్తూ ప్రజాసంఘా ఐక్యవేదిక డిమాండ్ల పరిష్కారానికి జనవరి 31న అన్ని మండలాల్లో జరిగే నిరసనలో పాల్గొవాలని ఫిబ్రవరి1న విద్యాసంస్థల బందుకు పిలుపునిస్తున్నట్టు ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు తెలిపారు. విద్యార్థి మరణాలపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని విద్యార్థి మరణాలపై విచారణ జరిపించాలని ప్రజా సంఘాల ఐక్యవేదిక డిమాండ్ చేసింది.

## ఇంటి వద్ద యోగ శిక్షణ సంప్రదించండి



చోడవరం జనవరి 30 ప్రభాతవార్త

యోగ కేంద్రానికి వెళ్లి యోగ నేర్చుకోలేని వారికి ఇంటి వద్ద శిక్షణ ఇచ్చేందుకు చోడవరం యోగా శిక్షణ కేంద్రం నిర్ణయించింది. అవసరమైన వారు తమను సంప్రదించవచ్చని యోగ గురువు పుల్లెట్ సతీష్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ చోడవరంలో యోగా కేంద్రం స్థాపించి సుమారు 20సం.ల నుండి అందరికీ యోగాని అలవాటు చేసి ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఆనందంగా జీవించుటకు ప్రయత్నం చేస్తు న్నామ న్నారు. అలాగే చోడవరంలో యోగా కేంద్రానికి రాలేని వాళ్లకి ఇంటికి వెళ్లి యోగ నేర్పడానికి ప్రయత్నం చేస్తున్నామని, కాబట్టి యోగ నేర్చుకోవాలని ఆసక్తి ఉన్నవారు సంప్రదించవలసిందిగా కోరుతున్నారు.

## మారినాయుడు యువతకు ఆదర్శం

మాడుగుల జనవరి 30 ప్రభాతవార్త



జాతీయ స్థాయి బాడీ బిల్డింగ్ పోటీల్లో విశేష ప్రతిభ కనబరిచిన నమ్మి మారినాయుడు నేటి యువతకు ఆదర్శమని మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు పైల ప్రసాదరావు కొనియాడారు. అంతర్జాతీయ క్రీడా పోటీల్లోనూ రాణించాలని ఆకాం క్షించారు. చీడికాడ మండలం అడివిల అగ్రహారం గ్రామానికి చెందిన నమ్మి మారినాయుడు ఇటీవల జరిగిన బాడీ బిల్డింగ్ పోటీల్లో జాతి స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచారు. యాదవ సంఘం ఆధ్వర్యంలో మండలంలో చినగోగాడు గ్రామంలో సోమవారం నిర్వహించిన మారినాయుడు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పైలా మాట్లాడుతూ మాడుగుల నియోజక వర్గానికి జాతీయ స్థాయి గుర్తింపు తీసుకొచ్చిన మారినాయుడు యువతకు ఆదర్శంగా నిలిచారని అన్నారు. టిడిపి నాయకులు, మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్, జాతీయ యాదవ సంఘం నాయకులు, అన్న రామచంద్ర రావు, గురవయ్య, రాష్ట్ర నాయకులు బరిని కాన బాబురావు, గంటా శ్రీరామ్ ఝూన్సీ పాల్గొన్నారు.

## వాసవి యూత్ ఆధ్వర్యంలో గాంధీ వర్ధంతి వేడుకలు



చోడవరం జనవరి 30 ప్రభాతవార్త

మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా సోమవారం చోడవరం వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో గాంధీ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా చోడవరం ప్రేమ సమాజంలో గాంధీ విగ్రహానికి పూల మాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా అంతర్జాతీయ ప్రోగ్రాం కోఆర్డినేటర్ యలమర్తి శైలజ, ప్రేమ సమాజం ప్రెసిడెంట్ పూసర్ల రాంబాబు, ప్రేమ సమాజం సెక్రెటరీ ప్రసాద్ రాజు పాల్గొన్నారు. యూత్ క్లబ్ ప్రెసిడెంట్ కొల్లూరు మణికుమార్, సెక్రెటరీ కేతవరపు రామకృష్ణ, ఫాస్ట్ ప్రెసిడెంట్స్ ఉప్పల కృష్ణా, ఉప్పల చిరంజీవి లింగ గుప్తా, విజేపిస్ ఇన్‌చార్జ్ బత్తుల శ్రీనివాస్, యూత్ క్లబ్ డైరెక్టర్స్ యూత్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. సభ్యులందరూ గాంధీ విగ్రహానికి పువ్వులు సమర్పించి నివాళులు అర్పించారు.

## మాడుగుల గాంధీ వర్ధంతి వేడుకలు



మాడుగుల జనవరి 30 ప్రభాతవార్త

మాడుగుల నియోజకవర్గ కేంద్రంలో మహాత్మా గాంధీ విగ్రహానికి మాడుగుల నియోజకవర్గ నాయకులు పడాల కొండల రావు పూలమాలల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాడుగుల నియోజకవర్గ సమన్వయ సభ్యులు పడాల కొండల రావు మాట్లాడుతూ స్వాతంత్ర్య సంగ్రామంలో అహింసా పద్ధతిలో భారత దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన మహోన్నత వ్యక్తి మహాత్మా గాంధీ అని అన్నారు. మాజీ జెడ్పీటీసీ బి.భవాని మాట్లాడు తూ దేశంలో మహాత్మా గాంధీ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా నేడు కేంద్ర ప్రభు త్వం పాలన సాగించడం దేశంలో ప్రజలను ఆందోళనకు గురిచేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అమర య్య గుప్తా మాడుగుల ఎస్సీ సెల్ అధ్యక్షులు బుడబంది రాజు, నియోజక వర్గ యువజన నాయకులు యేసు రాజు మహిళలు పాల్గొన్నారు.

## వాసవి భవన్‌లో గాంధీ వర్ధంతి వేడుకలు



చోడవరం జనవరి 30 ప్రభాతవార్త

జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా సోమవారం చోడవరం వాసవి భవన్ (చిన్న) సత్రంలో మహాత్మునికి వాసవి క్లబ్ ప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రెటరీ ఎస్.వెంకట మధు, చోడవరం కిరణ్ కిరాణా వర్తక సంఘ ప్రెసిడెంట్ పూసర్ల వెంకట రమణమూర్తి, యలమర్తి శైలజ జిల్లా ఇన్‌చార్జ్ బలబద్రుని రాజేష్, రీజనల్ చైర్మన్ కందుకూరి నాగేశ్వరరావు, క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి ఒకటి నుంచి వ్యాధి నిరోధక టీకా మాసోత్సవాలు

మాడుగుల జనవరి 30 ప్రభాతవార్త



ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి 28వ తేదీ వరకు గొర్రెలకు మేకలకు పిపిఆర్ వ్యాధి నిరోధక టీకామాసోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నట్టు మాడుగుల ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు డా.వి.చిట్టి నాయుడు సోమవారం తెలిపారు. మూడు మాసాలు దాటిన గొర్రెలు మేకలకు వ్యాధి సోకకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. టీకాలు వేయించుకున్న ప్రతి పశువుకు చెవి పోగులు విధిగా వేయించాలని సూచించారు. కాబట్టి మాడుగుల మండలంలో గల గొర్రెలు మేకలు పెంపకం దారులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకొని గొర్రెలకు మేకలకు వ్యాధులు సోకకుండా ముందు జాగ్రత్త వహించాలని కోరారు.

## మహాత్మునికి ఘన నివాళి



పీఎం పాలెం, జనవరి 30 ప్రభాతవార్త

జిల్లా లెప్రసీ, టీబీ నివారణ అధికారి, విశాఖపట్నం వారి కార్యాలయంలో సోమవారం జాతీయ కుష్టు నిర్మూలన కార్యక్రమంలో భాగంగా జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా పురస్కరించుకుని స్పర్శ లెప్రసీ ప్రచారం నేటి నుంచి 13 ఫిబ్రవరి వరకు జిల్లా కలెక్టర్ విశాఖపట్నం వారి ఆదేశాల మేరకు జరుగుతున్నాయని, ఈ సందర్భంగా కుష్టు వ్యాధిపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంగన్వాడీలు నివారణ, వైద్య పునరావాస చికిత్స, సంక్షేమ సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వరరావు గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన మాట్లాడుతూ స్పర్శ, లెప్రసీ అవగాహన కార్యక్రమంలో ప్రజల భాగస్వామ్యంతో విజయవంతం చేయాలని ఎండిటి చికిత్సతో కుష్టు వ్యాధిని పూర్తిగా నయం చేయవచ్చని అన్నారు. డా.పూర్ణచంద్రబాబు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో సిబ్బంది పనిచేసి ప్రజలకు కుష్టు వ్యాధి పట్ల పూర్తి అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో 40 మంది ఉపయోగకరంగా గల కుష్టు వ్యాధిగ్రస్తులకు బియ్యం, దుప్పట్లు సహాయం అందించిన దాతలు మనోజ్ వైభవ్ జెమ్స్ అండ్ జ్యూయలర్స్, విశాఖపట్నం వారు ఏర్పాటు చేశారు. మానవతా సేవా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా కుష్టు వ్యాధిగ్రస్తులకు అన్నదానం, డ్రెస్సింగ్ కిట్స్ కార్యక్రమ ఏర్పాటుకు సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో డా. సత్యవేణి, ఆరోగ్య విద్యా వారధులు, వైద్యులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## చింతలపూడిని కలిసిన పేట వైకాపా నాయకులు

నక్కపల్లి, జనవరి 30 ప్రభాతవార్త



పాయకరావుపేట నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల పరిశీలకులు, మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట రామయ్యను సోమవారం తన నివాసంలో మర్యాదపూర్వకంగా రాష్ట్ర కాపుకార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, పార్టీ జిల్లా కోశాధికారి బోలిశెట్టి గోవిందు, శారదాకుమారుల ఆధ్వర్యంలో కలిశారు. నక్కపల్లి, ఎస్.రాయవరం మండలాలకు సంబంధించి పలు రాజకీయపరమైన విషయాలపై చర్చించారు. కష్టపడిన వారికి పార్టీలో ఎప్పుడు గుర్తింపు ఉంటుందన్నారు. కలిసిన వారిలో కొంతాలు శ్రీను, జెడ్పీటీసీ కాకరదేవి, నక్కపల్లి పార్టీ అధ్యక్షులు పోదగట్ల పాపారావు, పెట్లగోపులు ఎంపీటీసీ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## జీవ వైవిధ్యం అమలుపై అవగాహన సదస్సులు

భీమునిపట్నం, జనవరి 30 ప్రభాతవార్త



జీవ వైవిధ్యం అమలుపై అవగాహన సదస్సులు నిర్వహించుటకు ప్రభుత్వ ఆదేశాలు మేరకు మండల పరిధిలో గ్రామ పంచాయితీలకు సంబంధించి గతంలో ఏర్పాటు చేసిన జీవ వైవిధ్య కమిటీలతో సోమవారం మండల ప్రజా పరిషత్, భీమునిపట్నం సమావేశ మందిరం నందు జీవ వైవిధ్య కమిటీల సభ్యులు, కార్యదర్శులతో సమావేశం ఏర్పాటు చేయుట జరిగినది ఈ కార్యక్రమంలో జిల్లా కార్యక్రమ సమన్వయకర్త జానకీరావు, జీవ వైవిధ్య కమిటీల విధులు, వాటి ఏర్పాటు ఆవశ్యకతపై అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. అనంతరం జివిఎస్. తిరుపతయ్య, గ్రామ వికాస సమితి అధ్యక్షులు జీవ వైవిధ్యం విశిష్టతను వివరించారు. ఈ సదస్సుకు డివిఎస్ఎస్ రాజు(వాసు రాజు), మండల పరిషత్ అధ్యక్షులు జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు గాదు వెంకటప్పడు, మండల ఉపాధ్యక్షులు బోని బంగారు నాయుడు, సర్పంచులు, జీవ వైవిధ్య కమిటీ సభ్యులు, మండల అధికారులు హాజరయ్యారు.

## జాతిపితకు ఘననివాళ్లు

నక్కపల్లి, జనవరి 30 ప్రభాతవార్త



జాతిపిత మహాత్మ గాంధీకి మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా నివాళ్లు అర్పించారు. ముందుగా కార్యాలయ కాంప్లెక్స్ ఆవరణలో ఉన్న మహాత్మ గాంధీ, డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. మహాత్ముడు కన్నకలలను పూర్తిస్థాయిలో సాకారం చేసినప్పుడు సమాజం అభివృద్ధి చెందుతుందని ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం అన్నారు. ఈ వర్ధంతి కార్యక్రమంలో నివాళ్లు అర్పించిన వారిలో టీడీపీ మండల శాఖా అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, వెలగా ఈశ్వరరావు, ఎండివో దెందుకూరి సీతారామరాజు, ఇవో ఆర్డీ వెంకటనారాయణ, వార్డు సభ్యులు అల్లాడ కొండబాబు, గొడుగుల బంగార్రాజు, కార్యదర్శులు పివిపి రాజశేఖర్, నర్సింగరావు, సాయిలక్ష్మి, సత్యనారాయణ, అప్పలరాజు, మజ్జిశ్రీను, బాబూరావు, కిరణ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

## దత్తుడు సీతబాబును పరామర్శించిన వైకాపా నేత వీసం నానాజీ



నక్కపల్లి, జనవరి 30 ప్రభాతవార్త

వైకాపా రాష్ట్ర కార్యదర్శి, కోటవురట్ల మండల పరిషత్ ఉపాధ్యక్షులు సాగిదత్తుడు సీతబాబు కుటుంబాన్ని నక్కపల్లి మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, అదనపు ఉపాధ్యక్షులు వెలగా ఈశ్వరరావులు సోమవారం పరామర్శించారు. ఇటీవల సీతబాబు భార్య వరలక్ష్మమ్మ మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ మేరకు ఎంపీపీ ఏనుగుపల్లి రత్నంతో పాటు వీరు పరామర్శించి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు.

## నా కోరిక తీరింది... ఎమ్మెల్యే గొల్లబాబూరావు

### బాలికల హాస్టల్‌కు శంకుస్థాపన

నక్కపల్లి, జనవరి 30 ప్రభాతవార్త



పాయకరావుపేట నియోజకవర్గంలో విద్యకు పెద్దపీట వేయాలని, ప్రధానంగా పేద విద్యార్థులకు హాస్టల్ వసతులు ఏర్పాటు చేయాలనే నా చిరకాల కోరిక నక్కపల్లి బాలిక హాస్టల్స్‌తో కొంత మేరకు తీరిందని పాయకరావుపేట శాసనసభ్యులు, ఎస్సీ, ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గొల్లబాబూరావు అన్నారు. నక్కపల్లి ఉపమాక రహదారిలో ఏపిఇడబ్ల్యుడిసి గ్రాంటు ద్వారా ఆర్ఎంఎస్ఎలో మంజూరైన రూ.2.50 కోట్లు పనులకు సోమవారం శంకుస్థాపన చేశారు. ముందుగా ఎమ్మెల్యే బాబూరావుకు ఎంపీపీ ఏనుగు పల్లి రత్నం, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, వెలగా ఈశ్వరరావు, సర్పంచ్ నేతల జయ రత్నకుమారి, సింహాచలం దేవస్థానం ప్రత్యేక ఆహ్వానితురాలు జనపరెడ్డి శేషారత్నంలతో పాటు బాఇకల హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు బి.పుష్యరాగం, ఎంఇవో డివిడి ప్రసాదు, ఎఇ ప్రసాదు, ఉపసర్పంచ్ వీసంరాజు, వార్డు సభ్యులు స్వాగతం పలికారు. వేదమంత్రాల నడుమ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ పనులకు సంబంధించి ఎఇ, డిఇలు ఎమ్మెల్యేకు వివరించారు. నక్కపల్లికి డిగ్రీ కళాశాల ఉండాల నుకున్నాను వచ్చింది. ఒక బాలికల హాస్టల్ ఉండాలనుకున్నాను వచ్చింది ఇక ఐటిఐ, పోలిటెక్నిక్ కళా శాల తీసుకురావడమే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ గోసలకాసులమ్మ, వైకాపా సీనియర్ నాయకులు, పిఎసిఎస్ అధ్యక్షులు యలమంచిలి తాతబాబు, సూరకాసుల గోవిందు, శీరం నర్సింహ మూర్తి, గొర్ల బాబూరావు, లొడగల చంద్రరావు, ఎరిపల్లి ముసలయ్య, తదితరులు ఉన్నారు.

## బొజ్జయ్యకు ఘన నివాళి



భీమునిపట్నం, జనవరి 30 ప్రభాతవార్త

పెదనాగమయ్యపాలెం పంచాయితీలో గల చిననాగమయ్యపాలెం వాస్తవ్యులైన బొడ్డు పోలీస్ (బొజ్జయ్య) అకాల మరణం చెందడంతో ఆయన అంతిమయాత్రకి వెళ్ళి నివాళులు అర్పించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపి అంతిమ యాత్రలో భీమిలి నియోజకవర్గం ఇన్‌చార్జ్ ముత్తంశెట్టి మహేష్ పాల్గొన్నారు.

## భరతమాత ముద్దుబిడ్డ జాతిపిత గాంధీ

భీమునిపట్నం, జనవరి 30, ప్రభాతవార్త



భరతమాత ముద్దుబిడ్డ జాతిపిత శాంతి దూత సత్యం అహింస మార్గంలో నడిచి మన దేశానికి వలస వచ్చిన ఆంగ్లేయులను తరిమికొట్టి భారతీయులకు స్వేచ్ఛ స్వతంత్రాన్ని తీసుకొచ్చిన జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా భీమిలి జీవీఎంసీ 3వ వార్డు అధ్యక్షులు అల్లిపిల్లి నర్సింగరావు ఆధ్వర్యంలో భీమిలి బీచ్ వద్ద ఉన్నటువంటి మహాత్మా గాంధీ విగ్రహాలకు పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భీమిలి జీవీఎంసీ 3వ వార్డు వైఎస్ఆర్సిపి నాయకులు శ్రీ నూకాలమ్మ ట్రస్టీ చైర్మన్ వాసుపల్లి కొండబాబు, ప్రధాన కార్యదర్శులు పిన్నింటి ఎర్రయ్య రెడ్డి, ఎర్నింటి అచ్చిబాబు, వాసుపల్లి ఎల్లాజీరావు, బాకీ రమణా రెడ్డి, చెల్లూరి గౌరి నాయుడు, బోని సంజీవరావు, వాడుమొదుల జగ్గారావు, పీతల శంకర్రావు, కుంకుపూడి ఎర్రిబాబు, వాసుపల్లి హరిబాబు, అల్లిపిల్లి గురునాథ్, వాసుపల్లి ఎల్లాజీ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల్లో అత్యంత ప్రతిభ కనబరిస్తున్న భీమిలి కేజిబివి విద్యార్థినులు



భీమునిపట్నం, జనవరి 30, ప్రభాతవార్త

ఒంగోలులో జరిగిన జాతీయస్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్, చీరాలలో జరిగిన రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీల్లో భీమిలి కస్తూరిభా గాంధీ బాలికలు అత్యంత ప్రతిభను కనబరిచారని పాఠశాల ప్రిన్సిపాల్ గంగా కుమారి తెలియజేశారు. షూటింగ్ బాల్ పోటీల్లో స్థానం, టెన్నిస్ బాల్ క్రికెట్ పోటీల్లో తృతీయ స్థానం లభించిందని అన్నారు. క్రీడలు విద్యార్థుల్లో మానసిక స్థైర్యాన్ని పెంపొందించడంతో పాటు, భవిష్యత్‌లో ఉద్యోగ అవకాశాల్లో కీలక పాత్ర పోషిస్తాయని ఆమె అన్నారు. ఇప్పుడు జరిగిన క్రీడల్లో అత్యంత ప్రతిభను కనబర్చిన విద్యార్థినులను, పీఈటి వరలక్ష్మిని ప్రిన్సిపాల్, సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

## జై జవాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి

ఆనందపురం, జనవరి 30 ప్రభాతవార్త



ఆనందపురం జిల్లా పరిషత్ హైస్కూల్లో జై జవాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆనందపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బుద్దేపు శ్రీనివాసురావు మహాత్మ గాంధీ గొప్పతనాన్ని ఆయన చేసినటువంటి ఉద్యమాల గురించి సత్యం అహింస ఆయుధాలుగా చేసుకుని బ్రిటిష్ వాళ్ళపై పోరాడి భారతదేశానికి స్వతంత్రం సాధించారు. జై జవాన్ ఫౌండేషన్ అధ్యక్షులు కుప్పరాజశేఖర్ మాట్లాడుతూ భారతదేశానికి బానిస సంకెళ్లు తెంచిన మహనీయుడు 1869 అక్టోబర్ 2 పోరుబందర్ గుజరాత్‌లో జన్మించి 1948 జనవరి 30వ తారీఖున మరణించడం జరిగిందని అహింస మార్గంలో అనేక ఉద్యమాలను నడిపి భారతదేశానికి స్వాతంత్రం సాధించారు. ప్రస్తుతం ఉన్న యువతంతా కూడా మహనీయులు అడుగుజాడల్లో నడిచి సమాజానికి ఎంతో కొంత సహాయం చేయాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బొద్దేపు శ్రీనివాసరావు జై జవాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కుప్పరాజశేఖర్ వైస్ ప్రెసిడెంట్ ముడసల శ్రీను ఇమంది శ్రీనివాసరావు కుప్ప రాము ఆనందపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు కే రామకృష్ణ పట్నాయక్ రమణ అజీవ్ నిర్మల కుమారి చంద్రమతీ దేవి భవాని రజియా బేగం మున్నా బేగం మహేష్ శివాజీ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## జనవాసాల నుండి మాస్టర్ ప్లాన్‌పై స్పందనలో ఫిర్యాదు



భీమునిపట్నం, జనవరి 30, ప్రభాతవార్త

రాజమార్గం వదిలి జననివాసాల నుంచి మాస్టర్ ప్లాన్‌పై డచ్ రోడ్డు వాసులు సోమవారం స్పందనలో కమిషనర్ ఫిర్యాదు చేశారు. మాస్టర్ ప్లాన్ రోడ్డుకు పక్కగా 30 అడుగులు రోడ్డు ఉండగా రోడ్డు ముందు 10 అడుగుల రోడ్డును మాస్టర్ ప్లాన్‌గా చూపించడంపై స్థానికులు స్పందనలో తెలిపారు. మాస్టర్ ప్లాన్ రోడ్డును 30 అడుగుల రోడ్డు వైపు మరలించాలని చిన్న బజార్ డచ్ రోడ్డు నివాసితులు ఫిర్యాదులో పేర్కొన్నారు.

## తీరంలో దిల్ వాలా సినిమా షూటింగ్ సందడి

భీమునిపట్నం, జనవరి 30, ప్రభాతవార్త



భీమిలి బీచ్ రోడ్, ఎండాడ, ఋషికొండ ప్రాంతాల్లో సోమవారం సినిమా షూటింగ్ నెలకొంది. ప్రముఖ దర్శకుడు వీరభద్రం చౌదరి తెరకెక్కిస్తున్న దిల్ వాలా సినిమాకు సంబంధించిన కొన్ని సన్నివేశాలను ఇక్కడ చిత్రీకరించారు. హీరో నరేష్ అగస్త్యా, హీరోయిన్ శ్వేత నటిస్తున్న ఈ సినిమాలో ప్రముఖ నటులు రాజేంద్రప్రసాద్, లహరి, ఆలీ రాజా, అవినాష్ నటిస్తున్నారు. నభిషేక్, నరసింహ నిర్మాతలుగా వ్యవహరిస్తున్న ఈ సినిమాకు అనూప్ సంగీతం అందిస్తున్నారు. మరో వారం రోజులు పాటు విశాఖ పరిసర ప్రాంతాల్లో ఈ సినిమా షూటింగ్ సంబంధించిన కొన్ని సన్నివేశాలను చిత్రీకరించినట్లు దర్శకుడు వీరభద్రం చౌదరి తెలిపారు.

## నేడు భీమునిపట్నం మండల ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం

భీమునిపట్నం, జనవరి 30 ప్రభాతవార్త

భీమునిపట్నం మండల పరిషత్ సమావేశ మందిరం నందు మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం 31న మధ్యాహ్నం 2గం.ల నుంచి నిర్వహించుటకు నిర్ణయించడమైందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి తెలిపారు.

## జాతిపిత మహాత్మా గాంధీకి ఘన నివాళి

భీమునిపట్నం, జనవరి 30 ప్రభాతవార్త



పండిట్ నెహ్రూ జీవీఎంసీ ఉన్నత పాఠశాల, ఆదర్శ హిందీ ప్రేమి మండలి, భీమునిపట్నం సంయుక్తంగా జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతిని అతిఘనంగా పాఠశాల ఆవరణలో నిర్వర్తించడమైంది. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షత వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఎం.తిరుమల శ్రీదేవి మాట్లాడుతూ గాంధీ జీవితంలో కొన్ని కీలక ఘట్టాలను విద్యార్థులు సోదాహరణంగా వివరించారు. ఆదర్శ హిందీ ప్రేమి మండలి అధ్యక్షులైన కె.ఎస్ఆర్ కృష్ణరావు ఉపన్యసిస్తూ గాంధీ జీవిత చరిత్రను అతిక్షుప్తంగా వివరించారు. ముఖ్య అతిధిగా విచ్చేసిన ఆదర్శ హిందీ ప్రేమి మండలి గౌరవ అధ్యక్షులు గంటా నూకరాజు మాట్లాడుతూ గాంధీ జీవిత చరిత్రను ఆదర్శంగా తీసుకుని, వారి అడుగుజాడలలో నడిచినప్పుడే అది నిజమైన నివాళని యావత్ ప్రపంచం ఈనాడు ఆయన గొప్పదనాన్ని గుర్తించి ఆయా దేశాధినేతలు గాంధీ వేయినోళ్ల ప్రశంసిస్తున్నారు.

## ట్రాఫిక్ రూల్స్‌ను పాటించాలి : ఎస్ఐ



భీమునిపట్నం, జనవరి 30 ప్రభాతవార్త

తగరపు వలస మార్కెట్ ఏరియాలోని సోమవారం ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్‌పై అవగాహన కల్పించారు. ట్రాఫిక్ రూల్స్‌ను పాటించాలని భీమునిపట్నం ట్రాఫిక్ ఎస్ఐ సిహెచ్ చిరంజీవిరావు తెలిపారు.

## ఆనందపురం విఆర్ఓగా అప్పలరాజు

ఆనందపురం జనవరి 30, ప్రభాతవార్త



ఆనందపురం పంచాయితీ నూతన విలేజ్ రెవెన్యూ అధికారిగా పలికిల అప్పలరాజు సోమవారం బాధ్యతలు చేపట్టారు. అప్పలరాజు గతంలో పలు శాఖలో విధులు నిర్వహించారు. అప్పలరాజుకు పంచాయితీ ప్రజలు సాదరస్వాగతం పలికారు. ఈ సందర్భంగా అప్పలరాజు మాట్లాడుతూ పంచాయితీలో ప్రభుత్వ స్థలాలపై ఆక్రమణలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పంచాయితీ ప్రజలకు రెవెన్యూ పనులు విషయంలో పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చందక లక్ష్మి, సినగం చిన్న రామారావు, పంచాయితీ నాయకులు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమం



గొలుగొండ, జనవరి 30 ప్రభాతవార్త

గొలుగొండ శాఖా గ్రంథాలయంలో 30న మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కె.అప్పారావు, గ్రామ సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం గ్రంథాలయ అధికారి రాజబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు.

## హక్కులను సద్వినియోగం చేసుకోవాలి : సర్పంచ్

గోలుగొండ, జనవరి 30 ప్రభాతవార్త



ప్రతి పౌరుడు తమ హక్కులను సద్వినియోగం చేసుకోవాలని గాదంపాలెం సర్పంచ్ నల్లబెల్లి శ్రీనివాసరావు అన్నారు. గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజ్యాంగబద్ధంగా అమల్లో ఉన్న హక్కులను ఈ విధంగా వినియోగించుకోవాలని అదేవిధంగా వాటిని రక్షించాలని అన్నారు. చట్టాలను గౌరవించి అధికారులను వారి ద్వారా అందే సేవలను సచివాలయం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ స్వర్ణ ఆదినారాయణ, ఈఓపిఆర్‌డి రఘురాం, ఆర్ఐ నాగరాజు, వీఆర్వో, సచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అడ్డతీగలలో ఘనంగా మహాత్మా గాంధీవర్ధంతి



అడ్డతీగల,జనవరి30, ప్రభాతవార్త

అడ్డతీగల మండల కేంద్రంలో గల గాంధీ సెంటర్ లో రాష్ట్ర ఏపి సిసి కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి దం గేటి సత్తిబాబు జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా గాంధీ సెంటర్లో ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దంగేటి సత్తిబాబు మాట్లాడు తూ అహింసావాదంతో ఎంతటి కఠిన లక్ష్యాన్ని అయినా ఛేదించవచ్చని నిరూపించి చూపించిన స్వతంత్ర సమరయోధుడు మహాత్మా గాంధీ అని కొనియాడారు. వలస వాదుల బ్రిటిష్ వారి చెర నుండి అఖండ భారతావనికి విముక్తి కలిగించి దేశం కోసం ప్రాణాలు త్యాగం చేసిన ఎందరో అమరవీరులను స్మరిస్తూ వారికి ఘన నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు విద్యార్థులు పాల్గొని నివాళులర్పించారు. రాహుల్ గాంధీ భారత్ జూడో యాత్ర ముగింపు సందర్భంగా అల్లూరి జిల్లా అధ్యక్షులు వంతల సుబ్బారావు ఆదేశాల మేరకు గాంధీ సెంటర్‌లో జాతీయ జెండా ఎగర వేసినట్లు పీసీసీ డెలిగేట్ సభ్యుడు దంగేటి సత్తిబాబు అన్నారు.

## కాఫీ రైతులకు బకాయి పడిన ప్రోత్సాహక నిధులు వెంటనే చెల్లించాలి

### పాడేరు ఐటిడిఏ అధికారులకు గిరిజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చిన్నయ్య పడాల్ హెచ్చరిక


చింతపల్లి జనవరి 30 ప్రభాతవార్త



కాఫీ రైతులకు చెల్లించవలసిన ప్రోత్సాహక నిధులు చెల్లించేంతవరకు పాడేరు ఐటిడిఏ అధికారులను ఉపేక్షించేది లేదని గిరిజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, బోనంగి చిన్నయ్యపడాల్ అన్నారు. చింతపల్లి మండలం కాఫీ రైతుల సమావేశం సాగిన చిరంజీవి అధ్యక్షతన గిరిజన సంఘం కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ 2014 నుండి 2021 వరకు 47 వేల మంది కాఫీ రైతులకు చెల్లించవలసిన సుమారు 70 కోట్ల ప్రోత్సాహక నిధులను పాడేరు ఐటిడిఏ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఇంతవరకు చెల్లించక పోవడం దుర్మార్గమన్నారు. కాఫీ రైతుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని ఐటిడిఏ అధికారులు నిలువు దోపిడి దారులుగా తయారయ్యారని మండిపడ్డారు, రైతుల వద్ద తక్కువ ధరకు కొనుగోలు చేసి మార్కెట్‌లో అధిక ధరలకు విక్రయిస్తూ కాఫీ రైతులను నిలువునా ముంచుతున్నారని దుయ్యబట్టారు. రైతులకు చెల్లించవలసిన ప్రోత్సాహక నిధులు చెల్లిస్తారా, ఐటీడీఏ ముట్టడికి కాఫీ రైతులను సమాయత్తం చేయ మంటారా అని సవాల్ విసిరారు, ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పాంగి ధనంజయ్, కాఫీ రైతు సంఘం నాయకులు కే సోమలింగం, గెమ్మెలి లక్ష్మయ్య, కాకరి సత్తిబాబు, కోర్ర మోహన్ రావు, అధిక సంఖ్యలో కాఫీ రైతులు పాల్గొన్నారు.

## పివిటిజీలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందారని చెప్పడం బాధాకరం

### కనీస మౌళిక సదుపాయాలు లేని పివి టీజీ గ్రామాలు ఎన్నో ఉన్నాయి : వైకాపా అరకు పార్లమెంట్ కార్యదర్శి గుణబాబు, కొమ్మంగి సర్పంచ్ లక్ష్మి



చింతపల్లి జనవరి 30 ప్రభాతవార్త

పీవీటీజీలు అభివృద్ధి పథంలో పయనిస్తున్నారని కేంద్ర అధ్యయన బృందం నిర్ధారించడం చాలా బాధాకరమని వైకాపా అరకు పార్లమెంట్ కార్యదర్శి పాంగి గుణబాబు, కొమ్మంగి సర్పంచ్ పాంగి లక్ష్మి దంపతులు అన్నారు. అల్లూరి జిల్లా ముంచంగిపుట్టు మండలం అర్లాయిపుట్టు గ్రామంలో కేంద్ర అధ్యయన బృందం మన్య ప్రాంతంలో పివిటి జీల సామాజిక వర్గంపై అధ్యయనం చేయడానికి వచ్చినప్పుడు ప్రతి పివీ టిజీలు ఉన్నత విద్యావంతులుగా ఉండడంతో పాటు, ఉద్యోగాలు చేస్తున్నట్టు కేంద్ర బృందానికి తెలియజేయడం, వారు నివేదిక సిద్ధం చేసినట్లు వచ్చిన వార్త కథనంపై వారు స్పందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీవీ టీజీ సామాజిక వర్గం అన్ని రంగాలలో అభివృద్ధి పదంలో పయనిస్తున్నారని చెప్పడం బాధాకరమని అన్నారు. పిటిజీలు ఇప్పటివరకు కనీస రహదారి సౌకర్యం లేక త్రాగడానికి నీరు లేక తినడానికి తిండి లేని దుస్థితిలో ఉన్న గ్రామాలు నేటికీ దర్శనమిస్తున్నాయన్నారు. అల్లూరి జిల్లాలో అటువంటి అనేక గిరి గ్రామాలు ఉన్నప్పటికీ కనీస మౌలిక సదుపాయాలైన రహదారి, రక్షిత త్రాగునీరు, సామాజిక భవనాలు, అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాల భవనాలు, విద్యుత్ తదితర కనీస మౌళిక సదుపాయాలు లేని పివిటిజి గ్రామాలు ఎన్నో ఉన్నాయన్నారు. గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో మాతృభాషా వాలంటీర్లను నియమించి మాతృభాష ద్వారా విద్యా వ్యవస్థను బలోపేతం చేసే ప్రయత్నం చేశారన్నారు. నేడు భాషా వాలంటీర్లు లేకపోవడంతో మారుమూల గ్రామాలలో ఉన్న పీవీటిజి విద్యార్థులు విద్యకు దూరమైన పరిస్థితులు ఉన్నాయన్నారు. ఇటువంటి ఎన్నో సమస్యలతో పీవీటిజి సామాజిక వర్గం సతమతం అవుతుంటే కేంద్ర అధ్యయన బృందం పివిటిజీలు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించారని నివేదికలు సిద్ధం చేయడం అన్యాయం అన్నారు. ఈ విషయమై కేంద్ర అధ్యయన బృందం పునరాలోచన చేయాలని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు.

## బి.ప్రసాద్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వైసీపీ శ్రేణులు



విశాఖపట్నం, జనవరి 30,ప్రభాతవార్త

గవర కార్పొరేషన్ బి ప్రసాద్ జన్మదిన సందర్భంగా సోమవారం రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, మాజీ డీసీసీబీ చైర్మన్ యు.సుకుమార్‌వర్మ (తేజ), వైసీపీ రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాధం తదితరులు పాల్గొని ప్రసాద్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీసంపత్ వినాయగర్ స్వామివారికి సంవత్సరాభిషేకం

విశాఖపట్నం, జనవరి 30, ప్రభాతవార్త

ఆశీలమెట్ట నందు వేంచేసిన శ్రీ సంపత్ వినాయగర్ దేవాలయములో ఈ సంవత్సరం ఫిబ్రవరి 1వ తారీఖు ఉదయం 7.30 నిమిషాల నుంచి బుధవారం శ్రీ సంపత్ వినాయగర్ స్వామివారికి సంవత్స రాభిషేకం నిర్వహించబడునని తెలిపారు. ఈ విశేష పూజ కార్యక్రమం శ్రీ కంచికామకోటి పీఠాధీశ్వరులు జగద్గురు విజయేంద్ర సరస్వతి మహాస్వామి వారు మంగళ శాసనములతో జరుపుబడునని తెలిపారు. కావున మావన్మంది భక్తులు స్వామి వారిని దర్శించుకొని తీర్థప్రసాదములు స్వీకరించి, శ్రీ సంపత్ మిగతా11లో



# యుద్ధానికైనా సిద్ధంగా ఉన్నాం

### దద్దరిల్లిన ఉక్కు ప్రజాగర్జన-విశాఖ ఉక్కు తెలుగోడి హక్కు అంటూ నినాదాలు







గాజువాక, జనవరి 30, ప్రభాతవార్త

విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఉక్కునగరం త్రిష్ణా గ్రౌండ్స్‌లో సోమవారం జరిగిన ఉక్కు ప్రజాగర్జనకు అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు. స్టీల్‌ప్లాంట్ కార్మికులకు, నిర్వాసితులకు న్యాయం జరుగుతుందని అంటే యుద్ధానికైనా సిద్ధంగా ఉన్నామంటూ నాయకులు ప్రకటించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మూడు జిల్లాల వైసీపీ ఇంచార్జి, టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ, బండారు సత్యనారాయణమూర్తి, గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, పెందుర్తి ఎమ్మెల్యే అదీప్‌రాజ్, మాజీ ఎమ్మెల్యేలు చింతలపూడి వెంకటరామయ్య, విశాఖ జిల్లా పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, గాజువాక జనసేన ఇంచార్జి కోన తాతారావు, మాజీ జేడీ లక్ష్మీనారాయణ పాల్గొని ప్రసంగించారు. వక్తలు మాట్లాడుతూ విశాఖ ఉక్కు కోసం 32మంది ప్రాణాలు కోల్పోయారని లాభాల బాటలో ముందుకెళ్తున్న స్టీల్‌ప్లాంట్‌ను ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వ గుండెల్లో ప్రకంపనలు తెప్పించిన మిగతా11లో

## ఉక్కు ఉద్యమానికి రాష్ట్ర ప్రభుత్వ మద్దతు



గాజువాక, జనవరి 30, ప్రభాతవార్త

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్య మానికి రాష్ట్ర ప్రభుత్వ మద్దతు ఉం టుందని, ఉక్కు కర్మాగార పరిరక్షణ కోసం భవిష్యత్తులో జరిగే మిగతా11లో

భవిష్యత్ పోరాటాలను ముందుండి నడిపిస్తాం

ఇది ముఖ్యమంత్రి మాటగా చెబుతున్నా

విశాఖ ఉక్కు కేంద్రం వాక్కు కాదు...తెలుగోడి వాక్కు

రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్

# జీవీఎంసీలో పంచుడు .. నంజుడు

- జి 20 ఏర్పాట్ల పనుల్లో ఆలస్యమే అమృతం- నామినేషన్ పద్ధతిన ప్యాకేజీలివ్వడానికి అధికార యంత్రాంగం
- కొండలా బకాయిలన్నా ఆశ చావని గుత్తేదారులు- రూ 70 కోట్ల పనుల కోసం చక్రం తిప్పుతున్న అధికారులు, అధికార పార్టీ నేతలు



విశాఖపట్నం, జనవరి 30, ప్రభాతవార్త

నగరంలో జరగబోయే జి 20 సన్నాహక సదస్సుల కీలక సమావేశాల ఏర్పాట్ల కోసం కేటాయింటే నిధులపై అందరి దృష్టి కేంద్రీకృతమే ఉంది. పనుల కోసం గుత్తేదారులు వాటాల కోసం అధికారులు, కమిషన్ల కోసం రాజకీయ నాయకులు ఇప్పటినుంచే నానా హైరానా పడుతున్నారు. మార్చిలో జరగబోయే సదస్సుల నిర్వహణ కోసం కోట్లలో నిధులు మంజూరు కానుండడంతో వాటితో జేబులో నింపుకోవాలని మంతనాలు మొదలు పెట్టారు. ఒక్క నగర సుందరీకరణ కోసము రూ.70 కోట్ల నిధులు కేటాయింపులు జరగన్నాయి. దీనికి ప్రతిపాదనలు తయారు చేసి పనిలో అధికారలు నిమగ్నమయ్యారు. రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరచడానికి రూ 40 కోట్లు సుందీరకరణం కోసం మరో 30 కోట్లు మంజూరు కానున్నాయి. విశాఖపట్నం నగరానికి బీచ్ అదనపు ఆకర్షణ. సదస్సులో పాల్గొనడానికి వచ్చే అతిథులను ఆకట్టుకునేలా ఎయిర్ పోర్టు నుంచి బీచ్ వరకు పచ్చదనం పెంపునకు ఇతర సుందరీకరణ పనులకు భారీ నిధులు వస్తున్నాయంటే అంతే భారీగా తమకు ముడుపులు అందుతాయని లెక్కలు వేసుకుంటున్నారు అధికారలు, అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు జీవీఎంసీలో చేసి పనులకు చాలాకాలంగా బిల్లులు రాక గుత్తేదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత బిల్లుల విడుదల కనాకష్టమైపోయింది. నిధుల కొరతతో అధికారులు సతమతమైపోతున్నారు. కట్ ఆఫ్ డేట్లు పెట్టుకొని పాత బిల్లులను కొంచెకొంచెంగా విడుదల చేస్తూ నెట్టుకొస్తున్నారు. పాత బకాయిలు రాకపోతే కొత్త పనులు చేపట్టకూడదని గుత్తేదారులు భావిస్తున్నా. జి 20 సదస్సు నిర్వహణకు కోట్లలో నిధులు విడుదలయ్యాయని తెలీడంతో వెంటనే బిల్లులు విడుదల అవుతాయనే ఆశతో కొత్త పనులు చేయడానికి పైరవీలు మొదలు పెట్టారు. గుత్తేదారులకు రూ 200 కోట్లకు పైగా బకాయిలు చెలించాల్సి ఉంది. రాష్ట్ర ప్రభుత్వం జమ చేయాల్సిన ఏస్సీ ఉప ప్రణాళిక నిధులు, ప్రత్యేక అభివృద్ధి పనుల నిధులు మంజూరు చేయకపోవడంతో ఆర్థికంగా జీవీఎంసీ గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటింది. మరోవైపు సదస్సు నిధులను ప్రధాన ప్రాంతాల్లో ఖర్చు చేయాల్సి ఉన్నందున నగరంలోని అనేక ప్రాంతాలకు ఈ పనుల్లో సంబంధం ఉండదు. ఇన్ని కోట్లు పనులు జరిగినా తమకు పైసా కమిషన్ కూడా వచ్చే అవకాశం లేదని ఒక వార్డు సభ్యుడు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పనులు కేటాయింపును ఆలస్యం చేస్తే ఆఖరి నిముషలోం ప్యాకేజీలుగా విడగొట్టి నామేషనేషన్ పద్దతిలో నిధులు నంజుకోవచ్చని అధికార పార్గీ ఒత్తిడితో అధికారులో యంత్రాంగం చేస్తున్నారని ప్రతిపక్ష వార్డు సభ్యులు ఆరోపిస్తున్నారు. సమయం తక్కువ ఉన్నందున నాణ్యత కోసం పెద్దగా పట్టించుకోనవసరం లేదని అంటున్నారు. మొత్తానికి జి-20 సదస్సులు పుణ్యమా అని విడుదల కానున్న భారీ నిధుల కోసం అధికరాలు, అధికారం పార్టీ ప్రజా ప్రతినిధులు, గుత్తేదారులు అవురావురుమంటున్నారు.



పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల సందర్భంగా సోమవారం ఢిల్లీలో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన జరిగిన అఖిలపక్ష సమావేశంలో పాల్గొన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నాయకులు వి.విజయసాయిరెడ్డి (ప్రభాతవార్త, విశాఖపట్నం)

# భారతీయ విద్యావిధానం మార్పులకు అవకాశం కల్పిస్తోంది

-నేటి నుంచి ఏయూలో సౌత్ జోన్ విశ్వవిద్యాలయాల ఉపకులపతిల సదస్సు -ప్రారంభించనున్న రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్

: ఏయూ వీసీ ఆచార్య పివిజిడి ప్రసాద్‌రెడ్డి, ఏఐయూ అధ్యక్షుడు సురంజన్‌దాస్



విశాఖపట్నం, జనవరి 30, ప్రభాతవార్త

భారతీయ విద్య విధానం మార్పులు అవకాశం ఇస్తోందని అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ అధ్యక్షుడు ఆచార్య సురంజన్ దాస్ అన్నారు. సోమవారం ఏయూ సెనేట్ మందిరంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆత్మనిర్భర్ భారత్ సాదించే ప్రక్రియలో ఉన్నత విద్య పరిశోధనలు కీలకంగా నిలుస్తాయన్నారు.ప్రధానంగా సదస్సును నిర్వహిస్తోందన్నారు. దేశ అభ్యున్నతికి ఉపయుక్తంగా తీసుకోవాల్సిన చర్యలు, అవలంభించాల్సిన విధానాలపై ఏఐయూ ఒక నివేదికను సిద్ధం చేసి ప్రతీ సంవత్సరం అందించడం జరుగుతుందన్నారు. ఏయూ జోన్ విశ్వవిద్యాలయాల సదస్సును నిర్వహిస్తున్నామన్నారు.బీచ్‌రోడ్డులోని ఏయూ కన్వెన్షన్ సెంటర్‌లో మంగళవారం ఉదయం 11.30 గంటలకు గవర్నర్ సదస్సును ప్రారంభిస్తారన్నారు. ప్రారంభ సదుస్సు 12.45 గంటలకు గవర్నర్ సదస్సును ప్రారంభిస్తారన్నారు. అనంతరం ఏయూలో ఉన్న ఐఐఎం విశాఖ సమావేశ మందిరంలో సెషన్స్ నిర్వహిస్తామన్నారు. సదస్సులో భాగంగా నాలుగు అంశాలపై సెషన్స్ నిర్వహిస్తున్నామని మిగతా11లో

## నేటి నుంచి గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ సదస్సు రోడ్ షోలు

-ఢిల్లీ వెళ్లిన రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి అమర్నాథ్



విశాఖపట్నం, జనవరి 30, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి అయిన తర్వాత అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ సదస్సుకు దేశ, విదేశాలకు చెందిన పారిశ్రామిక దిగ్గజాలను పెట్టుబడిదారులను ఆహ్వానించేందుకు ఉపకరించే రోడ్ షోలు మంగళవారం నుంచి ప్రారంభం కానున్నాయి. తొలి రోడ్ షో మంగళవారం ఢిల్లీలో జరగనుంది. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి హాజరయ్యే ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు రాష్ట్ర పరిశ్రమలశాఖ మం త్రి గుడివాడ అమర్నాథ్ ఢిల్లీ సోమవారం బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మంత్రి అమర్నాథ్ మీడియాతో మాట్లాడుతూ గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ సదస్సుకు రాష్ట్రంతో సత్సంబంధాలు కొనసాగిస్తున్న దేశాలు, రాష్ట్రాల నుంచి పెట్టుబడిదారులను పారిశ్రామిక దిగ్గజాలను మిగతా11లో

## రాష్ట్ర సమగ్ర అభివృద్ధి ముఖ్యమంత్రి ఆశయం






5లో

## తీవ్ర అల్పపీడనం

-నైరుతి బంగాళాఖాతంలో ప్రవేశించిన వాయుగుండం



విశాఖపట్నం, జనవరి 30, ప్రభాతవార్త

తీవ్ర అల్పపీడనం నైరుతి బంగాళాఖాతంలో ప్రవేశించి వాయు గుండంగా బలపడింది. ఇది మధా ్యహ్నాకి ట్రిం కోమలైకు 610 కిలో మీటర్లు, తమిళనాడులోని కరైకల్‌కు 820 కిలోమీటర్లు మిగతా11లో

## ఫ్యామిలి డాక్టర్ ట్రయల్ రన్ సూపర్ సక్సెస్

-మూడు నెలల్లో 27 లక్షల మందికి వైద్య సేవలు

: ఎంపీ విజయసాయిరెడ్డి




విశాఖపట్నం, జనవరి 30, ప్రభాతవార్త

రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి ఇంటికి వైద్యం అందించే లక్ష్యంగా ప్రవేశపెట్టిన ఫ్యామలి డాక్టర్ ట్రయల్ రన్ మిగతా11లో

## ప్రజా సమస్యల పరిష్కార ధ్యేయమే గడప గడపకు మన ప్రభుత్వం

ఎమ్మెల్యే యు.వి.రమణమూర్తిరాజు



5లో

### క్రిస్టియన్ మైనారిటీ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో గాంధీ వర్ధంతి కార్యక్రమాలు




విశాఖపట్నం, జనవరి 30, ప్రభాతవార్త

జీవీఎంసీ ఎదురుగా ఉన్న మహాత్మా గాంధీ విగ్రహం దగ్గర గాంధీ వర్ధంతి సందర్భంగా క్రిస్టియన్ మైనారిటీ జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షుడు రెవరెండ్ డాక్టర్ అనిల్‌పాల్ ఆధ్వర్యంలో భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని ప్రాణాలర్పించిన వారందరికీ మిగతా11లో

## ముడసర్లోవ, పూర్ణామార్కెట్లను అమ్మేస్తున్నారు




-ప్రణాళికలు సిద్ధచేస్తున్న జీవీఎంసీ పాలకవర్గం

- 78వ వార్డు కార్పొరేటర్ బి.గంగారావు

11లో

## సీఐడీ విచారణకు టీడీపీ నేత చింతకాయల విజయ్



విశాఖపట్నం, జనవరి 30, ప్రభాతవార్త

ఏపీ సీఐడి విచారణకు మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడి కుమార్డు, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ హాజరయ్యారు గతంలో భారతి పేరిట సోషల్ మీడియాలో వైరల్ అయిన ఓ వీడియోకు సంబందించిన కేసులో విజయ్‌కు సీఐడీ పోలీసులు నోటీసులు ఇచ్చారు. ఇటీవల నర్సీపట్నంలో నివాసానికి వెళ్లి ఆయన తల్లి పద్మావతికి నోటీసులు అందించారు. ఐపీసీ 419, 469, 153 (ఎ), 505 (2), 120 (బి), రెడ్ విత్ 34 సెక్షన్లతో పాటు ఐటీ చట్టంలో 66(సి) సెక్షన్లతో మంగళగిరిలోని సైబర్ క్రైమ్ పోలీస్‌స్టేషన్ లో గతేడాది అక్టోబర్ 1న క్రైమ్ నంబరు 14/2022తో కేసునమోదైనట్లు నోటీసులో పేర్కొన్నారు. విజయ్ హాజరు నేపద్యంలో సీఐడీ మిగతా11లో

## పక్కమీదకు వస్తే పక్కాగృహం, ప్రభుత్వ స్థలం ఇప్పిస్తా


- ఓ వివాహిత మహిళ పిఎల్‌పురం విఆర్‌ఓపై పోలీస్, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు
- లైంగిక వేధింపులపై విఆర్వోను దేహశుద్ధి చేసి చెప్పుతోకొట్టిన వివాహిత కుటుంబ సభ్యులు




పాయకరావుపేట, జనవరి 30 ప్రభాతవార్త

పక్కమీదకు వస్తే పక్కాగృహం, ప్రభుత్వ స్థలం ఇప్పిస్తానని లేదంటే రెండూ రాకుండక్యాన్సిల్ చేస్తానని బెదిరిస్తున్న అనకాపల్లి జిల్లా పిఎల్‌పురం గ్రామంలోని ఓ కామాందవిఆర్వో వైనం వెలుగులోనికి వచ్చింది. లైంగిక వేధింపులకు పాల్పడిన విఆర్వోను గ్రామంలోబాధిత మహిళ కుటుంబ సభ్యులు దేహశుద్ధి చేసి చెప్పుతో కొట్టారు. లైంగికంగా వేదిస్తున్నవిఆర్వోపై చర్యలు తీసుకోవాలని బాధితు రాలు సాయిలక్ష్మి సోమవారం పోలీస్, రెవెన్యూశాఖ అధికారులను ఆశ్రయించారు. వివరాలలోనికి మిగతా11లో





# కొత్త హరిజనవాడ హెచ్ఎం సస్పెన్షన్

## ముగ్గురు ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు

పాయకరావుపేట, జనవరి 30 (ప్రభాతవార్త



స్థానిక కొత్తహరిజనవాడ ఉన్నతపాఠశాల హెచ్ఎం బేతాపూడి సుందర్రావును సస్పెండ్ చేస్తూ అనకాపల్లి జిల్లా డీఈఓ ఆదేశాలు జారీచేశారు. అదేవిధంగా మరోముగ్గురు ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులుజారీచేశారు. విద్యాశాఖ నిబంధనల ప్రకారం ఏ విద్యార్థులకు డైలీ విద్యాబోధనకు సంబంధించినటువంటి ఏ రోజు ఏపాఠం విద్యార్థులకు చెప్పామన్న విషయం ఉపాధ్యాయులు నోట్ బుక్ లో నోట్ చేసుకోవాలి. అదేవిధంగా చెప్పిన పాఠం విద్యార్థులు తమపుస్తకాల్లో నోట్ చేసుకునేటట్లు చూడాలని కోరుతూ రాస్తున్నారో లేదో ఉపాధ్యాయులు డైలీ పరిశీలించాలి. పరిశీలించిన అనంతరం విద్యార్థులు ఏమైనా తప్పులు వ్రాస్తుంటే వాటిని ఏరోజుకారోజు కరెక్షన్ చేయాలి. అదేవిధంగా ప్రతిరోజూ విద్యాశాఖ ఇచ్చిన గైడ్ లైన్స్ ఫాలో అవ్వాలి. ఈ పాఠశాల హెచ్ఎం బేతాపూడిసుందర్రావు విధినిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన నేపథ్యంలో డీఈఓ లింగేశ్వరరెడ్డి హెచ్ఎం సుందర్రావును సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీచేశారు. అదేవిధంగా అదేపాఠశాలలోపనిచేస్తున్న మరో ముగ్గురు ఉపాధ్యాయులు రమణరాజు, పీజీవేణుగోపాల్, పద్మావతిలకు విధుల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించారనే వివరణ కోరుతూ షోకాజ్ నోటీసులు జారీచేశారు. ఈనెల 28వ తేదీన కొత్తహరిజనవాడ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల నేలచదువులు అనేకోణంలో వార్తాకథనం ప్రచురించినవిషయం తెలిసిందే. ఉపాధ్యాయుల నిర్లక్ష్యవైఖరి కారణంగానే విద్యార్థులు కటికనేలమీద చదువులు చదవాల్సిన పరిస్థితి ఏర్పడిందనే విషయం అధికారుల దృష్టికి వెళ్లిన నేపథ్యంలో కూడాఉపాధ్యాయులపై డీఈఓ చర్యలు తీసుకున్నట్లు తెలిసింది.

# ఎస్ నరసాపురం గ్రామంలో కుష్టువ్యాధి పట్ల అవగాహన

పాయకరావుపేట రూరల్, జనవరి 30 ప్రభాతవార్త



పాయకరావుపేట మండలం శ్రీరాంపురం పిహెచ్ సి పరిధి ఎస్ నరసాపురం గ్రామంలో సోమవారం స్పర్శ్ కార్యక్రమంలో భాగంగా కుష్టువ్యాధిపట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పిహెచ్ సి పరిధి 10 గ్రామ సచివాలయాల్లో మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని కుష్టువ్యాధిపై అవగాహన శిబిరాలు నిర్వహించి గ్రామసర్పంచ్ లు ఎంపిటిసీలు వార్డుసభ్యులు గ్రామవలంటీర్లు యువకుల పిల్లలు, సచివాలయసిబ్బంది ఆరోగ్యశాఖ సిబ్బంది అవగాహన కల్పించినట్లు వైద్యాధికారిణి తులసీసతీశ్ తెలిపారు. శ్రీరాంపురం పిహెచ్ సి వద్ద ఆరోగ్యకేంద్రం సిబ్బందితో జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా కుష్టువ్యాధిపై అవగాహన శిబిరాన్ని డాక్టర్ తులసీసతీశ్ ప్రారంభించి సిబ్బందితో కలెక్టర్ సందేశాన్ని చదివి ప్రతిజ్ఞచేయించారు. ఎస్ నరసాపురం గ్రామంలో సర్పంచ్ మంచాల అనిత ఆధ్వర్యంలో స్పర్శ్ కార్యక్రమాన్నిపురస్కరించుకుని కుష్టువ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికిహాజరైన గ్రామవాలంటీర్లు, ఆశా కార్యకర్తలు అంగన్వాడీటీచర్లు పిల్లలు యువకులచే ప్రతిజ్ఞచేయించారు. ప్రతిఒక్కరూ మీకుగాని మీస్నేహితులకు గాని దగ్గరబంధువులకు ఎవరికైనాస్పర్శలేని రాగి రంగు మచ్చలు శరీరంపై ఎక్కడ ఉన్నా తక్షణం సమీప వైద్యశాలకు తీసుకెళితే కుష్టువ్యాధిని గుర్తించి తగిన చికిత్స తీసుకోవడంతో ఈవ్యాధిబారిన పడకుండావుండేలా కాపాడుకుని ఆరోగ్యంగా ఉండవచ్చునని కావున మీకు ఎటువంటి మచ్చలున్నా తక్షణం వైద్యుని సంప్రదించి తగిన సూచనలు మందులు సలహాలు పాటించడంతోనిర్మూలించవచ్చునని కాంట్రాక్టుహెల్త్ అసిస్టెంట్, మలేరియా ఇంచార్జ్ నేదల్ అక్రీస్ ఎమ్ పీహెచ్ ఈఓ ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ దిసూర్యనారాయణ, వాల్యువిజిటర్ రాజ్యలక్ష్మి, కమ్యూనిటీహెల్త్ ఆఫీసర్ దుర్గారాణి, హెల్త్ సెక్రటరీ దీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మాగాంధీ 75వ వర్ధంతి

రాజవొమ్మంగి, జనవరి 30, ప్రభాతవార్త



జాతిపిత మహాత్మాగాంధీ 75 వ వర్ధంతి కార్యక్రమం రాజవొమ్మంగి మండలపరిషత్ కార్యాలయంలో యంపిపి గోము వెంకటలక్ష్మి అధ్యక్షతన సోమవారం జరిగింది. గాంధీజీ చిత్రపటానికి యంపిపి పూలమాలలను వేసారు. అధికారులు, యంపిటి సిజాలను అర్పించారు. ఈకార్య క్రమంలో ఇవోపిఆర్ డీ శ్రీనివాసరావు, సీనియర్ అసిస్టెంట్ జ యంతి, వెలుగు ఏపియం ఆదినారాయణ, మనోహర్, వెలుగు సిసిలు, ఉపాధిహామీ, మండలపరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతుల నుంచి ప్రతీ దాన్యపు గింజను కొనుగోలు చేయాలి : సిపిఎం జిల్లా కార్యదర్శి బొప్పన కిరణ్

రాజవొమ్మంగి, జనవరి 30, ప్రభాతవార్త



ప్రభుత్వం నుండి ప్రతీ దాన్యపు గింజను కొనుగోలు చేయాలని సిపియం రంపచోడవరం జిల్లా కార్యదర్శి బొప్పన కిరణ్ అన్నారు. సోమవారం అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలో సిపియం మండల కమిటీ, శాఖ కార్యదర్శుల సమావేశం మండల కమిటీ సభ్యుడు మేలిన రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా కిరణ్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు మధ్యంతరంగా నిలిపివేయడం తగదన్నారు. రైతు వద్ద ప్రతీధాన్యపు గింజను కొనుగోలు చేసి మద్దతు ధరను ప్రకటించాలని చెప్పి ఇప్పుడు డివిజన్ లో గల ఏడు మండలాల్లో లక్ష్యం పూర్తి అయ్యిందని కొనుగోలు నిలుపుదల చేయడం తగదన్నారు. కొనుగోలు తిరిగి ప్రారంభించకపోతే రైతులతో కలిసి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు లోతా రామారావు, మండల నాయకులు కొండ్ల సూరిబాబు, కోసూరి అప్పలరాజు, కె.దొరబాబు, టి.శ్రీను, పుట్ట రామరాజు, పాల్గొన్నారు.

# పక్కా ప్రణాళికతో విద్యార్థుల స్థాయి పెంచాలి

నక్కపల్లి, జనవరి 30 ప్రభాతవార్త



పక్కా ప్రణాళికతో విద్యార్థుల స్థాయి పెంచాలని ఎల్ఐపి మానిటరింగ్ టీం ఆలాగే ఎం మహాలక్ష్మిఅధ్యాపకులు డైట్ భీమిలి జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల జానకయ్యపేట ను ఎల్ఐపి మానిటరింగ్ టీం సభ్యులు వేమగిరి సూర రాజు ప్రధానోపాధ్యాయులు డిఎల్ పురం జెడ్పీ హైస్కూలు తెలుగుపండితులు కెసెత్తిబాబు, జెడ్పీ హైస్కూలు నక్కపల్లి ఆలాగే డైట్ అధ్యాపకులు ఎమ్ మహాలక్ష్మి సందర్శించారు. పాఠశాలలో లెర్నింగ్ ఇంప్రూ మెంటు ప్రోగ్రాం అమలతీరును పరిశీలించారు. విద్యార్థులకు, నోట్ బుక్కులతో పాటూ విద్యార్థుల స్థాయిని పరిశీలించారు. ఎస్ఎమ్ ఎఫ్ పరిక్షలు మూల్యాంకన పత్రాలు పరిశీలించి లెర్నింగ్ ఇంప్రూమెంటు ప్రోగ్రాం అమలులో భాగంగాతరగతి భోధన అభ్యసన ప్రక్రియలను నిశితంగా పరిశీలించారు. ఉపాధ్యాయులతో సమీక్షనిర్వహించి వర్కుబుక్ కరెక్షన్ సరిగా చేయాలని పాఠ్యపు జాబితాలు తను టిఎల్ ఎంలో సిద్ధపరచాల నిసూచనలు ఇచ్చారు. పక్కాప్రణాళికతో విద్యార్థుల స్థాయి పెంచాలని తెలియచేసారు. మధ్యాహ్నభోజనపథకం నిర్వహణ అమలుతీరును పరిశీలించారు. వీరివెంట ఎంఈఓ డివి ప్రసాద్ ఉన్నారు.

# చినదొడ్డిగల్లు శాఖా గ్రంథాలయంలో మహాత్మాగాంధీ వర్ధంతి వేడుకలు

నక్కపల్లి, జనవరి 30 ప్రభాతవార్త

నక్కపల్లి మండలం చినదొడ్డిగల్లు శాఖా గ్రంథాలయంలో సోమవారం గ్రంథాలయాధికారి కెజనార్ధన్ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ వర్ధంతివేడుకలు జరిగాయి. రఘుపతిరాఘవ రాజారాం పతితపావన సీతారాం ఈశ్వరఅల్లాతేరోనామ్ సబ్ కోసన్మతిదే భగవాన్ ఇది మహాత్మాగాంధీకి అత్యంత ప్రీతికరమైన ప్రార్థనని తరచుగా ఆయన నోట వినిపించే అమృతపదాలుగా జనార్ధన్ తెలియచేసారు. ఈకార్యక్రమం లోగ్రంథాలయ అభివృద్ధికమిటీచైర్మన్ ఎ అప్పలరాజు, యూత్ సభ్యులు సిహెచ్ రవి, తంగెళ్లసతీష్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయజెండా ఎగురవేసి మద్దతు తెలియజేయాలి

## ఏపిపిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు ఆదేశాలు

నక్కపల్లి, జనవరి 30 ప్రభాతవార్త

రాహుల్ గాంధీ భారత జోడో యాత్ర కన్యాకుమారినుండి కాశ్మీరువరకూ 138 రోజులు యాత్రసాగింది. 4082 కిలోమీటర్లు యువనేత రాహుల్ గాంధీ నడిచారు. ఈరోజు కాశ్మీర్ లో శ్రీనగర్ లో ఈ యాత్ర ముగిసింది. ఆయనకు మద్దతుగా అన్ని నియోజకవర్గాల నుండి జాతీయజెండా ఎగురవేసి మద్దతు తెలియచేయాలని ఏపిసిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజుఆదేశాలు ఇచ్చారు. నక్కపల్లి మండలం దేవవరం గ్రామంలో జూపొల్లూరు కన్వీనర్ ఎసు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాలుగు మండలాల అధ్యక్షులు నక్కపల్లి ప్రసాదుల సత్యనారాయణ, బంగారిఅప్పారావు, సర్వసిద్ధిరమణ, రాయవరం మండలం ఉమ్మడిగోవిందు, ఎస్సీసెల్ ఎం అప్పలకొండ, రైతుకిసాన్ సెల్ పైలాజగదీష్, రాము తదితరులు పాల్గొన్నారు.

# దెందుకూరికి ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అభినందనలు

నక్కపల్లి, జనవరి 30, ప్రభాతవార్త



మండల పరిషత్ అధికారి దెందుకూరి సీతారామరాజును పాయకరావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే గొల్లబాబూరావు సత్కరించి అభినందించారు. ఇటీవల ప్రభుత్వం ఎంపికచేసిన దెందుకూరి సీతారామరాజును జిల్లా ఉత్తమ అధికారిగా ప్రకటించడంతో పాటు జిల్లా పంచాయితీ రాజ్ మినిస్టీరియల్ ఉద్యోగ సంఘానికి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన ఆయనను ఎమ్మెల్యే సత్క రించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, జిల్లా స్థాయిలో నియోజకవర్గానికి చెందిన నక్కపల్లి మండలానికి మంచి పేరుతెచ్చి, తనదైన శైలిలో మండలాభివృద్ధిలో సీతారామరాజుపాత్ర అభినందనీయమని ఆయన కొనియాడారు. ఆయనతో పాటు పలువురు అధికారులు, మండలానికి చెందిన పలువురు నాయకులు పుష్పగుచ్చాలు అందించి అభినందనలు తెలిపారు.

# వరలక్ష్మి, పాపారావులను సన్మానించిన ఎమ్మెల్యే బాబూరావు

నక్కపల్లి, జనవరి 30, ప్రభాతవార్త



మండలంలోని వెదుర్లపాలెంలో నాడు - నేడు ద్వారా పాఠశాల భవనాలకు శంకుస్థాపన చేయడానికి వచ్చిన పాయకరావుపేట శాసన సభ్యులు గొల్లబాబూరావును సర్పంచ్ వెదుర్ల వరలక్ష్మి, మాజీ సర్పంచ్ వెదుర్లపాపారావు, వెదుర్ల వెంకటరమణ, తాతబాబుల ఆధ్వర్యంలో పలువురు స్వాగతం పలికారు. అనంతరం ఆయన గ్రామాభివృద్ధికి నిరంతరం తపిస్తున్న సర్పంచ్ వెదుర్ల వరలక్ష్మి, వెంకటరమణ దంపతులను సత్కరించడంతో పాటు సచివాలయ కన్వీనర్ గా మాజీ సర్పంచ్ వెదుర్ల పాపారావును ఎమ్మెల్యే గొల్లబాబూరావు ఎంపిక చేసి అభినందించారు. గ్రామాభివృద్ధికి కష్టపడి పనిచేయాలని వారికి సూచించారు.

# నిధులిస్తాను అభివృద్ధి చేసుకోండి

## - నాడు -నేడు పనులకు శంకుస్థాపన

నక్కపల్లి, జనవరి 30,ప్రభాతవార్త



మీ గ్రామాభివృద్ధిలో మీరు కష్టపడుతున్న కష్టానికి ఎప్పుడు మీకు అండగా ఉంటానని, నిధులు కేటాయింపు విషయంలో మీకు ధోకా లేదని, పూర్తిస్థాయిలో సహకరిస్తానని ఎమ్మెల్యే గొల్లబాబూరావు హామీ ఇచ్చారు. నాడు - నేడు ద్వారా మంజూరైన పాఠశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యే గొల్ల బాబూరావుకు సర్పంచ్ వెదుర్ల వరలక్ష్మి, మాజీ సర్పంచ్ వెదుర్లపాపారావు, వెంకటరమణల ఆధ్వర్యంలో వెదుర్ల బాబ్జీ, దేశెట్టి భాస్కరరావు, వరలక్ష్మి, సావిత్రి, జయలక్ష్మి, రోకళ్ల నాగేశ్వర్రావు, చిరంజీవి, కల్లూరి సత్తిబాబులు స్వాగతం పలికారు. అనంతరం పాఠశాల భవన నిర్మాణానికి ఎంఈఓ డివిడి ప్రసాద్ వేధమంత్రాల నడుమ శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, పాయకరావుపేట నియోజకవర్గంలో ఉన్న ప్రతీ గ్రామంలోని అన్ని వసతులు ఉండాలనే ఉద్దేశ్యంతో అభివృద్ధికి శ్రీకారం చుట్టడం జరిగిందని అన్నారు. పేద విద్యార్థులు బాగా చదువుకొనేందుకు అన్ని వసతులు కల్పించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి నాడు - నేడు ద్వారా విద్యాలయాలు అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. ఎంపిపి ఏనుగుపల్లిరత్నం, జెడ్పిటిసి గోసల కాసులమ్మ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, వెలగా ఈశ్వరరావుల ఆధ్వర్యంలో సర్పంచ్ వరలక్ష్మి దంపతులు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో సింహాచలం దేవస్థానం బోర్డు ప్రత్యేక ఆహ్వానితురాలు జనపరెడ్డి శేషారత్నం, నక్కపల్లి, వేంపాడు పిఏసిఎస్ అధ్యక్షులు యలమంచిలి తాతబాబు, సూరకాసుల గోవిందు, సీనియర్ వైకాపా నాయకులు లొడగల చంద్రరావు, శీరం నర్సింహమూర్తి, గొర్లబాబూరావు, సర్పంచ్ లు రెడ్డి వరహాలు, పోతంశెట్టి రాజేష్, నేతల జయరత్నకుమారి, ఎరిపల్లి ముసలయ్య,మేరుగు కొర్లయ్య, ఏఈ ప్రసాద్, కార్యదర్శి నర్సింహారావు తదితరులు ఉన్నారు.

# ఉపమాకలో జలజీవన్ మిషన్ పనులకు శంకుస్థాపన





నక్కపల్లి, జనవరి 30,ప్రభాతవార్త

ప్రతీ ఒక్క ఇంటికి తాగునీటిని అందించాలనే ఏకైక లక్ష్యంతో కోట్లాది రూపాయలను తీసుకురావడం జరిగిందని, ముఖ్యమంత్రి జగన్ రుణం తీర్చుకోవడం జరిగిందని పాయకరావుపేట శాసన సభ్యులు గొల్లబాబూరావు అన్నారు. మండలంలోని ఉపమాకలో జలజీవన్ మిషన్ నీటిపథకం పనులకు సోమవారం ఆయన శంకుస్థాపన చేశారు. గ్రామానికి వచ్చిన ఆయనకు ఎంపిటిసి కొల్నాటి పార్వతి, బుజ్జి, మాజీ ఎంపిటిసి కొప్పిశెట్టి హరిబాబు, కొప్పిశెట్టి వెంకటరమణ, పిఏసిఎస్ అధక్షులు యలమంచిలి తాతబాబు, సీనియర్ వైకాపా నాయకులు శీరం నర్సింహమూర్తి తదితరులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే గొల్లబాబూరావు త్రాగునీటికి కష్టాలు పోయాయని, రహదారులు, డ్రైనేజీ సమస్యలు వేగవంతంగా పూర్తి చేస్తానని చెప్పారు. అనంతరం ఎంపిపి ఏనుగుపల్లిరత్నం, జెడ్పిటిసి గోసల కాసులమ్మ , మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, వెలగా ఈశ్వరరావుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బాబూరావును ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే బాబూరావు ఎంపిటిసి పార్వతి, బుజ్జి దంపతులను అభినందించారు. గ్రామాఅభివృద్ధికి కష్టపడి పనిచేయాలని, అందుకు ఎప్పుడు నా సహకారం ఉంటుందని ఎమ్మెల్యే బాబూరావు భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ గొలగాన అప్పలనర్స, ఉపసర్పంచ్ ప్రగఢ వీరబాబుతో పాటు సింహాచలం దేవస్థానం బోర్డు ప్రత్యేక ఆహ్వానితురాలు జనపరెడ్డి శేషారత్నం, నక్కపల్లి, వేంపాడు పిఏసిఎస్ అధ్యక్షులు యలమంచిలి తాతబాబు, సూరకాసుల గోవిందు, సీనియర్ వైకాపా నాయకులు లొడగల చంద్రరావు, శీరం నర్సింహమూర్తి, గొర్లబాబూరావు, సర్పంచ్ లు రెడ్డి వరహాలు, పోతంశెట్టి రాజేష్, నేతల జయరత్నకుమారి, పల్ల చినబ్బాయి, ఎరిపల్లి ముసలయ్య,మేరుగు కొర్లయ్య, ఆర్ డబ్ల్యుఎస్ జే.ఈ నాగభూషణం, ఏఈ ప్రసాద్, కార్యదర్శి నర్సింహారావు, ఉపమాక కార్యదర్శి, సచివాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# సేవా భావంతోనే సంతృప్తి లభిస్తుంది

గోపాలపట్నం, జనవరి 30, ప్రభాతవార్త



సహకారం అవసరమైన ప్రతి ఒక్కరికి అవకాశం వున్న అందరూ సేవ చేయాలని, అప్పుడే జీవితానికి పరమార్థం వుంటుందని పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు అన్నారు. స్థానిక ఆర్ఆర్వి పురం ప్రధాన కూడలి వద్ద వున్న ఒక కళాశాలలో మహాత్మ గాంధీ వర్ధంతి, కుష్టు వ్యాది నివారణాదినోత్సవాన్ని పురస్కరించుకుని సింహాచలం యోగ విజ్ఞాన సమితి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో బాపూజీకి చెందిన 101 చిత్రపటాలతో ప్రదర్శన ఏర్పాటు చేసారు. ఈ సంధర్భంగా గణబాబు మాట్లాడుతూ విద్యార్ధి దశ నుంచే సేవాభావాన్ని అలవర్చుకోవాలని కోరారు. కార్యక్రమంలో బిజెపి అధికార ప్రతినిధి డాక్టర్ సుహాసిని ఆనంద్, సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు బిబి.రాజేంద్రప్రసాద్ లు ప్రసంగించారు.

# భారతావనికే ఆదర్శనీయుడు మహాత్ముడు గాంధీజీ

మాకవరపాలెం జనవరి 30 ప్రభాతవార్త



యావత్ భారతావని అజన్మాతం గుర్తించుకునే మహానీయుడు మహాత్మగాంధీ అని తామరం గ్రామాభివృద్ధి కమిటి చైర్మన్ వైసిపి సీనియర్ నాయకులు గొంతినహరిబాబు అన్నారు. ఈమేరకు సోమవారం మండలంలోని తామరం సచివాలయంలో గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘణనివాళి అర్పించారు. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ మానవుడుగా జన్మించి మహనీయుడుగా భారతజాతికి ఆదర్శంగా నిలిచిన జాతిపిత గాంధీ అందరికి అదర్శపాయుడుగా నిలుస్తారన్నారు. కార్యక్రమంలో కార్యక్రమంలో తామరం ఉపసర్పంచ్ ప్రసాద్ వైసిపి నాయకులు నారాయణరావు శేఖర్ డి.నాయుడు వి.నాయుడు పలువురు మహిళలు గ్రామపెద్దలు పాల్గొన్నారు.

# మేకపోతు గాంభీర్యం, టిడిపి నేతల సొంతం

## టిడిపికే విశ్వాసం నింపలేకపోయిన లోకేష్ - వైసిపి ఎద్దేవా

కొయ్యూరు, జనవరి 30, ప్రభాతవార్త




అంతన్నాడు ఇంతన్నాడు గంగరాజు, నట్టేట్లో ముం చేసాడో గంగరాజు'అన్న చందంగా టిడిపినేతలు ఎంతోగొప్పలకు పోయిన లోకేష్ యువగళం పాదయాత్ర కనీసం టిడిపిశ్రేణులకు కూడా ఆత్మ విశ్వాసం నింపలేకపోయిందని, అది తెలిసి కూడా టిడిపినేతలు మేకపోతు గాంభీర్యం నటిస్తున్నారని మండలవైసిపినేతలు ఎద్దేవా చేసారు. లోకేష్ పాదయాత్రలో వైసిపినేతలకు ముచ్చెమటలంటూ టిడిపిసీనియర్ నేతలు మాజీమంత్రి మణికుమారి, ఎంవివిప్రసాద్, బొర్రానాగరాజు, వంజంగికాంతమ్మ తదితరులు మండలంలోని ఆర్.కొత్తూరు ఇదేమిఖర్మ కార్యక్రమంలో ప్రగల్భాలు పలకడంపై సోమవారం మం డలవైసిపినేతలు ప్రత్యేకంగా జెడ్పీఅతిధిగృహంలో సమావేశమయ్యారు. ఈ సంధర్భంగా వైసిపినేతలు మాట్లాడుతూ లోకేష్ పాదయాత్ర అట్టర్ ప్లాప్ అయినట్టేనని టిడిపినేతలే గుసగుసలాడుకుంటున్నారన్నారు. ఇదేమిఖర్మ పేరుతో ప్రజల్లోనికి వెళ్తున్న టిడిపినేతలకు గ్రామాల్లో ఎటువంటి స్పందనకానరాలేదని, గడపగ డపకూ వెళ్తున్న వైసిపినేతలకు ప్రజలనుండి అనూహ్యస్పందన కనబడుతోందని, ఇది టిడిపినేతలకు తెలి యదా?అని ప్రశ్నించారు. రాష్ట్రంలో గత 75ఏళ్ల చరిత్రలో కానరాని అభివృద్ధి జగన్ పాలనలో కనిపిస్తోందని, మెడికల్ కాలేజీల నిర్మాణం, నాడునేడు పేరుతో పాఠశాలల రూపురేఖలు మార్చడం, ప్రజల జీవనప్రమాణాలు పెంచడంవంటి అభివృద్ధి టిడిపికి కనబడలేదా?అన్నారు. సంక్షేమాన్ని లబ్ధిదారులకు ప్రత్యక్షంగా అందజేసిన ముఖ్యమంత్రి దేశంలో జగన్ ఒక్కరేనన్నారు. వాస్తవాలను టిడిపినేతలు గ్రహించాలని, భ్రమలనుండి బయటకురావాలని వైసిపినేతలు హితవుపలికారు. కార్యక్రమంలో ఎంపిపి బడుగురమేష్, వైసిపిమండలాధ్యక్షులు జల్లిబాబులు, జెడ్పీటిసి వారానూకరాజు, వైస్ఎంపిపి అంబటినూకాలమ్మ, ఎఎంసిచైర్మన్ కొప్పురాజులమ్మ, మండలవైసిపి కన్వీనర్ బండిసుధాకర్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు ముసిలినాయుడు, ఎంపిటిసి బిడిజనఅప్పారావు, సర్పంచులు నత్తూరుశోభన్, రాజు, రాజకుమారి, పొట్టికపోతురాజు, మహిళాఅధ్యక్షులు సావిత్రి, గాడిసత్యనారాయణ, నర్సిక్రిష్ణ, ధోనిబాబ్జీ, రీమెలగంగాధర్, పాటిశేఖర్, సత్యారావు, నర్శింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# కుష్టువ్యాధిపై ప్రతీఒక్కరికి అవగాహన అవసరం

## అవగాహనా ర్యాలీలో వైద్యాధికారి డా.సంపత్ బాబు

కొయ్యూరు, జనవరి 30, ప్రభాతవార్త



కుష్టువ్యాధిపై ప్రతీఒక్కరూ అవగాహన కలిగిఉండాలని రాజేంద్రపాలెంపిహెసి వైద్యాధికారి డా.సంపత్ బాబు అభిప్రాయపడ్డారు. జాతీయ కుష్టువ్యాధి నిర్మూలనా కార్యక్రమంలో భాగంగా ఈనెల 30నుండి ఫిబ్రవరి13వరకు నిర్వహించనున్న అవగాహనా కార్యక్రమాల్లో భాగంగా తొలిరోజైన సోమవారం మండలంలోని రాజేంద్రపాలెం పిహెచ్ సిలోనూ, అలాగే కొయ్యూరు గిరిజనసంక్షేమ గురుకులపాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ-ఏ వ్యాధినైనా అవగాహనతోనే నిర్మూలించగలమన్నారు. ప్రతిగ్రామంలో అవగాహనా కార్యక్రమాలు, సర్వేలు నిర్వహించనున్నట్టు ఆయన వివరించారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, పిహెచ్ సి సిబ్బంది పాల్గొన్నారు.


# శ్రీవారి బ్రహ్మోత్సవాలు... చూతము రారండి

## ఏవీనగరం ఆలయంలో విస్తృత ఏర్పాట్లు-ముఖ్యఅతిథులుగా యనమల దంపతులు

అన్నవరం, జనవరి 30 ప్రభాతవార్త



కాకినాడ జిల్లా తొండంగి మండలం ఏవీనగరంలో నేటినుండి శ్రీదేవి భూదేవిసమేత శ్రీకళ్యాణవేంక టేశ్వం స్వామి ఆరవ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఉత్సవాలు మూడురోజులపాటు కొనసాగనున్నాయి. ఆలయ వ్యవస్థాపకులు మాజీమంత్రి యనమలరామకృష్ణుడు విజయలక్ష్మీ దంపతులు ఈ ఉత్స



వాలనుప్రారంభిస్తారని ఆలయ చైర్మన్ యనమల నాగేశ్వరరావు తెలిపారు. మంగళవారం నాడు మాఘమాసం దశమి పర్వదినం సంధర్భంగా స్వామివారి ఆలయంలో గణపతిపూజ, పుణ్యాహవాచనం, అంకురార్పణ, ధ్వజారోహణ, విశ్వక్షేణ పూజ, మండపారాధన, 108 కలశాలతో కలశ ఆరాధన, నీరాజనమంత్రపుష్పాలుమొదలైన కార్యక్రమాలతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయని ఆలయఅర్చకులు తెలిపారు. ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లుఆలయచైర్మన్ యనమల నాగేశ్వరరావు తెలిపారు.

# రీ సర్వేపై రెవెన్యూ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టండి

## అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశం

పాడేరు,జనవరి 30,ప్రభాతవార్త



రీ సర్వేపైరెవెన్యూ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి పక్కాగా భూ సర్వే చేయాలని అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు.జగనన్న శాశ్వత భూ హక్కు భూ రక్ష సర్వేపై సబ్ కలెక్టర్లు ,ఐటిడిఎ ప్రాజెక్టు అధికారులు,22 మండలాల తహాశీల్దార్లతో భూముల రీ సర్వేపైకలెక్టర్ కార్యాలయం నుండి సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విఆర్ఒలు,గ్రామ సర్వేయర్లు డేటా నమోదు వేగంగా చేయాలని కలెక్టర్ సూచించారు.ఫిబ్రవరి 7వ తేదీలోగా వంద గ్రామాల్లో డేటా ఎంట్రీ పూర్తి చేయాలని ఆదేశించారు.రీ సర్వే డేటా సేకరణ,మ్యూటేషన్లపై తహాశీల్దార్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు.డేటా ఎంట్రీ వేగంగా పూర్తి చేయడానికి అవసరమైన కంప్యూటర్లు,స్టేషనరీ తదితర మౌలిక సదుపాయాలు కల్పిస్తామని కలెక్టర్ అన్నారు.డిజిపిఎస్ సర్వేతో పాటు ల్యాండ్ రికార్డులను సవీకరించాలన్నారు.రీ సర్వే చేసిన గ్రామాల్లో 9(2)నోటీస్ జారీ చేసి గ్రామ సభలు నిర్వహించాలన్నారు.చిన్నచిన్న తప్పిదాలను చూపెట్టి మ్యూటేషన్లను జాప్యం చేయకూడదన్నారు.రైతులను మ్యూటేషన్ల కోసం కార్యాలయాలుచుట్టూ తిప్పితే ఉపేక్షించేది లేదన్నారు.వచ్చే నెల 30వ తేదీ నాటికి మ్యూటేషన్లు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.భూముల రికార్డులు ప్యూరిఫికేషన్ చేసిన తర్వాత 9(2) నోటీస్ ఇచ్చి గ్రామ సభలు నిర్వహించాలని ఆయన స్పష్టం చేసారు.జిల్లా వ్యాప్తంగా ఉన్న పివిటిజి ఓటర్ల గణాంకాలను కలెక్టర్ అడిగితెలుసుకున్నారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ జె.శివశ్రీనివాసు,ఐటిడిఎ పిఒ గోపాలకృష్ణ రోణంకి,సబ్ కలెక్టర్ అభిషేక్,రంపచోడవరం పిఒ సూరజ్ గనోరే,ఎడి సర్వే వై.మోహనరావు,అల్లూరి జిల్లా 22 మండలాల తహాశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్యలు తలెత్తకుండా పటిష్ట చర్యలు చేపట్టండి

## ప్రాజెక్టు అధికారి గోపాలకృష్ణ రోణంకి

పాడేరు, జనవరి 30,ప్రభాతవార్త



ఏజెన్సీలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని పాడేరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి గోపాలకృష్ణ రోణంకి ఆదేశించారు.సోమవారం ఐటిడిఎ కార్యాలయం సమావేశ మందిరంలో పంచాయితీరాజ్, గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పిఒ మాట్లాడుతూ ఫిబ్రవరి,మార్చి నెలలో తాగునీటి సమస్యలు అధికంగా ఉంటాయని వాటి పరిష్కారానికి సత్వరచర్యలు చేపట్టాలన్నారు.గ్రామీణ నీటి సరఫరా విభాగం,మండల స్థాయిలోనూ గ్రామ పంచాయితీలలో ప్రత్యేకంగా తాగునీటి పథకాల సమస్యలు పర్యవేక్షణకు మరమ్మత్తులు చేయడానికి మెకానిక్ లను ఏర్పాటు చేయాలని పిఒ ఆదేశించారు.బోరుబావుల నిర్వాహణ బాధ్యత గ్రామ పంచాయితీలపైనే ఉందని పిఒ స్పష్టం చేసారు.గ్రామీణ నీటి సరఫరావిభాగం ఎఈ మండల స్థాయిలోనూ గ్రామసచివాలయం స్థాయిలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తాగునీటి సమస్యలపరిష్కారానికిచర్యలు తీసుకోవాలన్నారు.తాగునీటికల్పనలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదని పిఒ హెచ్చరించారు.చెప్పిన వెంటనే పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.తాగునీటి పథకాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. బోర్లు దగ్గర బట్టలు ఉతకకుండా సర్పంచులతో అవగాహన కల్పించాలన్నారు.తాగునీటి పథకాలను శుభ్రం చేయాలని ,క్లోరినేషన్ చేయాలని పిఒ సూచించారు.సోలార్ తాగునీటి పథకాలు,గ్రావిటీ పథకాలు,బోర్లు వినియోగంలోకి రావాలన్నారు.జల్ జీవన్ మిషన్ లో మంజూరు చేసిన పనులు వేగంగా పూర్తి చేయాలన్నారు.ఈ సమావేశంలో గ్రామీణనీటి సరఫరా విభాగం ఈఈ పి.లీలాకృష్ణ,డిపిఒకొండలరావు, డిఎల్ పిఒ పిఎస్ కుమార్,11 మండలాల డిఇలు,ఎఇలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఐక్యవేదిక దీక్షలను భగ్నం చేసిన పోలీసులు

## ఐటిడిఎ ఎదుట వేసిన దీక్షా శిబిరాన్ని తొలగించిన పోలీసులు

## 43వ రోజున దీక్ష భగ్నం





పాడేరు, జనవరి 30,ప్రభాతవార్త

పాడేరు ఐటిడిఎకార్యాలయం ఎదుట ప్రజాఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలేనిరాహారదీక్షలను పోలీసులు భగ్నం చేసారు.ప్రజా ఐక్యవేదిక కన్వీనర్ కూడా రాధాకృష్ణ,కో-కన్వీనర్ ప్రభుదాస్ నాయకత్వంలో గిరిజన విద్యార్థుల మరణాలపై విచారణ జరిపించాలని,గిరిజనవిద్యార్థుల మరణాలను నివారించాలని,ఆశ్రమాల్లో హెల్త్ అసిస్టెంట ్లను నియమించాలని,పాడేరు ఐటిడిఎ పిఒ గోపాలకృష్ణను ప్రభుత్వం సరెండర్ చేయాలని.పెదబయిలు తహాశీల్దార్ ఆత్మహత్యపై ప్రభుత్వం విచారణకు ఆదేశించాలని,పలు గిరిజన సమస్యలపై ఐటిడిఎ వద్ద రిలేనిరాహారదీక్షలు చేపట్టారు.సోమవారం 43వ రోజూ కూడా రిలేనిరాహారదీక్షలు చేపట్టడానికి యధావిధిగా నాయకులు శిబిరంలో కూర్చున్నారు.దీక్షలకు అనుమతులు లేవని శిబిరాన్ని తొలగించాలని మూడు రోజుల క్రితం పోలీసులు నోటీసులు నిర్వాహకులకు జారీ చేసారు.30వ తేదీన శిబిరం తీసేయాలని అనుమతులు లేవని పోలీసులు స్పష్టం చేసారు.అయితే పోలీసుల నోటీసులను కూడా పట్టించుకోకుండా సోమవారం ప్రజా ఐక్యవేదిక నాయకులు దీక్ష శిబిరంలో కూర్చున్నారు.దీంతో పాడేరు పోలీస్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ బి.సుధాకర్,పాడేరు ఎస్ఐలు లక్ష్మణరావు,రంజిత్ పోలీసు బలగాలతో దీక్ష శిబిరం వద్దకు వచ్చి దీక్షలకు అనుమతులు లేవని తక్షణమే దీక్ష శిబిరాన్ని తొలగించాలని దీక్షలో కూర్చున్న నాయకులకు స్పష్టం చేసారు.అయితే శాంతియుతంగా దీక్షలు చేస్తున్నామని ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిరసన తెలియజేస్తున్నామని శిబిరం వద్దకువచ్చిన సిఐతో వాగ్వాదానికి దిగారు.పోలీసులు ఎంత చెప్పినా వినకుండా దీక్ష శిబిరంలో కూర్చుండటంతో శిబిరంలో ఉన్న కూడా రాధాకృష్ణ,ప్రభుదాస్,పాలిక లక్కు,సుందరరావు,నరేష్,లత,సరిత,అరుణలతో పాటు 12 మందిని పోలీసులు అదుపులోకి తీసుకొని బలవంతంగా ప్రైవేటు వ్యాన్ లో తీసుకువెళ్లి పాడేరు పోలీస్ స్టేషన్ కు తరలించారు.పోలీసులు అదుపులోకి తీసుకున్న ప్రజాఐక్యవేధిక నాయకులకను సోమవారం సాయంత్రం వరకూ పోలీస్ స్టేషన్ లో ఉంచి విడిచిపెట్టారు.ఐటిడిఎ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన దీక్షా శిబిరానికి సంబందించిన టెంట్ లను పోలీసులు తొలగించారు.దీంతో పోలీసులు ప్రజాఐక్యవేధిక రిలేనిరాహారదీక్షలను భగ్నం చేసినట్టయింది.

# స్కూటీ ప్రమాదంలో ఇద్దరు బాలురు మృతి

## స్కూటీ నడుపుతున్న బాలుడికి గాయాలు

పరవాడ, జనవరి 30, ప్రభాతవార్త







ఒక బాలుడు పాఠశాలకు వెళ్లడానికి ఇంట్లో వాళ్లు వాహనం ఇచ్చారు. ఆ వాహనంపై వెళుతున్న బాలుడు మరో ఇద్దరు బాలురులను తీసుకుని ఇంటి నుండి బయలుదేరాడు. మార్గ మధ్యంలో రోడ్డుపై స్కూటి అదుపుతప్పి సమీపంలో ఉన్న పంటపొలాల్లోకి దూసుకుపోవడంతో స్కూటిపై ఉన్న ఒక బాలుడు ప్రమాద స్థలంలోనే మృతి చెందగా మరో బాలుడు వైద్య సహాయం కోసం అసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యంలో మృతి చెందాడు. స్కూటి నడుపుతున్న బాలుడు మాత్రం చిన్నపాటి గాయాలుతో ప్రమాదం నుండి బయట పడ్డాడు. ఈ ప్రమాదంపై పోలీసులు తెలిపిన వివరాల మేరకు పరవాడ మండలం భరిణికం గ్రామానికి చెందిన పెదపాటి సాయి(15)మునాసల లోకేష్(13),ద్వారపూడి పవన్ లు హుండా ఎక్టీవా వాహణంపై పరవాడ పాఠశాలకు ఉదయం బయలు దేరగా వాహణంను పవన్ నడుపుతున్నాడు.వెనుక కూర్చున్న ఇద్దరులో ఒకరు స్టీల్ ప్లాంట్ లో ఒక ప్రైవేట్ పాఠశాల్లో చదువుతున్నారు. మిగిలిన ఇద్దరు పరవాడ ఉన్నత పాఠశాల్లో చదువుతున్నారని తెలిపారు.భరిణికం నుండి పరవాడ గ్రామంవద్ద ఉన్న స్మశానం దగ్గరలో ఉన్న పెద్ద మలుపువద్ద వాహణం నడుపుతున్న పవన్ అదుపుతప్పి రోడ్డు పై నుండే ప్రక్కనే ఉన్న పంటపొలాల్లోకి దూసుకుపోయారు. దింతో ప్రమాద స్థలంలో సాయి అపస్మారక స్థితికి చేరుకున్నాడని మరో బాలుడు లోకేష్ ను అనకాపల్లి అసుపత్రి నుండి విశాఖపట్నం ఆసుపత్రికి మెరుగైన చికిత్స కోసం తరలిస్తుండగా మార్గ మధ్యంలో మృతి చెందాడని తెలిపారు.ప్రమాదం జరిగిన విషయం తెల్సుకున్న పరవాడ డిఎస్పి శ్రీనువాసరావు సంఘటన స్థలంకు చేరుకుని ప్రమాదంకు గల కారణాలు పరిశీలించారు. ఈసందర్బంగా అయన మాట్లాడుతు మైనర్ బాలుడుకు వాహణం ఇవ్వడం వలన జరిగిన ఎంత ప్రమాదంకు దారితీసిందో మిగిలిన వారు తెల్సుకోవాలని అన్నారు.లైసెన్సు లేకుండా వాహణంను నడపడం నేరమని ఈ విషయమై తమ సిబ్బంది తరుచు రోడ్డులపై వాహణాలు తనిఖీ చేస్తున్నారని అన్నారు. కాగా ప్రమాదం జరిగిన ప్రదేశం వద్ద గల మలుపులో పోలీస్ లు ప్రత్యేకంగా స్టాపర్ బోర్డులు రోడ్డుకు ఇరుప్రక్కల ఏర్పాటు చేసారు.

## అనిల్ నీరుకొండ దంత వైద్య కళాశాలలో దవడ ఎముక జాయింట్ సమస్యపై సదస్సు



విశాఖపట్నం, జనవరి 30,ప్రభాతవార్త

అనిల్‌నీరుకొండ దంత వైద్య కళాశాలలో సోమవారం దవడ ఎముక జాయింట్‌కు సంబంధించిన ఇబ్బందుల గురించి దంత వైద్య విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ప్రముఖ వైద్యనిపుణుడు డాక్టర్ వరుణ్ కుంటే ఈ కార్యక్రమానికి వక్తగా హాజరయ్యారు. ముఖ్యఅతిథిలుగా అనిల్ నీరుకొండ ఎడ్యుకేషనల్ సొసైటీ జనరల్ సెక్రటరీ డి జె భారత్‌రెడ్డి, సీఈఓ నిరంజన్‌కుమార్, దంత వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వంశీకృష్ణారెడ్డి, దంత వైద్య విభాగం అధిపతులు డాక్టర్ బదరీ రామకృష్ణ డాక్టర్ ఆర్ ప్రకాష్, తో పాటు ఆంధ్రా, తెలంగాణ రాష్ట్రాల నుంచి వివిధ దంత కళాశాలల నుంచి 250మంది హాజరయ్యారు. వీరిలో వివిధ దంత కళాశాలల ఉపాధ్యాయులు పోస్ట్ గ్రాడ్యుయేట్ అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు, ప్రైవేట్ ప్రాక్టీస్ చేస్తున్న వైద్యులు పాల్గొన్నారు. ఈ విజ్ఞాన సదస్సులో వివిధ ఆధునిక వ్యాధి నిర్ధారణ పరికరాలు గురించి వాటి ఉపయోగం గురించి వివరించారు. వాటిని ఉపయోగించే పద్ధతిని ప్రదర్శించారు. ఈ సదస్సు ఉదయం నుంచి సాయంత్రం వరకు కొనసాగింది.

## కేంద్ర ప్రభుత్వం వార్షిక బడ్జెట్‌లో చేనేతకు నిధులు కేటాయించాలి



గాజువాక, జనవరి 30, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం 2023-24 వార్షిక బడ్జెట్‌లో చేనేతకు నిధులు కేటాయించాలని చేనేత పరిశ్రమ, చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు గురించి కేంద్ర ప్రభుత్వ ప్రతినిధి రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహంకి సోమవారం రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు జాగరపు శ్రీనివాసరావు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వీవర్స్ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్, విశాఖ జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు పప్పు రాజారావు, సంఘం పెద్దలు బెజ్జిపు వెంకటేశ్వరరావు, విశాఖ జిల్లా పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి కొప్పల రాంకుమార్, ఏపీబీసీస్ రాష్ట్ర మహిళ నాయకురాలు డాక్టర్ బీపీఎస్ కళ్యాణి, జిల్లా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు నావాన సింహాచలం, మాడెం సూరిఅప్పారావు, డాక్టర్ రాజు, కట్టా రామారావు, డాక్టర్ మురళి, గుదే వేణు, గుదే రాజు, కొప్పలనాగేశ్వరరావు, గందోలి పైడికొండ కలిసి వినతిపత్రం ఇచ్చారు.

## ఉర్లాకులపాడు గ్రామంలో ఎస్టీ కమ్యూనిటీ హాలు నిర్మాణంపై స్థల పరిశీలన

రాజవొమ్మంగి, జనవరి 30, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం మారేడుబాక పంచాయతీ ఉర్లాకులపాడు గ్రామంలో ఎస్టీ కమ్యూనిటీ హాలు కావాలని గిరిజనులు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎమ్మెల్సీ అనంత సత్యఉదయ్ బాస్కర్‌ను కలిసి కోరారు. ఎమ్మెల్సీ సూచనలుతో సోమవారం సర్పంచ్ తొంటా ఆదిరాజు అధ్యక్షతన యంపిపి గోము వెంకటలక్ష్మి, యంపిడిఓ బాపన్నదొర అధికారులు స్థలపరిశీలన చేసారు. స్థానిక రామాలయం ప్రక్కనే నిర్మాణానికి గ్రామస్థులు అంగీకరించారు. అనంతరం అదే గ్రామంలో రూ.2లక్షలు మండలపరిషత్ నిధులుతో 5వేల లీటర్ల నీటి నిల్వ సామర్థ్యం గల త్రాగునీటి పథక నిర్మాణ స్థలాన్ని చూసారు. త్రాగునీటి పథక నిర్మాణానికి స్థలదాత కోసూరి లక్ష్మణ్ ముందుకు వచ్చారని గ్రామస్థులు యంపిపి, యంపిడిఓకు తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ తొంటా ఆదిరాజు, యంపిపి గోము వెంకటలక్ష్మి, దాట్ల వెంకటేష్‌రాజు, యంపిడిఓ కోసు బాపన్నదొర, ఉపసర్పంచ్ ముర్ల లక్ష్మి, పిఆర్ జెఇ రవితేజ, ఆర్ డబ్ల్యు యస్ ఏఇ మణికంత, జర్తా లక్ష్మి, ఆవూరి వెంకట్రావు, సెక్రటరీ విష్ణు, మేలిన ఎల్లేశ్వరి, మేలిన ఆదిలక్ష్మి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ సహదేవుడు, వెల్ఫేర్ అసిస్టెంట్ రవికుమార్, వలంటీర్లు ఆవూరి శ్రీను, అంజలి,లోవరాజు, రమణమ్మ, మంపా నరసింహ, స్థానికులు పాల్గొన్నారు.



## 12వ వార్డులో మహాత్మునికి ఘన నివాళి

ఆరిలోవ, జనవరి 30, ప్రభాతవార్త



మహాత్మాగాంధీ 76వ వర్ధంతి సందర్భంగా సోమవారం స్థానిక 12వ వార్డు ఆరిలోవలో వైఎస్సార్ సీపీ వార్డు అధ్యక్షులు కన్నెటీ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో మహాత్మాగాంధీజీకి ఘనంగా నివాళ్ళుర్పించారు. గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి, వారు ఆత్మకు శాంతికలగాలని కాసేపు మౌనం పాటించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం తీసుకురావడానికి అహింసాయుతంగా పోరాడిన జాతి పిత గాంధీజీ అని కొనియాడారు. భారతీయులందరూ గాంధీజీని స్వతంత్ర సమరయోధులను స్మరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సేవాధళ ప్రధాన కార్యదర్శి సత్తిమందారెడ్డి, సూర్యారావు, బోండ రాము, అర్జున, శ్రీను, మోహన్, రాజులమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ సంగీత ప్రదర్శన పోస్టర్ ఆవిష్కరణ



ఆరిలోవ, జనవరి 30, ప్రభాతవార్త

బ్లాక్ బస్టర్ సంగీతం-రోలింగ్ బ్యాక్ ది ఇయర్స్, మొదటి అంతర్జాతీయ సంగీత ప్రదర్శనకు విశాఖపట్నం వేదిక కానుంది. ఈ సంగీత ప్రదర్శన ఫిబ్రవరి 18వ తేదీ శనివారం రాత్రి 7 గంటలకు స్థానిక పార్క్ హోటల్‌లో నిర్వహించనున్నారు. రోహిత్ మెమోరియల్ ట్రస్ట్ వారు తమ క్యాన్సర్ సంబంధిత కార్యకలాపాలు నిర్వహణ కోసం వార్షిక నిధులు సేకరణకు రోహిత్ రాక్స్‌గా ఈ సంగీత ప్రదర్శనను నిర్వహిస్తున్నారు. ఇందుకు సంబంధించి పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. సాంబశివరావు, ఏజ్ కేర్ ఫౌండేషన్, జిజా వల్సరాజ్, అధ్యక్షులు, విసిసిఐ ఉమెన్స్ వింగ్, డా.ఎ. సుగంధి, మెడికల్ డైరక్టర్, ట్రస్టీ ఎ.ఎస్.రాజా బ్లడ్ బ్యాంక్ వారు ఈ పోస్టర్‌ను ఆవిష్కరించారు.

## బాలుర గృహంలో నట శిక్షణ శిబిరం ప్రారంభం

ఆరిలోవ, జనవరి 30, ప్రభాతవార్త



నటన నడక నడతను నేర్పుతోందని, నటన జీవితానికి మార్గదర్శకంగా నిలుస్తుందని ప్రభుత్వ బాలుర గృహం సూపరింటెండెంట్ వీరయ్య అన్నారు. ఈ మేరకు సోమవారం చినగదిలి బాలుర వసతి గృహంలో నట శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ నాగనబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ నవరస థియేటర్ ఆర్ట్స్ అసోసియేషన్ తరచూ ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ బాలల కోసం పనిచేస్తుందన్నారు. ఉత్తమ పౌరులుగా ఎదిగేందుకు నటన ఎంతగానో సహకరిస్తుందని, గడచిన దశాబ్ధ కాలంగా ఎన్నో శిక్షణా శిబిరాలను నిర్వహించిన ఘనత ఈ సంస్థకు ఉందన్నారు. శిక్షణ శిబిరం బాలల భవిష్యత్తుకు చక్కటి మార్గం చూపిస్తుందన్నారు. నవరస థియేటర్ ఆర్ట్స్ అసోసియేషన్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి పివి రమణమూర్తి మాట్లాడుతూ ఒక ఉన్నత ఆశయంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. మొదట రెండు వారాలు ప్రాథమిక అంశాలలో శిక్షణ ఉంటుందని తరువాత రెండు వారాలు నాటకం తయారు చేస్తామని వివరించారు. ప్రభుత్వ బాలుర గృహంలో నట శిక్షణ శిబిరాన్ని నిర్వహించడం ఇది మూడవ సారి అని తెలిపారు. కార్యశాల నిర్వహించేందుకు అవకాశం కల్పించిన బాలుర గృహం యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## మహాత్మునికి ఎమ్మెల్యే నాగిరెడ్డి ఘననివాళులు

గాజువాక, జనవరి 30, ప్రభాతవార్త



వైసీపీ రాష్ట్ర ఎస్సీసెల్ ప్రధాన కార్యదర్శి మార్టుపూడి పరదేశి ఆధ్వర్యంలో గాజువాక జీవీఎంసీ కార్యాలయం వద్ద జాతిపిత మహాత్మ గాంధీ వర్ధంతి కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి విచ్చేని మహాత్ముని విగ్రహానికి పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవాసులందరినీ ఏకతాటిపై నిలిపి, పరాయి పాలన నుండి భరతమాతను విముక్తి చేయడం కోసం సత్యం, అహింసలే ఆయుధాలుగా చేసుకొని, విజయం సాధించి ప్రపంచ వ్యాప్తంగా ఎంతో మందిలో పోరాట స్ఫూర్తిని నింపినటువంటి మహోన్నత వ్యక్తి బాపూజీ అని కొనియాడారు. ప్రతీ ఒక్క భారతీయుడు మహాత్ముని స్మరించుకొని అహింసా వాదులతో ఎంత కఠినమైన లక్ష్యానైనా చేదించవచ్చని నిరూపించి వలస వాదాన్ని చెరి నుండి భారతావనికి విముక్తి కలిగించి ప్రపంచానికి నూతన పోరాట వరవడి నేర్పిన జాతిపిత మహాత్మ గాంధీ అని అన్నారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ పొందూరు సింహాచలం, ఏసీపీ అరుణవల్లి, డీసీఎంఎస్ చైర్మన్ పల్లా చినతల్లి, కార్పొరేటర్లు భూపతిరాజు సుజాత, లేళ్ల కోటేశ్వరరావు, సిరట్ల వాసు, గంట్యాడ గురుమూర్తి, సంపంగి ఈశ్వరరావు, తోకాడ అప్పారావు, ములకలపల్లి వెంకటేశ్, పిట్టారెడ్డి, కాకినాడ పెంటారావు, పల్లా పెంటారావు, జెర్రిపోతుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయకి విశాఖ ఎయిర్‌పోర్టులో ఘనవీడ్కోలు



గాజువాక, జనవరి 30, ప్రభాతవార్త

రెండు రోజుల విశాఖ పర్యటనకు వచ్చిన హర్యానా గవర్నర్, మాజీ కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయకి సోమవారం విశాఖ ఎయిర్‌పోర్టులో ఎంపీ జీవీఎల్ నరసింహారావు, జిల్లా పార్టీ అధ్యక్షులు మేడపాటి రవీంద్రరెడ్డి, గాజువాక బిజెపి కో-ఆర్డినేటర్ కరణంరెడ్డి నర్సింగరావు తదితరులు ఘనంగా వీడ్కోలు పలికారు. రెండు రోజుల ప్రైవేట్ కార్యక్రమాలకు హాజరయ్యేందుకు గాను విశాఖ విచ్చేసిన బండారు దత్తాత్రేయ నగరంలోని పార్టీ పాత, ప్రస్తుత సహచరులను కలుసుకొని ఆత్మీయ సమావేశంలో పాల్గొనడం జరిగింది. కార్యక్రమంలో ఉమ్మడి సుజాత, సుబ్రమణ్యం, నాగేశ్వరరావు, రామ్‌కుమార్, మురళీకృష్ణరాజు తదితరులు పాల్గొన్నారు.

## స్పర్శ (లేప్రసీ) గుర్తించడంపై విద్యార్థినులకు అవగాహన

రాజవొమ్మంగి, జనవరి 30, ప్రభాతవార్త



కుష్టి వ్యాధి లక్షణాలను ప్రాథమిక దశలో గుర్తించడంపై గిరిజన విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం జరిగింది. సోమవారం రాజవొమ్మంగి మండలం జెడ్డంగి గిరిజన సంక్షేమ బాలికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు వారాతి శైలజ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పిహెచ్‌సి డా.యామిని ప్రియదర్శిని మాట్లాడుతూ శరీరంపై రాగి రంగులు మచ్చలు, కాళ్ళు చేతులు ముడతలు, మచ్చలు ఎక్కువగా ఉండటం తో బాటు ఆప్రాంతంలో చెమట పట్టకపోవడం జరుగుతుందన్నారు. అరికాళ్ళు స్పర్శ లేకపోవడం, కనురెప్పలు మూతపడవని అన్నారు. వ్యాధి లక్షణాలు ఉంటే వెంటనే పిహెచ్‌సిలో వైద్య నిర్ధారణ పరీక్షలను చేయించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వారాతి శైలజ, యంపిహెచ్ఇఓ లక్ష్మణ్, హెచ్‌వి బి.వి.రమణ, నూకాలమ్మ, మంగ, విద్యార్థినులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కృష్ణా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆరోగ్య శిబిరం



విశాఖపట్నం, జనవరి 30, ప్రభాతవార్త

డాక్టర్ విఎస్ కృష్ణా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆరోగ్య శిబిరం, ఇన ్నర్ వీల్ క్లబ్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు సత్య, వారి బృందం ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించగా ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ అధ్యక్షతన డాక్టర్ ఐ.విజయబాబుతో పాటు వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి జయ ఆరంభించారు. ఈ ఆరోగ్య శిబిరం సభ్యులు విద్యార్థినీ విద్యార్థులకు ఉచితంగా రక్తపరీక్షలు కంటి పరీక్షలు నిర్వహించారు. స్థానిక విశాఖ కంటి ఆసుపత్రి టెక్నీషియన్స్ నేత్ర శిబిరాలు నిర్వహించారు. అనంతరం హిమోగ్లోబిన్ శాతం తక్కువగా ఉన్న విద్యార్థిని విద్యార్థులకు ఐరాన్ టాబ్లెట్స్ విటమిన్ టాబ్లెట్స్ ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం అధికారులు డాక్టర్ పోల ఉమామహేశ్వరరావు, డా. వి రత్నభారతి, డా.వి సుధీర్, డా. శామ్యూల్‌డేవిడ్, డిఆర్సి కోర్డినేటర్ డా. పి శ్రీవాణి, విద్యార్థులకు పోషక విలువ గల ఆహారం గురించి అవగాహన కల్పించారు. ఈకార్యక్రమానికి ఐ క్యు ఏసి కోఆర్డినేటర్ డా. కె రవిబాబు డాక్టర్ సిహెచ్ లలిత, ఉన్నత భారత అభియాన్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్ వి రామారావు, డాక్టర్ సిహెచ్ విష్ణుమూర్తి, అనేక సంఖ్యలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చేదోడు నేస్తం పథకం మూడో విడత లబ్దిదారుల ఖాతాల్లో జమ

అనకాపల్లి, జనవరి 30, ప్రభాతవార్త



ఈ ఆర్థిక సంవతరంలో జగనన్న చేదోడునేస్తం పథకం ద్వారా మూడవ విడతగా జిల్లాలో 13,086 మంది లబ్దిదారులకు రూ.13.086 కోట్లు వారి ఖాతాల్లో జమ చేయడం జరిగిందని గ్రామ వార్డుసచివాలయాల ప్రత్యేక అధికారి మంజులవాణి తెలిపారు. సోమవారం నగరంలోని గుండాల వద్ద గల సచివాలయ సమావేశ మందిరంలో జిల్లా బిసి సేవా సహకార శఖ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె లబ్దిదారులకు చెక్కును అందచేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 6260 మంది దర్జీ పనివారికి రూ.6 కోట్ల 26లక్షలు, 4629 మంది రజకులకు 4 కోట్ల 62 లక్షల 90 వేలు, 2,197 మందినాయిబ్రాహ్మణులకు 2 కోట్ల19 లక్షల 70వేలు జమచేసినట్టు చెప్పారు. కులవృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తున్న షాపులున్న నాయాబ్రాహ్మణులు, రజకులు,దర్జీలు (టైలర్లు)ఆర్థికంగా నిలదొక్కకోవడానికి సంవత్సరానికి రూ.10 వేలరూపాయలు ప్రభుత్వం అందచేస్తున్నట్టు చెప్పారు. జిల్లాకు సంబంధించి మొదటిరెండవ విడతలలో 24,645 మంది లబ్దిఆరులకు 24 కోట్ల 64 లక్షల 50వేలు అందచేసినట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో సహాయ బిసి సంక్షేమ అధికారి కె.సురేష్‌కుమార్, బిసి కార్పొరేషన్ సహాయ ఎగ్జిక్యూటివ్ అధికారి వి.రమణమ్మ, లబ్దిదారులైన నాయిబ్రాహ్మణులు,రజకులు,దర్జీలు (టైలర్లు) తదితరులు పాల్గొన్నారు.

## నారా లోకేష్‌బాబు పాదయాత్ర విజయవంతం కావాలని అమ్మవారికి పూజలు



జగదాంబ, జనవరి 30,ప్రభాతవార్త

టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్‌బాబు యువగళం 400 రోజుల పాదయాత్ర విజయవంతం కావాలని నందమూరి తారకరత్న తొందరగా కోలుకోవాలని కోరుతూ 55వ వార్డు కంచరపాలెం మెట్టు శ్రీశ్రీశ్రీ ముత ్యమాంబ అమ్మవారికి పూజలు నిర్వహించి కొబ్బరికాయలు కొట్టిన రాష్ట్ర తెలుగు మహిల అధికార ప్రతినిధి డా.ఈతలపాక సుజాత, 55వ వార్డు అధ్యక్షులు గంట్యాడ వీరుబాబు, ఎం.అప్పలనాయుడు, వి.అప్పలనర్సమ్మ, పెంటకోట లక్ష్మణరావు, టి.నగేష్, ఎం.దేవి, ఎస్.రమణప్పారావు,ఈ.ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నోటరీ రత్నాకర్‌కు మరో ఐదేళ్ళ పదవీకాలం పొడిగింపు

జగదాంబ, జనవరి 30,ప్రభాతవార్త



సెంట్రల్ గవర్నమెంట్ సెంట్రల్ మినిస్ట్రీ ఆఫ్ లా అండ్ జస్టిస్ డిపార్ట్‌మెంట్ నోటరీ ఎస్‌వి.రత్నాకర్‌ను నోటరీ పబ్లిక్‌గా మరియొక్క పర్యాయం ఐదు సంవత్సరాలకు రెన్యువల్‌చేస్తూ-2028 వరకు పొడిగించారు. రత్నాకరరావు ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి మాస్టర్ ఆఫ్ లా చేసి 1994 నుండి న్యాయవాదిగా విశాఖపట్నం జిల్లా కోర్టులో ప్రాక్టీసు చేస్తున్నారు. జాయింట్ సెక్రటరీ ఆఫ్ మినిస్ట్రీ ఆఫ్ లా సెంట్రల్ డిపార్ట్‌మెంట్ నుండి రెరన్యువల్ ఆర్డర్ ఇచ్చినందుకు సహకారం అందచేసిన వారికి ధన్యవాదాలు తెలిపారు.

## వైద్య రంగానికి అత్యధిక ప్రాధాన్యత

### -అనకాపల్లి ఆసుపత్రిలో 90 శాతం పోస్టులు భర్తీ

### -ఆసుపత్రి అభివృద్ధి సొసైటీ సమావేశంలో మంత్రి అమర్నాథ్ వెల్లడి

అనకాపల్లి జనవరి 30, ప్రభాతవార్త



రాష్ట్రంలో విద్య, వైద్య రంగాలకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ పున రుద ్ఘాటించారు. అనకాపల్లిలోని ఎన్టీఆర్ ఆసుపత్రి అభివృద్ధిసొసైటీ సమావేశం సోమవారం జరిగింది. సుమారు 30 లక్షల రూపాయలతో ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన హడెన్సిటీ వార్డును, 92 లక్షలు రూపాయలతో ఏర్పాటు చేసిన వజాత శిశువుల వార్డును మంత్రి అమర్నాథ్‌ప్రారంభించారు. ఆసుపత్రి అభివృద్ధి సొసైటీ నూతన కార్యవర్గాన్ని ఆసుపత్రి వర్గాలకు పరిచయం చేసే కార్యక్రం కూడా జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి ముఖ్యఅతిధిగా హాజరైన అమర్నాథ్ మాట్లాడుతూ మార్చి ఒకటో తేదీనాటికిరాష్ట్రంలోని అన్ని ఆస్పత్రుల్లో పోసుట్లన్నీ భర్తీకావాలని ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి వైద్య శాఖను ఆదేశించారున, ఇంఉదలో భాగంగా అనకాపల్లి ఆసుపత్రిలో 90 శాతానికి పైగా పోస్టులను భర్తీ చేసామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా వైద్య శాఖలో ఇప్పటికే సుమారు 26 వేల మందిని భర్తీ చేసారని మంత్రి ఈఅమర్నాథ్ చెప్పాడు. అనకాపల్లి పారిశ్రామిక ఋంతంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ప్రమాదాలు చోటుచేసుకుం టున్నాయని ఆయన అన్నారు. ఇందుకోసం అనకాపల్లి ఆసుపత్రిలో నాలుగుకోట్ల రూపాయల వ్యయంతో బర్న్ వార్డు ఏర్పాటుచేసేందుకు లారస్ సంస్థ ముందుకు వచ్చిందని తెలిపారు. ఆసుపత్రి అభివృద్ధి సొసైటీ డాక్టర్లు, వైద్యసిబ్బంది కలిసి రోగులకు మరింత వైద్య సదుపాయాన్ని అందించాలని అమర్నాథ్ కోరారు.అనకాపల్లిఎంపి సత్యవతమ్మ, మాట్లాడుతూ జాతీయస్థాయి సాంకేతికతతో కూడిన వైద్య పరికరాలు, నిష్ణాతులైన వైద్యులు అనకాపల్లి ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నారని, కెజిహెచ్‌కు ధీటుగా అనకాపల్లి అసుపత్రి వైద్యసేవలు అందిస్తుందనడంలో ఏమాత్రం సదేహం లేదన్నారు. ఆసుపత్రి అభివృద్ధిసొసైటీ సభ్యులుగా డాక్టర్ రామ్మూర్తి, పొలమరశెట్టి మురళి, త్నకుమారి, మునూ ్నరు శ్రీనివాసరావు నియమితులయ్యారు. వీరిని మంత్రి అమర్నాథ్ ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కల్పనాకుమారి, డిఎంహెచ్ఓ హేమంత్‌కుమార్, ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రావణ్‌కుమార్, అనకాపల్లి ఎంపిపిగొరెల సూరిబాబు,కలగా లక్ష్మీగున్నయనాయుడు, మళ్ళబుల్లిబాబు, గొల్లవిల్లి శ్రీనివాసరావు,జిల్లా పరిషత్ వైస్ చైర్పర్సన్ భీశెట్టి వరహా సత్యవతి, అనకాపల్లి వ్యవసాయ మార్కెట్‌కమిటీ చైర్ పర్సన్ పలకా యశోద రవి, 81 కార్పొరేటర్ పీలా లక్ష్మీ సౌజన్య, జడీ ్పకో ఆప్షన్ మెంబర్‌పెతకం శెట్టిజోసెఫ్, 83వ వార్డు ఇన్‌చార్జి జాజుల రమేస్, పతకంశెట్టి జగన్మోహనరావు, సకల గోవింద్,పెద్దాడ రామశంకర్, ఉగ్గిన అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



## యువ పరిశోధకులతో నూతన ఆవిష్కరణలు

రుషికొండ, జనవరి 30, ప్రభాతవార్త

యువ పరిశోధకులు ప్రాథమిక పరిశోధనలపై (బేసిక్ రీసెర్చి) దృష్టి సారించాలని ముఖ్యంగా నూతన ఆవిష్కరణలకు కృషి చేయాలని ముంబైలోని సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ ఇన్ బేసిక్ సైన్సెస్ ప్రొఫెసర్ బాబా అణుశక్తి పరిశోధన కేంద్రం రసాయిన విభాగం మాజీ అధిపతి కె ఇందిర ప్రియదర్శిని సూచించారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె సోమవారం పాల్గొని ప్రసంగించారు. బాబా అణుశక్తి పరిశోధన కేంద్రంలో జరుగుతున్న అధ్యయనాలను ఆమె వివరించారు. క్వాంటిటేటివ్ ఎనాలసిస్స్‌లో రేడియేషన్ టెక్నాలజీ ప్రాధాన్యతను తెలిపారు. కార్యక్రమానికి గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిని ్సపాల్ ప్రొఫెసర్ కె వేధవతి అధ్యక్షత వహించారు. రసాయన శాస్త్ర విభాగం అధిపతి ప్రొఫెసర్ బి శ్రీనివాసరావు, డీన్ ప్రొఫెసర్ బాలాకుమార్ లతో పాటు పరిశోధకులు, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## నామవరం జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

### మనుష్యులపై దూసుకువెళ్ళిన లారీ

### ఇద్దరు దుర్మరణం - మరో ముగ్గురుకు తీవ్రగాయాలు



పాయకరావుపేట, జనవరి 30 ప్రభాతవార్త


అనకాపల్లి జిల్లా పాయకరావుపేట మండలం నామవరం గ్రామంలోని జాతీయ రహదారిపై జరిగిన రోడ్డుప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే చనిపోగా మరోముగ్గురువ్యక్తులకు తీవ్రగాయాల య్యాయి. ప్రత్యక్షసాక్షుల కథనం ప్రకారం తునినుంచి అనకాపల్లి వైపుగా వెళుతున్న ట్యాంకర్‌లారీ నామవరం జాతీయరహదారి ప్రక్కన మాట్లాడుకుంటున్న అయిదుగురు వ్యక్తులపై లారీ దూసుకువెళ్ళడంతో ఇద్దరు చనిపోగా మరో ముగ్గురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. మృతిచెందిన వారిలో నామవరం గ్రామానికి చెందిన పక్కుర్తిచంటి(60) బొట్టాకృష్ణ (42) ఉన్నారు. గాయపడిన వారిలో నామవరం గ్రామానికి చెందిన గొర్లలక్ష్మీనారాయణ, పక్కుర్తికృష్ణ, కొర్రదుర్గ ఉన్నారు. మృతులమీదనుంచి లారీ దూసుకువెళ్ళడంతో మృతులశరీరం అంతా నుజ్జుఅయిపోయి గుర్తుపట్టడానికి వీలులేనంతగా ఉంది. చనిపోయిన బొట్టాకృష్ణకు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. లారీ డ్రైవర్ నిర్లక్ష్యంగా లారీని ఒక్కసారిగా జాతీయ రహదారి పక్కనుంచుని మాట్లాడుకుంటున్న వారిపై దూసుకువెళ్ళడంతో ఈప్రమాదం జరిగింది. లారీడ్రైవర్‌ను లారీని పోలీసులు అదుపులోనికి తీసుకున్నారు. ప్రమాదం జరిగిన సంఘటనపై పోలీసులు ఆరాతీస్తున్నారు. తలరాతలు ఎవరూ తప్పించలేరన్నట్లుగా ఈ ప్రమాదం జరిగిన తీరు చూసి కుటుంభసభ్యులు బోరున విలపిస్తున్నారు. అప్పటివరకూ హాయిగా నవ్వుతూ మాట్లాడుకున్న వీరిపై ఆకస్మాత్తుగా లారీ దూసుకురావడం వెనువెంటనే కృష్ణ, చంటి అనే ఇద్దరు వ్యక్తులు దుర్మరణం చెందడంపై గ్రామంలో ఒక్కసారిగా విషాదచ్ఛాయలు అలుము కున్నాయి. మృతులకుటుంభసభ్యులు ఏడవడం చూసి కన్నీరు పెట్టనివారు లేరు. విధి ఈరూపంలో మాకుటుంభసభ్యులను తీసుకుపోతుందని ఊహించలేదని కుటుంబ సభ్యులు బిక్కమొఖాలతో రోదిస్తున్నారు. బొట్టాకృష్ణకు భార్య ఇద్దరు పిల్లలు ఉండటంతో కృష్ణ భార్యరోదన ఆపడం కుటుంభసభ్యులు ఎవరికీ సాధ్యం కావడం లేదు. ఒక్కసారిగా నామవరం గ్రామం శోకసంద్రంలోనికి వెళ్ళిపోయి అంతా నిశబ్ధవాతావకణంగా నెలకొంది.

## జీవో నెంబర్ 229 ఎందుకు ఇంప్లిమెంట్ చేయలేదు...

### వైసీపీ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన ఎమ్మెల్యే వెలగపూడి

### దేవస్థానం సమస్యలపై స్పందనలో జెసికు ఎమ్మెల్యే వనతి

ఆరిలోవ, జనవరి 30, ప్రభాతవార్త



శ్రీశ్రీశ్రీ వరహాలక్ష్మి నరసింహస్వామి వారి సింహాచలం దేవస్థానం సర్వే నెంబర్ 275లో భూ సమస్యలు, దేవస్థానం భూములలో నివసిస్తున్న నిరుపేదలకు మౌలిక వసతులు కల్పించడంలో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమయిందని, తెలుగుదేశం ప్రభుత్వంలో జీవో నెంబర్ 229లో పొందుపరచిన అంశాలను పట్టించుకోకుండా ఎందుకు ఇంప్లిమెంట్ చేయలేదని తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు వైసీపీ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈమేరకు సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమంలో జెసి విశ్వనాధన్‌ను కలిసి ఎమ్మెల్యేతో పాటు తెదేపా నాయకులు వినతిపత్రం అందజేశారు. సింహాచలం దేవస్థానం భూముల్లో ఎన్నో ఏళ్ళ నుండి నివసిస్తున్న ప్రజలను ఎన్నికల సమయంలో వైసీపీ ప్రభుత్వం మోసపూరిత మాటలు చెప్పి అధికారం చేజిక్కించుకొని ఇచ్చిన హామీలు నేరవేర్చుకుండా ప్రజలను మోసం చేశారని తెలిపారు. తాటాకిల్లులో నివసిస్తున్న పేదప్రజలకు రేకుల షెడ్ వేసుకునే ఆవకాశం కోల్పోయారని, చిన్న చిన్న మరమ్మత్తులు చేసుకోనివ్వటం లేదని, కనీసం బాత్‌రూమ్‌లు కట్టుకునే ఆవకాశం కూడా ఇప్పించలేని ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వమన్నారు. గత ఏడాది అక్టోబర్ 22వ తేదిన డిఆర్‌సీ మీటింగ్‌లో వైసీపీ ప్రభుత్వం రేకుల షెడ్డులకు, ఇంటి మరమ్మత్తులు చేసుకునేందుకు ఏకగ్రీవంగ ఆమోదం తెలిపినట్టే తెలిపి ప్రజలకు మసిపూసి మారేడు కాయ్ చూపించారన్నారు. ఈ విషయంపై జెసి విశ్వనాధన్ సానుకూలంగా స్పందించారు. సింహాచలం ఈఓ దృష్టికి తీసుకొని వెళ్ళి ఆయనతో చర్చించి రేకుల షెడ్డులకు, మరమ్మత్తుల పనులకు అనుమతులు ఇప్పించి సమస్య పరిష్కరిస్తామని ఎమ్మెల్యే వెలగపూడికి జెసి హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేతో పాటు పార్టీ నాయకులు బుడుమూరి గోవింద్, ఒమ్మి అప్పలరాజు, ఒమ్మి పోలరావు, బాదరు బాలరాజు, గాడి సత్యం, వానపల్లి గణేష్, పరదేశీ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ డైరీ ఆవిష్కరణ

మాడుగుల, జనవరి 30 ప్రభాతవార్త



రాష్ట్ర పంచాయితీరాజ్ రాష్ట్ర ఇంజనీరింగ్ శాఖ ఎస్సి, ఎస్టీ అసోసియేషన్ వారి 2023 డైరీని డిప్యూటీ సీఎం ముత్యాల నాయుడు సోమవారం ఆవిష్కరిం చారు. దేవరాపల్లి మండలం తారువలోని డిప్యూటీ సీఎం క్యాంప్ కార్యాలయంలో ఏపీ పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ ఎస్సి ఎస్టీ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పంచాయితీరాజ్ శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడుని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి, జ్ఞాపికను అందజేశారు. అనంతరం 2023 డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పంచాయితీరాజ్ మంత్రి మా ట్లాడుతూ సంబంధిత శాఖపరమైన పనులను నిర్మాణ దశలో పరిశీలించాలని తద్వారా పనుల నాణ్యత మెరుగుపడుతుందని అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్, మచిలీపట్నం డిఈఈ మొదలేటి వరప్రసాద్, ప్రధాన కార్యదర్శి ఏఈ కె.సంగీతరావు, కోశాధికారి డిఈబి రవి, విశాఖ జిల్లా అధ్యక్షులు ఎం.సత్యనారాయణ తదితర సభ్యులు పాల్గొన్నారు.

## గాంధీ మహాత్మునికి ఘన నివాళి



పీఎం పాలెం, జనవరి 30 ప్రభాతవార్త

పౌర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గాంధీ వర్ధంతి కార్యక్రమం మధురవాడ స్వతంత్ర నగర్ దగ్గర గల పాకల కాలనీలో వద్ద ఉన్నటువంటి విగ్రహానికి సంక్షే మ సంఘం అధ్యక్షులు నాగోతి ప్రకాష్ ఆధ్వర్యంలో పూలమాల వేశారు. అలాగే గవర్నమెంట్ హాస్పటల్ వద్ద ఉన్నటువంటి గాంధీ మహాత్ముని విగ్రహానికి వంటాకుల శ్రీనివాస్ పూలమాల వేసి అనంతరం మధురవాడ గవర్నమెంట్ హాస్పటల్ వారు లెప్రసీ దినోత్సవం సందర్భంగా గాంధీ మహాత్ముని విగ్రహం దగ్గర వచ్చి పౌర సంక్షేమ సంఘ సభ్యులతో కలసి హాస్పిటల్ సిబ్బందితో లెపర్సీ దినోత్సవం సందర్భం గా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డా.ప్రశాంతి డా.దీపిక, మహాలక్ష్మి పాల్గొన్నారు. అలాగే పీఎం పాలెం పోలీస్ స్టేషన్ సిఐ వై.రామకృష్ణకి ఉత్తమ పోలీస్ అవార్డు అందుకున్నారు. పౌర సంక్షేమ సం ఘం ఆధ్వర్యంలో సిఐ వై.రామకృష్ణని కలిసి అభినందించి పౌర సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి తాతపూడి ప్రదీప్ కుమార్ శాలువాతో సన్మానం చేశారు. అలాగే జీవీఎంసీ జోన్-2 కనక మహాలక్ష్మీని కలిసి ఎఎస్సార్ కాలనీ లోపల పిహెచ్‌ఈలో హాస్పిటల్ ప్రాంగణం అంతా రాళ్లతో ఉండడం కారణం గా ప్రజలు నడవడానికి తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారని దానిని దృష్టిలో పెట్టుకొని ప్రాంగణంలో ఉన్న రాయలు రప్పలు లేకుండా లెవెల్ చేయాలని చెప్పి జోన్ కమిషనర్‌కి విన్నవించడం జరిగిందని తెలి పారు. బెల్లపు. పాపారావు, సుందరరావు, పోలిశెట్టి నాగేశ్వరరావు, నూకవరపు బాబ్జి, శెట్టిపల్లి జగన్మో హన్ రావు, తోట అషా స్వరూప్, కాకి నాగేశ్వరరావు బి.సతీష్ డా.బి.ఎన్.రావు, వై.శంకర్ రావు, కావ్య రెడ్డి శ్రీనివాసరెడ్డి ఎస్‌కె.షరీఫ్ పవర్ సంక్షేమ సభ్యులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఉపాధ్యాయుల సంఘం వాల్, టేబుల్ క్యాలండర్లను ఆవిష్కరించిన కోడా సింహాద్రి

అరకులోయ జనవరి 30, ప్రభాతవార్త



రాష్ట్ర టీచర్స్ యూనియన్ రాష్ట్ర ఎస్‌టి విభా గం కన్వీనర్ గొల్ల వరహాలు దొర ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సంఘం ముద్రించిన 2023 నూతన సంవత్సర డైరీ, వాల్ టేబుల్ క్యాలండర్లను సోమవారం పద్మా పురం గార్డెన్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్ర్యమంలో అతిధులుగా గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు కోడా సింహాద్రి, కొరతం ఈశ్వరరావు, మట్టిచెట్టు రంగ నాయుడు సంయుక్తంగా ఆవిష్కరించారు. ముఖ్యఅతిథి కోడా సింహాద్రి మాట్లాడుతూ సంఘం ముద్రించిన డైరీ, క్యాలండర్లను ఆవిష్కరించడం సంతోషంగా ఉందన్నారు. ఉపాధ్యాయులు సామాజిక నిర్మాతలని సమాజంలో ఉపాధ్యాయ వృత్తి అత్యంత పవిత్రమైనదని గుర్తు చేశారు. వివిధ సంఘాల నాయకులు, ఎస్.సూరి దేముడు, గోళ్లోరి అద్దు, కోడింగి బుజ్జిబాబు గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పాంగి నందో, లోకోయి పోతురాజు, కొర్రా నాగరాజు, సూకూరు సదానందం, బలిజ కోటేశ్వర రావు, కోడా చందు, ఆల్లంగి రామకృష్ణ, పరదాని సురేష్, లొకోయి మధు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీకి నివాళులు



మాధవధార, జనవరి 30 ప్రభాతవార్త

మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఉప రవాణా కమిష నర్, విశాఖపట్నం వారి కార్యాలయంలో ఆయన చిత్రపటా నికి పూలమాల వేసి ఉప రవాణా కమిషనర్ రాజా రత్నం ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి ఆర్‌టిఓలు జె.రాంకుమార్, ఐ.వేణుగోపాలరావు మోటారు వాహన తనిఖీ అధికారి గణేష్ రెడ్డి, ఎఓలు ఐ.రఘుబాబు, విమల కరుణాకర్ కోటేశ్వరరావు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సీతంలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

మాధవధార, జనవరి 30 ప్రభాతవార్త



సీతం ఇంజినీరింగ్ కళాశాలలో గత సంవత్సరం విద్యలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన ముప్ఫై మంది విద్యార్థులకు మజ్జి రామారావు, బొత్స గురునాయుడు మెమోరియల్ స్కాలర్ షిప్ పేరిట ప్రతిభా పురస్కారాలు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సత్య విద్యాసం స్థల సెక్రెటరీ, కరస్పాండెంట్ డా.బొత్స ఝాన్సీలక్ష్మీ జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులంతా క్రమశిక్షణతో మెలగి చదువు పట్ల శ్రద్ధ కనబరుస్తూ చక్కని జీవితానికి సోపానం వేసు కోవాలని, విద్యలో ప్రతిభ కనబరుస్తూ ప్రతిభ పురస్కారాలు సాధించడం ద్వారా మిగిలిన విద్యార్థులకు ఆదర్శం కావాలని, విద్యార్థులందరూ ప్రాంగ్ నియమకాలను దృష్టి సారించాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణ రావు, వారి సతీమణి అనురాధ, బొత్స పూజిత, కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.వి.రామమూర్తి, ఇరువురు వైస్ ప్రిన్సిపల్స్, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీతం కళాశాల బి.టెక్ విద్యార్థిని కుమారి అన్నా నోవ్ థామస్ డిఫెన్స్ సెక్రెటరీ కమెండేషన్ కార్డ్ సాధించినందుకు గాను ఆమెకు ప్రత్యేకంగా నగదు బహుమతి బహూకరించడం జరిగిందని తెలిపారు.

## నవోదయ మోడల్ పరీక్షల్లో గోల్డ్ మెడల్ సాధించిన నాదేళ్ల బిందుశ్రీ

### అభినందించిన తల్లిదండ్రులు ఉపాధ్యాయులు విద్యార్థులు



జి.మాడుగుల, జనవరి 30 ప్రభాతవార్త

జవహర్ నవోదయ మోడల్ పరీక్షల్లో మోదమాంబ పాఠశాలలో నిర్వహించిన నవోదయ టెస్టులో 75 మార్కులు సాధించి మొదటి ర్యాంకుతో గోల్డ్ మెడల్ సాధించిన నాదేళ్ల బిందు శ్రీని పలువురు అభినందించారు. వివరాల్లోకి వెళితే నాదేళ్ల బిం దుశ్రీ జి.మాడుగుల మండల కేంద్రంలో ఉన్న మండల ప్రజా పరిషత్ ప్రైమరీ పాఠశాలలో ఐదవ తరగతి చదువుతుంది. నవోదయ మోడల్ పరీక్షల్లో గోల్డ్ మెడల్ సాధించిన నాదేళ్ల బిందుశ్రీ తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యాతులు తెచ్చినందుకు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు విద్యార్థులు అభినందనలు తెలియ జేశారు. భవిష్యత్తులో మరిన్ని గోల్డ్ మెడల్ సాధించి ఉన్నత శిఖరాన్ని అందుకోవాలని ప్రభుత్వ ఉన్నతా ధికారిగా భవిష్యత్తులో చూడాలని స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోరారు. గిరిజన ప్రాంతంలో ఉన్న ఇటువంటి విద్యార్థులను ప్రభుత్వ అధికారులు ప్రోత్సహించినట్లయితే మరింతగా ఉన్నతమైన విద్యాను అభ్యసించి దేశానికి మంచి పేరు తెస్తారని అన్నారు.

## మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం జగన్‌తోనే సాధ్యం

### గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్ల భాగ్యలక్ష్మి

జి.మాడుగుల, జనవరి 30 ప్రభాతవార్త



రాష్ట్రంలో సర్వతో ముఖాభివృద్ధి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డితోనే సాధ్యమని పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి అన్నారు. జి.మాడుగుల మండలం ఛీడిం గ్రామ సచివాలయం పరిధిలో అగంపాడు, వెనెల్లు, బొడ్డపుట్టు, తుమ్మిడేలనోరిడీ, వి. కోడాపల్లి, వంతలపాలెం గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 280 గడపలను సందర్శించారు. ఈ కార్యక్రమానికి పాడేరు శాసనసభ్యులు భాగ్యలక్ష్మి ముఖ్యఅతిథిగా హాజరై గడపగడపకు తిరుగుతూ ఈ మూడున్నరేళ్ల కాలంలో ప్రభుత్వం అందించినటువంటి సంక్షేమ కార్యక్ర మాలను వివరించే ప్రయత్నం చేశారు. ప్రజలు ఎదు ర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ఒక్కొక్క గడపలో ఎంతవరకు లబ్ది చేకూరిందన్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆమె మాట్లాడుతూ గ్రామ లలో సచివాలయం వ్యవస్థ ఏర్పాటు చేసి గాంధీ చెప్పిన గ్రామ స్వరాజ్యం తెచ్చిపెట్టిన ఘనత ఈ ప్రభు త్వానికే దక్కిందన్నారు. భూముల రీసర్వేతో పాటు పేదలకు సంక్షేమ పథకాలు, పారదర్శక విధానాలు, గ్రామాలకు రహదారుల సదుపాయాలు, నాడు-నేడు ద్వారా బడులు, ఆస్పత్రులు ఆధునీకరణ ఇవన్నీ అభివృద్ధికి సూచికలన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి సర్వే చెప్పించే చేస్తారని చేసింది చెప్తారని ఉత్సాహంగా ఇంటింటికి వెళ్లి సంక్షేమ లబ్ధిని వివరించారు. సర్పంచ్ మాతే సన్యాసయ్య, ఎంపీటీసీ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మత్స్యకొండం నాయుడు, సర్పంచ్ ఫోరం అధ్యక్షులు సుర భంగి రామకృష్ణ, సర్పంచులు సీదరి కొండబాబు, గెమ్మెలి సర్పంచ్, ఎంపీటీసీ గబ్బాడి సన్యాసి దొర, పాంగి చిట్టిబాబు, మండల కన్వీనర్ లంకెల కళ్యాణ్, సచివాలయ కన్వీనర్ వంతల రమణబాబు, రామకృష్ణ, సూర్య ప్రకాష్ నాయుడు, బట్టి నారాయణ, కొంతలంగి వెంకటరమణ, కొర్రా పోతురాజు, కొర్ర సాంబాబు, ఉల్లి కృష్ణారావు, కొండపల్లి కృష్ణారావు, శ్రీసూరిన నాయుడు, సీనియర్ నాయకులు కొండపల్లి మత్స్యరాజు, కృష్ణమూర్తి, వంతల సూరిబాబు, మణుగూరు బాలన్న, చిన్నబాల్ను, ఆరేబ్బా ఎస్ జెకె విజయకుమార్, పీఆర్‌జెఈ మాణిక్యరావు, సచివాల సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

## దెందుకూరికి సత్కారం..

### మండలానికి పేరు తెచ్చారు : ఎంపీపీ



నక్కపల్లి, జనవరి 30 ప్రభాతవార్త

నక్కపల్లి మండలానికి ఊహించని విధంగా జిల్లా స్థాయిలో మంచి పేరు తీసుకొచ్చారని ఇటువంటి అధికారి దొరకడం మండల ప్రజల అదృష్టమని ఎంపిపి ఏనుగుపల్లి రత్నం అన్నారు. మండల పరిషత్ అధికారిగా ఉన్న దెందుకూరి సీతారామరాజుకు ఉత్తమ అధికారి పురస్కారం దక్కడం, జిల్లా సంఘా నికి ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక అవడం పట్ల ప్రజా ప్రతినిధులు, పంచాయితీరాజ్ ఉద్యోగులు ప్రజాప్రతి నిధులు సోమవారం ఘనంగా సత్కరించారు. వైస్ ఎంపీపీలు వీసం నానాజీ, వెలగా ఈశ్వరరావుల ఆధ్వర్యంలో సీతారామరాజును పూలమాలలతో అభి నందించారు. ఈ గౌరవం మండలానికి చెందిన ప్రతి ఒక్కరి దయని సీతారామరాజు అన్నారు. టీడీపీ మండలశాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, ఇవో ఆర్డీ వెంకటనారాయణ, పంచాయితీ కార్యదర్శుల సంఘం జిల్లా నాయకులు మజ్జి శ్రీను, పివిపి రాజశేఖర్, కుమార్‌స్వామి, నర్సింగరావు, బాబూరావు, సత్యనారాయణ, నర్సింహరాజు, కిరణ్‌కుమార్, సాయిలక్ష్మి, అప్పలరాజు, శ్రీనులతో పాటు జూనియర్ అసిస్టెంట్ మూర్తి, శంకర్, గణేష్‌లు ఉన్నారు.



## దెందుకూరికి కొప్పిశెట్టి అభినందనలు



నక్కపల్లి, జనవరి 30 ప్రభాతవార్త

ఉత్తమ జిల్లా అధికారిగా గుర్తింపు పొందడమే కాకుండా పంచాయితీరాజ్ మినిస్ట్రీరియల్ ఉద్యోగుల సంఘానికి జిల్ల ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన నక్కపల్లి ఎండివో దెందుకూరి సీతారామరాజుకు టీడీపీ మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.

## వరలక్ష్మికి ఘన నివాళ్లు

కోటవురట్ల, జనవరి 30 ప్రభాతవార్త



వైకాపా రాష్ట్ర కార్యదర్శి, మండల పరిషత్ ఉపాధ్య క్షులు సాగిదత్తుడు సీతబాబు కుటుంబాన్ని పాయక రావుపేట శాసనసభ్యులు, ఎస్సీ, ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గొల్లబాబూరావు సోమవారం పరామర్శించారు. ఇటీవల దత్తుడు సీతబాబు భార్య వరలక్ష్మి మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ మేరకు తంగేడులోని సీతబాబు ఇంటికి వచ్చిన ఆయన వరలక్ష్మి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. వీరితో పాటు వైకాపా నాయకులు వీసం నానాజీ, వెలగా ఈశ్వరరావు, నక్కపల్లి ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, పోలిశెట్టి పెదఈశ్వరరావు, అద్దెపల్లి నూకునాయుడు, చెకూరి శ్రీరామచంద్ర రాజు, మామిడి చంటి, శ్రీ పతిరాజు, అల్లాడ కొండబాబు, నివాళ్లు అర్పించారు. ఇదిలా ఉండగా పాయకరావుపేట మాజీ ఎమ్మెల్యే చెంగల వెంకట్రావు, దత్తుడు సీతబాబు కుటుంబాన్ని పరామర్శించి వరలక్ష్మి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



## బొడ్డేడ ప్రసాదుకు అభినందనలు

నక్కపల్లి, జనవరి 30 ప్రభాతవార్త



రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ బొడ్డేడ ప్రసాదు పుట్టినరోజు సందర్భంగా పాయకరావుపేట నియోజకవర్గానికి చెందిన వైకా పా నాయకులు శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సత్కరించారు. జిల్లా వ్యవసాయ మండలి చైర్మన్ చిక్కాల రామారావు, సింహా చలం దేవస్థానం ప్రత్యేక ఆహ్వానితురాలు జనపరెడ్డి శేషార త్నం, వైకాపా సీనియర్ నాయకులు శీరంనర్సింహమూర్తి, రాజుకన్నా, సూరకాసుల గోవిందు, సర్పంచ్ పోతంశెట్టి రాజేష్, పిఎసిఎస్ అధ్యక్షులు యలమంచిలి తాతబాబు, గొర్ల బాబూరావు తదితరులు ఉన్నారు.

## గిరిజనులకు వస్త్రాల పంపిణీ



భీమునిపట్నం, జనవరి 30, ప్రభాతవార్త

స్థానిక కలిగొట్ల స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్ వారి ఆధ్వ ర్యంలో ప్రతి సంవత్సరం ఆదివాసీ గిరిజనులకు ఫౌం డేషన్ ద్వారా జరుగుతున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా అరుకు మండలం మారుమూల ఆదివాసీ పి.టి.జి. గిరిజన గ్రామాలైన బి.గంగుడి, కుసుమ గూడ, వంతమూరు పి.టి.జి. గిరిజనులకు సుమారు 500 మంది స్త్రీ, పురుషులకు, దుస్తులు, దుప్ప ట్లు, ఆహారం (పంక్తి భోజనం) పంపిణీ ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామ చంద్రమూర్తి చేతుల మీదు గా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కలిగొట్ల భానోజిరావు, కలిగొట్ల శ్రీనివాసరావు, కె.ఎస్.ఎన్. మూర్తి, డా.వెంకట్ తేజ, డా.అపూర్వ, ఇతర కుటుంబ సభ్యులు, ఫౌండేషన్ సభ్యులు అప్పికొండ వెంకటరమణ, వి.రాంబాబు, శ్రీనివాసరావు, వి.తాతాజీ జి.రాము, తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ జీవితం ఆదర్శప్రాయం: ప్రిన్సిపాల్

భీమునిపట్నం, జనవరి 30, ప్రభాతవార్త



మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణ సంస్థ భీమునిపట్నం కళాశాల యందు సంస్మ రణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ యు. మాణిక్యం నాయుడు గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గాంధీ ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని శాం తి సామరస్యం సహనం ఆయుధంగా చేసుకొని శత్రువుల మనసును గెలుచుకోవాలని ఈ సందర్భంగా ఛాత్రోపాధ్యాయులను కోరారు. గాంధీ జీవితం ఆదర్శప్రా యం అందరూ తదనుగుణంగా నడుచుకోవాలని అదే ఆయన ఇచ్చే నిజమైన నివాళని చెప్పారు. అధ్యాపకులు ఎస్.త్రినాధరావు, ఎస్కే అల్లావుద్దీన్, పి.హరిణి, జె.మాధవి అధ్యాపకులు పాల్గొన్నారు.

## భూఆక్రమణకు పాల్పడితే కఠిన చర్యలు



హుకుంపేట, జనవరి 30 ప్రభాతవార్త

పంచాయితీ పరిధిలో భూఆక్రమణకు పాల్పడితే పం చాయితీ కఠిన చర్యలు చేపడుతుందని స్థానిక సర్పం చ్ సమిడా వెంకట పూర్ణిమ తెలిపారు. సోమవారం గ్రామపంచాయితీ కార్యాలయంలో గ్రామ ప్రజలతో, వార్డు మెంబర్లతో అత్యవసర సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ పంచాయితీ పరిధిలో బంజరు భూములు గానీ పట్టా భూములు గానీ ప్రభుత్వ స్థలాలు గానీ భుఆక్రమణకు పాల్పడకూడదని అటువంటి వారిపై కఠినంగా ఉంటామన్నారు. గ్రామంలో ఎటువంటి నూతన నిర్మాణాలు చేపట్టిన స్థలాలు కొనుగోలు చేసిన ముందుగా గ్రామపంచాయితీ తెలియజేయాల న్నారు. భూ కబ్జాలు జరగకుండా గ్రామపంచాయితీ ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తామని తెలి పారు. ఈరోజు నిర్వహించిన అత్యవసర సమావేశం సారం ఏమిటంటే కబ్జాకు గురైన ప్రభుత్వ భవ నాలు, స్థలాలపై సమగ్ర విచారణ చేపట్టి వారిపై చట్టరీత్యా చర్యలు చేపడతామన్నారు. అలాగే గ్రామం లో యువతలో యువకులు అనేకమంది నిరుద్యోగులుగా ఉన్నారని వీరి జీవన ఉపాధి కోసం ఖాళీగా ఉన్న స్థలాలు ఏమైనా ఉంటే ప్రథమంగా వీరికి ప్రాథమిక ఇవ్వాలని ఆమె కోరారు. ఈ పంచాయితీ సమావేశంలో భూకబ్జాలు ప్రభుత్వ భవనాలు కబ్జా తదితర వాటిపై ఏకగ్రీవ తీర్మానం చేసి స్థానిక తహశీల్దార్ వారికి మెమోరాండం అందించడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ కొమ్మరమా, వార్డ్ మెంబర్లు నాగు వెంకట్ గ్రామస్తులు అనిల్ జగదీష్ సూరి పాల్గొన్నారు.

## అంతర్ జిల్లాల మహిళల హాకీ టోర్నమెంట్ విజేత అనకాపల్లి జిల్లా జట్టు

### గెలుపోటములతో సంబంధం లేకుండా క్రీడాకారులు ముందుకు సాగాలి : ఎమ్మెల్యే యువి రమణ మూర్తి రాజు

యలమంచిలి, జనవరి 30 ప్రభాతవార్త



యలమంచిలి పట్టణంలో రాజీవ్ క్రీడా మైదానంలో గత మూడు రోజుల నుంచి జరుగు తున్న అంతర్ జిల్లాల మహిళల హాకీ పోటీలు సోమవారంతో ముగి సాయి. ఈ కార్యక్రమాని కి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన గెలుపొందిన అనకాపల్లి జిల్లా జట్టు ను, ద్వితీయ స్థానంలో ఉన్న కాకినాడ జిల్లా జట్టును అభినందించారు క్రీడాకారులు గెలుపోటములతో సంబంధం లేకుండా కష్టపడి మళ్లీ మనం ఎందుకు గెలవలేం అన్న ఉద్దేశంతో ఇంకా కష్టపడి ఆట మీద ప్రత్యేక దృష్టిసారించి మంచి క్రీడాకారులుగా ఎదగాలని సూచించారు. ఈరోజు జరిగిన తుది పోరులో అనకాపల్లి జిల్లా జట్టు కాకినాడ జిల్లా జట్లు నిర్ణీత సమయానికి 1-1 డ్రాగ ముగిసింది. కానీ పెనాల్టీ షూట్ అవుట్‌లో అనకాపల్లి జిల్లా జట్టు గోల్ కీపర్ చూపించిన ప్రతిభ ప్రశంసనీయమని, అనకాపల్లి జిల్లా జట్టును గెలిపించిందని ఎమ్మెల్యే గోల్ కీపర్‌ను కొనియాడారు. అనంతరం బహుమతి ప్రధాన కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా జట్టుకు ట్రోఫీని అందజేశారు. ద్వితీయ స్థానంలో ఉన్న కాకినాడ జిల్లా జట్టుకు ట్రోఫీని అందజేశారు. ఈ టోర్నమెంట్‌ని విజయవంతంగా నిర్వహించినందుకు జిల్లా అసోసియేషన్ కన్వీనర్ (ఎన్నారై) వీరు నాయుడుని అభినందించారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ గఫూర్, ఆంధ్రప్రదేశ్ జనరల్ సెక్రెటరీ హర్షవర్ధన్, యలమంచిలి వైసిపి పట్టణ అధ్యక్షుడు దొర, శుభం ఫంక్షన్ హాల్ అధినేత్రి కృష్ణవేణి, అనకాపల్లి జిల్లా హాకీ అసోసియేషన్ కోఆర్డినేటర్ నరేష్, యలమంచిలి హాకీ అసోసియేషన్ ప్రెసిడెంట్ జీవి రెడ్డి దాసరిగుప్త ఉన్నారు.

## లోకేష్ పాదయాత్రకు సంఘీభావం

### తెదేపా మండల ఉపాధ్యక్షుడు లక్ష్మయ్య, మండల మాజీ అధ్యక్షుడు సత్యనారాయణ



చింతపల్లి, జనవరి 30ప్రభాతవార్త

తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాద యాత్రకు ఆ పార్టీ చింతపల్లి మండల నాయకులు సోమ వారం సంఘీభావ పాదయాత్ర నిర్వహించారు. నారా లోకేష్ పాదయాత్రకు సంఘీభావంగా లంబసింగి పంచా యితీ తోటరాజుబంద గ్రామం నుండి చిన్నరాజుపాకల మీదుగా లబ్బంగి కొత్త వీధి గ్రామాలవరకు పాదయాత్రకు సంఘీభావంగా చేపట్టిన పాదయాత్రలో గ్రామ గ్రామానా వైకాపా వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ తెదేపా మండల నాయకులు పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష నేతగా పాదయాత్ర చేస్తూ ప్రజలకు అమలు సాధ్యం కానీ హామీలు గుప్పించి ఒక్క అవకాశం అంటూ అధికారంలోకి వచ్చిన నాటినుండి సామాన్య ప్రజలకు సమ్మెట పోటుగా తయారయ్యాడన్నారు. నిత్యావసర సరుకులే గాక అన్ని ధరలు పెంచి పోషిస్తూ పేద, మధ్యతరగతి ప్రజల సహనాన్ని పరీక్షిస్తున్న వైకాపా ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపే సమయం ఆసన్నం అయిందని వారు జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు పోత్తూరు రామ్మూర్తి, గడు తూరి రాధాకృష్ణ, తాజంకి పంచాయితీ చెందిన కీముడు శ్యాంసుందర్, ఎస్.మల్లేశ్వరరావు, బోనంగి బెన్నలింగేశ్వరరావు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## పాఠశాలకు అదనపు ఉపాధ్యాయుని నియమించాలి

### పాఠశాల విద్యార్థులతో కలిసి వార్డు మెంబర్ మామిడి రాజారావు నిరసన

పాడేరు, జనవరి30,ప్రభాతవార్త



పాడేరు మండలం సలుగు పంచాయితీ ఈదులపాలెం గ్రామంలో 360 మంది జనాభా 110 కుటుం బాలు ఉన్నా యని సలుగు పంచాయితీ ఈదురుపాలెం ఏడో వార్డు మెం బర్ మామిడి రాజారావు పేర్కొ న్నారు. ఈదులపాలెం గ్రామంలో ఎంపీపీ పాఠశాల ఉండగా ఆ పాఠశాలలో 44 మంది పిల్లలు విద్య నభ్యసిస్తున్నారని ఇందులో ఒకటో తర గతిలో పదిమంది, రెండో తరగతి 15 మంది, మూడవ తర గతి ఆరు మంది, నాలుగో తరగతి 6 మంది ఐదో తరగతి 9 మంది చదువుతున్నారన్నారు. 44 మంది పిల్లల్ని బోధిం చడానికి ఒకే ఉపాధ్యాయులు ఉండడంతో పిల్లలకి అన్ని సబ్జెక్ట్స్ పూర్తిగా చెప్పలేని పరిస్థితి ఉందని, ఆ పాఠశాల తల్లిదండ్రుల తమ విద్యార్థులు చదువు కోసం చేర్పించే సందర్భంలో ఉపాధ్యాయులు ఆ గ్రామ ప్రజలకు అదనపు ఉపాధ్యాయులు అవసరం ఉందన్నారు. దీంతో పూర్తి స్థాయిలో విద్యాబోధన అందుబాటులో లేక పోవడంతో విద్యార్థులకు ఇబ్బందిగా ఉందన్నారు. ఈ పాఠశాలకు తక్షణమే అదనపు ఉపాధ్యాయుడ్ని నియమించాలని పిల్లలు తల్లిదండ్రులు ఐటిడిఏపిఓకి వినతిపత్రం ఆగస్టు నెలలోనే అందజేయడం జరిగిందని ఎప్పటి వరకూ ఉపాధ్యాయుడు నియామకం జరగలేదని మామిడి రాజారావు తెలిపారు. 44 మంది పిల్లలు ఉంటే ఇద్దరు ఉపాధ్యాయులు ఉండాలని ఆ పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయుని జిల్లా కేంద్రంలో డిఇ ఆఫీస్‌కు పంపించడం వలన పాఠశాల లో ఉన్న ఒక్క ఉపాధ్యాయుడు బోధించడం చాలా ఇబ్బంది అవుతుందని ఆయన అన్నారు. దీంతో పాఠశాల పిల్లలకు పూర్తిస్థాయిలో విద్య అందటం లేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సిలబస్ కూడా పూర్తి చేయడా నికి ఇబ్బందిగా ఉందన్నారు. పాఠశాలకు వెంటనే అదనపు ఉపాధ్యాయు డ్ని నియమించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని డిమాండ్ చేస్తూ సోమవారం పాఠశాల విద్యార్థులతో కలిసి పాఠశాల ఎదుట నిరసన తెలియజేశారు. ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి అదనపు ఉపాధ్యాయుడ్ని నియ మించాలని సిపిఎం నాయకులు, వార్డు మెంబర్ మామిడి రాజారావు డిమాండ్ చేశారు.

## పేదలకు అండగా ప్రభుత్వం

### జగనన్న చేదోడు క్రింద రాష్ట్రంలో 3,30,145 మందికి లబ్ది -జిల్లాలో 2,990 మందికి లబ్ధి : కలెక్టర్ సుమిత్ కుమార్



పాడేరు, జనవరి30,ప్రభాతవార్త

పేదలకు అండగా ప్రభుత్వం పనిచేస్తోందని, రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి అన్నారు. జగనన్న చేదోడు పథకం కింద ఆర్థిక సహాయం కార్య క్రమం క్రింద రాష్ట్ర ముఖ్యమంత్రి వరుసగా మూడో ఏడాది లబ్ధిదారుల ఖాతాలలో నగదును నేరుగా జమ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి ప్రారంభించారు. రాష్ట్రంలో 3,30,145 మంది అర్హులైన రజక, నాయిబ్రాహ్మణ, దర్జీ లబ్దిదారులకు, రూ.330.14 కోట్ల ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారుల ఖాతాలో నేరుగా జమ చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. చేదోడు క్రింద ప్రతి ఏడాది రూ.10 వేల ఆర్థి క సహాయాన్ని అందించడం జరుగుతుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. లంచాలకు, వివక్షకు తావు లేకుండా అత్యంత పారదర్శకంగా గ్రామ, వార్డు సచివాలయాల్లో అర్హుల జాబితాను సోషల్ ఆడిట్ నిర్వ హించి చేయడం జరుగుతుందని ఆయన చెప్పారు. జిల్లా కలెక్టర్ సుమిత్ మాట్లాడుతూ జిల్లాలో 2,290 మంది రజక, నాయిబ్రాహ్మణ, దర్జీ లబ్ధిదారులకు రూ.2.99 కోట్ల లబ్ది చేకూర్చం జరిగిందన్నారు. అందులో భాగంగా 383 మంది రజకలుకు రూ.38.30 లక్షలు, 252 మంది నాయిబ్రాహ్మణులకు రూ.25.20 లక్షలు, 2,355 మంది దర్జీ లబ్ధిదారులకు రూ.235.50 లక్షలు కలిపి మొత్తం 2,990 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికీ పది వేల రూపాయలు చొప్పున రూ.2.99 కోట్ల రూపాయలు లబ్ది చేకూర్చటం జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు మూడు విడతలలో రూ. 5,426 మంది రజక, నాయీ బ్రాహ్మణ, దర్జీ లబ్ధిదారులకు రూ.542.60 లక్షలు లబ్ది చేకోర్చటం జరిగిందని కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా రూ. రూ.2.99 కోట్ల విలువ గల నమూనా చెక్కును జిల్లా కలెక్టర్ లబ్ధిదారులకు అం దజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న రజక, నాయి బ్రాహ్మణ దర్జీ లబ్ధిదారులు మాట్లాడుతూ సంవ త్సరానికి రూ.10 వేలు చొప్పున వారు గత రెండు సంవత్సరాల నుండి జగనన్న చేదోడు పథకం ద్వారా లబ్ది పొందుతున్నామని, తద్వారా తమ వృత్తుల అభివృద్ధికి చాలా దోహదపడ్డాయాని. చేదోడు డబ్బులతో తాము నిర్వహిస్తున్న షాపులకు కొంత మధువు పెట్టడం ద్వారా వ్యాపారం అభివృద్ధికి సహ కారం లభించిందన్నారు. ప్రతి ఒక్కరి అభ్యున్నతే తన లక్ష్యంగా నిరంతరం పలు పథకాలు అందించే ఇటువంటి ముఖ్య మంత్రి తమకు కావాలని వారి అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ మురళి, బి.సి కార్పోరేషన్ ఎ.ఇ.ఓ శంకరరావు, జిల్లాకు చెందిన రజక, నాయి బ్రాహ్మణ దర్జీ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ జోడో యాత్రతో కాంగ్రెస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహం

### అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి కిమిడి దేవి



పాడేరు, జనవరి30,ప్రభాతవార్త

కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన 3,570 కిలోమీటర్ల భారత్ జొదో యాత్ర విజయవంతం అయిందని జోడో యాత్రతో కాంగ్రెస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నింపిందని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి కిమిడి దేవి పేర్కొన్నారు. రాహుల్ గాంధీ చేపట్టిన జోదో యాత్ర కాశ్మీర్‌లో సోమవారం ముగింపు వేడుక ఎంతో ఘనంగా జరిగిందని దేవి తెలిపారు. గతంలో ఏన్నడూ లేని విధంగా దేశం మొత్తంగా ఏ రాజకీయ పార్టీ నాయకుడు కూడా ఇంత సాహసం యాత్ర చేయలేదన్నారు. అంతే కాకుండా మరో ముఖ్య విషయం ఏమిటంటే దేశాన్ని పాలించిన ముగ్గురు ప్రధానమంత్రుల కుటుంబంలో జన్మించి అలుపెరుగని నడకతో మొక్క వోని దీక్షతో పట్టుదలగా ఎంతో చురుగ్గా నడుస్తూ దేశం మొత్తం ఏకతాటి పైకి తీసుకురావటానికి రాహుల్ గాంధీ చేసిన ఈ యాత్ర ఎంతో ప్రాముఖ్యం సంతరించుకుందన్నారు. రాహుల్ యాత్రతో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపి ప్రస్తుత పాలక వర్గం గుండెల్లో రైళ్లు పరిగెత్తించాయని ఆమె అన్నారు. ఇప్పటికైనా ప్రజలు గ్రహించి ఎవరి పాలన ఎలా ఉందో బేరీజు వేసుకుని దేశ భవిష్యత్తు కోసం ప్రజలు ఆలోచించాలని కిమిడి దేవి కోరారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో రాహుల్ గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారం చేపట్టే విధంగా దేశ ప్రజలంతా కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి అఖండ విజయం అందించాలని దేవి పిలుపు నిచ్చారు. అదేవిధంగా రాష్ట్రంలో కూడా ఏపీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ పుంజుకోవాలని వీలైనన్ని ఎంపీ సీట్లు సాధించి కేంద్రం లో కాంగ్రెసు పార్టీ అధికాంలోకి రావటానికి సహకరించాలని ఆమె కోరారు. మరో సంవత్సరం కాలంలో రాబోయే ఎన్నికల కోసం రాష్ట్రంలో కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని ఏపీసీసీ అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి కిమిడి దేవి పిలుపు నిచ్చారు.

## గంపరాయి సర్పంచ్ కుటుంబాన్ని ఓదార్చిన:మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్



పాడేరు, జనవరి30,ప్రభాతవార్త

పెదబయలు మండలం గంపరాయి పంచాయితీ సర్పంచ్ బొరగం అప్పా రావు దంపతుల కుమారుడు ఇటీవల మరణించారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి శ్రావణ్ కుమార్ గంప రాయి సర్పంచ్ బోరగం అప్పారావు ఇంటికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని ఏ సమస్య ఉన్న నా దృష్టికి తీసుకురావాలని అన్నారు. అనంతరం అరడకోట చేరుకుని పర్రెడ పంచాయతీ సచివాలయం పరిధిలో సర్వేయర్‌గా పని చేస్తున్న మండి జవహర్ కుటుంబాన్ని పరామర్శించి కుటుంబాన్ని ఆత్మస్థైర్యం నిం పారు. పెద్ద కర్మ అయిపోయిన తరువాత కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించే విధంగా జిల్లా కలెక్టర్‌తో మాట్లాడుతా అని కుటుంబానికి భరోసా నింపారు. అంతకముందు ఇటీవల బైక్ ఏక్సి డెంట్‌కి గురైన టీడీపీ నాయకులు బాలు కుటుంబాన్ని పరామర్శించి ఆరోగ్య యోగాశామలను అడిగి తెలుసుకున్నారు. ఏ అవసరం ఉన్న నా దృష్టికి తీసుకురావాలని అన్నారు. మాజీ మంత్రి శ్రావణ్ కుమా ర్ వెంట తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తైసభు త్రినాధ్ కూడా భూషణ్ రావు సూరిబాబు వెంకటేష్ ప్రసాద్ మహేశ్వరి కిషోర్ సూర్యకాంతం రాజారావు మర్రిచెట్టు అప్పలనాయుడు చిన్న సర్పంచులు పాండు రంగ స్వామి వెంకట రమణ రాజు సత్యనారాయణ సీతగుంట మాజీ ఎంపీటీసీ నీలకంఠం వార్డు సభ్యులు చిన్న మల్లేష్ లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

# గందరగోళంలో ఉద్యోగులు

## బుద్ధ నాగజగదీష్



అనకాపల్లి, జనవరి 30, ప్రభాతవార్త

ఉద్యోగ ఉపాధ్యాయ కాంట్రాక్టు కార్మికుల ఓట్లతో రాజ్యాధికారం హస్తగతంచేసుకున్న జగన్‌రెడ్డి ఆయా వర్గాలనుగందరగోళంలో ఉంచారని వారికి తీవ్ర నష్టం కలిగిస్తున్నారని మానసికశోభకు గురిచేస్తున్నారని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ద నాగజగదీశ్వరరావు వైసిపి ప్రభుత్వం పై తీవ్రంగా మండిపడ్డారు. 1,90,000 మంది ఉన్న సిపిఎస్ ఉద్యోగులను, సుమారు 1,50 లక్షల మంది ఉన్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులను, తీవ్ర గందరగోళంలోకి నెట్టారని, సిపిఎస్ రద్దుచేయకుండా మంత్రుల కమిటీ, అధికారుల కమిటీ, అని కాలయాపన చేస్తూ సకల శాఖమంత్రి సజ్జల రామకృష్ణారెడ్డి జగన్‌రెడ్డికి రాజకీయం పరిజ్ఞానం లేక హామి ఇచ్చారని చెప్పడం వీరి దగాకోరి విధానానికి నిదర్శనమని నాగజగదీష్ ఘాటుగా విమర్శలు చేశారు. సుమారు 1,500 కోట్ల రూపాయలు ప్రతినెల ఉద్యోగుల జీతాల నుంచి మినహాయించిన సొమ్మును వారి ఖాతాలకు జమ చేయకుండా ఇప్పుడు మరోసారి దొంగదెబ్బ తీయడం వారిని నిజంగా గందరగోళంలో ఉంచడమేనని,అన్న,వస్త్రాలకు వెళితే ఉన్న వస్త్రాలు పయిన చందంగా ఉందని ఒక్క జగన్‌రెడ్డి ప్రభుత్వం ఇటువంటి పరిస్థితి ఏర్పడిందని నూటికి 98 శాతం హామీలను నెరవేర్చలేదని దీని మూలంగా తేటతెల్లమయ్యిందని, నాగజగదీష్ అన్నారు. అదే విధంగాఉద్యోగుల నుండి ప్రతినెల వారి జీతాల నుండి కోట్లాది రూపాయలు జమ చేసుకుంటు రిఫరల్ హాస్పిటల్‌లో ఆ సొమ్మును రిఫరల్ ఆసుపత్రులకు చెల్లించకపోవడం వల్ల ఉద్యోగుల వైద్యం ఎండమావిగా ఉందని రోగల వచ్చి రిఫరల్ అస్పత్రులకు వెళ్తే డాక్టర్లు మాకు బకాయిలు ఉన్న మాకు జమ చేయకపోవడం వల్ల మీకు వైద్యం అందించలేమని చేతులెత్తేస్తున్నారని ఆ విధంగా కూడా ఉద్యోగులు వైద్యానికి దూరం అవుతున్నారని చెల్లించిన సొమ్ము పోతుంది, వైద్యం కరువవుతుందని ఉద్యోగులు గందరగోళంలో ఉన్నారన్నారు. విద్యార్థులు ఇంటర్మీడియేట్ బోర్డుకు చెల్లిస్తున్న ఫీజులు90 కోట్లు నవరత్నాలకు మళ్లించారని, మరో 43 కోట్ల మళ్లించడానికి సిద్దంగా ఉన్నారని విద్య లేని విద్యాశాఖ మంత్రి నోరు మెదకపోవడం నిస్సిగ్గుగా ఉందని, పిఆర్సీలోని బకాయిలు అతి గ,గతి లేదని దాచుకున్న పిఎఫ్ అకౌంట్ సొమ్ము కూడా నానా తిప్పలు పెడుతున్నారని, ఒకటో తేదీని జీతాలుఇస్తే చాలని మహాప్రభు అని వేడుకుంటున్నారని ఆ స్థితికి తీసుకొచ్చిన ఘనత జగన్‌రెడ్డికే దక్కుతుందని నాగజగదీష్ వ్యాఖ్యానించారు. ఉపాధ్యాయులకు జీతాలు దండగ పాఠశాలలకు ఉపాధ్యాయులు వచ్చి నిద్రపోతున్నారని టివీలు చూస్తున్నారని విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్‌ప్రకాష్ మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని నాగజగదీష్ పేర్కొన్నారు. ప్రవీణ్‌ప్రకాష్ వారానికి ఒకసారి ఢిల్లీ ఎందుకు వెల్తున్నారనిఎవరు డబ్బుతో వెళ్తున్నారని నాగజగదీష్ ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్‌గెస్ట్‌ల ఆవచ్చి ఉపాధ్యాయులపై నోరుపారేసుకుంటున్న ప్రవీణ్ ప్రకాష్ వ్యాఖ్యలపై ముఖ్యమంత్రి విద్యా శాఖ మంత్రి ఎందుకు స్పందించడం లేదని స్పందించడం లేదో చెప్పాలని నాగజగదీష్ డిమాండ్ చేసారు. కరోనాసమయంలో ప్రాణాలకు తెగించి సేవలందించిన ఉపాధ్యాయులను అవమానించడం తగదని మరుగుదొడ్లు, మధ్యాహనం భోజనం ముఖాధారిత హాజరు వంటి 22 రకాల యాప్‌లతో విధులు నిర్వహించాలంటూ వేధిఇస్తున్న వైసిపి ప్రభుత్వంపై నాగజగదీష్ మండిపడ్డారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన 22 వేల కోట్లు తక్షణం చెల్లించాలని నాగజగదీస్ డిమాండ్ చేసారు. విలేకరుల సమావేశంలో రాష్ట్రటియన్‌టియుసి ఉపాధ్యక్షులు ధనాల విష్ణుచౌదరి తదితరులు పాల్గొన్నారు.

# పక్కమీదకు వస్తే పక్కాగృహం, ప్రభుత్వ స్థలం ఇప్పిస్తా



7వ పేజీ తరువాయి

వెళితే అనకాపల్లి జిల్లా పాయకరావుపేట మండలంపిఎల్‌పురం గ్రామంలో విఆర్వోగా పనిచేస్తున్న భాస్కరనాయుడు అదే గ్రామానికి చెందిన మందపల్లి సాయిలక్ష్మి అనే వివాహిత మహిళలకు ఆన్‌లైన్ ద్వారా జగనన్న కాలనీలోని ఇంటిస్థలం వచ్చిందని చెప్పారు. ఆ ఇంటిస్థలం ఒకే చేయాలంటే ఒకసారి తనను కలవాలని విఆర్వో భాస్కరనాయుడు ఆమెకు ఫోన్‌చేశారు. దీంతో ఆమె విషయం ఏమైనా ఉంటే ఫోన్లోచెప్పండని అంది. దీంతో విఆర్వోనాయుడు తనకు శారీరకంగా సహకరించాలని నీకు ఎలాగూ భర్తలేదు కదా నేనే అన్నీ దగ్గరుండి చూసుకుంటానని ఫోన్ ద్వారా చెప్పాడు.ఈ మాటలు విన్న సాయిలక్ష్మి విఆర్వోపై ఆగ్రహం వ్యక్తం చేసింది. వివాహిత సాయిలక్ష్మికి 14ఏళ్ళక్రితం పెళ్ళి అయ్యింది. ఇద్దరు పిల్లలు కూడా ఉన్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన ఈమెకు సొంత ఇల్లుగాని సొంతస్థలంగానీ లేదు. దీంతో స్థలం ఇల్లు కోసం ఆన్‌లైన్‌లో అప్లై చేసుకుంది. ఆన్‌లైన్ లిస్టు పరిశీలించి ఒకే చేయాల్సిన బాధ్యత విఆర్వోదే అయితే విఆర్వోనాయుడు ఈ అవకాశాన్ని తన కామం తీర్చుకునే పనికి ఉపయోగించాడు. సాయిలక్ష్మి విఆర్వోఒ చెప్పిన మాటలు వినకపోవడంతో గతరెండు నెలలుగా ఫోన్లుచేస్తూ ఆ వివాహితను తనదారిలోనికి తెచ్చుకునేందుకు ప్రయత్నం చేశాడు. ఇందులో భాగంగా ఫోన్లో ఆమెకు మెసేజ్‌లు కూడా చేశాడు. ఐలవ్యు, యులవ్‌మీ ప్లీజ్ మెసేజ్‌మై మెసేజెస్ హేవ్ ధర్డుప్లెజెండర్ స్టాండ్ ఐవాంట్ టులవ్‌మి అనే మెసేజ్‌తో పాటు నిత్యం అనేక విధాలుగా విఆర్వోనాయుడు ఆ యువతికి మెసేజ్‌లు చేసేవాడు. దీంతో విఆర్వో లైంగికవేధింపులు తట్టుకోలేక సాయిలక్ష్మి సోమవారం తన కుటుంబ సభ్యులతో కలిసి పిఎల్‌పురంలోని పంచాయితీ ఆఫీస్‌కి వెళ్లి విఆర్వోను నిలదీసింది. విఆర్వో సమాధానం నిర్లక్ష్యంగా ఉండటంతో ఒక్కసారిగా ఆ మహిళ తీవ్ర ఆగ్రహానకు గురై చెప్పుతో కొట్టింది. కుటుంబ సభ్యులు దేహశుద్ధి చేశారు. అనంతరం విఆర్వో వ్యవహారశైలిపై తహశీల్దార్‌కు మందపల్లిసాయిలక్ష్మి ఆమె కుటుంబ సభ్యులు ఫిర్యాదుచేశారు. ప్రభుత్వ ఇంటిస్థలం కోసం పక్కాగృహ నిర్మాణం కోసం లైంగికంగా వేదిస్తున్న విఆర్వోపై చర్యలు తీసుకోవాలని ఆమె పాయకరావుపేట పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఇంటిస్థలం కోసం చిన్న వయస్కురాలైన ఒకవివాహిత మహిళను 55ఏళ్ళపైగా వయస్సుఉన్న విఆర్వోనాయుడు లైంగికవేధింపులకు గురిచేయడంపై మహిళలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇతనిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నారు. గ్రామంలో చాలామంది మహిళలు విఆర్వోనాయుడు ఇదేవిధంగా వేధిస్తున్నాడన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

# శ్రీసంపత్ వినాయగర్ స్వామివారికి సంవత్సరాభిషేకం

7వ పేజీ తరువాయి

వినాయగర్ స్వామి వారి ఆశీస్సులు పొందగలరని ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ టి ఆర్ చోళన్, వినాయక సేవరత్న వ్యవస్థాపక ధర్మకర్త టి ఎస్ రాజేశ్వరన్ ఒక ప్రకటనలో తెలిపారు.

# ప్రకృతి అందాలకు సిరి..... విశాఖ కైలాస గిరి

విశాఖపట్నం, ప్రభాతవార్త

మీరు ప్రకృతి ప్రేమికులైతే కైలాసగిరి మీకు మరపురాని అనుభవాలను పంచుతుంది. విశాఖపట్టణానికి పర్యాటక మణిహారంగా భాసిల్లుతున్న కైలాస గిరికి మరో పేరుకూడా ఉంది. ఇది చాలా మందికి తెలియని ఓ నిజం

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోనే ప్రధాన పర్యాటక ఆకర్షణ కలిగిన నగరంగా విశాఖపట్నంకు ప్రత్యేక గుర్తింపు ఉంది.దీనికి కారణం విశాఖకు ఉన్న ఆకర్షణలే. ఈ పర్యాటక ప్రదేశాలే అని చెప్పడంలో ఎంత మాత్రం సందేహం లేదు. నగరంలో అడుగు పెట్టింది మొదలు తిరుగు ప్రయాణం అయ్యే వరకూ ఇక్కడ సందర్శించే అనేక ప్రదేశాల్లో టూరిస్టులకు ఎన్నో మరుపురాని జ్ఞాపకాలు అందిస్తాయి. వీటిలో ప్రాముఖ్యంగా చెప్పుకోదగ్గ ప్రదేశాల్లో కైలాసగిరి ఒకటి. పేరుకు తగినట్టే భువిపై ఉన్న కైలాసంలా ఈ ప్రాంతం అనిపిస్తుంది. విశాఖ నగరానికి ప్రధాన ఆకర్షణ, ఏ మూల నుంచి చూసినా కనిపించే విధంగా ఈ పర్వత ప్రాంతం ఉంటుంది.

కైలాస గిరికి మరో పేరు ఉందని తెలుసా?

విశాఖ కైలాసగిరికి దేశ, విదేశీ పర్యాటకుల తాకిడి ఎప్పుడూ అధికంగా ఉంటుంది. అంతగా దేశ వ్యాప్తంగా ఈ ప్రాంతం పేరుగాంచింది. అయితే కైలాసగిరికి మరో పేరుకూడా ఉంది. అదే థామస్ ఫొల్లీ. ఇది చాలా మందికి తెలియని విషయం. విశాఖపట్నం జిల్లాలో స్కాటిష్ జడ్జి అయిన జాన్ రెయిడ్ థామస్ పేరు మీద ఈ ప్రాంతానికి ఆ పేరు మీద ఈ ప్రాంతానికి ఆ పేరు వచ్చింది. 1830 కాలంలో ఆయన ఇక్కడ బంగ్లాను నిర్మించి నివాసం ఏర్పరుచుకున్నట్టు విశాఖపట్నం జిల్లా గెజిటీర్ ద్వారా తెలుస్తుంది. ఆయన తరువాత అనేక మంది బ్రిటిష్ అధికారులు ఈ ఆక్రమాన్ని వినియోగించుకున్నారు. దీంతో ఈ ప్రాంతం థామస్ ఫొల్లీగా అప్పట్లో ప్రసిద్ధి చెందింది. కైలాసగిరి ప్రకృతి అందాలు ఎంతటి ఎరినైనా ముగ్గులను చేస్తాయనడానికి ఇది ఒక ఉదాహరణగా చెప్పుకోవచ్చు.

కొర్కెలు తీర్చే కైలాస నాథుడు

కైలాస నాథుని ఆలయం వలన ఈ ప్రాంతానికి కైలాసగిరిగా పేరు వచ్చిందని చెబుతారు. ఓంకార స్వామీజీ అనే వ్యక్తి తన తపో శక్తిని ధారపోసి 1951 జనవరి 21న కైలాస నాథుని శివలింగాన్ని ప్రతిష్ఠ చేశారు. అప్పటి నుంచి ఈ ప్రాంతం దినదిన ప్రవర్ధమానంగా అభివృద్ధి చెందుతూ వస్తుంది. ఇక్కడ పరమశివుణ్ణి మనసారా ఏదైనా కోరుకుంటే అది తప్పకుండా నెరవేరుతుందనే నమ్మకం ఉంది. ఈ ఆలయం చుట్టూ 11 ప్రదక్షిణలు చేసి కోరిక కోరుకోవాలి. ఆ కోరిక నెరవేరిన తరువాత మళ్లీ 108 ప్రదక్షిణాలు చేయాలని ఆలయం వద్ద భక్తులకు సూచిస్తారు.

తెలుగు చరిత్ర తెలిపే తెలుగు మ్యూజియం

కైలాస గిరిపై పర్యాటకులను ఆకర్షించే ప్రదేశాల్లో తెలుగు మ్యూజియం ఒకటి. తెలుగు జాతి చరిత్ర, సంస్కృతి సాంప్రదాయాల గురించి ఇక్కడ ప్రదర్శిస్తారు. కొండపై 6 ఎకరాల స్థలంలో తెలుగు సూక్ష్మ చావ్ విశాఖ నగర అభివృద్ధి సంస్థ సహకారంతో 2016 నవంబర్ 19న తెలుగు సాంస్కృతిక నికేతనం (తెలుగు మ్యూజియం)ను ఏర్పాటు చేశారు. భావి తరాలకు తెలుగు భాష, సంస్కృతిని వదిలే వేదికగా దీనిని చెబుతారు. ఈ సౌండ్ మరియు లైట్ మ్యూజియంలో సినీ నటుడు సాయి కుమార్ గొంతుతో కూడిన తెలుగు చరిత్ర ఆడియోను, చరిత్రలోని వివిధ ఘట్టాలను ప్రదర్శిస్తారు. తెలుగు, ఆంగ్ల భాషల్లో ఈ ప్రదర్శన ఉంటుంది. మ్యూజియంలోకి ప్రవేశించిన వెంటనే దివంగత మాజీ ముఖ్యమంత్రి, సినీ నటుడు ఎన్టీఆర్ విగ్రహం కనిపిస్తుంది. అక్కడి గోడలపై తెలుగు జాతి ఔన్నత్యాన్ని ఇనుమడింప జేసిన ప్రముఖుల జనన, మరణ తేదీలతోకూడిన చిత్రాలనుకూడా ఏర్పాటు చేశారు. తెలుగు వైభవాన్ని కళ్లకు కట్టే ఈ అద్భుత ప్రదేశంగా తెలుగు మ్యూజియం పర్యాటకులను ఆకట్టుకుంది.

వినోదాని కేరాఫ్

విశాఖ కైలాసగిరిని వినోదానికి కేరాఫ్‌గా చెబుతారు. సముద్ర మట్టానికి 360 అడుగుల ఎత్తులో 380 ఎకరాల విస్తీర్ణంలో విస్తరించి ఉన్న ఈ ప్రదేశంలో పర్యాటకులు ఎంతో అమూల్యమైన సమయాన్ని గడుపుతారు. ఎత్తైన తెల్లని శివపార్వతుల విగ్రహ రూపాలు టూరిస్టులను ఆకట్టుకుంటాయి. ఇక్కడి ఫోటోలు దిగేందుకు సందర్శకులు ఆసక్తి చూపిస్తారు. 2014లో వచ్చిన హుద్ హుద్ తుఫాన్‌లో కైలాసగిరి అనేక ప్రదేశాలు దెబ్బతిన్నా ఈ శివ పార్వతుల విగ్రహాలు మాత్రం చెక్కు చెదరకపోవడం విశేషం. కైలాసగిరిలో వివిధ పర్యాటక ఆకర్షణలు వీక్షించేందుకు టాయ్ ట్రెయిన్ అందుబాటులో ఉంటుంది. ఇందులో ఏసీ, నాన్ ఏసీ అనే రెండు విభాగాలు ఉంటాయి. ఏసీ బోగీల్లో పెద్దలకు రూ.110, పిల్లలకు (4 నుండి 8 సంవత్సరాల లోపు) రూ.80, నాన్ ఏసీ బోగీల్లో పెద్దలకు రూ.80, పిల్లలకు రూ.50లు, రుసుము వసూలు చేస్తారు. కుటుంబ సభ్యులు, పిల్లలు, స్నేహితులతో కలిసి ఇందులో సరదాగా షికారు చేయడం ఎంతో బాగుంటుంది.

# యుద్ధానికైనా సిద్ధంగా ఉన్నాం

7వ పేజీ తరువాయి

ఈ ప్రజాగర్జన చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ఎంతోమంది కార్మికులు ఆధారపడి ఉన్న ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటపరం కానివ్వమని అవసరమైతే ఎంతటి పోరాటానికైనా సిద్ధంగా ఉన్నామన్నారు. విశాఖ ఉక్కు తెలుగోడి హక్కు అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. స్టీల్‌ప్లాంట్ జోలికి వస్తే సహించేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, అఖిలపక్ష నాయకులు, పోరాట కమిటీ సభ్యులు, ఉక్కు కార్మికులు, నిర్వాసితులు, కార్మిక కుటుంబాలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ఉక్కు ఉద్యమానికి రాష్ట్ర ప్రభుత్వ మద్దతు

7వ పేజీ తరువాయి

ఉద్యమాలను ప్రభుత్వం ముందుండి నడిపిస్తుందని ఇది ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మాటగా చెబుతున్నానని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ స్పష్టం చేశారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కార్మిక సంఘాలు సోమవారం ప్లాంట్ ఆవరణ అయిన త్రిష్నా గ్రౌండ్స్‌లో నిర్వహించిన ఉక్కు ప్రజాగర్జన సభలో మంత్రి అమర్‌నాథ్ ప్రసంగించారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అన్న నినాదంతో ప్రారంభించిన ఆయన ప్రసంగం ఆద్యంతం కార్మికులకు భరోసాను కల్పిస్తూ ఉద్యమానికి మరింత ఊతమిస్తూ సాగింది. విశాఖ స్టీల్‌ప్లాంట్ మీద లక్షలాది మంది ఆధారపడి పనిచేస్తున్నారని, లాభాలలో కొనసాగుతున్న స్టీల్‌ప్లాంట్‌ను దొంగ చాటుగా ప్రైవేటుపరం చేయాలన్న కేంద్ర ప్రభుత్వం ఆలోచనను అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుకునేందుకు 7వందల రోజులకు పైగా కార్మిక సంఘాలు ఆందోళన చేస్తున్నా కేంద్ర ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోవట్లేదని అమర్‌నాథ్ ఆవేదన వ్యక్తం చేశారు. 60వ దశకంలో తెలుగు రాష్ట్రాలలోని ప్రజలు అనేక పోరాటాలు, ప్రాణత్యాగాలు చేసి అప్పటి ప్రధానుల మెడలు వంచి ఉక్కు కర్మాగారాన్ని సాధించుకున్నారని ఆయన తెలియజేశారు. అదేవిధంగా దేశంలో పలు రాష్ట్రాలలో సముద్ర తీర ప్రాంతాలు ఉన్నప్పటికీ విశాఖపట్నంలో ప్లాంటును ఏర్పాటు చేస్తే ఇక్కడ ఉత్పత్తి అయ్యే స్టీల్ ప్రపంచంలోని వివిద దేశాలకు సులభంగా రవాణా చెయొచ్చన్న ఉద్దేశ్యంతో దేశంలోనే మొట్టమొదటి సముద్ర తీర ఉక్కు కర్మాగారాన్ని విశాఖలో ఏర్పాటు చేశారని ఆయన చెప్పారు. విశాక ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేట్‌పరం చేయటానికి గత రెండు సంవత్సరాలుగా కేంద్రం ప్రయత్నిస్తోందని దానిని అడ్డుకోవడానికి కార్మిక సంఘాలు ప్రజా సంఘాలు పోరాడుతున్న సమయంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని కార్మిక సంఘాల నాయకులు కలిసి సుదీర్ఘంగా చర్చించారని చెప్పారు. అప్పట్లోనే జగన్మోహన్‌రెడ్డి కార్మికులకు మద్దతు తెలియజేశారని ఇటీవల ప్రధాని మోదీ విశాఖ వచ్చినప్పుడు జరిగిన సభలో తమకు ప్రజాప్రయోజనాలు తప్ప మరే ప్రయోజనాలు లేవని స్పష్టం చేయడంతో పాటు, ప్రైవేటీకరణను నిలిపివేయాలని ప్రధానికి పలు సందర్భాలలో జగన్మోహన్‌రెడ్డి లేఖలు కూడా రాశారని అమర్నాథ్ తెలియజేశారు. స్టీల్‌ప్లాంట్ కోసం వేలాది ఎకరాలు భూమిని ఇక్కడ ప్రజలు వదులుకున్నారని, అనేకమంది నిర్వాశితులయ్యారని ఇప్పటికీ వారికి ప్లాంట్‌లో ఉద్యోగాలు లభించలేదని అమర్‌నాథ్ ఆవేదన వ్యక్తం చేశారు. కోవిడ్ సమయంలో ఆక్సిజన్ అందక అనేక మంది ప్రాణాలు కోల్పోయారని అటువంటి సమయంలో విశాఖ స్టీల్‌ప్లాంట్ ఆక్సిజన్‌ని సరఫరా చేసి, ఉక్కు కాదు ఊపిరి అని కూడా నిరూపించుకుందని అమర్‌నాథ్ చెప్పారు. ఇటువంటి స్టీల్‌ప్లాంట్‌ను విక్రయించాలన్న ఆలోచనకు వ్యతిరేకంగా ఏ సభలోనైనా ముఖ్యమంత్రి ప్రతినిధిగా గళమెత్తి మాట్లాడుతానని అమర్ స్పష్టం చేశారు. స్టీల్‌ప్లాంట్ ఉద్యోగులు ఇంత కాలంగా చేస్తున్న ఉద్యమానికి ప్రభుత్వ మద్దతు ఉందన్న విషయాన్ని అమర్‌నాథ్ గుర్తు చేశారు.

# భారతీయ విద్యావిధానం మార్పులకు అవకాశం కల్పిస్తోంది

7వ పేజీ తరువాయి

చెప్పారు. ఇందులో 140మంది విశ్వవిద్యాలయాల ఉపకులపతులు హాజరవుతున్నారన్నారు. బుధవారం మధ్యాహ్నం ముగింపు వేడుకలు ఏయూ సెనేట్ మందిరంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. సదస్సులో భాగంగా చర్చించిన అంశాల సమగ్ర నివేదికను ఏఐయూకు అందించడం జరుగుతుందన్నారు. దీనిని ఏఐయూ జాతీయ స్థాయిలో నిర్వహించే వార్షిక సమ్మేళనంలో ప్రతిపాదనలు స్వీకరిస్తామన్నారు. ఏఐయూ సెక్రటరీ జనరల్ డా.పంకజ్ మిట్టల్ మాట్లాడుతూ 98 సంవత్సరాలుగా ఏఐయూ సేవలు అందిస్తోందన్నారు. ఏయూ పూర్వ వీసీ ఆచార్య ఆర్ రాధాకృష్ణ ఏఐయూ అధ్యక్షునిగా పనిచేసారన్నారు. బోధన పరిశోధన, క్రీడా సంబంధ కార్యక్రమాలను ఏఐయూ నిర్వహిస్తోందన్నారు. ప్రతీ సంవత్సరం ఐదు జోనల్ సదస్సులు ఒక వార్షిక సదస్సును నిర్వహించడం జరుగుతోందన్నారు. ఉన్నత విద్యను ఆత్మనిర్భర్ భారత్ కు ఉపయుక్తంగా మార్పు చేయడం ప్రధాన లక్ష్యంగా ఈ సదస్సులను నిర్వహిస్తామన్నారు.రెండు రోజుల సౌత్ జోన్ ఉపకులపతుల సదస్సుకు అండమాన్ నికోబార్, కర్ణాటక, కేరళ, లక్షద్వీప్, ఆంధ్రప్రదేశ్ పాండిచ్చేరి తమిళనాడు రాష్ట్రాల నుంచి విశ్వవిద్యాలయాల ఉపకులపతులు సదస్సులో పాల్గొనడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐయూ ఉపాధ్యక్షుడు డా.శర్మ, ఏఐయూ సమవన్వయకర్త డాక్టర్ ఎస్ రమాదేవి, ఏయూ సమన్వయకర్త డా.కె రాంజీ తదితరులు ప్రసంగించారు.

**డిజిటల్ తాళపత్రాలు అందుబాటులోకి తీసుకువస్తున్నాము:**

ఆంధ్రవిశ్వ విద్యాలయం వద్ద దశాబ్దాలుగా 1109 మంది అందించిన 2.62 లక్షల పురాతన తాళపత్రాలు ఉన్నాయని ఏయూవీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి తెలిపారు. గత రెండు సంత్సరాలుగా ప్రత్యేక సాంకేతికత ఉపకణాలతో 2.16 లక్షల తాళపత్రాలను డిజిటలైజేషన్ చేశామన్నారు. వీటిని మంగళవారం రాష్ట్ర గవర్నర్ విశ్వభూషన్ హరిచందన్ చేతుల మీదుగా జనబాహుళ్యంలోనికి ఉంచడం జరుగుతుందన్నారు. సంస్కృతం తెలుగు, తమిళం మళయాలం, కన్నడం, బెంగాలీ, ఒరియా భాషల్లో ఉన్న ఈ తాళపత్రాల జ్ఞానం అన్ని విశ్వవిద్యాలయాలు వినియోగించుకునే అవకాశం ఏర్పడుతుందన్నారు. తద్వారా స్థానిక భాషలో విశ్వవిద్యాలయాలు వినియోగించుకునే అవకాశం ఏర్పడుతుందన్నారు. తద్వారా స్థానిక భాషలో ఈ జ్ఞానాన్ని పొ ందడం భవిష్యత్తు తరాలకు ఉపయుక్తంగా మలచడం సాధ్యపడుతుందన్నారు.

# నేటి నుంచి గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ సదస్సు రోడ్ షోలు

7వ పేజీ తరువాయి

ఆహ్వానించేందుకు పలు ప్రాంతాల్లో రోడ్ షోలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఇందులో భాగంగా ఢిల్లీలోని లీలా ప్యాలెస్ లో మంగళవారం కర్టెన్ రైజర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. సుమారు 40 నుంచి 45 దేశాలకు చెందిన ప్రతినిధులను విశాఖ గ్లోబల్ సమ్మిట్‌కు ఆహ్వానిస్తామని తెలిపారు. పారిశ్రామికంగా వివిధ రంగాలలో ప్రాముఖ్యత చెందిన అమెరికా, సౌత్ కొరియా, జపాన్, యునైటెడ్ అరబ్, ఎమిరేట్స్, సింగపూర్ తదితర దేశాలలోని పారిశ్రామిక వేత్తలకు రాష్ట్రంలోని వనరులను మానవ వనరులను గురించి వివరించనున్నామని మన రాష్ట్రంలో అమలుచేస్తున్న అత్యంత సరళమైన పారిశ్రామిక విధానాన్ని వారికి వివరిస్తామని తెలిపారు. కోవిడ్ కారణంగా గత రెండు సంవత్సరాలుగా ఇటువంటి సదస్సులు నిర్వహించలేకపోయామని మార్చిలో జరిగే సదస్సు రాష్ట్ర ముఖ చిత్రాన్ని మారుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సదస్సుకు 13 రంగాలకు సంబంధించిన పారిశ్రామికవేత్తలను ఆహ్వానిస్తున్నామని వీటిలో ఏరో స్పేస్ట్ అండ్ డిఫెన్స్, ఎగ్రి అండ్ ఫుడ్ ప్రాసెసింగ్, ఆటోమొబైల్ అండ్ ఎలక్ట్రిక్ వెహికల్స్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఐటీ రెన్యువబుల్ ఎనర్జీ, పెట్రోలియం, పెట్రో కెమికల్స్ హెల్త్ కేర్ అండ్ మెడికల్ ఎక్విప్మెంట్స్ ఇండస్ట్రియల్ అండ్ లాజిస్టిక్స్ ఇంఫ్రాస్ట్రక్చర్, స్కిల్ డెవలప్మెంట్ అండ్ ఎడ్యుకేషన్, ఎమ్మెస్, ఎం ఇ స్టార్టప్స్ అండ్ ఇన్నోవేషన్, టెక్స్టైల్స్ అండ్ అపరల్స్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ, ఫార్మాస్యూటికల్ అండ్ లేఫ్ సైన్సెస్ రంగాలు ఉన్నాయని ఆయన చెప్పారు. రాష్ట్రంలో ఎంఎస్ఎమ్ఈలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని అమర్నాథ్ చెప్పారు. కకోవిడ్ పరిస్థితులను తట్టుకుని కూడా ఎంఎస్ఎమ్ఈలకు ఇన్సెంటివ్ ఇస్తున్న విషయాన్ని అని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

# తీవ్ర అల్పపీడనం

7వ పేజీ తరువాయి

తూర్పు ఆగ్నేయంగా కేంద్రీకృతమై ఉంది. వాయుగుండం మంగళవారం సాయంత్రం వరకు పశ్చిమ వాయువ్య దిశగా పయనించి...ఆ తరువాత దక్షిణ నైరుతిగా దిశ మార్చుకుని ఫిబ్రవరి ఒకటో తేదీ బుధవారం ఉదయం శ్రీలంక లో తీరం దాటనున్నదని వాతావరణ శాఖ తెలిపింది. దీని ప్రభావంతో ఏపీలోని కృష్ణపట్నం, నిజాంపట్నం, మచిలీపట్నం, కాకినాడ, గంగవరం, విశాఖపట్నం, ఓడరేవుల్లో ఒకటో నంబర్ భద్రతా సూచిక ఎగురవేశారు. వాయుగుండం ప్రభావంతో దక్షిణ కోస్తా, రాయలసీమల్లో అక్కడక్కడా సోమవారం వర్షాలు కురిశాయి. రానున్న 24 గంటల్లో ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు చిత్తూరు జిల్లాలో చెదురుమదురుగా వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ తెలిపింది.

# ఫ్యామిలి డాక్టర్ ట్రయల్ రన్ సూపర్ సక్సెస్

7వ పేజీ తరువాయి

సూపర్ సక్సెస్ అయ్యిందని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఈమేరకు ట్విట్టర్ వేదికగా సోమవారం పలు అంశాలను వెల్లడించారు. ట్రయల్ రన్‌లో భాగంగా కేవలం మూడు నెలల్లో 27లక్షల మందికి వైద్య సేవలందినట్లు తెలిపారు. 104 వాహనంతో పాటు డాక్టర్ ఇతర వైద్య సిబ్బంది గ్రామాల్లో పర్యటించి వైద్యసేవలందిస్తున్నారని అన్నారు. వివిధ రకాల వ్యాధులకు సంబందించి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారని అన్నారు. 30ఏళ్ల దాటిన వారిలో 92 శాతం మందికి స్క్రినింగ్ పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. జగనన్న చేదోడు పథకం కింద 330.15కోట్ల నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సోమవారం జమచేసారని విజయసాయిరెడ్డి తెలిపారు. 3,30,145 మందికి వరుసగా మూడో ఏడాది లబ్ధి చేకూరిందని అన్నారు. దుఖానాలు ఉన్న దర్జీలు రజకులు, నాయా బ్రహ్మణులకు చేదోడు కింద ఏటా రూ.10వేలు జమ చేస్తున్నట్లు తెలిపారు. ఒడిశా రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి నాబా కిషోర్ దాస్ హత్యకు గురైన సంఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని విజయసాయిరెడ్డి అన్నారు. రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతితో వ్యక్తం చేసినట్లు తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుని కోరుతున్నానని అన్నారు. గర్భాశయ ముఖద్వారం (సర్వైకల్ క్యాన్సర్) నియంత్రణకు హెపీవీ వ్యాక్సిన్ ఇవ్వాలన్న కేంద్ర ప్రభుత్వం నిర్ణయం ప్రశంసనీయమని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. దేశంలో ఏటా 35000మంది స్త్రీలు ఈ వ్యాధితో మరణిస్తున్నారని గణాంకాలు చెబుతున్నాయని అన్నారు. 9 నుంచి 14 సంవత్సరాల వయస్సు గల బాలికలకు ఈ వ్యాక్సిన్ ఫ్రీగా వేస్తారని ఈ మేరకు 16 కోట్ల డోసులకు ఏప్రిల్ లో టెండర్ పిలవడం జరుగుంతని అన్నారు. వైద్య పరికరాల విషయంలో భారతదేశం అమెరికా, చైనా వంటి దేశాలపై ఇప్పటికీ ఆధారపడుతోందని విజయసాయిరెడ్డి అన్నారు. 80 శాతం వైద్య పరికరాలు ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్న వేనని అన్నారు. వైద్య పరికరాలు తయారీ విషయంలో భారతదేశ స్వయం సమృద్ధి సాధించాలని అన్నారు. ఈమేరకు వైద్య పరికరాల తయారీ దారులకు ప్రొత్సహకాలు అందించాలని ఆయన అన్నారు.

# ముడసర్లోవ, పూర్ణామార్కెట్లను అమ్మేస్తున్నారు

విశాఖపట్నం, జనవరి 30, ప్రభాతవార్త

ముడసర్లోవ, పూర్ణామార్కెట్లను పీపీపీ (పబ్లిక్ ప్రవేట్ పార్టనర్ షిప్) పేరుతో అమ్మేయటానికి జీవీఎంసీ వైసీపీ పాలకవర్గం సిద్ధమువుతుందని 78వ వార్డు కార్పొరేటర్ బి గంగారావు తెలిపారు. ఈమేరకు సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 1న జరగబోయే కౌన్సిల్ సమావేశంలో ఈ ఎజెండాను ప్రతిపాదించనున్నారని వెల్లడించారు. జి-20దేశాల సమ్మిట్ గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ సదస్సుపేర్లతో జీవీఎంసీ ప్రజాసొమ్మును దుర్వినియోగానికి పాల్పడుతున్నారని తెలిపారు. చెత్తపై యూజర్ ఛార్జీలు రుద్దుచేసి జీవీఎంసీ బడ్జెట్ నుండే క్లాప్ వాహనాలకు అద్దెలు చెల్లించాలని ఆయన కోరారు. ముడసర్లోవ పార్కుతో సహా మొత్తం 283 ఎకరాల భూమిని వైసీపీ అధినాయకులు కాజేయటానికి కుట్రపన్నారని ఆరోపించారు. మొత్తంగా 5వేల కోట్లు విలువ గలిగిన భూమిని వైసీపీ నేత తన అనుయాయులకు ధారాదత్తం చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. రహస్యంగా సమావేశం ఏర్పాటు చేసి స్కెచ్ గీసిన తరువాత పార్కు ఆధునీకరుణ పేర 50 కోట్లు ప్రతిపాదనలకు జీవీఎంసీ ముందు పెట్టారని రూ. 15 కోట్లతో 283 ఎకరాల భూమి చుట్టూ గోడ కట్టడానికి జీవీఎంసీ నిధులను మేయర్ పై వత్తిడి తెచ్చి కేటాయించేటట్టు చేశారని తెలిపారు. ఇప్పుడు అసలు కుట్ర బయటపడిందని దీనివెనక వైసీపీ ఎంపీ ఉన్నారన్నారు. పూర్ణామార్కెట్ స్థలాన్ని 50ఏళ్లకు పైగా లీజుకు ఇవ్వాలని ఎజెండాలో దోచుకోవడానికి సిద్ధమయ్యిందని మండిపడ్డారు. మొత్తంగా 1.35కోట్ల ఎకరాలు స్థలం 120 కోట్లు పెట్టుబడితో ప్రాజెక్టు చేపడతారనే ప్రతిపాదనలని చెబుతున్నది. మొ్తం బోగస్ అన్నారు. జి-20 దేశాలు సమ్మిట్, గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్లు మార్చిలో జరగుతున్నాయనే కారణం చూపించి సుమారు 100 కోట్లు జీవిఎంసీ ఆదాయాన్ని దుర్వినియోగానికి ఎంజెండాలు ప్రతిపాదనలుచేశారని ఆరోపించారు. ఒక్క రంగుల కొరకే రూ.10 కోట్లకు పైగా ఖర్చు చేయబోతున్నారని 100 శాతం పైగా ఎక్కువ జరుగుతుందని ఫలితంగా జీవిఎంసీ ఖజానా దివాళా తీయబోతున్నదన్నారు. జి-20 దేశాలు సదస్సు, గ్లోబల్ సమ్మిట్ కార్యక్రమం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదని వారు భరించాల్సిన ఖర్చును జీవీఎంసీ మీద వేయటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని స్పష్టం చేశారు. సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు వి.కృష్ణారావు కూడా పాల్గొన్నారు.

# సీఐడీ విచారణకు టీడీపీ నేత చింతకాయల విజయ్

7వ పేజీ తరువాయి

కార్యాలయానికి వెళ్ళే మార్గంలో పోలీసులు ఆకంక్షలు విధించారు. కార్యాలయానికి దూరంగానే టీడీపీ శ్రేణులను ఆపేవారు టీడీపీ నేతలను పోలీసులు అడ్డుకోవడంతో అక్కడ స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకుంది. దీంతో అక్కడ పెద్దసంఖ్యలో అక్కడ స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకుంది. దీంతో అక్కడ పెద్ద సంఖ్యలో పోలీసులు మొహరించారు. భారతి పే పేరిట సోషల్ మీడియాలో వైరల్ అయిన ఓ వీడియోకు సంబంధించిన కేసులో ఇదివరకు హైదరాబాద్ లో విజయ్ నివాసానికి వెళ్లిన ఏపీసీఐడీ పోలీసులు అక్కడ హంగామా సృష్టించారు. విజయ్ ఇంట్లో లేకపోవడంతో చిన్నపిల్లలను, పనిమనిషిని భయభ్రాంతులకు గురిచేశారు. పోలీసుల వైఖరిపై విజయ్ తరపున న్యాయవాది కోర్టును ఆశ్రయించడంతో న్యాయస్థానం సీఐడీ పోలీసుల తీరును తప్పుపట్టింది. విచారణ చేయానుకుంటే ముందగా 41(ఎ) నోటీసు జారీ చేసి వెళ్లాలని సూచించింది. దీంతో విజయ్‌పై చర్యలను తాత్కాలికంగా నిలిపేయాల్సి వచ్చింది. ఉన్నట్టుండి అదే కేసులో మళ్లీ నోటీసులు ఇవ్వడం వెనుక రాజకీయపరమైన కారణాలనున్నాయనా న్న చర్చ జరుగుతోంది.తప్పుడు కేసులు పెట్టి మమ్మల్ని భయపెట్టలేరు. అయ్యన్నపాత్రుడు సామాజిక మాధ్యమాల్లో అనుచితంగా పోస్టులు పెట్టారని ఆరోపిస్తూ తన కుమారుడు విజయ్‌పై సీఐడీ కేసు నమోదు చేసినుట్ట మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు తెలిపారు. గుంటూరులోని సీఐడీ కార్యాలయంలో సోమవారం విచారణకు హాజరుకావాలని చింతకాయల విజయ్‌కు నోటీసులు వచ్చినట్టు చెప్పారు. హైకోర్టు ఆదేశాలతో న్యాయవాది సమక్షంలో ఈరోజు సీఐడీ అధికారులు విచారణ చేస్తున్నట్లు తెలిపారు.న సజ్జల నేతృత్వంలోనే తాడేపల్లి వేదికగా టీడీపీ బీసీ నేతలపై కుట్రలు జరుగుతున్నాయని దేవినేని ఉమా విమర్శించారు. బీసీలను అణగదొక్కాలనే లక్ష్యంతో జగన్ ప్రభుత్వం ఉందని మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకటన్న ఆరోపించారు.

# క్రిస్టియన్ మైనారిటీ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో గాంధీ వర్ధంతి కార్యక్రమాలు

7వ పేజీ తరువాయి

గాంధీ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ బొల్లవరపు జాన్‌వెస్లీ హాజరు కావడం జరిగింది. మరొక అతిథిగా కొల్లబత్తుల వెంగళరావు, మాజీ కార్పొరేటర్ హాజరవడం జరిగింది. ముందుగా మహాత్మా గాంధీ విగ్రహానికి దండలు వేసి క్యాండిల్స్ వెలిగించి నివాళులు అర్పించారు. అనంతరం బొల్లవరపు జాన్‌వెస్లీ మాట్లాడుతూ స్వాతంత్రోద్యమంలో గాంధీ పాత్ర ఎంతో ఆదర్వనీయమని అహింసా మార్గాన్ని ఎంచుకొని స్వాతంత్రాన్ని సాధించడం ప్రపంచ దేశాలకు కూడా కనువిప్పు కలిగించిందని చెప్పారు. అదేవిధంగా యువ నాయకులైన భగత్‌సింగ్ రాజ్ గురు, సుఖదేవ్, చంద్రశేఖర్ ఆజాద్, అల్లూరి సీతారామరాజు లా ంటి నాయకులు కూడా తమ ప్రాణాలను దేశం కోసం త్యాగం చేయడం జరిగింది. అలాంటి మహనీయులును ఈరోజు మన గుర్తు చేసుకుంటూ దేశానికి మార్గదర్శకంగా క్రైస్తవులందరూ ఉండాలని కోరడంజరిగింది. సా ్వతంత్ర ఉద్యమంలో క్రైస్తవుల పాత్ర ఎనలేనిదని 1887వ సంవత్సరంలోజరిగిన ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ నాయకులు పాల్గొనడం జరిగిందని దండి సత్యాగ్రహ ఉద్యమంలో కూడా క్రైస్తవ నాయకులు పాల్గొనడం జరిగిందని హోం రూల్ ఉద్యమాన్ని అనిబిసెంట్తో కలిసి క్రైస్తవులందరూ ముందుకు తీసుకువెళ్లారని అనాటి త్యాగ వీరుల సిద్ధాంతాలను మనం గుర్తు చేసుకొని ఆ విధంగా క్రైస్తవులందరూ నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించు అనే విధంగా ఈ భారతదేశంలోని క్రైస్తవలందరూ ఇతరమాతాలను కులాలను గౌరవించే విధంగా ఉండాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెవరెండ్ రాబర్ట్ స్మిత్ డాక్టర్ స్వామినాధం రెవెరెండ్ బీకే జోసఫ్ అధిక సంఖ్యలో క్రైస్తవులందరూ పాల్గొనడం జరిగింది.

# ఘనంగా జాతిపిత మహాత్మా గాంధీ 76వ వర్ధంతి



అగనంపూడి, జనవరి 30, ప్రభాతవార్త

అగనంపూడి పెద్దమడక ఎలిమెంటరీ స్కూల్ వద్ద జాతిపిత మహాత్మాగాంధీ 76వ వర్ధంతి మోటూరు వెంకటరమణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్కూల్ పిల్లలకు మహాత్మా గాంధీకోసం వారికివివరించారు. ఈ కార్యక్రమంలో విందుల నారాయణరావు, చిరురాజు, మడుగుల జగ్గారావు, బాలిరెడ్డి అప్పలనాయుడు, అమరపిని వరమాలురావు, మోటూరు ంగంగరాజు, విందుల రాము స్కూలు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మాగాంధీకి ఘననివాళులు


గాజువాక, జనవరి 30, ప్రభాతవార్త



జాతిపిత మోహన్‌దాస్ కరమ్‌చంద్ గాంధీ వర్ధంతి కార్యక్రమం గాజువాక పారిశ్రామిక ప్రాంతంలో వాడవాడలా ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా జీవీఎంసీ 87వ వార్డు కణితి బొమ్మ దగ్గర ఆ వార్డు వైసీపీ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ వాసులందరినీ ఏకతాటిపై నిలిపి, పరాయి పాలన నుండి భరతమాతను విముక్తి చేయడం కోసం సత్యం, అహింసలే ఆయుధాలుగా చేసుకొని, విజయం సాధించి, ప్రపంచ వ్యాప్తంగా ఎంతో మందిలో పోరాట స్ఫూర్తిని నింపిన మహోన్నత వ్యక్తి బాపూజీ అని కీర్తించారు.కార్యక్రమంలో ప్రగడ వేణుబాబు, దుగ్గపు దానప్పలు, ప్రగడ శ్రీనివాస్, సబ్బవరపు ఈశ్వరరావు, దాసరి అప్పుడు, జాజుల శ్రీను, బొండా గోవిందరాజులు, బుల్లెట్ రమణ, దాకా సత్తిబాబు, బొడ్డ తాత, కొన్న అప్పలరాజు, ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

# నేతలకురాని కనువిప్పు, పర్యాటకులకు తప్పని ముప్పు

## 'గాదిగుమ్మి' జలపాతంలో రక్షణచర్యల'లేమి'పై ప్రజాసహనం



కొయ్యూరు, జనవరి 30, ప్రభాతవార్త

ఒకరితరువాత ఒకరుగా ఆ జలపాతంలో పర్యాటకులు ప్రాణాలు పోగొట్టుకుంటున్నా మండలనేతల్లో ఏమాత్రం చలనం కానరాలేదన్న విమర్శలు వినబడుతున్నాయి. మండలంలోని గాదిగుమ్మి జలపాతంవద్దకు విహార యాత్రకని వచ్చిన ఎన్నో కుటుంబాలు తమ కుటుంబీకులు కళ్లముందే జలపాతంలో గల్లంతై విగతజీవులుగా దర్శనమిస్తుండటంతో విషాదంతో తిరిగివెళ్తున్నారు. ఈ జలపాతంలో ఇప్పటికీ సుమారు 40మంది వరకు పర్యాటకులు ప్రాణాలు కోల్పోయినట్టు గణాంకాలు చెబుతున్నాయి. అయినా ఇంతవరకు జలపాతంవద్ద ఎటువంటి రక్షణచర్యలు అధికారులు చేపట్టలేదు. దీనికి కారణం మండలంలోని వివిధ రాజకీయ పార్టీల నేతలు స్పందించకపోవడమే. ఈ జలపాతంవద్ద ప్రాణాలు కోల్పోతున్న పర్యాటకులంతా మన ఓటర్లుకాదులేనని భావిస్తున్నారో?ఏమో? తెలియదుగాని గాదిగుమ్మి మరణమృదంగం వీరికి ఈ నేతలకు ఏమాత్రం వినిపించడంలేదు. ఏదోఒకరోజు ఏదోఒక స్వచ్ఛంధసంస్థ ముందుకొచ్చి జలపాతంవద్ద రక్షణచర్యలు చేపడితేనేగాని సమస్య పరిష్కారమైనట్టు కనబడలేదు. స్వచ్ఛంధసంస్థ చేపట్టిన రక్షణచర్యల ప్రారంభానికిమాత్రం ఈ నేతలే ముందుంటారనేది జగమెరిగిన సత్యం' అని స్థానికులు ఎద్దేవాచేస్తున్నారు. ఏదిఏమైనా జలపాతంవద్ద ప్రాణాంతకంగా ఉన్న పనుకును బ్లాస్టింగ్‌చేయడమో?లేక కాంక్రీట్‌తో సొరంగాన్ని పూడ్చడమో? లేక ఇనుపకంచె నిర్మించడమో? ఈ మూడింటిలో ఏదోఒకటి చేస్తేగాని పర్యాటకులకు ప్రాణముప్పు తప్పదు.

# గొర్రెల మందపై నుంచి దూసుకుపోయిన లారీ

## - 40 గొర్రెలు మృతి



**కొత్తవలస, జనవరి 30 ప్రభాతవార్త :**
కొత్తవలస మండలం అడ్డూరువాని పాలెం వద్ద ఉన్న కస్తూరిబా పాఠ శాల సమీపాన అరకు విశాఖ రోడ్డులో లక్క వరపుకోట వైపు వస్తున్న గొర్రెల మందపైకి లారీ ఒక్కసారిగా దూసుకు వచ్చి ఢీకొట్టింది. దీనితో గొర్రెలు మృత్యువాతపడ్డాయి. ఈ విషయం తెలుసుకున్న శృంగవరపుకోట నియోజకవర్గ ఇన్‌ఛార్జ్, మాజీ శాసనసభ్యురాలు కోళ్ల లలితకుమారి బాధితులను పరామర్శించారు. వివరాలలోకి వెళితే... లక్కవరపుకోట మండలం, కిత్తన్నపేట గ్రామానికి చెందిన దుక్క గంగునాయుడు తన గొర్రెల మందను అనకాపల్లి నుంచి తన స్వగ్రామం కిత్తన్నపేటకు తోలుకొని వెళుతుండగా ఎల్.కోట వైపు నుంచి విశాఖకు వెళుతున్న లారీ ఒక్కసారిగా గొర్రెల మందపై దూసుకొని వెళ్లగా 40 గొర్రెలు మృత్యువాతపడ్డాయి. మరికొన్ని గొర్రెలు తీవ్ర గాయాలు పాలయ్యాయి. లారీని ఘటన స్థలంలో విడిచిపెట్టి డ్రైవర్ పరారయ్యాడని స్థానికులు, బాటసారులు, గొర్రెల యజమాని తెలియజేశారు. ఈ సందర్భంగా కోళ్ల లలిత కుమారి మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే నష్టపోయిన వారికి పరిహారం అందించాలని, తగు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి కోళ్ల వెంకటరమణ (శ్రీను), టిడిపి విశాఖ పార్లమెంట్ బీసీ కమిటీ ఉపాధ్యక్షులు బొబ్బిలి అప్పారావు, మాజీ ఎంపీపీ కొల్లు వెంకటరమణ మూర్తి, మాజీ జడ్పీటీసీ కరెడ్ల ఈశ్వరరావు, మాజీ ఎంపీటీసీ మల్ల రామకృష్ణ, కొత్తవలస టీడీపీ సీనియర్ నాయకులు గొంప దుర్గా ఉమేష్, వత్రి రాము, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జాతిపితకు నివాళులర్పించిన డిప్యూటీ సీఎం



**సాలూరు, జనవరి 30 ప్రభాతవార్త :**
సాలూరు పట్టణ తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా ఉన్న జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర ఘనంగా నివాళులర్పించారు. సోమవారం బాపూజీ వర్ధంతి సందర్భంగా రాజన్నదొర వైకాపా నాయకులు కార్యకర్తలతో కలిసి మహాత్మా గాంధీ విగ్రహానికి పూలదండలు వేసి అంజలి ఘటించారు. అనంతరం డిప్యూటీ సీఎం మాట్లాడుతూ భారతీయులకు స్వేచ్ఛ స్వతంత్రం అందించేందుకు అహింసా మార్గంలో మహాత్మాగాంధీ పోరాడి జాతికే ఆదర్శంగా నిలిచారన్నారు. ముఖ్యమంత్రి జగన్ పాలనలో పేదలకు బడుగు బలహీన వర్గాలకు అనేక సంక్షేమ పథకాలను అందిస్తూ అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ గాంధీ కలలుగన్న రామరాజ్యాన్ని అందించేందుకు ఎంతో కృషి చేస్తున్నారని అందుకే దేశంలోనే నెంబర్ వన్ సీఎంగా రాష్ట్ర ప్రజల అభిమానం పొందారన్నారు. రాబోవు రోజులలో రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో జగన్ సర్కార్ తీ సుకెళుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. వైకాపా సీనియర్ నాయకులు జరజాపు సూరిబాబు, గిరి రఘు, గొర్ల వెంకటరమణ పిరిడి రామకృష్ణ, వప్పల లక్ష్మణ, పాలవలస మధు తదితరులు పాల్గొన్నారు.

# లోకేష్ పాదయాత్ర జయప్రదం కావాలని పూజలు



**కురుపాం, జనవరి 30 ప్రభాతవార్త :**
తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువ గళం పాదయాత్ర విజయవంతం కావాలని తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమ వారం స్థానిక మాలికేశ్వర దేవాలయం వద్ద తెలుగుదేశం పార్టీ కురుపాం నియోజకవర్గ పార్టీ ఇన్‌ఛార్జ్ తోయక జగదీశ్వరి ఆధ్వర్యంలో 101 కొబ్బరికాయలు కొట్టి అభిషేకాలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లోకేష్ ప్రజా సంక్షేమం కోసం, సైకో ప్రభుత్వం పోయి సైకిల్ ప్రభుత్వం రావాలని పాదయాత్రను ప్రారంభిం చారని ఈ యాత్ర ఏ అడ్డంకులు లేకుండా జయప్రదంగా జరగాలని సంఘీభావం తెలుపుతూ ప్రత్యేక పూజలు ర్యాలీలను నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ కలిశెట్టి కొండయ్య కేంద్రమంత్రి కిషోర్ చంద్రదేవ్ ప్రత్యేక సలహాదారుడు రమణమూర్తి (కన్నా) పార్టీ సీనియర్ నాయకులు చిలకలపల్లి వెంకట్రావు, కృష్ణబాబు, కలిశెట్టి శ్రీను, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తాగునీరు తక్షణమే విడుదల చేయాలి



**గరుగుబిల్లి, జనవరి 30 ప్రభాతవార్త :**
మండలంలో ఖడ్గవలస కూడలిలో తోటపల్లి ప్రాజెక్టు నుంచి పాత కుడి ఎడమ కాలువలకు రబీ పంటలకు సాగునీరు, తాగునీరు తక్షణమే విడుదల చేయాలని కోరుతూ గరుగుబిల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అక్కేన మధుసూదనరావు ఆధ్వర్యంలో మహాధర్నా కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీమంత్రి శత్రుచర్ల విజయరామరాజు మాట్లాడుతూ 2019 నుంచి పాత కుడి ఎడమ కాలువలు ఆధునీకరణ పేరుతో నీటిని విడిచి పెట్టకుండా ఈ ప్రభుత్వము రైతులను మోసం చేస్తుం దని తక్షణమే పనులైన పూర్తి చేయుటకు నీటిని విడిచిపెట్టాలని డిమాండ్ చేశారు. టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి టి.జగదీశ్వరి మాట్లాడుతూ రైతు ప్రభుత్వం అని చెప్పుకుని రైతు దగా ప్రభుత్వంగా మారిందని ఎద్దేవా చేశారు రైతులకు వెంటనే పంటలుసాగు చేసుకునేందుకు నీటిని విడుదల చేయాలని లేకపోతే పోరాటం చేస్తామని ఉంటామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి ఎం పురుషోత్తమ నాయుడు, అరకు జిల్లా టిడిపి కార్యదర్శి ఎం బి విజయ అంకుశం, అంబటి రాంబాబు, నంగి రెడ్డి మధుసూదనరావు. గుంపల్లి సుదర్శనరావు, ఉదయం శేఖర్ పాత్రుడు, దొంకాడ రామకృష్ణ, దేవకోట వెంకట నాయుడు, పొట్నూరు వెంకట నాయుడు, వి.దివాకర్, ఎ.గంగాధర్‌నాయుడు, గంటా సీతనాయుడు, గుర్రాల శ్రీరామ్ మూర్తి, యామల శ్రీనివాస్, రైతులు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# జాతిపిత మహాత్మా గాంధీకి ఘన నివాళులు



**శృంగవరపుకోట, జనవరి 30 ప్రభాతవార్త :**
జాతిపిత మహాత్మగాంధీ 74వ వర్ధంతి వేడుకలను సోమవారం ఎస్.కోట మున్సీఫ్ కోర్టులో నిర్వహించారు. ఈ సందర్భంగా కోర్టు జడ్జి సబ్బవరపు వాణీ జాతిపితకు నివాళులర్పించారు. రెండు నిమషాలు పాటు ఆమె, కోర్టు సిబ్బందితో కలిసి మౌనం పాటించారు. ఈసందర్భంగా కోర్టు జడ్జి వాణీ మాట్లాడుతూ జాతిపిత మహాత్మగాంధీ, స్వాతంత్ర్య సమరయోధులు దేశానికి చేసిన సేవలను గుర్తు చేశారు. అవసరమైన సమయంలో దేశానికి సేవచేసేందుకు యువత ధైర్య సాహసాలును ప్రదర్శించాలన్నారు. ఎస్.కోట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతిపిత వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ కేశవరావు మహాత్మగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండలంలోని ధర్మవరం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో జాతిపిత వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎం.రమేష్ కుమార్, స్టాఫ్ కోఆర్డినేటర్ వాసుదేవరావు, ఐక్యూఏసి కోఆర్డినేటర్ రవీంద్ర నాథ్, ఎన్ఎస్ఎస్ పీఓ షేక్ అలీఖాన్, ఉపాధ్యాయులు లక్ష్మి,ఎన్ సీసీ కేర్ టేకర్ భాస్కర్, హైస్కూల్ ఉపాధ్యాయులు రహీం షేక్ లాల్, పీడీ శ్రీరాములు, సత్యనారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.

# తైక్వాండాలో నలుగురికి స్వర్ణ పతకాలు



**గరివిడి, జనవరి 30 ప్రభాతవార్త :**
జిల్లాస్థాయి తైక్వాండో పోటీల్లో ఎం.ఇషిత, ఎ.శ్రీచందన, ఎం.ప్రశాంతి, డి.నిశికీర్తన ప్రథములుగా నిలిచి స్వర్ణ పతకాలు కైవశం చేసుకున్నారు. మరో ఆరుగురు విద్యార్థులు రజిత పతకాలు సొంతం చేసుకోగా, 20 కాంస్య పతకాలు పోటీలో పాల్గొని వివిధ క్లబ్బులు విద్యార్థులు సాధించారు. శ్రీరాంనగర్ గోదావరిదేవి సరాఫ్ సీనియర్ సెకండరీ పాఠశాలలో జరిగిన జిల్లా తైక్వాండో పోటీల్లో విజేతలకు ప్రిన్సిపాల్ బిలిజేపల్లి రవి, వైస్ ప్రిన్సిపాల్ ఎస్.జయ అభినందించి, పతకాలు ప్రదానం చేశారు. కోచ్ బి.వి మోహర్‌బాబుకి ఈ సందర్భంగా సత్కారం చేశారు. జిల్లాస్థాయిలో పతకాలు సాధించిన విద్యార్థులు రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో పాల్గొన్నారు. కాగా విద్యార్థులు వాద్య రసవత్తర పోటీ జరిగింది. 200 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొని తమ సత్తాను ప్రదర్శించారు.

# 'సారీ'యేనా? గళం విప్పుతారా!!

## - నేడు బడ్జెట్, కౌన్సిల్ సాధారణ సమావేశం



**విజయనగరం కార్పొరేషన్, జనవరి 30 ప్రభాతవార్త :**
విజయనగరం నగరపాలక సంస్థలో బడ్జెట్, సాధారణ సమావేశాలు మంగళవారం జరగను న్నాయి. ఈ మేరకు రెండు సమావేశాల నిర్వ హణకు నగరపాలక సంస్థ యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. అయితే సమావేశంలో నగర సమస్యలపై పాలకవర్గ సభ్యులు ప్రస్తావించడం లేదు. ఈ సారైనా సమస్యలపై గళం విప్పుతారో లేదోనని నగర ప్రజలు ఆశగా ఎదురు చూస్తున్నారు. నగరపాలక సంస్థ పాలకవర్గం సభ్యులు బాధ్యతలు చేపట్టి రెండేళ్ళు గడుస్తున్నా, కౌన్సిల్ సమావేశాల్లో సమస్యలపై కనీసం ప్రస్తావించడం లేదు. దీంతో నగరప్రజల ఎదుర్కొంటున్న సమస్యలు అధికారుల దృష్టికి వెళ్ళడం లేదు. ముఖ్యంగా కౌన్సిల్ సమావేశాల్లో నలుగురైదుగురు సభ్యులు మినహా మిగతవారు కేవలం సమావేశానికి మాత్రమే పరిమితమవుతున్నారు. విజయనగరం నగరపాలక సంస్థలో యాభై మంది పాలకవర్గ సభ్యులుండగా ఇందులో 49 మంది అధికారపార్టీకి చెందిన వారే ఉన్నారు. అయినప్పటికీ సమావేశాల్లో ఒక్క సమస్యను కూడా ప్రస్తావించడం లేదు. నగరంలో ముఖ్యంగా పారిశుద్ధ్య నిర్వహణ అస్తవ్యస్థంగా ఉండగా, మంచినీటి సరఫరా చాలా దారుణంగా ఉంది. అదేవిధంగా నగరంలో అక్రమ నిర్మాణాలు కూడా ఎక్కువగానే జరుగుతున్నాయి. ముఖ్యంగా ప్లాస్టిక్ నియంత్రణపై నగరపాలక సంస్థ ప్రజారోగ్య అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. ఈ కారణంగానే నగరంలో విచ్చలవిడిగా ప్లాస్టిక్ అమ్మకాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో మంగళవారం జరిగే కౌన్సిల్ సమావేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావిస్తారో, లేరోనని నగరప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మొత్తం పాలకవర్గం అధికార పార్టీకి చెందనదే అయినప్పటికీ సమస్యల గురించి ప్రస్తావించకపోవడం శోచనీయమని పలువురు అంటున్నారు. ముఖ్యంగా ప్రధాన రహదారులు అస్తవ్యస్థంగా ఉన్నాయి. మయూరి జంక్షన్ నుంచి కాంప్లెక్స్ మీదుగా బాలాజీ జంక్షన్ వెళ్ళే రోడ్డు, కంటోన్మెంట్ రోడ్డు నిర్మాణ పనులు నిలిచిపోయాయి. ఈ పనులను పూర్తి చేయకపోవడం వల్ల నగర ప్రజలు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా పాలకవర్గ సభ్యులు సమస్యలపై కౌన్సిల్ సమావేశంలో గళమెత్తాలని ప్రజలు కోరుతున్నారు.

# లోకేష్ వాస్తవాలను వక్రీకరించి ప్రసంగించడం తగదు

## - డిప్యూటీ స్పీకర్ కోలగట్ల



**విజయనగరం (ప్రభాత వార్త) :**
రాష్ట్రంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ చేస్తున్న పాదయాత్రలో వాస్తవాలను వక్రీకరించి ప్రసంగిస్తున్నా రని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి ఆరోపించారు. సోమవారం కోలగట్ల నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. లోకేష్ చేస్తున్న పాదయాత్రలో ప్రజలను మభ్యపెట్టే విధంగా అవాస్తవాలను మాట్లాడుతున్నారన్నారు. 5 లక్షల ఉద్యోగాలు ఇచ్చారని, 25 లక్షల కిలోమీటర్ల సిసి రోడ్లు వేసారని, 25 లక్షల ఇళ్లు నిర్మించి ఇచ్చారని చెబుతున్న లోకేష్ మాటలు వాస్తవాలైతే 2019లో తెలుగుదేశం పార్టీ ని ప్రజలు ఎందుకు ఓడించారని ప్రశ్నించారు. 14 ఏళ్ల పాటు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు స్వర్గీయ ఎన్టీ రామారావు ప్రవేశపెట్టిన మద్యపాన నిషేధాన్ని ఎందుకు ఎత్తి వేసారని ప్రశ్నించారు. తెదేపా పాలన పట్ల విసిగి వేసారిన ప్రజలు ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మో హన్ రెడ్డికి పట్టం కట్టారన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రజారంజక పాలన సాగుతుందని అభివర్ణిం చారు. వైసిపి పాలనను ఎత్తిచూపే సాహసం లేక విమర్శలు చేయలేక నీతి నియమాలకు తిలోదకాలు ఇచ్చి అవాస్తవ మాటలను మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. ఇరుకు సందుల్లో సభలో సమావేశాలు పెట్టి ప్రజల ప్రాణాలతో చెలగాట మాడుతున్నారని ధ్వజమెత్తారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారన్నారు. చంద్రబాబు నాయుడు, లోకేష్‌కు ప్రచార పిచ్చి ఉండడం రాష్ట్ర ప్రజల దురదృష్టమన్నారు. తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు అచ్చంనాయుడు సహనం కోల్పోయి విరుచుకుపడుతున్నారన్నారు. పోలీసుల పట్ల ఆయన చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు చెప్పారు. ఎన్ని కిలోమీటర్లు పాదయాత్ర చేసినా లోకేష్‌కు ఒరిగిందేమీ ఉండదన్నారు. ఇకనైనా పాదయాత్రలో ప్రజలకు నిజాలని వివరించాలని, వాస్తవాలను వక్రీకరించి మాట్లాడరాదని హితవు పలికారు.

# అంగన్వాడి బకాయిలు చెల్లించాలి : సిఐటియు



**పాచిపెంట, జనవరి 30 ప్రభాతవార్త :**
ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో పని చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు సమస్యను పరిష్కరించి తమకు ఇవ్వా ల్సి న జీతభత్యాలు చెల్లించాలని సిఐటియు నాయకురాలు ఇ.ప్రభావతి కోరారు. మండల కేంద్రమైన పాచిపెంట ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారికి తమ సమస్యలతో కూడిన మేమురాండమును అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకురాలు ప్రభావతి మాట్లాడుతూ అంగన్వాడి కార్యకర్తలపై రాజకీయ ఒత్తుడులు వేధింపులు లేకుండా చర్యలు చేపట్టాలని అదేవిధంగా యాప్ల తగ్గించాలని రిటైర్మెంట్ బెనిఫిట్ 5 లక్షల వరకు ప్రభుత్వం మంజూరు చేయాలన్నారు. ఈ సందర్భంగా పిఓ మాట్లాడుతూ ఈ సమస్య లను ఉన్నతాధికా ఉన్నత అధికారులు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.

# భూ సర్వేలో రైతులు భాగస్వాములు కావాలి



**చీపురుపల్లి, జనవరి 30 ప్రభాతవార్త :**
ప్రభుత్వం చేపట్టిన భూ రీ సర్వేలో రైతులు భాగస్వాములు కావాలని తహశీల్దార్ మామిడిపల్లి సురేష్ కోరారు. మండలంలోని మెట్టపల్లి, పి.ఎస్. లక్ష్మీ పురం గ్రామాల్లో సోమవారం గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ, స్థానిక ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో జగనన్న శాశ్వత భూ హక్కు భూ రక్ష పథకం కింద శాశ్వత భూ హక్కు భూరక్ష పథకం గురించి సోమవారం రీ సర్వే గ్రామ సభ పెట్టి రైతులకు అవగాహనకల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మ కంగా రీసర్వే ను రూ. కోట్లు పెట్టి మండలానికి రీ సర్వేను ప్రారంభించి ఈ ఏడాది నాటికి పూర్తిచేసేవిధంగా చర్యలు చేపడుతు న్నట్టు చెప్పారు. రైతులు పొలంలో వున్నా కానీ పట్టాలు లేవు, పట్టాలు ఉన్నా కానీ భూమి తక్కువగా ఉండడం అలాగే భూమి హద్దులు సరిగ్గలేకపోవడం, ఒకరి భూమి ఇంకొకరి పేరుమీద ఉన్నవి, గ్రామ పురోణిలు ఇలాంటి సమస్యలకు రీసర్వేతో శాశ్వత పరిష్కారం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇప్పిలి అనంతం , పార్టీ అధ్యక్షుడు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, ఏఎంసీ చైర్మన్ దన్నాన జనార్దన, సర్పంచ్ మీసాల వెంకటరమణ, కర్లాం పిఏసీఎస్ అధ్యక్షుడు చందక శ్రీనివాసరావు, ఎంపీటీసీ మీసాల ఈశ్వరరావు, మీసాల పైడితల్లి, బైరెడ్డి కామేష్, మొండేటి కిషోర్, రిసర్వే డిటి నాగలక్ష్మి, ఆర్ఐ రాంకుమార్, విఆర్‌వోలు, సర్వేయర్, రైతులు పాల్గొన్నారు.

# అగ్నిబాధితులను ఆదుకుంటాం

## - నగరపంచాయితీ వైస్ చైర్మన్ రామారావు



**నెల్లిమర్ల, జనవరి 30 ప్రభాతవార్త :**
అగ్ని ప్రమాద బాధితులను అన్ని విధాలుగా ఆదుకుంటామని నగర పంచాయితీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావు అన్నారు.జరజాపుపేటలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో నిరా శ్రయులైన కొండల ప్రభావతి కుటుంబీకు లను రామారావు, వైసిపి నాయకులు సోమవారం పరామర్శ చేశారు.ఈ సందర్భంగా బాధితులకు బట్టలు, వంటపాత్రలతో పాటు గ్యాస్ స్టవ్‌ను,సిలండర్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు మద్దిల వాసు, నల్లి శ్రీను, మాత సంధ్య, తుమ్ము నారాయణమూర్తి, పాండ్రంకి సత్యనారాయణ, కనకల హైమావతి తదితరులు పాల్గొన్నారు. బాధితులకు పక్కా ఇల్లు మంజూరుకు కృషి చేస్తామని రామారావు వివరించారు. కాగా టిడిపికి చెందిన నగర పంచాయితీ అధ్యక్షురాలు బయిరెడ్డి లీలావతి ఆద్వర్యంలో బాధితులను వేరుగా కలిసి బట్టలు,నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కాళ్ల రాజశేఖర్, బొలే కృష్ణమూర్తి,కిల్లంపల్లి కృష్ణారావు,బొలే సన్యాసప్పుడు తదితరులు పాల్గొన్నారు. అలాగే గ్రామానికి చెందిన పోలీస్ కానిస్టేబుల్ ఎరుబోతు సురేష్, ఆర్‌టిసి కండక్టర్ ఎరుబోతు సన్యాసిరావు తదితరులు బాదితులను వేరుగా కలిసి రేషన్‌సరుకులు వితరణగా అందించారు.

పార్వతీపురం మన్యం విజయనగరం
25 Glorious years
వార్త
మంగళవారం, 31 జనవరి 2023

# పేదల ఆర్థిక అభ్యున్నతే లక్ష్యంగా సంక్షేమ పథకాలు

## - జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

## - చేదోడు పథకం ద్వారా 17 వేల మందికి రూ.17 కోట్ల ఆర్థిక లబ్ధి



**విజయనగరం (ప్రభాత వార్త) :**
పేద ప్రజల సంక్షేమం.. ఆర్థిక అభ్యున్నతే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, తద్వారా ఎంతో మంది వెనుకబడిన వర్గాల వారికి ఆర్థిక భరోసా కలుగుతుందని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు పేర్కొన్నారు. అందరి సంక్షేమం గురించి ఆలోచిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజా ఆమోదయోగ్యమైన నిర్ణయాలు తీసుకుంటున్నారని గుర్తు చేశారు. జగనన్న చేదోడు పథకం మూడో విడత నిధుల విడుదల కార్యక్రమానికి హాజరైన ఆయన మీడియాతో ప్రత్యేకంగా మాట్లాడారు. కులవృత్తే ప్రధానంగా జీవనం సాగించే నాయీ బ్రాహ్మణులకు, దర్జీలకు, రజకులకు ఒక్కొక్కరికీ రూ.10 వేల చొప్పున అందిస్తూ రాష్ట్ర ప్రభుత్వం వారికి అండగా నిలుస్తోందని ఉద్ఘాటించారు. జగనన్న చేదోడు పథకం మూడో విడత నిధుల పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి పల్నాడు జిల్లా వినుకొండ నుంచి సోమవారం ప్రారంభించారు. మీట నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా నిధులను జమ చేశారు. కార్యక్రమంలో జిల్లా నుంచి డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ సురేష్ బాబు, జిల్లా కలెక్టర్ సూర్యకుమారి, స్థానిక మేయర్ వెంపడాపు విజయలక్ష్మి కలెక్టరేట్ వీసీ హాలు నుంచి పాల్గొన్నారు.

# విమానాశ్రయ నిర్వాసిత గ్రామాల్లో కొనసాగుతున్న కూల్చివేతలు

## - నాలుగు ఇళ్లను తొలగించిన అధికారులు

## - కాలనీల్లో సదుపాయాలు కల్పిస్తే తామే వెళతామంటున్న నిర్వాసితులు






**భోగాపురం, జనవరి 30 (ప్రభాతవార్త) :**
జిల్లా భోగాపురం మండలంలో అంతర్జాతీయ విమనాశ్రయానికి ప్రతిపా దించిన గ్రామాల్లో ఇళ్ల కూల్చివేతకు అధికారులు రంగంలోకి దిగారు. ఖాళీ చేయాలంటూ శనివారం నోటీ మాటగా చెప్పి మర్నాడే కూల్చి వేయడంతో నిర్వాసితులు మండిపడుతున్నారు. ఆదివారం ముడసర్లపేట, బొల్లింకపాలెం నాలుగు ఇళ్లతో పాటు పాఠశాల భవనాన్ని జెసీబీలతో తొలగించారు. సోమవారం కూడా మరికొన్ని ఇళ్లను కూల్చివేశారు. గ్రామాలను వెంటనే ఖాళీ చేయడాలని లేకపోతే విద్యుత్, తాగునీటి సరఫరా నిలిపివేస్తామని శనివారం ఆర్డీవో సూర్యకళతోపాటు రెవెన్యూ అధికారులు హెచ్చరించారని స్థానికులు చెబుతున్నారు. కొంతమంది పూర్తి పరిహారం రాలేదని, ఇతర ప్రయోజనాలు అందాల్సి ఉందంటున్నారు. అయితే ప్రస్తుతం కూల్చిన ఇళ్లకు సంబంధించిన యజమానులు పునరావాస కాలనీల్లో ఇళ్లు నిర్మించుకున్నారని, వారి అంగీకారంతోనే కూల్చేశామని అధికారులంటున్నారు. విమానాశ్రయం కోసం 2200 ఎకరాలు అవసరంగా కాగా ప్రభుత్వం ఇతర అవసరాల కోసం అదనంగా 500 ఎకరాలకు సేకరించడంతో నాలుగు గ్రామాలను తరలించాల్సి వస్తోంది. మరడపాలెంలో 223, ముడసర్లపేటలో 33, బొల్లింకపాలెంలో 55, రెల్లిపేటలో 85 కుటుంబాలున్నాయి. వీరి కోసం గూడెపువలసలో 17 ఎకరాలు, పోలిపల్లి రెవెన్యూ లింగాలవలసలో 25 ఎకరాల్లో పునరావస కాలనీలను నిర్మిస్తున్నారు. ఇక్కడ నిర్వాసితుల ఇళ్లు ఇంకా నిర్మాణ దశలోనే ఉన్నాయి. రహదారులు, కాలువలు నిర్మాణం పూర్తి కాలేదు. అవన్నీ పూర్తయితే వెంటనే ఖాళీ చేస్తామని నిర్వాసితు గ్రామాల ప్రజలు చెబుతున్నారు. ముడసర్లపేట, మరుకపాలెం, బొల్లింకలపాలెం, రెల్లిపేటలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను మూసేస్తున్నట్లు విద్యా శాఖాధికారి ఈ నెల 28న ఉత్తర్వులు జారీ చేశారు. విద్యార్థులను సమీప పాఠశాల్లో సర్ధుబాటు చేస్తామని ప్రధానోపాధ్యాయులకు తెలిపారు.

**ఇప్పటికిప్పుడు ఎక్కడకు వెళ్లాలి?**

భోగాపురం మండలంలో విమానాశ్రయానికి ప్రతిపాదించిన గ్రామాల్లోని ఇళ్లను అధికారులు కూల్చివేయడంతో నిర్వాసితులు ఆందోళన చెందుతున్నారు. నిర్వాసిత గ్రామాలకు చెందిన కొందరు పొట్ట కూటి కోసం విశాఖ, కాకినాడ, విజయవాడ వంటి ప్రాంతాలకు తాత్కాలికంగా వలస వెళ్లారు. వీరిలో చాలామంది రేషన్ సరకులు ఉన్నచోటే తీసుకోవచ్చనే ఉద్దేశంతో కార్డుతో పాటు ఆధార్ బదిలీ చేయించుకున్నారు. దీంతో వారంతా స్థానికులు కాదని, పునరావాస కాలనీలో స్థలం, ఇళ్లు కేటాయించకపోవడంతో కలెక్టరేట్ చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. తమను కూడా నిర్వాసితులుగా గుర్తించి సాయం చేయాలని, పునరావాస కాలనీలో ఇళ్లు నిర్మించుకుంటామంటున్నారు. ఇలా 70 కుటుంబాల వరకు ఉన్నారు. వారి పరిస్థితి అగమ్యగోచరమే.

# రామతీర్థంలో ఘనంగా ఉమాసదాశివ స్వామి కళ్యాణం



**నెల్లిమర్ల, జనవరి 30 ప్రభాతవార్త :**
ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థం రామ స్వామి వారి దేవస్థానం క్షేత్ర పాలకుడు ఉమాసదాశివ స్వామి కళ్యాణోత్సవం ఆ ఆలయంలో సోమవారం రాత్రి ఘనంగా జరిగింది.ఈ కళ్యాణోత్సవాన్ని ఆలయ అర్చకులు రేజేటి మల్లిఖార్జున శర్మ శాస్త్రోక్తంగా నిర్వహించారు.ఏటా భీష్మ ఏకాదశి పర్వదినాన దేవస్థానంలో సీతారాముల కళ్యాణోత్సవాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నది.అంతకు రెండు రోజుల ముందు క్షేత్ర పాలకుడు ఉమాసదాశివ స్వామి కళ్యాణోత్సవాన్ని కూడా నిర్వహిస్తున్నారు.ఇందులో భాగంగా సోమవారం అర్చకుడు మల్లిఖార్జున శర్మ ఉదయమే ప్రాత:కాలార్చన నిర్వహించారు. తర్వాత మహన్యాస పూర్వక రుద్రాభిషేకం,పంచగవ్య ప్రాసన, దీక్షాధారణ, అంకురారోపణ, అగ్ని ప్రతిష్టాపన, హోమాలు, బలిహరణ తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం శివపార్వతుల ఉత్సవ విగ్ర హాలను పల్లకిపై ఉంచి రామతీర్థం గ్రామ ప్రధాన వీధుల్లో ఊరేగింపుచేశారు. అనంతరం కల్యాణోత్సవం నిర్వహించి నీరాజన మంత్రపుష్పాలు, పూర్ణాహుతి కార్యక్రమాలనునిర్వహించి భక్తులకు ప్రసాద వితరణ చేశారు.దేవస్థానం కార్యనిర్వహణాధికారి డివివి ప్రసాదరావు ఈ ఉత్సవాలను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో మల్లిఖార్జున శర్మ, పవన్ శర్మ,నాని, భక్తులు పాల్గొన్నారు.

# సెంచూరియన్‌లో సదుపాయాలు భేష్

## - మనోమే సిఇఓ దాట్ల



**విజయనగరం, జనవరి 30 ప్రభాతవార్త :**
సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో సదుపాయాలు బాగున్నాయని మనోమే కన్సల్టెన్సీ సర్వీసెస్ సంస్థ సిఇఓ దాట్ల కృష్ణకుమారి కితాబిచ్చారు. మనోమే సంస్థ ప్రతినిధులు సోమవారం సెంచూరియన్ విశ్వవిద్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఇక్కడ ఎఆర్ విఆర్ ప్రయోగశాల, డ్రోన్ తయారీ,ఇ-వాహనాల తయారీ , టిష్యూ కల్చర్ తదితర వాటిని పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కృష్ణకుమారి మాట్లాడుతూ త్వరలోనే సెంచూరియన్ విశ్వవిద్యాలయంతో ఎంఓయు కుదుర్చుకుంటామని అన్నారు. అంతే కాకుండా తమ సంస్థ తరపున ఇక్కడ ప్రాంగణ ఎంపికలు నిర్వహిస్తామని వివరించారు. తమ సంస్థ భారత్‌తో పాటు అమెరికా, యునైటెడ్ కింగ్‌డమ్, ఆస్ట్రేలియా, కరేబియన్ దేశాల్లో సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. అనంతరం ఆమెను వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ జిఎస్ఎన్ రాజు శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పిఎస్‌వి రమణారావు, డిప్యూటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్ఎస్ వర్మ, డీన్ సన్నీడియోల్, డీన్ ప్రొఫెసర్ కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## యువతకు అండగా నిలవడానికే లోకేష్ పాదయాత్ర

**- పొలిట్ బ్యూరో సభ్యులు సంధ్యారాణి**



**సాలూరు, జనవరి 30 ప్రభాతవార్త :** జగన్ ప్రభుత్వం ఏర్పాటు నుంచి ఇప్పటివరకు చేస్తున్న అరాచక పాలనలో యువతకు అండగా నిలబడాలనే ఉద్దేశంతో వారి హక్కులు, సమస్యలపై పోరాటం చేసేందుకు టీడీపీ జాతీయ ప్రధాన కార్య దర్శి నారా లోకేష్ పాదయాత్ర అందుకే నని పొలిట్ బ్యూరో సభ్యులు జి.సంధ్యారాణి స్పష్టం చేసారు. సోమవారం సంధ్యారాణి ఆధ్వర్యంలో ఆమె నివాసం వద్ద నియోజకవర్గ స్థాయి సమన్వయ కమిటీ సమావేశం టిడిపి శ్రేణులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు లోకేష్ పాదయాత్ర కుప్పం నుండి ప్రారంభమై 400 రోజులు 4000 కిలోమీటర్ల మేర కొనసాగుతుందని అలాగే 130 పైగా అసెంబ్లీ నియోజక వర్గాల్లో సాగుతుందన్నారు. పాదయాత్రలో లోకేష్‌ని మీరు నేరుగా కలసి మీ సమస్యలు చెప్పుకు న్నందుకు ఇది మంచి అవకాశమని, యువత తన గళాన్ని వినిపించేందుకు సమస్యలు తెలిపెం దుకు ఇది మంచి వేదికని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న యువత పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం కోరారు. నియోజకవర్గ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముఖ హాజరు విధానం నుండి తప్పించాలి

**- లేదంటే పోరు ఉధృతం చేస్తాం**

**- ఏఐటీయూసీ హెచ్చరిక - కలెక్టరేట్ ఎదుట కదం తొక్కిన మున్సిపల్ కార్మికులు**






**విజయనగరం (ప్రభాత వార్త) :** జగన్ ప్రభుత్వం కార్మికులపై ముఖ హాజరు విధానం తెచ్చి బ్రహ్మాస్త్రం సంధిం చడం దుర్మార్గమని, ముఖ హాజరుతో జీతాలకు ముడి పెట్టడంతో కార్మిక వ్యతిరేకిగా జగన్ పాలన మిగిలిపోయిం దని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూని యన్ ఆఫ్ ఏఐటీయూసీ అధ్యక్షుడు ఎస్.రంగరాజు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. సోమవారం విజయనగరం కలెక్టరేట్ ఎదుట ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు ముఖ హాజరు విధానం తక్షణమే రద్దు చేయా లని డిమాండ్ చేస్తూ నిరసన ధర్నా చేపట్టారు. అనం తరం కలెక్టరేట్ స్పందనలో ఈ మేరకు వినతిపత్రాన్ని కలెక్టర్ కు అందించారు. ఈ సందర్భంగా రంగరాజు మాట్లాడుతూ గత 50 ఏళ్లుగా తరతరాలుగా పారిశుధ్య కార్మికులుగా పని చేస్తూ వస్తున్నారని, అత్యధిక శాతం మంది కార్మికులు నిరక్షరాస్యత తక్కువ ఉన్నవారేనని, ఫోన్లు వాడడం తెలియని వారేనని, అటువంటి వారిపై ముఖ హాజరు విధానం అమలు చేసి, నిరంకుశ విధానానికి పూనుకోవడం దుర్మార్గపు చర్య అని అన్నారు. కమిషనర్‌తో పాటలు అధికారులు కార్మికులతో పని చేయించుకోవడానికి వేధింపులకు గురి చేయడమే తప్పా, ఏనాడూ కార్మికుల బాగోగులను పట్టించు కున్న పాపాన పోలేదన్నారు. తక్షణమే జగన్ ఇచ్చిన హామీ మేరకు కాంట్రాక్టు కార్మికులను పర్మి నెంట్ చేయాలని, మృతి చెందిన, రిటైర్ అయిన కార్మికుల కుటుంబాల్లో ఒకరికి పని కల్పించాలని, రావలసిన బకాయిలు, రావలసిన సౌకర్యాలు చెల్లించాలని రంగరాజు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి జలగడుగుల కామేశ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుభరోసా కేంద్రాన్ని పరిశీలించి వెటర్నరీ డాక్టర్



**బాడంగి, జనవరి 30 ప్రభాతవార్త :** మండలంలోని డొంకినవలస రైతు భరోసా కేంద్రాన్ని వెటర్నరీ డాక్టర్ గోవింద రావు సందర్శించారు. ఆర్.బి.కె. వద్ద సంపూర్ణ మిశ్రమ దాణా(టిఎంఆర్ దాణా) పంపిణీని పరిశీలించడం జరిగింది. దాణా పశువుల మేతలో భాగంగా ఎలా వినియోగించుకోవాలో రైతులకు అవగా హన కల్పించారు. ప్రభుత్వం టిఎంఆర్ దాణా పంపిణి పైన అందిస్తున్న 60శాతం సబ్సిడీని వినియోగించుకోవాలని పాడి రైతులను కోరారు. 200 కేజీల ఒక యూనిట్ అసలు ధర రూ.3180 కాగా, 60శాతం సబ్సిడీ తో, రూ.1300 కే అందజేయడం జరుగుతుందన్నారు. ఒక యూనిట్ తో 40 నుండి 50 రోజుల పాటు ఒక పశువుకు,మేప వచ్చు. అధిక పోషక విలువలు కలిగిన ఈ టిఎంఆర్ దాణా వలన పాల దిగుబడి తో పాటు, పాల వెన్న శాతం (ఫ్యాట్) పెరిగి, అధిక ధర పాడి రైతులకు లభిస్తోందన్నారు. దగ్గరలో ఉన్న రైతు భరోసా కేంద్రంలో ఆన్‌లైన్‌లో పేరు నమోదు చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు.

## మరుగుదొడ్లను వినియోగంలోకి తీసుకురావాలి



**విజయనగరం (ప్రభాత వార్త) :** విజయనగరం పట్టణంలో ప్రజా ప్రయోజ నార్థం గత ప్రభుత్వ హయాంలో మంజూరు చేసి నిర్మించిన సామూహిక మరుగుదొడ్లను వినియోగంలోకి తీసుకురావాలని తెలుగుదేశం పార్టీ విజయనగరం నియోజకవర్గ నాయకులు కోరారు. సోమవారం కలెక్టరేట్ స్పందనలో వినతిపత్రం అందజేశారు. ప్రస్తుతం నిర్వహణ లేకపోవడం వల్ల వినియోగానికి దూరం అయ్యాయని, దీనివల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

## గాంధీజీ సిద్ధాంతాలను ప్రతీ ఒక్కరూ ఆచరించాలి



**సంతకవిటి, జనవరి 30 ప్రభాతవార్త :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మందరాడలో జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది నివాళులు అర్పిం చారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యాయులు దాసరి కృష్ణారావు మాట్లా డుతూ గాంధీజీ సతం అహింస సిద్ధాంతాలతో సహాయ నిరాకరణ సత్యాగ్రహం అనే ఆయుధాలతో రవి అస్తమించనటువంటి బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన స్వాతంత్ర్య సమరయోధుడు మహాత్మా గాంధీ అని అన్నారు. గాంధీజీ యొక్క సిద్ధాంతాలను మనందరం పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గడే అప్పలనాయుడు, అదపాక దామోదరరావు, ఎం.శివ రామకృష్ణ, పల్లి గౌరినాయుడు, రాకోటి శ్రీనివాసరావు, వై.లక్ష్మి, బి.నాగభూషణరావు, ఎ.ఆనంద కుమార్. కూన కుమారి, కె.ప్రతాప్, వి.వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనులకు ఉపయోగం లేని కృషి విజ్ఞాన కేంద్రం

**కురుపాం, జనవరి 30 ప్రభాతవార్త :** కురుపాం మండలం రస్తా కుంటు బాయిలో ఏళ్ల క్రితం నుంచి ఉన్న కృషి విజ్ఞాన కేంద్రం వల్ల పరిసర ప్రాంతాల్లో ఉన్న గిరిజనులకు ఎలాంటి ప్రయోజనం గిరిజన అభ్యుదయ సంఘము జిల్లా అధ్యక్షుడు అరిక చంద్రశేఖర్ అన్నారు. సోమవారం ఒక ప్రకటనలో తెలియజేస్తూ గిరిజన ప్రాంతంలో ప్రధాన పంటలైన జీడి,మామిడి,ఈ పంటలతో పాటు కంది, పసుపు, రాగులు, జొన్నలు మొదలగు పంటలపైనే గిరిజన ఆధారడి ఉన్నారన్నారు. ఆ పంటల నుండి వచ్చిన ఆదాయంతో ఏడాది మొత్తం జీవనం సాగిస్తారు. అయితే గత రెండు సంవత్సరాలుగా అనేక రకాల తెగుళ్ల వల్ల పూర్తిగా పంట పాడైందని ఆయన పేర్కొన్నారు. గిరిజనులకు ఎటువంటి నివారణ, సలహాలు, సూచనలతో పాటు గిరిజనులకు వ్యవసాయనికి ఉపయోగపడే పనిముట్లు ఇచ్చే దాఖలు లేవన్నారు. వీటిపై ఉన్నత అధికారులు స్పందించి దర్యాప్తు చెయ్యాలని గిరిజన అభ్యుదయ సంఘం తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు.

## వ్యవసాయాధికారులతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశం



**కొత్తవలస, జనవరి 30 ప్రభాతవార్త :** కొత్తవలస ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో ధాన్యం సేకరణకు సంబంధించి జెడి అగ్రికల్చర్, మండల వ్యవసాయ అధికారులు, సిఎస్‌డిటిలతో సమీక్ష సమా వేశం నిర్వహించిన లిఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు.లి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో వ్యవసాయశాఖ సిబ్బంది వ్యవసాయ శాఖ సిబ్బంది రైతుల నుంచి ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం కొనేలా, రైతులకు సకాలంలో ధాన్యం డబ్బులు వారి అకౌంట్లో జమ అయ్యేలాగా కృషి చేయాలని, ప్రభుత్వానికి రైతులకు మధ్య మీరు వారదధలుగా పని చేయాలని సూచించారు.

## ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

**- ఏపిటిడి జోనల్ కార్యదర్శి కృష్ణమూర్తి**



**విజయనగరం కార్పొరేషన్, జనవరి 30 ప్రభాతవార్త :** విజయనగరం జోనల్ పరిధిలో ఆర్టీసీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్య లను పరిష్కరించకపోతే పోరాటం చేయక తప్పదని ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ట్రాన్స్ పోర్ట్ డిపార్ట్‌మెంటు ఎంప్లాయిస్ యూనియన్ జోనల్ కార్యదర్శి బాసూరి కృష్ణమూర్తి అన్నారు. ఈ మేరకు డిప్యూటీ సిపిఎం సుధాబిందు కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ జోన్‌పరిధిలో ఉద్యోగుల జీతాలు ట్రెజరీ ద్వారా గత ఏడాది సెప్టెంబర్ నుంచి చెల్లిస్తున్న జీతాల్లో ఏ ఒక్క అలెవెన్స్ లు, ఓటీ చెల్లించలేదన్నారు. నైట్‌షిఫ్ట్, నైట్‌అవుట్, డేఅవుట్, సింగిల్‌డ్యూటీ అలవెన్స్ లు కూడా చెల్లించడం లేదన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు విభజన చేయడం వల్ల విజయనగరం జోన్-1ను ఆరు జిల్లాలతో ఏర్పాటు చేశారని, ఆరు జిల్లాల్లో డిపిటిఓ కార్యాలయాలను కూడా ఏర్పాటు చేసి ఆరు జిల్లాలకు కొంతమంది ఉద్యోగస్తులను బదిలీ చేశారని చెప్పారు. అయితే గత కొన్ని నెలలు నుంచి డిపిటిఓ కార్యాలయాలను తగినంత మంది సిబ్బందిని నియమించలేదన్నారు. అనారోగ్య కారణాలతో తప్పనిసరి పరిస్థితుల్లో మెడికల్ లీవ్ తీసుకున్న వారికి కొత్త జీతాలు చెల్లించలేదన్నారు. అలాగే సిక్ కాలానికి కూడా జీతాలు కూడా ఇవ్వకుండా కోత విధిస్తున్నారని చెప్పారు. జోన్ పరిధిలోని అన్ని కేటగిరి బస్సుల కండీషన్‌ను మెరుగు పరచాలన్నారు. ప్రభుత్వం కొత్తగా ప్రవేశ పెట్టిన ఫేస్ యాప్ ద్వారా హాజరును ఆర్టీసీ ఉద్యోగులకు మినహాయింపు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో యూని యన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెదమజ్జి సత్యనారాయణ, రాష్ట్ర కార్యదర్శులు చింతాడ వెంకటరావు, పి.భానుమూర్తి, జోనల్ వర్కింగ్ అధ్యక్షుడు కె.శంకరరావు, జోనల్ కోశాధికారి తాతలు, జోనల్ జాయింట్ సెక్రటరీ వై.రాము, యూనియన్ నాయకులు అల్లూరి సీతారామరాజు, మరిపి శ్రీనివాసరావు, జి.చందుతో పాటు ఆయా జిల్లాలకు చెందిన యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## ఎల్ఐసి నష్టాలపై సోషల్ మీడియా వదంతులను నమ్మొద్దు!

**- ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ నారాయణరావు**


**విజయనగరం కార్పొరేషన్, జనవరి 30 ప్రభాతవార్త :** ఆదాని గ్రూప్ కంపెనీల్లో ఎల్ఐసికి భారీ నష్టం వాటిల్లిందని వస్తున్న వదంతు లను నమ్మవద్దని ఎల్ఐసి విజయనగరం సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్.నారాయణ రావు ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఎల్ఐసి ఆర్థిక పటిష్టతను నిరంతర ప్రాతిపదికన నిర్ధారించేందుకు తన బాధ్యతల మదింపు, సాల్వెన్స్ మార్జిన్‌ను నిర్ణయించేందుకు ఒక బలమైన విధానాన్ని అనుసరి స్తుందని ఆయన చెప్పారు. పాలసీ దారుల లక్ష్యమే ఎల్ఐసి ధ్యేయంగా ఆయన అభివర్ణించారు. భీమా రంగంలో ఎల్ఐసిదే అగ్రస్థానమని, ఆదాని గ్రూప్ కంపనీలకు ఎల్ఐసి బహిర్గతం కావడంపై సోషల్‌మీడియాలో వస్తున్న కథనాలు పూర్తి అవాస్తవమని ఆయన పేర్కొన్నారు. పాలసీదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన అన్నారు. ఎల్ఐసి నిర్వహణలో ఉన్న మొత్తం ఆస్తులు 2022 సెప్టెంబర్ 30 నాటికి 41.66 లక్షల కోట్లు కాగా ఆదాని గ్రూపులో ఎల్ఐసి బహిర్గతమైన తేదీనాటికి ఎల్ఐసి మొత్తం ఎయుఎంలో పుస్తకవిలువ ప్రకారం కేవలం 0.975 మాత్రమేనని నారాయణరావు అన్నారు. ఎల్ఐసి అనేది ఆరేళ్ళ నాటి ఖ్యాతి అని, స్థిరమైన సంస్థ అని ఆయన పేర్కొన్నారు. ఎల్ఐసి సావరిన్ గ్యారంటీ ఉందని ఆయన స్పష్టం చేశారు.

## అనధికార చిట్టీలు చట్టవిరుద్ధం : ఎస్పీ



**విజయనగరం క్రైం, జనవరి 30 ప్రభాతవార్త :** అనధికారిక చిట్టీలు నిర్వహణ చట్టానికి విరుద్ధం మని, ఆయా చిట్టీ నిర్వాహకులు, వారికి ఏజంట్లుగా పని చేసినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్ప వని ఎస్పీ ఎం.దీపిక హెచ్చరించారు. ఇటీవల చిట్టీలు నిర్వహించి, అమాయకులను మభ్య పెట్టి, మోసాలకు పాల్పడుతున్న సంస్థలు, నిర్వాహకులు, ఏజంట్లుపై చట్ట ప్రకారం చర్యలు చేపట్టామన్నారు. ఈ తరహా నేరాలకు బాధ్యులైన వారిని కూడా ఇప్పటికే అరెస్టు చేయడంతోపాటు, మోసాలకు పాల్పడి, సంపాదించిన ఆస్తులను కూడా అటాచ్ చేసామన్నారు. వివిధ రకాల చిట్టీలు, స్కీముల పేరుతో సంబంధిత అధికారుల నుండి ఎటువంటి అనుమతులు పొందకుండా చిట్టీలు నిర్వహించడం, ఆయా సంస్థలకు ఏజంట్లుగా పనిచేయడం చట్టరీత్యా నేరమన్నారు. ఇటువంటి ఆర్థిక మోసాలకు పాల్పడే వారిపై ప్రత్యేకంగా దృష్టి సారించామన్నారు. ఇటువంటి మోసాలకు గురికాకుండా ఉండేందుకు ఇప్పటికే మహిళా సంరక్షణ పోలీసులు, స్థానిక పోలీసులతో క్షేత్ర స్థాయిలో పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని జిల్లా ఎస్పీ తెలిపారు. ఇటువంటి అనధికార చిట్టీలు, ఆర్థిక సంస్థలు, స్కీముల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ ఎం.దీపిక కోరారు.

## అహింస ఆయుదంగా స్వాతంత్ర్యం తెచ్చిన వ్యక్తి మహాత్మాగాంధీ



**బొబ్బిలి, జనవరి 30 ప్రభాతవార్త :** అహింసే ఆయుధంగా దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన మహాత్ముడని బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకట చినప్పల నాయుడు అన్నారు. మహాత్మాగాంధీ వర్ధింతి సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళు అర్పిం చారు. దేశం ఆంగ్లేయుల పాలనలో ఉన్న సమాయంలో అహింసా మార్గాన్ని ఎంచుకుని దేశ ప్రజలకు కార్యోన్ముఖులు చేసి ఉద్యమానికి ఊపిరిపోసి, తెల్లదొరలను తరిమి కొట్టేవరకు ఆహో రాత్రులు శ్రమించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ సావు వెంకట మురళీ కృష్ణరావు, చోడిగంజి రమేష్‌నాయుడు, బొత్స రమణమ్మ, రేజేటి ఈశ్వరరావు, అల్లు త్రినాధ్‌రావు రియాజ్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## లెప్రసీ వ్యాధిపై అవగాహన ర్యాలీ



**గరుగుబిల్లి, జనవరి 30 ప్రభాతవార్త :** మండల పరిధిలోని రావివలస గరుగుబిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆధ్వర్యంలో సోమవారం కుష్టు వ్యాధిపై సిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహిం చారు. సందర్భంగా రావివలస జంక్షన్ పెద్దూరు గ్రామాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బంది ఆధ్వర్యంలో మానవహారం కార్యక్రమం, ప్రతిజ్ఞ,నిర్వహించడంతోపాటు, జిల్లా కలెక్టర్ సందేశమును చదివి వినిపించారు. అనంతరం జరిగిన సమావేశంలో రావివలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిడాక్టర్ కర్రి. అరుణకుమారిగరుగుబిల్లి పి.హెచ్.సి వైద్యాధికారిణి డాక్టర్ పి.ఏ.ప్రియాంకలు మాట్లాడుతూ కుష్టు వ్యాధి చిన్న సూక్ష్మ క్రిమి వలన వస్తుందనిఈవ్యాధినిగుర్తించి సకాలంలో మందులు వాడినట్లయితే ఆరు నెలలలో ఈ వ్యాధి నయమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పి.హెచ్.సి.సిబ్బంది, ఈ.వో.లు ప్రకాష్, జోజి బాబు, మిరియాల నరిసింగరావు, సన్యాసమ్మ, ఉదయ కుమారి, గుంట్రెడ్డి సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వే వేగవంతం చేయాలి : ఎంపీడీవో శంకరరావు



**వంగర, జనవరి 30 ప్రభాతవార్త :** ఎంపీడీవో బిహెచ్ శంకర్రావు సోమవారం వంగర మండలం ఎం సీతారాం పురం, మద్దివలస వంగర తదితర గ్రామాల్లో జరుగు తున్న హెచ్.హెచ్.సర్వే ఎండ్ సిటిజన్ ఔట్రీచ్ స్టేటస్ పై జరుగుతున్న సర్వేను పరిశీలించారు. సర్వే వేగవంతం చేయాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం ఈ సర్వే ఏవిధంగా చేపట్టాలన్న వాటి పట్ల సిబ్బందికి పలు సూచనలు సలహాలు అందించారు. సర్వేలో నిర్లక్ష్యం ప్రదర్శించవద్దని, వేగవంతం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడే పోలమాంబ అమ్మవారి మారు జాతర

**మక్కువ, జనవరి 30 ప్రభాతవార్త :** ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవమైన శంబర పోలమాంబ అమ్మవారి మారు జాతర కు అన్ని ఏర్పాట్లు వనం గుడి దగ్గర జరిగాయని ఆలయ కార్యనిర్వాహక అధికారి రాధాకృష్ణ తెలిపారు. యాత్రకు వచ్చిన భక్తులు అమ్మవారిని వనం గుడి దగ్గర దర్శించుకునేందుకు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసి ఉన్నాయని ఆయన తెలిపారు.

## జగనన్న ఇళ్ల నిర్మాణ ఖర్చు రూ.5 లక్షలు ఇవ్వాల్సిందే

**- సిపిఐ రౌండుటేబుల్ సమావేశంలో వక్తలు**



**విజయనగరం కార్పొరేషన్, జనవరి 30 ప్రభాతవార్త :** వైసిపి అధికారంలోకి వస్తే ప్రతీ ఒక్కరూ సొంత ఇళ్లు కలిగిన ఆంధ్ర ప్రదేశ్‌ను చూపిస్తామని చెప్పిన ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి మాట తప్పారని అఖిలపక్ష నాయకులు విమర్శించారు. సోమవారం అమరభవన్‌లో సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో రౌండుటేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పి.కామేశ్వరరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వ ఖర్చుతో ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసి ఇస్తామని చెప్పి మూడుసార్లు మాట తప్పారని అన్నారు. పెరుగుతున్న ఖర్చులను దృష్టిలో పెట్టుకుని ఇళ్ల నిర్మాణాలను ఐదు లక్షలకు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ మాట్లా డుతూ రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి నియంత పాలన సాగిస్తున్నారని విమర్శించారు. తీరా ప్రజా ఉద్యమాన్ని అణచి వేయడానికి జీవో నెంబర్ 1ని తీసుకొచ్చారన్నారు. టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఐ.వి.పి.రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి పాలనపట్ల అన్ని వర్గాల ప్రజలు అసంతృప్తితో ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ, సహాయ కార్యదర్శులు బుగత అశోక్, అలమండ ఆనందరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు వెత్స రంగరాజు, బుగత పావని, ఎన్.నాగభూషణం, జిల్లా సమితి సభ్యులు ఎన్.సునీల్, పురం అప్పారావు, ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి కాళ్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి మహిళ ఆత్మహత్య



**గంట్యాడ, జనవరి 30 ప్రభాతవార్త :** మండలంలోని గంట్యాడ గ్రామానికి చెందిన మలియాడ వరలక్ష్మి 50 పురుగుల మందు తాగి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. గంట్యాడ ఎస్.ఐ కిరణ్ కుమార్‌నాయుడు అందించిన వివరాలు ప్రకారం మృతురాలు కుమారుడు కోడలు అంధులు కావడంతో వారికి భారమవుతున్నానని భావించి మనస్థాపంతో 26వ తేదీన పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడింది. దీంతో స్థానికులు 108 వాహనంలో విజయనగర కేంద్ర ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం పరిస్థితి విషమించడంతో మృతి చెందింది. మలియాడ సత్యనారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఆయన తెలిపారు.

## పాలకవర్గ సభ్యులంటే అధికారులకు డోంట్‌కేర్!

**- క్లాప్ వివరాలు ఇవ్వని హెల్త్ ఆఫీసర్!**

**విజయనగరం కార్పొరేషన్, జనవరి 30 ప్రభాతవార్త :** నగరపాలక సంస్థ పరిధిలో గ్రీన్ ఆంధ్రప్రదేశ్ (క్లాప్) ప్రోగ్రాం కింద చేపడుతున్న కార్యక్రమాల వివరాలను రాతపూర్వకంగా ఇవ్వాలని స్టాండింగ్ కమిటీ సభ్యుడు, వైసిపి ఫ్లోర్‌లీడర్ ఎస్.వి.వి.రాజేశ్వరరావు (రాజేశ్) అడిగిన ప్రశ్నలకు ప్రజారోగ్య విభాగం హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె.వి.ఎస్.సత్యనారాయణ ఇవ్వకపోవడం పట్ల సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గత నెల 5వ తేదీన నగరపాలక సంస్థ కార్యాలయంలో జరిగిన స్టాండింగ్ కమిటీ సమావేశంలో హెల్త్ విభాగంపై కమిటీ సభ్యుడు రాజేష్ తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. ముఖ్యంగా క్లాప్ ప్రోగ్రాం కింద ఎన్ని వాహనాలు ఉన్నాయి, ఎన్ని తిరుగుతున్నాయి, ఎన్ని కిలోమీటర్లు తిరుగుతున్నాయి, ఎంత మొత్తంలో చెల్లింపులు జరుగుతున్నాయనే విషయాలపై సమగ్ర నివేదిక ఇవ్వాలని కోరారు. సంబంధిత ఏజెన్సీ ప్రతినిధులతో కుమ్మక్కై పూర్తిస్థాయిలో పేమెంట్లు చెల్లిస్తున్నారని ఈ విధంగా చెల్లించడం సరికాదని ఆ సమావేశంలో ఆయన అధికారులపై మండిపడ్డారు. అయితే సమావేశం జరిగి 25 రోజులు గడచిన ఇంతవరకు సంబంధిత నివేదికను హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సత్యనారాయణ ఇవ్వకపోవడం పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వాస్తవానికి నగర పాలక సంస్థలో క్లాప్ పొగ్రాం కింద 54 వాహనాలు ఉన్నాయి. ఇందులో ఒక వాహనాన్ని స్పేర్ కింద ఉంచారు. ఒక్కొక్క వాహనానికి నెలకు 62,672 రూపాయలు అద్దెను చెల్లించగా, అన్ని వాహనాలు కలిపి నెలకు 33.22 లక్షల రూపాయలను చెల్లిస్తున్నారు. అయితే చాలా వాహనాలు తక్కువ కిలోమీటర్లు తిరుగుతున్నా పట్టించుకోవడం లేదు. దీనిపై సమగ్ర నివేదిక ఇవ్వాలని స్టాండింగ్ కమిటీ సభ్యుడు కోరినా నివేదిక ఇవ్వకపోవడం శోచనీయమని పలువురు అంటున్నారు.

## ఘనంగా మహాత్మగాంధీ వర్ధంతి



**బాడంగి, జనవరి 30 ప్రభాతవార్త :** పింద్రంగవలస గ్రామంలో ఘనంగా మహాత్మా గాంధీ వర్ధంతి వర్ధంతి ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి రేవడ తిరుపతి మాజీ సర్పంచ్ కొత్తల నారా యణ రిటైర్డ్ రైల్వే స్టేషన్ మాస్టర్ రౌతు రామునాయుడు, సామాజిక సేవా కార్య కర్త సురేష్ గౌరునాయుడు, వెంకటరమణ సింహాచలం, కృష్ణ, రవికుమార్ ఈ కార్యక్రమం పాల్గొని కార్యక్రమం జయప్రదం చేశారు.

## కనులపండుగగా మరియగిరి యాత్ర.. పోటెత్తిన భక్తజనం





**వీరఘట్టం, జనవరి 30 ప్రభాతవార్త :** మండలంలోని యు.వెంకంపేట జంక్షన్ వద్ద సోమవారం జరిగిన మరియగిరి యాత్ర కన్నుల పండుగగా జరిగింది. గిరిపై కొలువుదీరిన క్రైస్తవ సహాయ మాత మరియమ్మకు శ్రీకాకుళం మేత్రాసనం పీఠాధిపతి రాయరాల విజయకుమార్, తెలుగు రాష్ట్రాల కార్డినల్ బిషప్ హైదరాబాద్ మహా పీఠాధిపతి పూల ఆంథోని ప్రత్యేక దివ్య బలిపూజలు చేపట్టారు. స్థానిక గురువు డేవిడ్ స్తోత్రం పలికి పూజలు చేశారు. శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, విజయనగరం జిల్లాలతో పాటు ఒడిశా నుంచి కూడా వేలాది మంది క్రైస్తవ భక్తులు వచ్చి మొక్కులు చెల్లించుకు న్నారు. అంతకు ముందు మరియగిరి కొండపైకి భక్తులు వెళ్లి మేరీమాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొందరు మోకాళ్లపై కొండనెక్కి మేరీమాతను దర్శించుకుని తమకున్న దైవత్వాన్ని నిరూపించుకున్నారు. అధిక సంఖ్యలో తలనీలాలు సమర్పించుకొనుట విశేషం. ఈ ఏడాది భారీ స్థాయిలో భక్తులు పోటెత్తడంతో ఆ ప్రాంతం జనంద్రంగా మారిపోయింది. పాలకొండ డిఎస్‌పి జి.వి.కృష్ణారావు ఆధ్వర్యంలో గట్టి పోలీస్‌బందోబస్తును ఏర్పాటు చేశారు. సిఐ మురళీధర్ పర్యవేక్షణలో వీరఘట్టం ఎస్సై ఎం.హరికృష్ణ తదితరులు గట్టి పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు. పాలకొండ, పార్వతీపురం, శ్రీకాకుళం డిపోల నుంచి ప్రత్యేక ఆర్టీసీ బస్సులను నడిపింది. ప్రజలకు, పార్కింగ్‌కు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పోలీస్ శాఖ గట్టి చర్యలు చేపట్టింది.

## అందరిలోనూ ఆధ్యాత్మిక భావాలు వికశించాలి

**- ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్**



**వీరఘట్టం, జనవరి 30 ప్రభాతవార్త :** అందరిలోనూ... ప్రతి వ్యక్తిలోనూ ఆధ్యాత్మిక భావాలు వికశించాలనీ తద్వారా మనసు ప్రశాంతతో నిండి ఉంటుందని ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ అన్నారు. సోమవారం మండలంలోని చిదిమి గ్రామంలో ఎంపిపి దమలపాటి వెంకటరమణనాయుడు కుటుంబ సభ్యులు నిర్మించిన పార్వతీ సమేత కాశీసుందర విశ్వేశ్వర స్వామి దేవాలయ ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమానికి హాజరైన సందర్భంగా మాట్లాడారు. భగవంతుని సన్నిధిలో గడపడం అది అదృష్టంగా భావించాలన్నారు. అనునిత్యం దేవున్ని ఆరాదిస్తే అన్నీ శుభాలే జరుగుతాయని అన్నారు. దీన్ని ప్రజలు అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఆలయ నిర్మాణం ఎంతో బాగుందని కితాబిచ్చారు. ఈ సందర్భంగా సత్యసాయి మందిరం నుంచి ఆలయం వరకు పూర్ణకుంభంతో ఎదురెల్లి తీసుకు వచ్చారు. అనంతరం సర్వాజ్యోష్యుల వెంకటరమణ శాస్త్రి విక్రాంత్‌కు ప్రత్యేక మంత్రాలతో ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో దమలపాటి ఉమామహేశ్వరరావు, భారతి దంపతులు, అలాగే వేణుగోపాలరావు, ఉషారాణి, రవికుమార్, ప్రసూనారాణి, సురేష్, మాధురి దంపతులచే ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# సింగిల్ షాట్‌లో సింగిల్ క్యారెక్టర్!


వరల్డ్ ఫిల్మ్ ఇండస్ట్రీలోనే తొలి ప్రయత్నంగా సింగిల్ షాట్‌లో సింగిల్ క్యారెక్టర్‌తో హన్సిక ప్రధాన, ఒకే పాత్ర పోషించగా, రాజు దుస్సా రచన, దర్శకత్వంలో ఎడ్జ్ ఆఫ్ ది థ్రిల్లర్‌గా రుద్రాన్స్ సెల్యూలాయిడ్స్ పతాకంపై బొమ్మక్ శివ నిర్మిస్తున్న చిత్రం 'వన్ నాట్ ఫైవ్ మినిట్స్'. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని తొలికాపీకి రెడీ అయ్యింది.. ఈచిత్రం త్వరలోప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. అతి త్వరలో ట్రైలర్‌ను విడుదల చేస్తున్నట్టు మేకర్స్ తెలిపారు. ఇందులో



ఒక గంట 45 నిముషాలు పాటు సాగే ఒక ఉత్కంఠ రేపే కథను సింగిల్‌షాట్‌లోఅంతే ఎంగేజింగ్‌గా తెరకెక్కించారు.. హాలీవుడ్‌లో సింగిల్ షాట్ టెక్నిక్‌లో తెరకెక్కిన బర్డ్‌మన్.. 1917 చిత్రాల తరహాలో ఈచిత్రాన్ని రూపొందించారు. ఈ వినూత్న ప్రయోగాన్ని ఇండియాఓలనే తొలిసారిగా తెలుగులో చేయటం గొప్పవిషయం.. ఈచిత్రానికి ఎక్కడా గ్రీన్ మ్యాట్ వాడకుండా లైవ్‌గాషూట్ చేసి సిజి వర్క్ యాడ్ చేయటం ప్రత్యేక ఆకర్షణ... ఇది డైరెక్టర్ విజన్‌కు డిఓపి ప్రతిభకు తార్కాణంగా చెప్పొచ్చు. అనుకున్నదానికంటే బాగా వచ్చిందని మేకర్స్ తెలిపారు.. సైకలాజికల్ థ్రిల్లర్‌గా తెరకెక్కింది.. ఈచిత్రంలో పాత్రకు హన్సిక్ యాప్ట్.. ఆమె సినిమాకు చాలా హెల్ప్ అయ్యారని యూనిట్ పేర్కొంది.. తన పాత్రకుఆమె న్యాయం చేసిందని పేర్కొన్నారు. హన్సిక కెరీర్‌లోనే బిస్ట్ ఫిల్మ్ అవుతుందని అన్నారు. ఈచిత్రాన్ని అతిత్వరలోనే ప్రేక్షకుల ముందుకు తీసుకురావటానికి సన్నాహాలు చేస్తున్నారు.

## కన్నడ స్టార్ శివరాజ్‌కుమార్ 'వేద'

కన్నడ స్టార్ హీరో శివరాజ్‌కుమార్ చేసిన తాజా చిత్రం వేద.. ఈచిత్రం ఆయనకు ప్రత్యేకమైంది.. ఆయన 125 చిత్రాల మైలురాయిని గుర్తించటమే కాకుండా ఆయన భార్య గీతా శివరాజ్‌కుమార్ నేతృత్వంలోని గీతా పిక్చర్స్ ఆయన హోమ్ బ్యానర్‌లో ఇది మొదటి వెంచర్‌గా కూడ రావటం విశేషం..ఇటీవల కన్నడలోవిడుదలైన సంచలన సృష్టించిన ఈసినిమా త్వరలో తెలుగు రిలీజ్‌కు సిద్ధమైంది. కంచి కామాక్షి కలకత్తా క్రియేషన్స్ ద్వారా ఈసినిమా తెలుగులోరిలీజ్



కానుంది. దీనికి సంబంధించిన ట్రైలర్, మోషన్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. నిర్మాత విఆర్ కృష్ణ మండలపాటి మాట్లాడారు.. ఈసినిమాను కథ నచ్చి కొనటం జరిగిందన్నారు. ఒక మంచిసినిమాకు ఎపుడూ తెలుగు ప్రేక్షకులు బ్రహ్మరథం పడతారని అన్నారు. ఈసినిమాను తెలుగులో రిలీజ్ చేయటానికి ప్రయత్నాలు చేశారు కానీ నాకు అవకాశం దక్కిందన్నారు. త్వరలో ప్రీరిలీజ్ ఈవెంట్ జరుగుతుందన్నారు. ఎ.హర్ష దర్శకత్వం వహించిన ఈ యాక్షన్‌డ్రామాచిత్రం కన్నడలో విడుదలైన సంచలన విజయం అందుకుంది.. శివన్న, ఘనవి లక్ష్మణ్, ఆదితి సాగర్ ,శ్వేత చంగప్ప , ఉమాశ్రీ తదితరులు నటించారు.

## 'ఎన్త్ హవర్' కాన్సెప్ట్ పోస్టర్ రిలీజ్

లేడీ లయన్ క్రియేషన్స్ పతాకంపై నిర్మిస్తున్న చిత్రం ఎన్త్ హవర్.. పాన్‌ఇండియా స్థాయిలో తెలుగు, హిందీ, తమిళ,కన్నడ, మలయాళ భాషల్లో తెరకెక్కుతోంది.. ఈసినిమాలో యువ హీరో విశ్వకార్తికేయ హీరోగా నటిస్తున్నారు. యువపారిశ్రామిక వేత్త రాజు గుడిగుంట్ల స్వీయ




దర్శకత్వంలో తెరకెక్కిస్తున్నారు. ఇప్పటి వరకు ఎవ్వరూ టచ్ చేయని పూర్తి విభిన్నమైన పాయింట్‌తో పాన్‌ఇండియా లెవల్‌లో నిర్మిస్తున్నారు. ప్రస్తుతం షూటింగ్ దశలో ఉంది.. ఈసినిమా కాన్సెప్ట్ పోస్టర్‌ను కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి చేతుల మీదుగా విడుదల చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ, యూనిట్‌కు శుభాకాంక్షలు చెబుతూ, మంచి హిట్ అవ్వాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో దర్శకుడు, నిర్మాత రాజుగుడిగుంట్ల, హీరో విశ్వకార్తికేయ, లైన్ ప్రొడ్యూ సర్ లంక దాసరి ప్రసాద్,ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ నాదెండ్ల సురేష్‌బాబు, డిఒపి శ్రీవెంకట్ పాల్గొన్నారు.

## 'రెబెల్స్ ఆఫ్ తుపాకులగూడెం'

ప్రవీణ్ కండెలా, శ్రీకాంత్ రాథోడ్, జయేత్రి మకానా, శివరామ్‌రెడ్డి ఇలా నలభై మంచి కొత్త నటీనటులతో రాబోతున్న చిత్రం రెబెల్స్ ఆఫ్ తుపాకుల గూడె.. వారధి క్రియేషన్స్ ప్రై.లి. బ్యానర్‌పై ఈసినిమాను జైదీప్ విష్ణుదర్శకుడిగా తెరకెక్కిస్తున్నారు. సంతోష్ మురారికర్ కథ అందించటమే కాకుండా కోడైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. ఫిబ్రవరి 3న ఈచిత్రం విడుదల కానుంది..



తాజాగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. దర్శకుడు జైదీప్ విష్ణు మాట్లాడుతూ, మంచి దొరికిందని అందరూ చాలా సపోర్ట్‌చేశారన్నారు. మ్యాగీ, దీక్షిత్‌లు ఈసినిమా కోసం చాలా కష్టపడ్డారన్నారు.. వినయ్ లేటుగా వచ్చాడని ఈ ముగ్గురు కలిసి బాగా హ్యాండిల్ చేశారన్నారు. తెలంగాణ పోలీసుశాఖ ఎంతో సాయం చేసిందన్నారు.. ఇద్దరు హీరోలు, హీరోయిన్లుకు థాంక్స్ అన్నారు. మణిశర్మగారు మంచి సంగీతం అందించారన్నారు. ఫిబ్రవరి2న యుఎస్‌లో రిలీజ్ అవుతుందని, ఫిబ్రవరి3న తెలుగు రాష్ట్రాల్లో విడుదల కాబోతోందన్నారు. కార్యక్రమంలో సంగీత దర్శకుడు మణిశర్మ, ప్రవీణ్ కండేలా , శ్రీకాంత్ రాథోడ్,గౌతమ్, జయేత్రి, కెమెరామెన్ శ్రీకాంత్ అరుపుల, రైటర్ సంతోష్, కాసర్ల శ్యామ్, శివరామ్ తదితరులు ప్రసంగించారు.

### పవన్‌కళ్యాణ్- సుజీత్- డివివి దానయ్య క్రేజీ కాంబినేషన్

# యాక్షన్ డ్రామా మూవీ షూటింగ్ ప్రారంభం

పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్ తెలుగు సినీ పరిశ్రమలో అత్యంత ప్రతిభ గల యువ దర్శకుల్లో ఒకరైన సుజీత్‌తో ఒక భారీ యాక్షన్ డ్రామా ఫిల్మ్ కోసం చేతులు కలుపుతున్నట్టు కొన్ని రోజుల క్రితం అధికారికంగా ప్రకటన వచ్చింది.. సుజీత్ రచన, దర్శకత్వం వహిస్తున్న ఈచిత్రాన్ని ప్రముఖ నిర్మాత డివివి దానయ్య నిర్మిస్తున్నారు. డివివి ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌లో సురేష్‌బాబు కెమెరా స్విచ్చాన్ చేశారు. అల్లు అరవింద్, దిల్‌రాజు చేతులమీదుగా చిత్ర దర్శక, నిర్మాతలకు స్క్రిప్ట్ అందించారు. రన్ రాజా రన్ , సాహో చిత్రాలతో ప్రతిభగల దర్శకుడిగా సుజీత్ మంచి పేరు తెచ్చుకున్నారు. ఇపుడు పవన్‌కళ్యాణ్‌తో కలిసి పవర్‌ఫుల్ యాక్షన్ డ్రామాను అందించటానికి సిద్ధమవుతున్నారు. భారీస్థాయిలో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న ఈచిత్రానికి ప్రముఖ






రూపొందుతున్న చిత్రమిది.. ఈ ప్రతిష్టాత్మక చిత్రం పూజా కార్యక్రమం సోమవారం హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోస్ లో జరిగింది. పవన్‌కళ్యాణ్‌తోపాటు సుజీత్, నిర్మాతలు అల్లు అరవింద్, సురేష్‌బాబు, ఎఎం రత్నం, దిల్‌రాజు, డాక్టర్ కెఎల్ నారాయణ, కెఎల్ దామోదర ప్రసాద్, బివిఎస్ఎన్ ప్రసాద్ ,జెమిని కిరణ్, పీడీవీ ప్రసాద్, నిర్మాత కార్తికేయ,దర్శకులు హరీశ్ శంకర్, శ్రీవాస్ , వివేక్ ఆత్రేయ, కోన వెంకట్, ఆర్ట్ డైరెక్టర్ ఆనంద్‌సాయి, నర్రా శ్రీనివాస్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. తొలి షాట్‌కు అల్లు అరవింద్ క్లాప్ ఇచ్చారు. సినిమాటోగ్రాఫర్ రవికె చంద్రన్ కెమెరా బాధ్యతలు చూస్తున్నారు.. థమన్ సంగీతం అందిస్తున్నారు. ఈసందర్భంగా నిర్మాత డివివి దానయ్య మాట్లాడుతూ, పవన్‌కళ్యాణ్‌గారి ఇమేజ్‌కు సరిగ్గా సరిపోయే కథతో యాక్షన్ డ్రామాగా సుజీత్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈచిత్రం, థమన్ అద్భుతమైన నేపథ్య సంగీతం, అద్భుతమైన ఇతర సాంకేతిక వర్గం ప్రతిభ తోడై అటు యాక్షన్ ప్రియులను, ఇటు పవన్‌కళ్యాణ్ అభిమానులకు పండుగలా ఉంటుందని అన్నారు. మరిన్ని వివరాలను త్వరలో తెలియజేస్తామన్నారు.

## మార్చి 30 తర్వాత 'దసరా' గురించే టాపిక్ ఉంటుంది: నాని

యూనివర్సల్ అప్పీల్ ఉన్న సినిమాలు భాషాఅడ్డంకులను బద్దలు కొడుతున్నాయి.. కంటెంట్ అన్ని అన్నివర్గాల ప్రేక్షకులకు కనెక్ట్ అయితే సినిమా అల్‌ఇండియా సినిమా గా ప్రేక్షకుల మన్ననలుపొందుతుంది.. సినిమా మరింత లోకలైజ్డ్, ఒరిజినల్ డీప్ రూటెడ్‌గా ఉన్నట్టయితే అది మరింత యూనివర్సల్ అప్పీల్‌ను కలిగి ఉంటుంది.. నాచురల్‌స్టార్ నాని నటించిన 'దసరా' చిత్రం కూడ యూనివర్సల్ అప్పీల్ ఉన్న చిత్రం. ఇపుడు విడుదలైన టీజర్ కూడ అదే




సూచిస్తోంది.. దర్శకధీరుడు రాజమౌళి దసరా 'రా', రస్టిక్, ఇంటెన్స్ టీజర్‌ను విడుదల చేశారు., దర్శకుడు శ్రీకాంత్ ఓదెల , హీరోనాని కలిసి ఒక అద్భుతాన్ని అందించారు.. నాని క్యారెక్టరైజేషన్ లోని కీలకమైన అంశాలను గ్రేట్ యూజ్‌తో ప్రజెంట్ చేశారు. ఈసందర్భంగా నాని మాట్లాడుతూ, దసరా నాకు చాలా స్పెషల్ మూవీ అన్నారు. మార్చి 30న అందరూ దసరా గురించి మాట్లాడుకుంటారని అన్నారు. అది తప్పితే మరో టాపిక్ ఉండదన్నారు. తెలుగు సినిమా గురించి నా కాంట్రిబ్యూషన్ ఏమిటని చాలాసార్లు ఆలోచించే వాడిని అని, చాలా గర్వంగా ఒక మాట చెబుతున్నానని అన్నారు. తెలుగు, ఇండియన్ సినిమాకు ఈఏడాది నా తరపునుంచి బిగ్గెస్ట్ ట్రిబ్యూషన్ అన్నారు. శ్రీకాంత్ ఓదెల.. అది ఎందుకో ఎలాంటి సినిమా తీశాడో మార్చి 30న తెలుస్తుందన్నారు. టీజర్ జస్ట్ శాంపిల్ మాత్రమే అన్నారు. సినిమా అదిరిపోతుందన్నారు. చాలా నమ్మకంగా చెబుతున్నా 2023లో తెలుగుసినిమా నుంచి దసరా వస్తుందని, సినిమా విడుదల తర్వాత కలిసి సెలబ్రేట్ చేసుకుందామన్నారు.కార్యక్రమంలో నిర్మాత శ్రీకాంత్ మాట్లాడుతూ, దసరా చిత్రాన్ని మార్చి 30న తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ఏకకాలంలో విడుదల అవుతుందన్నారు.

## 'మాయగాడు' ట్రైలర్‌కు విశేష స్పందన

వీరసింహారెడ్డి సినిమాలో కీలకపాత్ర పోషించి మంచి హిట్ అందుకున్న నవీన్ చంద్ర 'అందాల రాక్షసి' సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే..ఆ తర్వాత నేను లోకల్, దేవదాస్, అరవింద సమేత మూవీస్ లో నవీన్ చేసిన పాత్రలు ఆడియెన్స్‌ను ఆకట్టుకున్నాయి.. నేను లేని నా ప్రేమకథ, జమ్నా ప్యార్, కళా విప్లవం, ప్రణవం వంటి సినిమాలతో గుర్తింపు తెచ్చుకుంది గాయత్రీ సురేష్.. ప్రస్తు తం నవీన్‌చంద్ర, గాయత్రీ సురేష్ పూజా జవేరి హీరో హీరోయిన్లుగా అడ్డా ఫేం జిఎస్ కార్తీక్ రెడ్డి దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం మాయగాడు. స్వాతి పిక్చర్స్ బ్యానర్‌పై భార్గవ్ మన్నె ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. తాజాగా ఈచిత్రం ట్రైలర్‌ను విడుదల చేశారు. పైరసీ బ్యాక్‌డ్రాప్‌లో రూపొందుతున్న లవ్‌స్టోరీ ఇది.. ఈసినిమాలో హీరో కొత్త సినిమాలను పైరసీ చేస్తుంటాడు.. పైరసీ వలన సినీ పరిశ్రమకు ఏర్పడే నష్టాలను ఈ సినిమాలో చూపింబో తున్నట్టు తెలుస్తోంది. త్వరలో ఈచిత్రం రిలీజ్ కానుంది..



## 'యమునా నది ' ట్రైలర్



సాయిలక్ష్మి గణపతి మూవీ క్రియేషన్స్ పతాకంపై రోషన్‌బాల్ భోగట్టి, ఊర్వీజ జంటగా ఎస్‌కెసాయి స్వీయ దర్శకత్వంలో నిర్మించిన చిత్రం యమునా నది.. అన్ని కార్యక్రమాలను పూర్తిచేసుకుని విడుదలకు సిద్ధమైంది.. ఈచిత్రం యూనిట్ మీడియాతో మాట్లాడింది. ముఖ్య అతిథిగా తెలంగాణ ఫిల్మ్‌ఛాంబర్ అధ్యక్షుడు ప్రతాని రామకృష్ణగౌడ్, నటుడు దర్శక, నిర్మాత లయన్ సాయి వెంకట్, జబర్దస్త్ రాము, తాండవ కృష్ణచే చిత్రంలోని పాటలను , ట్రైలర్‌ను విడుదల చేశారు. చిత్ర దర్శక, నిర్మాత ఎస్‌కె సాయి మాట్లాడుతూ, మంచి కంటెంట్ ఉన్న సినిమాలు తీసి ఇండ్రస్టీలో మంచి పేరు తెచ్చుకోవాలనే ప్యాషన్ ఉండటంతో ఇండస్ట్రీకి రావటం జరిగిందన్నారు. అన్నికార్యక్రమాలు పూర్తిచేసుకని త్వరలో ప్రేక్షకులముందుకు రాబోతున్న ఈచిత్రాన్నిప్రేక్షకులు ఆదరించాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో హీరో రోషన్,సంగీత దర్శకుడు శ్రీరామ్ తదితరులు మాట్లాడారు.

## ఆజన్మాంతం వారిద్దరికీ రుణపడి ఉంటా: దాసరి కిరణ్‌కుమార్



ఓ సామాన్యుడు అసమాన్య టిటిడి బోర్డు మెంబర్‌గా సేవ చేసుకునే అవకాశాన్ని ఎలా దక్కించుకున్నాడు? చిన్న వయసులోనే దేవుని సన్నిధిలోకి ఎలా ఎంట్రీ దొరికింది అనే ప్రశ్నలకు సమాధానం వచ్చింది.. దాసరి కిరణ్‌కుమార్ నిర్మాతగా పరిచయమే.. ఆయన తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్‌గా నియమితు య్యారు.. ఈసందర్భంగా దాసరి కిరణ్ కుమార్ మాట్లాడారు.. 2005 నుంచి ఎపి సిఎం జగన్‌మోహన్‌రెడ్డిగారితో ప్రత్యక్ష పరిచయం ఉందన్నారు. ఆ పరిచయంతో మచిలీ పట్నం ఎంపి బాలశౌరిగారిని నాకు పరిచయం చేశారని అన్నారు. ఆ రోజు నుంచి ఈ రోజుఎ వరకు బాలశౌరికి కుడి భుజంగా వ్యవహరిస్తూ ఉన్నానన్నారు.. వారిద్దరి పరిచయ భాగ్యమే నాకు భగవంతునికి సేవ చేసే అదృష్టం దక్కిందన్నారు. వారి కోసం నా చివరి రక్తపు బొట్టు ఉన్నంతవరకూ పనిచేస్తానన్నారు.. నాకు ఆ శ్రీవారి సేవ చేసుకునే అదృష్టాన్ని కల్పించిన ఆ ఇద్దరికీ ఆజన్మాంతం రుణపడి ఉంటానన్నారు.. ఈసందర్భంగా తాజాగా తెనాలిలో జరిగిన అభినందనలో దాసరి కిరణ్‌కు ఘనంగా సత్కరించారు. తెనాలి ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్‌గారు దగ్గరుండి ఈసన్మాన కార్యక్రమం జరపటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. సొంతూరులో సన్మానం పొందటం ఆనందంగా ఉందన్నారు. నా ప్రతి అడుగులో ఇక్కడున్నవారందరూ ఏదోరకంగా వారికి చేతనైన సాయం చేయటంతో ఈ రోజున మీ ముందు ఇలా నిల్చున్నానని అన్నారు.. మీఅందరికీ పాదాభివందనలు అని పేర్కొన్నారు. శ్రీవారికి సేవ చేసుకుంటూ అందరితో కలిసి మెలిసి ఉండి ఇంకా ఎంతో కష్టపడతానని అన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోకి ప్రవేశించిన దాసరి కిరణ్‌కుమార్‌కు తొలుత నందివెలుగు నుంచి భారీ ర్యాలీతో స్వాగత కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో రాజ్యసభ్యుడు మోపిదేవి వెంకటరమణ, ఎంపి నందిగం సురేష్, మంత్రి మేరుగ నాగార్జున, దర్శకుడు నక్కిన త్రినాధరావు, తదితరులు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. నిర్మాత సత్యారెడ్డి, రచయిత విస్సు, చిరంజీవిఫ్యాన్స్ ప్రెసిడెంట్ రవణం స్వామినాయుడు తదితరులు దాసరిని, దాసరి మిత్రమండలిని అభినందించారు.

**యువ ప్రతిభానటుడు సుహాస్ హోల్సమ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'రైటర్ పద్మభూషణ్'.. నూతన దర్శకుడు షణ్ముఖ ప్రశాంత్ దర్శకత్వం వహించారు. ఈచిత్రంలో టీనా శిల్పరాజ్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఛాయ్ బిస్కట్ ఫిల్మ్స్, లహరి ఫిల్మ్స్ బ్యానరపై అనురాగ్‌రెడ్డి, శరత్‌చంద్ర, చంద్ర మనోహర్ నిర్మించారు. ఈచిత్రాన్ని జి.మనోహర్ సమర్పిస్తున్నారు. ఇప్పటికే సినిమా ప్రీమియర్స్ కు స్పందన వచ్చింది.. ఫిబ్రవరి 3న విడుదల చేయనున్నారు. ఈనేపథ్యంలో హీరోయిన్ టీనా శిల్పరాజ్ మీడియాతో మాట్లాడారు. ఆ వివరాలు.**

## హైదరాబాద్ అమ్మాయినే



**ఈ ప్రాజెక్టు జర్నీ ఎలా మొదలైంది?**
నేను తెలుగు అమ్మాయినే. మాది హైదరాబాద్.. రైటర్ పద్మభూషణ్‌కు పనిచేసిన కాస్ట్యూమ్స్ డిజైనర్ ద్వారా ఆడిషన్ కాల్ వచ్చింది.. అంతకుముందు ది బేకర్ అండ్ ది బ్యూటీ కి మేం కలిసి పనిచేశాం. ఈచిత్రం ఆడిషన్సన ఇచ్చాను. తర్వాత సుహాస్‌గారితో లుక్ టెస్ట్ జరిందే.. ఈసినిమా వస్తుందని బలంగా నమ్మాను. నేను నమ్మినట్టే సినిమా రావటం చాలా ఆనందాన్ని ఇచ్చింది.

**ఈమూవీ ఎలా ఉండబోతుంది? ప్రేక్షకులకు ఎలాంటి అనుభూతి కల్గిస్తుంది?**
ప్రేక్షకులకు ఒక ఎమోషనల్ రైడ్‌కి తీసుకెళ్తుం ది.. చాలా కామెడీ ఉంటుంది.. హ్యాపీ ఎమో షన్స్ ఉంటాయి.. ఒక మంచి ఫీల్‌గుడ్ మూవీని ప్రేక్షకులు ఎక్స్‌పీరియన్స్ చేస్తారు.

**ట్రైలర్‌లో మీ కామెడీ టైమింగ్‌కు చాలా మంచి స్పందన వచ్చింది.. మీ పాత్ర గురించి?**
ఇందులో నా పాత్ర పేరు సారిక.. విజయవాడకు చెందిన అమ్మాయి పాత్ర.. పద్మభూషణ్ జీవితం లో కీలకపాత్ర పోషిస్తుంది.. కథలో చాలా కీలకమైన ఊపాత్ర.. దర్శకుడు పాత్రను అద్భుతంగా రాసుకున్నారు.. నా పాత్రకు మంచి స్పందన రావటం ఆనందంగా ఉంది.. ఈ క్రెడిట్ అంతా దర్శకుడు ప్రశాంత్‌కే దక్కుతుంది.

**హీరో సుహాస్‌తో పనిచేయటం ఎలా అన్పించింది? దీన్నుంచి ఎలాంటి విషయాలు నేర్చుకున్నారు?**
సుహాస్ అద్భుతమైన ప్రతిభగల నటుడు.. కలర్‌ఫొటో నన్ను ఆకట్టుకుంది.. ఆయన సినిమాతో పరిచయంకావటం నాకు చాలా స్పెషల్. ఈ ప్రాజెక్ట్ గ్రేట్ జర్నీ.. ఇంతకుముందు ఒక సినిమాకు సహాయ దర్శకురాలిగా పనిచేయం వలన సినిమా గురించి అవగాహన ఉంది. అయితే ఒక యాక్టర్‌గా మనల్ని మనం తెలుసుకోవటం చాలా ముఖ్యం.. మన బలాలు ఏంటి.? బలహీనతలు ఏంటి? ఎక్కడ మనం బాగా చేయగలుగుతున్నాం.. ఎక్కడా ఇంకా మెరుగుపరుచుకోవాలి.? ఇలా చాలా విషయాలు ఈసినిమా ప్రయాణంలో నేర్చుకున్నాను.

**ఛాయ్ బిస్కట్ ఫిలిమ్స్ గురించి?**
వండర్‌ఫుల్ ప్రొడక్షన్ హౌస్... కొత్త ప్రతిభను ఎంతగానో ప్రోత్సహిస్తారు. తెలుగు కల్చర్ చాలా పాపులర్.. ఈ సంస్థలో నా మొదటి చిత్రం కావటం చాలా ఆనందంగా ఉంది..

**ఈచిత్రం గురించి ప్రేక్షకులకు ఏం చెబుతారు?**
ఇది తప్పకుండా అందరూ చూడాల్సిన సినిమా.. అందరూ కనెక్ట్ అవుతారు.. రైటర్ పద్మభూషణ్ ప్రేక్షకులకు ఎప్పటికీ గుర్తుపెట్టుకునే గొప్ప అనుభూతి ఇస్తుంది.

## మృతుని కుటుంబానికి పరామర్శించిన డాక్టర్ ఉలాల

సోంపేట, జనవరి 30 ప్రభాతవార్త



కింగ్‌జార్జ్ హాస్పిటల్ అసిస్టెంట్ ప్రొఫెసర్, ఇచ్ఛాపురం మహాలక్ష్మి హాస్పిటల్ అధినేత డాక్టర్ ఉలాల కోదండరాం సోంపేట మండలం బేసిరామచంద్రాపురం పంచాయతీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రస్తుత ఎంపీటీసీ భర్త వాశెట్టి దామోదర్ ఇటీవల అకాల మరణం చెందారు. వారి కుటుంబాన్ని డాక్టర్ ఉలాల కోదండరాం ఆత్మీయ పూర్వకంగా పలకరించి ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే వాశెట్టి సుజాత ఆరోగ్య పరిస్థితిపై కూడా పూర్తిగా అడిగి ఆమెకు మనోధైర్యం చెబుతూ ఆరోగ్యపరమైన సూచనలు, సలహాలు ఇస్తూ అధైర్య పడకుండా మీకు ఏ సమస్య వచ్చినా, కష్టం వచ్చినా మీకు నా పూర్తి సహకారం అందిస్తానని ఆమెను, ఆమె కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. డాక్టర్ ఉలాల కోదండరాంతో పాటు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బుద్దాన లోకనాథం, సర్పంచ్ ప్రతినిధి బుద్దాన శ్రీకృష్ణ, చిచ్చుల వెంకటరమణ, లోకినిండి గోవిందరాజులు, మడ్డు సోమశేఖర్‌యాదవ్, మాకన్నపురం గ్రామపంచాయతీ వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ బూత్ కన్వీనర్ బతకల చంద్రశేఖర్, మేడిమి లింగరాజు, మిట్టు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్ముని వేషధారణలో బాలుడు



మందస, జనవరి 30 ప్రభాతవార్త

మండలంలో బేతాళపురం గ్రామంలో వైఎస్సార్ హార్టికల్చర్ యూనివర్శిటీ మెంబర్ బత్తిని లక్ష్మణ్ అబ్బాయి గగన్‌వర్మ జాతిపిత మహాత్మాగాంధీ 75వ వర్ధంతి సందర్భంగా గాంధీజీ వేషధారణలో బాలుడు అందరికీ ఆకర్షితుడైనాడు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మరియు బేతాళపురం వైఎస్సార్ కార్యవర్గము మరియు సభ్యులు గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కొందరు వక్తలు గాంధీ సేవలను కొనియాడారు. లక్ష్మణ్ మాట్లాడుతూ ఇప్పటి నుంచే పిల్లలకు దేశ నాయకులు కోసం అవగాహన కల్పించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సింహాద్రి మరియు గ్రామపెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## శిరీష పరామర్శ

మందస, జనవరి 30 ప్రభాతవార్త



మందస మండలంలోని మందస చిన్నబరంపురం గుడ్డిభద్ర, దున్నూరు, హరిపురం గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన కుటుంబాలను పరామర్శించి ఓదార్చిన టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పలాస నియోజకవర్గ ఇన్‌చార్జ్ గౌతు శిరీష పాల్గొన్నారు. ఆమె వెంట టీడీపీ మండల అధ్యక్షుడు బావన దుర్యోధన, ప్రధాన కార్యదర్శి లబ్బ రుద్రయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్, రట్టి లింగరాజు, దుంకురు తిరుపతిరావు, ఐటిడిపి నియోజకవర్గ అధ్యక్షుడు తమ్మినేని ధనుంజయరావు, తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షులు నవీన్ కనగల తేజ, గార కృష్ణారావు తదితరులు ఉన్నారు.

## ప్రజారంజకంగా జగనన్న పాలన



పాతపట్నం, జనవరి 30 ప్రభాతవార్త

సంక్షేమం, అభివృద్ధి సమాంతరంగా అందిస్తూ సిఎం జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలో ప్రజారంజక పాలన అందిస్తున్నారని పాతపట్నం శాసనసభ్యురాలు రెడ్డి శాంతి అన్నారు. నగరంలోని వైసీపీ జిల్లా కార్యాలయంలో సోమవారం ఆమె విలేకర్ల సమావేశం నిర్వహించి మాట్లాడారు. జగనన్న చేదోడు పథకం కింద రజకుల నాయీబ్రాహ్మణులు, టైలర్లు సహా 3.3 లక్షల మంది లబ్ధిదారులకు సిఎం జగన్ రూ.330 కోట్లు విడుదల చేయడంతో కాంక్రీట్‌లో పెట్టుబడి పెట్టడం కంటే ప్రజల కోసం పెట్టుబడి పెట్టడం మంచిదని మరోసారి నిరూపించారన్నారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో చిట్టచివరి నియోజకవర్గంగా పాతపట్నం నిలిచిందని, గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా అభివృద్ధికి దూరంగా నిలిచిపోయిందన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని రంగాల్లో పాతపట్నంను అభివృద్ధి చేసిందని వివరించారు. నరసన్నపేట నుంచి పాతపట్నం వరకు జాతీయ రహదారి నిర్మాణం, వంశధార నిర్వాసితులకు గత ప్రభుత్వం రూ.400 కోట్లు అందించామని చెప్పారు. కానీ అది అర్హులకు అందకుండా నాయకుల జేబుల్లోకి చేరిపోయిందని విమర్శించారు. అనంతరం వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.216 కోట్ల అదనపు పరిహారం అందించి అర్హులందరికీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి న్యాయం చేశారని అన్నారు. హిరమండలం రిజర్వాయర్ నుంచి ఉద్దానం తాగునీటి ప్రాజెక్టుకు మంచినీటిని అందించేందుకు రూ.700 కోట్లు ఖర్చు చేస్తున్నారన్నారు. అయితే ఈ పథకానికి అనుసంధానం చేస్తూ పాతపట్నం నియోజకవర్గంలోని మూడు మండలాలకు తాగునీటిని అందించాలని సిఎం జగన్మోహన్‌రెడ్డిని కోరామన్నారు. ఆయన కోరిన వెంటనే మంచి మనసుతో తాగునీటిని అందించేందుకు మెళియాపుట్టి, హిరమండలం, పాతపట్నం మండలాలకు రూ.264 కోట్లు మంజూరు చేశారన్నారు. వర్షాకాలంలో రిజర్వాయర్‌లో పూర్తిస్థాయిలో నీటిమట్టం నిల్వ చేసుకునే విధంగా రూ.200 కోట్లతో ఎత్తిపోతల పథకం మంజూరు చేశారని, ఈ పథకం పూర్తయితే 2.30 లక్షల ఎకరాలకు సాగునీరు స్థిరీకరించడానికి వీలవుతుందన్నారు. గోపాలపురం గ్రామం వద్ద మురుగునీరు కారణంగా భూగర్భ జలాలు కలుషితమవుతున్నయని ఈ సమస్య పరిష్కారానికి ఉన్నతస్థాయిలో అధికారుల దృష్టికి తీసుకెళ్లానన్నారు. అలాగే పాతపట్నం నియోజకవర్గంలో రైల్వేట్రాక్‌పై ఫ్లైఓవర్ నిర్మాణం, ఆమదాలవలస, కొత్తూరు మధ్యపలుచోట్ల వంతెనలు నిర్మించాలని ముఖ్యమంత్రిని కోరినట్లు ఆమె చెప్పారు. ఉద్దానం నెఫ్రోపతీ అనేది ముఖ్యంగా ఈ ప్రాంతంలో దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధి ఉందన్నారు. 2019 వరకు దశాబ్దాలుగా ఏమీ చేయలేదని, సిఎం జగన్ బాధ్యతలు స్వీకరించిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం ఉద్దానం ప్రాంతంలో డయాలసిస్ కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. అలాగే గ్రామాల్లో వ్యవసాయ పరిశోధనా కేంద్రాలు ఏర్పాటుతో రైతులకు మేలు జరుగుతుందన్నారు.

### జగనన్నతోనే మహిళా సాధికారత:

సిఎం జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలు సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందారన్నారు. మహిళలను జగనన్న ప్రభుత్వం ఆదుకుంటుంటే చూసి ఓర్వలేక చంద్రబాబు అండ్‌కో తప్పుడు ఆరోపణలు చేయడం సరి కాదన్నారు. తాము గడపగడపకు మన ప్రభుత్వంలో భాగంగా ప్రజల వద్దకు వెళ్తున్న సమయంలో వారంతా తమకు స్వాగతం పలికి జగనన్న పథకాలకు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. అన్ని వర్గాల ప్రజల ఆదరణతో రానున్న ఎన్నికల్లో 175కి 175 స్థానాలు సాధించడం ఖాయమని రెడ్డి శాంతి తెలిపారు. ప్రజా సమస్యల పట్ల చిత్తశుద్ధితో పని చేస్తున్న తమకు ప్రజాభిమానం కూడా అంతేస్థాయిలో ఉందన్నారు.

## శ్రీవిజయ భవాని దేవాలయంకు రూ.10లక్షలు నిధులు మంజూరు

ఆమదాలవలస, జనవరి 30 ప్రభాతవార్త



తిరుమల తిరుపతి దేవస్థానం వారి శ్రీవాణి ట్రస్టు ద్వారా సమరత సేవాసంస్థ వారి ఆధ్వర్యంలో 10లక్షల రూపాయలు శ్రీ విజయ భవానీ దేవాలయం ఆమదాలవలస వారికి నిధులు మంజూరు చేయడం జరిగింది. దీనిలో భాగంగా దేవాదాయ శాఖ వారు ఆలయానికి పరిశీలించి నిధులు విడుదల కొరకు నివేదిక తయారు చేసి కమిషనర్‌కు నివేదిక పంపడం జరిగింది. ఈ కార్యక్రమంలో వలలశెట్టి రమణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, శ్రీనివాసహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం, జూనియర్ ఇంజనీర్ చందన, శ్రీకాకుళం, ఆలయ కమిటీ ప్రెసిడెంట్ రామరత్యారావు, సెక్రటరీ బొడ్డేపల్లి రవికుమార్, వైస్‌ప్రెసిడెంట్ తమ్మ సుబ్రహ్మణ్యం, ట్రెజరర్ పేడాడ రాజేంద్ర, శ్రీరాములు, షన్ముఖ, చిన్నారావు, తదితరులు పాల్గొన్నారు.

## గోరుముద్ద పథకంతో పౌష్టికాహారం

ఆమదాలవలస, జనవరి 30 ప్రభాతవార్త



ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకి అందిస్తున్న రోజువారి మెనూ పద్ధతిలో జగనన్న గోరుముద్ద పథకంతో పిల్లలకు సరిపడ పౌష్టికాహారాన్ని అందిస్తున్నట్లు మండల విద్యా సంక్షేమ అధికారి పైడి కూర్మారావు తెలిపారు. సోమవారం కొర్లకోట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జగనన్న గోరుముద్ద పథకాన్ని పరిశీలించి రుచి చూశారు. మధ్యాహ్నం అందిస్తున్న భోజనం గురించి పిల్లలను అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తపరిచారు. అనంతరం పిల్లల తల్లిదండ్రుల కమిటీతో మాట్లాడుతూ ప్రభుత్వం పిల్లలకి అందిస్తున్న పౌష్టికాహారంతో పాటు జగనన్న విద్యా కానుక, అమ్మఒడి పథకం, ఎనిమిది తరగతి విద్యార్థులకు ట్యాబ్స్ పంపిణీ తదితర అంశాల కోసం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామసంఘం అధ్యక్షురాలు తమ్మినేని రాధమ్మ, సువ్వారి వనజాక్షి, ప్రధానోపాధ్యాయులు బైరి అప్పారావు, కంచరాపు రాజేశ్వరరావుతో పాటు సచివాలయ మహిళా విద్య సంరక్షణ అధికారి పి.భవాని, క్లస్టర్ కోఆర్డినేటర్ రమణ, మధ్యాహ్న భోజన కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుష్టువ్యాధిపై అవగాహన కార్యక్రమం

సంతబొమ్మాళి, జనవరి 30 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం, నౌపడ సచివాలయంలో సోమవారం నౌపడ పిహెచ్‌సి ఆధ్వర్యంలో కుష్టువ్యాధి నిర్మూలనకు తోడ్పడాలని ఆశా కార్యకర్తలు అవగాహన కల్పించారు. అలాగే సచివాలయ ఆవరణలో నౌపడ సర్పంచ్ ప్రతినిధి పిలక రమేష్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో కుష్టువ్యాధి నిర్మూలన కోసం ప్రతి ఒక్కరు కృషి చేద్దామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ప్రతినిధి కుమార్‌రెడ్డి మాట్లాడుతూ కుష్టువ్యాధి లెప్రొసాప్లిటిక్ అనే బ్యాక్టీరియా వలన వచ్చే అతి సామాన్యమైన వ్యాధి అని అన్నారు. కుష్టువ్యాధి ఎవరికైనా రావచ్చని, దీనికి వయస్సు, లింగభేదం లేదన్నారు. కుష్టు వ్యాధి వంశ పారంపర్య వ్యాధి కాదని, శాపం పాపం అంతకన్నా కాదని తెలిపారు. అలాగే దండు గోపాలపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో స్థానిక జెడ్పీ హైస్కూల్‌లో గాంధీ వర్ధంతి సందర్భంగా కుష్టువ్యాధిపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అజయ్‌కుమార్ మాట్లాడుతూ కుష్టు వ్యాధి స్పర్శ ద్వారా వ్యాప్తి చెందే వ్యాధి కాదన్నారు. కుష్టువ్యాధికి భయపడాల్సిన పని లేదని స్పర్శ లేని మచ్చలు ఉంటే పరీక్షించి పిహెచ్‌సిలో ఉచితంగా మందులు అందిస్తున్నారన్నారు. అనంతరం నినాదాలు చేస్తూ కుష్టు వ్యాధిపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం జానకిరామయ్య, ఉపాధ్యాయులు తోట భాస్కరరావు, ఎంపిహెచ్ఈఓ ప్రసాదరావు, ఆశా వర్కర్లు, ఎఎన్ఎంలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీఓకు సన్మానం

కంచిలి, జనవరి 30 ప్రభాతవార్త

కంచిలి ఎంపీడీఓ సిహెచ్.శ్రీనివాస్‌రెడ్డికి బుడ్డెపుకామేష్‌రెడ్డి తదితరులు ఘన సన్మానం చేశారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శ్రీనివాస్‌రెడ్డికి దుశ్శాలువ, పూలమాలలతో సన్మానిస్తూ మాట్లాడారు. రిపబ్లిక్ వేడుకల్లో ఉత్తమ మండల అభివృద్ధి అధికారిగా ఎంపికైనందుకు అభినందించారు. ఈ కార్యక్రమంలో కొల్లూరు మాజీ సర్పంచ్ పైల సూర్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

## క్రీడల్లో రాణించాలి



కంచిలి, జనవరి 30 ప్రభాతవార్త

యువత క్రీడల్లో రాణించాలని ఇప్పిలి కృష్ణారావు, బుడ్డెపు కామేష్‌రెడ్డి, మద్దిల ఆనంద్ అన్నారు. సోమవారం కంచిలి మండలం ఎస్ఆర్‌సిపురం గ్రామంలో కంచమ్మతల్లి క్రికెట్ టోర్నమెంట్ ఆధ్వర్యంలో జరిగిన క్రికెట్ పోటీల్లో విన్నర్‌గా కవిటి జట్టు, రన్నర్‌గా బంజిరి నారాయణపురం జట్టు నిలిచాయి. వీరికి నగదుతో పాటు షీల్డును బహుకరించారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## నేడు మండల సమావేశం

కంచిలి,జనవరి 30 ప్రభాతవార్త

స్థానిక మండల పరిషత్‌కార్యాలయంలో మంగళవారం మండల సర్వసభ్య సమావేశం జరుగుతుందని ఎంపీడీఓ సిహెచ్.శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశంలో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొనవల్సిందిగా కోరారు.

## జనవాణి-జనచైతన్యం కార్యక్రమం

మెళియాపుట్టి, జనవరి 30 ప్రభాతవార్త

మెళియాపుట్టి మండలం పరశురాంపురం గిరిజన పంచాయతీలో గ్రామాలైన హీరాపురం, రాయకోల, నందవ, తోవూరు గ్రామాల్లో పాతపట్నం నియోజకవర్గం ఇన్‌చార్జ్ గేదెల చైతన్య ముఖ్యఅతిథిగా వచ్చి ఈ కార్యక్రమంను ఎస్.రామ్మూర్తి, లక్ష్మీపురం కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో జనవాణి జనచైతన్యం కార్యక్రమం ప్రతి గిరిజన గూడెంకి వెళ్లి ఈసారి జనసేన వైపుచూడండి అని మనస్ఫూర్తిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల నాయకులు దుక్క బాలరాజు, పిట్ట హరికృష్ణ, ప్రశాంత్, పంచాయతీ జనసైనికులు ఎస్.కుమార్, కె.ఈశ్వర్, కాశీ, సూర్య, యువత పాల్గొనడం జరిగింది.

## బోర్డర్‌లో వాహనాలు ముమ్మర తనిఖీ

పాతపట్నం, జనవరి 30 ప్రభాతవార్త



ఒరిస్సా రాష్ట్రం గజపతి జిల్లా పర్లాకిమిడి సరిహద్దుల్లో ఒరిస్సా నుంచి ఆంధ్రాకు, ఆంధ్ర నుంచి ఒరిస్సాకు అక్రమ రవాణాలపై, అలాగే వాహనాల దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో వాహనదారులు నిబంధనలు మేరకు తగిన ధృవీకరణపత్రాలు తనిఖీలు చేపడుతూ పాతపట్నం ఎస్సై కామేశ్వరరావు తన సిబ్బందితో సరిహద్దుల్లో తనిఖీలు ముమ్మరం చేశారు.

## కాంట్రాక్టరే దాతగా నిలిచిన వేళ...

ఇచ్ఛాపురం, జనవరి 30 ప్రభాతవార్త



ఆయన క్లాస్ 1 సివిల్ కాంట్రాక్టర్. ఆయన బాలికల జూనియర్ కళాశాల కాంట్రాక్టర్‌గా సేవలందించారు. 2019లో 1.04 కోట్ల రూపాయల నాబార్డు నిధులతో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలకు భవన నిర్మాణ కాంట్రాక్టర్‌గా పనులు చేపట్టారు. 1999లో బాలికల కళాశాల మంజూరైనప్పటికి 20ఏళ్లుగా సొంత గూడు లేదు. ఎట్టకేలకు నిర్మాణం జరిగినప్పటికి కేవలం గదుల నిర్మాణం మాత్రమే చేపట్టారు. టాయ్‌లెట్ల నిర్మాణం, విద్యుద్దీకరణ తదితర పనులను మంజూరు చేయలేదు. కోవిడ్‌కారణంగా మూడేళ్లపాటు ప్రారంభానికి నోచుకోలేదు. ఇటీవల ఈ భవనాన్ని రాష్ట్ర రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం ప్రస్తుత వైఎస్సార్ సీపీ ప్రభుత్వం రెండుకోట్ల రూపాయల నిధులు మౌలిక వసతుల కల్పనకుమంజూరు చేసింది. అప్పటికే కళాశాల కాంట్రాక్టర్ గుజ్జు నారాయణరెడ్డి తన తండ్రి దివంగత మున్సిపల్ మాజీ వైస్‌చైర్‌పర్సన్ గుజ్జు గంగాధరరెడ్డి, తల్లి గుజ్జు సుందరమ్మ జ్ఞాపకార్థం కళాశాలకు విద్యుత్ సౌకర్యం కల్పించారు. కళాశాల ఆవరణలో టాయ్‌లెట్ల నిర్మాణం చేపట్టారు. బాలికలకు టాయ్‌లెట్లు లేకుండా కళాశాల నిర్వహణ కష్టమని తెలిసి సుమారు 20లక్షలరూపాయల వ్యయంతో టాయ్‌లెట్లు నిర్మాణం కళాశాల ఆవరణలో గ్రావెల్ ఫిల్లింగ్ మరియు ఎలక్ట్రిఫికేషన్ పూర్తి చేశారు. వీటిని కళాశాలకు తన తల్లిదండ్రుల స్మృత్యర్థం అంకితం చేశారు. తనకుమార్తె గుజ్జు ప్రఖ్యరెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. కాంట్రాక్టర్‌కు కళాశాల ప్రిన్సిపాల్ పలికల రజినిరెడ్డి, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు సన్మానం చేశారు.

## ఖాతాదారుల నగదుకు రక్షణ కల్పించండి

ఇచ్ఛాపురం, జనవరి 30 ప్రభాతవార్త



బ్యాంకు ఖాతాదారుల నగదుకు రక్షణ కల్పించాలని ఏలియన్స్ క్లబ్ ప్రతినిధులు కోరారు. ఇటీవల ఖాతాదారుల ప్రమేయం లేకుండా బ్యాంకులో నగదు విత్‌డ్రా అవుతుండడంతో అన్ని బ్యాంకు మేనేజర్లుకు కలిసి వినతిపత్రం అందజేశారు. ఖాతాదారులకు నగదు తిరిగి రప్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. వేలిముద్రల ఆధారంగా చెల్లింపు జరిగినప్పుడు మొబైల్‌నెంబర్‌కు ఓటిపి వచ్చినట్లు చెల్లింపులు చేపడితే మోసాలను నివారించవచ్చని ఆ దిశగా సాంకేతిక సవరణలు చేయాలని మేనేజర్లును అభ్యర్థించారు. కొంత మంది ఖాతాదారుల డబ్బులను ఇప్పటికే తిరిగి జమ చేయడం జరిగిందని, మిగిలిన వారికి కూడా నగదు చెల్లింపు రికవరీ అవుతుందని ఖాతాదారులెవరూ ఆందోళన చెందవద్దని బ్యాంకు మేనేజర్లు హామీ ఇచ్చినట్లు చెప్పారు. వికెపేట స్టేట్‌బ్యాంక్ చీఫ్ మేనేజర్ ప్రదీప్‌కుమార్, పంజావీధి స్టేట్‌బ్యాంక్ మేనేజర్ సునీల్‌కుమార్, యూనియన్ బ్యాంక్ మేనేజర్ బెహరా, ఇండియన్ బ్యాంక్ మేనేజర్‌కు వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు లోపింటి నర్సింహమూర్తి, దక్కత గోపినాథ్‌రెడ్డి, ఉమాశంకర్, ఎల్.వెంకటరావు, బుజ్జి, బాలకృష్ణ, రమణ, ప్రకాష్, రామారావు, తదితరులు పాల్గొన్నారు.

## మండలంలోని పలు గ్రామాల్లో శ్రీకాంత్ పర్యటన

ఎల్ఎన్‌పేట,జనవరి30,ప్రభాతవార్త :



మండలంలోని ఎల్ఎన్‌పేట పంచాయితీ బసవరాజుపేట, కరకవలస పంచాయితీ, కవిటి, సిద్దాంతం గ్రామాల్లో సోమవారం రాష్ట్ర తూర్పుకాపు కార్పొరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్ పర్యటించారు. బసవరాజుపేట గ్రామంలో ఎంపీటీసి అభ్యర్థి శిమ్మ మాధవరావఆధ్వర్యంలో వైకాపా కార్యకర్తలు,నాయకులు శ్రీకాంత్‌ను సన్మానించి ఘన స్వాగతం పలికారు. అనంతరకవిటి గ్రామంలో సాధనపురి నర్శింగరావు ఆధ్వర్యంలో పలువురు వైకాపా కార్యకర్తలు,మహిళలజై జగన్...జై శ్రీకాంత్ అన్న నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలుచేస్తూ చైర్మన్‌ను ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చైర్మన్ మామిడి శ్రీకాంత్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను పలువురి లబ్ధిదారులకు వివరించారు. జగనన్న ప్రభుత్వహయాంలో ఏఒక్కరూ దిగులు చెందాల్సిన పనిలేదని,మీకు అండగా నేను ఉన్నానంటూ ప్రజలకు బరోసా ఇచ్చారుఈ కార్యక్రమంలో కిలారి వెంకటరమణ,గేదెల శ్రీనువాసరావు,లీలాద్రి,బి.ఆనంద్,బాలి మనోజ్, బుక్క చంద్రరరావుకళ్యాణ దాలెప్పుడు,పైల తవిటినాయుడు,శిమ్మ సన్యాసిరావు,అప్పల నాయుడు,కోటిపల్లి జగన్నాధం,శ్రీనువాస్ పండా,శిమ్మ లక్ష్మినారాయణ,సింహాచలం,క్రిష్ణారావు,బోరబాబూరావు, తోనంగి సంజీవరావు,ఈది గంగయ్య,పిట్ట మొఖలింగం,అప్పలస్వామి,కాగాన అప్పన్న, ఆదినారాయణ,సూర్యనారాయణ తధితరులు పాల్గొన్నారు.

## నేడు మహా అన్నసమారాధన కార్యక్రమం

సంతబొమ్మాళి, జనవరి 30 ప్రభాతవార్త

మండల కేంద్రం సంతబొమ్మాళిలో వెలసిన శ్రీ గోదావరి పోలమ్మ అమ్మవారి ఆలయం 30వ వార్షికోత్సవం సందర్భంగా మహా అన్నసమారాధన కార్యక్రమం జరగనుంది. ఈ వార్షికోత్సవం రోజున అమ్మవారికి ప్రత్యేకపూజలు జరుగుతాయని కావున భక్తులు అందరు ఈ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి ప్రసాదం స్వీకరించాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయమందించిన 'సిరిపురం'

కొత్తూరు, జనవరి 30 ప్రభాతవార్త



కొత్తూరు మండలం గొట్టిపల్లి గ్రామపంచాయతీ పెద్ద రాజపురం గ్రామానికి చెందిన సవర జోగారావు ఇటీవల హిరమండలం సమీపంలోని నౌగూడ గ్రామ శివారున జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం పాఠకులకు విధితమే. అయితే విషయాన్ని తెలుసుకున్న పాతపట్నం నియోజకవర్గ నేత, ప్రముఖ విద్యావేత్త, పారిశ్రామికవేత్త సిరిపురం తేజేశ్వరరావు సోమవారం తన మిత్రబృందంతో కలిసి గొట్టిపల్లి ఏరియా మారుమూల గిరిజన గ్రామం పెద్దరాజపురాన్ని సందర్శించారు. మృతుని కుటుంబాన్ని కలిసి జరిగిన ఘటన తనను ఎంతో కలిచి వేసిందని తెలిపారు. మృతుడు సవర జోగారావుకు భార్య సవర గాయత్రితో పాటు ముగ్గురు పిల్లలు ఉన్నారని తెలిపారు. మృతుడు జోగారావుది నిరుపేద గిరిజన కుటుంబం కావడంతో తన వంతుగా ఆ కుటుంబానికి కొంత ఆర్థిక సాయమందించి జోగారావు ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కార్యక్రమంలో సిరిపురం తేజేశ్వరరావు వెంటన సరాళి సర్పంచ్ పడాల షన్ముఖరావు, లింగాల వెంకటకృష్ణ, పైల భాస్కరరావు, సవర మహేష్, బంగారు బాబు, మహేష్‌లతో పాటు సిరిపురం మిత్రబృంద సభ్యులు కూడా పాల్గొన్నారు.

## 'సిరిపురం' కార్యాలయంలో ఘనంగా గాంధీజీ వర్ధంతి వేడుకలు



కొత్తూరు, జనవరి 30 ప్రభాతవార్త

పాతపట్నం నియోజకవర్గనేత సిరిపురం తేజేశ్వరరావు కార్యాలయంలో సోమవారం ఘనంగా జాతిపిత మహాత్మాగాంధీజీ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రముఖ పారిశ్రామికవేత్త, విద్యావేత్త సిరిపురం తేజేశ్వరరావు మాట్లాడుతూ సత్యం, అహింసా మార్గంలో ముందుకు నడవాలని, మమాత్ముని ఆశయ సాధనకోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా సిరిపురం ప్రజలకు పిలుపునిచ్చారు. అనంతరం జాతిపిత మమాత్మాగాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సరాళి సర్పంచ్ పడాల షన్ముఖరావు, లింగాల వెంకటకృష్ణ, పైల భాస్కరరావు, సిరిపురం మిత్రబృంద సభ్యులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త
25 Glorious years



## గిరిజన గ్రామం లబ్బలో పదోవారం వైఎస్సార్ పొలంబడి

కొత్తూరు, జనవరి 30 ప్రభాతవార్త



కొత్తూరు మండలంలోని గిరిజన గ్రామమైన లబ్బలో మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ ఆధ్వర్యంలో సోమవారం ప్రకృతి వ్యవసాయ రైతులకు పదోవారం వైఎస్సార్ పొలంబడి నిర్వహించారు. ఈ మేరకు పొలం బడిలో ప్రధాన పంట వరినారుమడిని పరిశీలించారు. రెండు రోజుల్లో ప్రధాన పొలం దమ్ము చేసి నాట్లు వేసుకున్నట్లు రైతులు పేర్కొన్నారు. ప్రస్తుతం వరినారుమడిలో ఎటువంటి తెగుళ్ల లేవన్నారు. ఆర్‌డిఎస్‌కూడా ఆరోగ్యవంతంగా ఉందన్నారు. ప్రస్తుతం మినుము, పెసర తట్టెలు పూతదశలో ఉన్నందున దమ్ములో కలియ దున్నడానికి సరైన సమయంగా పరిగణించారు. అలాగే గట్లుపైన కూరగాయలు టమోటా, మిరప, పొడవు చిక్కుడు, కంది పంటలు బాగున్నాయని రైతులు తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌డిఎ బాబాజీ మాస్టర్, శిక్షకులు ఎస్.సూర్యనారాయణ ఇతర సిబ్బంది ప్రకృతి వ్యవసాయ రైతులు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధిపై అవగాహన సదస్సు

జలుమూరు, జనవరి 30 ప్రభాతవార్త



మండలంలోని చిన్నదూగాం గ్రామంలో కుష్టువ్యాధిపై అవగాహన సదస్సును వైద్యాధికారి తాడేల శ్రీకాంత్ నిర్వహించారు. బాక్టీరియా వలన వచ్చే అతి సామాన్యమైన వ్యాధి. వ్యాధి యొక్క లక్షణాలు కుష్టువ్యాధి మచ్చలు ఎరుపు లేదా రాగి రంగు కలిగి ఉంటాయని, మచ్చపై స్పర్శ, నొప్పి ఉండదు, ఈ వ్యాధి చర్మానికి, నరాలకు సోకుతుందని, దీనికి లింగ వివక్ష లేదని ఈ మచ్చలు వంశపారపర్యంగా రావు, ఈ వ్యాధిని బహుళ ఔషద చికిత్సతో నయం చేయవచ్చునని తెలి పారు. ముందుగా చిన్నదూగాంలో సోమవారం మెడికల్ క్యాంపు వైద్యాధికారి తాడేల శ్రీకాంత్ ఆధ్వర్యంలో జరిపారు.42 మందిని పరీక్షించారు. గ్రామం బావుల్లో క్లోరినేషన్ చేశారు. ప్రజలకు పలు సూచనలు ఇస్తూ వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్య బోధన జరిగింది. ఈకార్యక్రమంలో హెచ్ఎస్ చిన్నరాజులు, ఎఎన్ఎం గౌరి, హెల్త్ అసిస్టెంట్ చిన్నారావు, రమణ, ఎంఎల్‌హెచ్‌పి సాయి, జగదాంబ, బేబి ఆషా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మాగాంధీ వర్ధంతి

జలుమూరు, జనవరి 30 ప్రభాతవార్త



టెక్కలిపాడు ఎంపియుపి పాఠశాలలో గాంధీ విగ్రహానికి ఉపాధ్యాయులు పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఉపాధ్యాయులు కింజరాపు రామకృష్ణ మాట్లాడుతూ జాతిపిత మహాత్మాగాంధీ 75వ వర్ధంతి సందర్భంగా భారతదేశ స్వాతంత్ర్య సముపార్జనకు సత్యం, అహింసలనే ఆయుధాలుగా చేసుకుని శాంతియుత పోరాటం కొనసాగించిన మహోన్నతులు మహాత్మాగాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం దుంప లత, కె.సీతారాం, ఇప్పిలి మాధవరావు, వి.శోభన్‌బాబు, టి.శారద పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్వీట్స్ పంచిపెట్టారు.

## సాలిహుండం యాత్రకు ఏర్పాట్లు పూర్తి

గార, జనవరి 30 ప్రభాతవార్త

రేపటి నుంచి జరిగే సాలిహుండం కొండపై వెలసిన కాళీయమర్ధన వేణుగోపాలుని యాత్రకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ ధర్మకర్త సుగ్గు మధురెడ్డి తెలిపారు. మంగళవారం స్వామి వారి ఉత్సవ మూర్తులు తీరువీధిగా గ్రామాలలో దర్శనం, రాత్రి 12 గంటలకు స్వామి వారికి క్షీరాభిషేకం, బుధవారం తెల్లవారు జామున పవిత్ర వంశధార నదిలో చక్రస్నానం, ఆ తర్వాత యాత్ర ప్రారంభం. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కాకుండా త్రాగునీరు, క్యూలైన్ల ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శ్రీకాకుళం సిఐ ఆధ్వర్యంలో గార ఎస్సై మధుసూధనరావు 350 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశారు. అలాగే ట్రాఫిక్ లేకుండా భక్తులు చక్కగా దర్శనం చేసుకున్నట్లు ఏర్పాట్లు చేశామని గార ఎస్సై తెలిపారు.

## పశువుల అక్రమ రవాణా దాడులపై కేసులు నమోదు చేయాలి

కోటబొమ్మాళి, జనవరి 30 ప్రభాతవార్త



మండలంలోని నారాయణవలస సంత నుంచి పశువులు అక్రమ రవాణా నిలిపి వేయాలని, సంత నుంచి పశువులు అక్రమ రవాణా చేస్తున్న వారిపై పోలీసు కేసులు నమోదు చేయాలని ఆంధ్రప్రదేశ్ గోసంరక్షణ సమైఖ్య రాష్ట్ర అధ్యక్షుడు (జీవబందు) లోగిని రామకృష్ణ అన్నారు. సోమవారం స్థానిక ప్రాంతీయ పశువైద్య కార్యాలయంలో పశుసంవర్ధకశాఖ సహాయ సంచాలకులు డాక్టర్ మంద లోకనాథం అధ్యక్షతన జరిగిన మండల సంతల మోనటరింగ్ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ నారాయణవలస సంతలో జీఓ నెంబరు 23 హైకోర్టు ఆదేశాల మేరకు మౌళిక సదుపాయాలైన గడ్డి, దాణా, నీడనిచ్చే షెడ్లు, ర్యాంపులు, సిసి కెమెరాలు, పశువులు వచ్చి పోయే గేట్లు, ఎన్ని పశువులు వచ్చాయి, వెళ్లాయి అని రైతుల ఆధార్‌కార్డులతో సహా నమోదు చేయబడిన రిజిస్టర్ వాహనాలకు జిపిఎస్ ల్యాండ్ హద్దులు, చుట్టు ప్రహారీగోడ ఉండాలని, బోర్డులు, పశువైద్యుని షెడ్యూలు, హెచ్ సర్టిఫైట్ వంటి సదుపాయాలు కల్పించిన మీదట పాట నిర్వహించాలన్నారు. అనంతరం గోమాత చిత్రంతో కూడిన 2023 కేలండర్‌ను ఆవిష్కరించి మండలంలో 500కేలండర్లు పంపిణీ చేస్తామన్నారు. జంతు సంక్షేమ పక్షోత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో నారాయణవలస పశువైద్యులు ఎం.ప్రజ్ఞచైతన్య, గోసంరక్షణ సమాఖ్య కార్యవర్గ సభ్యులు కెబిఆర్ సత్యన్నారాయణ, డాక్టర్ కిరణ్‌కుమార్, డాక్టర్ వెంకటేష్, ఎఎంసి, రెవెన్యూ, పశువైద్య సిబ్బంది పాల్గొన్నవారిలో ఉన్నారు.

## అర్హత కలిగిన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు



కోటబొమ్మాళి, జనవరి 30 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. మండలంలోని లకందిడ్డి గ్రామంలో కొనసాగుతున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటా తిరుగుతూ సమస్యలు తెలుసుకుని తక్షణం స్పందించి సమస్యలను పరిష్కరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షుడు బాడాన మురళి, మండల ఉపాధ్యక్షులు దుక్క రోజారామకృష్ణారెడ్డి, కోఆప్షన్ సభ్యులు ఎస్.కె.రంజాన్ రాజుభాయ్, వైసిపి మండల శాఖ కన్వీనర్ నూక సత్యరాజు, జెఎస్‌సి కోఆర్డినేటర్ గడ్డవలస నాగభూషణరావు, సర్పంచ్ ప్రతినిధి బమ్మిడి గణపతిస్వామి, గుజ్జు చిరంజీవి, అక్కురాడ సురేష్, ఎస్.జనార్ధనరావు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## బలసలరేవు వంతెన నిర్మాణానికి మోక్షం

ఆమదాలవలస, జనవరి 30 ప్రభాతవార్త



ఆమదాలవలస మండలం ఇసకలపేట, సంతకవిటి మండలం వాల్తేరు గ్రామాల మధ్య నాగావళి నదీ పరివాహక ప్రాంతంలో బలసలరేవు వారధి నిర్మాణానికి అవసరమయ్యే అన్ని అనుమతులు మంజూరయ్యాయని ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. ఈ మేరకు 87 కోట్ల రూపాయల నిధులను ప్రభుత్వం అధికారికంగా మంజూరు చేసిందని ఆయన తెలిపారు. సోమవారం ప్రతిపాదిత వారధి నిర్మాణం ప్రాంతాన్ని స్పీకర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 480 మీటర్ల పొడవుతో 12.5 మీటర్ల వెడల్పుతో రూ.40.22 కోట్లు అంచనాలతో వారధి నిర్మాణం జరగనుందని అన్నారు. వాల్తేరు వద్ద 770 మీటర్లు, ఇసకలపాలెం వద్ద 920 మీటర్లు బ్రిడ్జ్‌కు అప్రోచ్‌రోడ్డు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఇందు కోసం 13.191 ఎకరాల భూసేకరణకు అవసరమన్నారు. అత్యాధునిక పరికరాలతో వారధి నిర్మాణం పూర్తి కానుందన్నారు. వారధి నిర్మాణానికి ఫిబ్రవరి నెలలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. ఆమదాలవలస నియోజకవర్గంలో విద్య, వైద్య, వ్యవసాయ రంగాల అభివృద్ధికి ఇతోధికంగా తోడ్పాటు అందిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటికే నియోజకవర్గంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు, వెటర్నరీ, పాలిటెక్నిక్ కళాశాల, వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల, హార్టికల్చర్ రీసెర్చ్ స్టేషన్, బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌తో పాటు అనేక ప్రభుత్వ సంస్థలు ఏర్పాటు జరిగాయన్నారు. వీటి శాశ్వత భవనాల నిర్మాణానికి అవసరమయ్యే నిధులను వచ్చే బడ్జెట్‌లో కేటాయింపునకు సిఎం హామీ ఇచ్చినట్లు తెలిపారు. వారధి నిర్మాణం పూర్తయితేరైతులు ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం లభిస్తుందని, భూముల ధరలకు డిమాండ్ ఏర్పడే అవకాశాలు ఉన్నాయన్నారు. రోడ్డు ప్రక్కన వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. బ్రిడ్జి నిర్మాణం వలన ఇచ్ఛాపురం నుంచి రాజాం వరకు సుమారు 80 కిలోమీటర్లు దూరం తగ్గుతుందన్నారు. ఆమదాలవలస, శ్రీకాకుళం, పొందూరు, పాలకొండ, జి.సిగడాం, సంతకవిటి మండలాల ప్రజలు దీని ద్వారా ప్రయోజనం పొందుతారన్నారు. వేలాది మంది రైతులకు లబ్ధి చేకూరుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సర్పంచ్ తమ్మినేని వాణి సీతారాం, రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవి నాగ్ మరియు నాలుగు మండలాల ఎంపీపీలు, జెడ్పీటిసిలు, మండల పార్టీ అధ్యక్షులు, ఎస్ఈఆర్ ఆర అండ్‌బి, ఆర్‌డిఓ తదితరులు పాల్గొన్నారు.

31-1Pg10:Layout 1 1/31/23 12:00 AM Page 1



# అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పిన టీమిండియా స్టార్ ఓపెనర్!




**చెన్నై, జనవరి 30:** టీమిండియా స్టార్ ఓపెనర్, తమిళనాడు క్రికెటర్ మురళి విజయ్ అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పాడు. 16 ఏళ్ల తన సుదీర్ఘ కెరీర్‌కు వీడ్కోలు పలుకుతున్నానని సోమవారం ట్వీటర్ వేదికగా వెల్లడించాడు. ఈ సందర్భంగా సుదీర్ఘ పోస్ట్‌ను షేర్ చేసిన మురళీ విజయ్ కెరీర్‌లో తనకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపాడు. 16 ఏళ్ల పాటు టీమిండియాకు ప్రాతినిథ్యం వహించే అవకాశం లభించడం గౌరవంగా భావిస్తున్నానని మురళీ విజయ్ పేర్కొన్నాడు. నాకు అవకాశాలు కల్పించిన బిసిసిఐ, తమిళనాడు క్రికెట్ అసోసియేషన్, చెన్నై సూపర్‌కింగ్స్, చెమ్‌ప్లాస్ట్ సన్మార్ ఫ్రాంచైజీ యాజమాన్యాలకు కృతజ్ఞతలు. నాతో కలిసి ఆడిన ఆటగాళ్లు, మార్గనిర్దేశకం చేసిన కోచ్‌లు, మెంటార్స్‌కు స్పెషల్ థాంక్స్. కెరీర్‌లో ఒడిదొడుకులు ఎదుర్కొన్నప్పుడు అండగా నిలిచిన అభిమానులకు జీవితాంతం రుణపడి ఉంటాను. నాపై అన్ కండిషనల్ లవ్ చూపిన నా ఫ్యామిలీ, ఫ్రెండ్స్‌కు ప్రత్యేక ధన్యవాదాలు. నా సెకండ్ ఇన్నింగ్స్‌ను క్రికెట్‌కు సంబంధించిన వ్యాపారంలో కొనసాగించాలనుకుంటున్నాను అని మురళీవిజయ్ స్పష్టం చేశాడు. ఇక 38 ఏళ్ల మురళీ విజయ్ భారత్ తరపున చివరిసారిగా 2018 డిసెంబర్‌లో ఆస్ట్రేలియా పర్యటనలో ఆడాడు. భారత్ తరపున 61 టెస్టులు, 17 వన్డేలు, 9 టీ20లు ఆడాడు. టెస్టుల్లో 12 సెంచరీలు, 15 హాఫ్ సెంచరీల సాయంతో 3982 పరుగులు చేసిన విజయ్ వన్డేల్లో ఒక హాఫ్ సెంచరీ సాయంతో 339 పరుగులు, టీ20ల్లో 169 పరుగులు చేశాడు. ఐపిఎల్‌లో 106 మ్యాచ్‌లు ఆడిన విజయ్ 2 సెంచరీలు, 13 హాఫ్ సెంచరీల సాయంతో 2619 పరుగులు చేశాడు. గౌతమ్ గంభీర్ రిటైర్మెంట్ అనంతరం టెస్టుల్లో ప్రధాన ఓపెనర్‌గా కొనసాగిన మురళీ విజయ్ తర్వాత పేలవ ఫామ్‌తో జట్టులో చోటు కోల్పోయాడు. రోహిత్ శర్మ ఓపెనర్‌గా ప్రమోషన్ అందుకున్న తర్వాత అతనికి అవకాశమే లేకుండా పోయింది. ఐపిఎల్‌లో చెన్నై సూపర్‌కింగ్స్, ఢిల్లీ డేర్‌డెవిల్స్, కింగ్స్ ఎలెవెన్ పంజాబ్ జట్లకు మురళీవిజయ్ ప్రాతినిథ్యం వహించాడు. అలాగేకౌంటీల్లో ఎసెక్స్, సోమర్‌సెట్ జట్ల తరఫున ఆడాడు. విజయ్‌కు ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌తో పాటు లిస్ట్ ఎ క్రికెట్‌లోనూ మంచి ట్రాక్ రికార్డు ఉంది. రిటైర్మెంట్ వయసుకు సంబంధించి విజయ్ ఇటీవలే కొన్ని సంచలన వ్యాఖ్యలు చేసాడు. ఇండియన్ క్రికెట్‌లో 30 ఏళ్లు దాటితే 80 ఏళ్ల వృద్ధుడిలా చూస్తారని షాకింగ్ కామెంట్స్ చేశాడు. ఈ ప్రకటన చేసిన కొద్ది రోజుల వ్యవధిలోనే విజయ్ తన రిటైర్మెంట్ నిర్ణయాన్ని ప్రకటించాడు. తన క్లోజ్ ఫ్రెండ్ అయిన దినేశ్ కార్తీక్ మొదటి భార్యను పెళ్లి చేసుకున్న మురళీ విజయ్ అభిమానుల దృష్టిలో ఓ విలన్‌లా మారిపోయాడు. దినేశ్ కార్తీక్ సక్సెస్ సాధించిన ప్రతిసారి మురళీవిజయ్‌ని అతని ఫ్యాన్స్ ట్రోల్ చేస్తూ ఉంటారు. క్లోజ్‌ఫ్రెండ్ అయిన మురళీ విజయ్, దినేశ్ కార్తీక్‌కు తెలియకుండా అతని మొదటి భార్యతో ఎఫైర్ కొనసాగించాడు. తమిళనాడుకు ఆడే సమయంలో దినేశ్ కార్తీక్‌కు మినహా జట్టులో ఉన్న వారందరికీ ఈ విషయం తెలుసు. ఈ మోసంతో కుంగిపోయిన కార్తీక్ దీపికా పల్లికల్ ప్రేమతో తేరుకున్నాడు.

# గిల్‌ను పక్కన పెట్టి పృథ్వీషాను ఆడించాలి!

### -పాక్ మాజీ క్రికెటర్ దానిష్ కనేరియా

**న్యూఢిల్లీ, జనవరి 30:** ఈ ఏడాదిలో టీమిండియా ఆడిన అన్ని టి20 మ్యాచుల్లో శుభ్ మన్ గిల్ ఓపెనర్‌గా వచ్చాడు. ఇషాన్ కిషన్, గిల్ జోడీ ఒక్క మ్యాచ్‌లో కూడా ఆకట్టుకో లేదు. ముఖ్యంగా గిల్ ఆటతీరుపై పలువురు అనుమానాలు వ్యక్తం చేశారు. గిల్ ఆట వన్డేలకు సరిగ్గా సరిపోతుందని, కానీ టి20ల్లో అతను రాణించడం కష్టమని అంతకుముందు నుంచే కొందరు అంటున్నారు. కానీ వన్డేల్లో అదరగొడుతున్న అతనిపై టీం మేనేజ్‌మెంట్ నమ్మకం ఉంచింది. ముఖ్యంగా కివీస్‌తో సిరీస్‌లో పృథ్వీ షా వంటి విధ్వంసకర బ్యాటర్‌ను ఎంపిక చేసినా కూడా మేనేజ్‌మెంట్ మాత్రం గిల్‌కే అవకాశం ఇచ్చింది. అతనే తమ తొలి ఎంపిక అని హార్దిక్ పాండ్యా కూడా చాలా స్పష్టంగా చెప్పేశాడు. అయితే తనకు వచ్చిన అవకాశాలను గిల్ ఏ మాత్రం ఉపయోగించుకోవడం లేదు. శ్రీలంకతో జరిగిన మూడో టి20లో 46 పరుగులు చేసిన అతను ఆ తర్వాత ఒక్కసారి కూడా 15 పరుగులు కూడా చేయలేదు. కివీస్‌తో జరుగుతున్న టీ20ల్లో కూడా రాణించడం లేదు. ఈ క్రమంలో అతన్ని పక్కన పెట్టి పృథ్వీషాకు అవకాశం ఇవ్వాలని పాక్ మాజీ క్రికెటర్ దానిష్ కనేరియా అంటున్నాడు. పృథ్వీషా ఎగ్జయిటింగ్ బ్యాటర్ అని కనేరియా అభిప్రాయపడ్డాడు.

# ప్రపంచకప్ విజయం వెనుక తండ్రి త్యాగం!



**హైదరాబాద్, జనవరి 30:** గొంగడి త్రిష ప్రస్తుత భారత క్రికెట్‌లో మారుమోగుతున్న పేరు. సౌతాఫ్రికా వేదికగా జరిగిన అండర్ 19 ప్రపంచకప్ ఫైనల్లో టాప్ స్కోరర్‌గా నిలిచిన ఈ తెలంగాణ తేజం, భద్రాచలం ముద్దు బిడ్డ. భారత్ విశ్వవిజేతగా నిలవడంలో కీలక పాత్ర పోషించింది. తొలి అండర్ 19 టీ20 ప్రపంచకప్‌లో 17 ఏళ్ల త్రిష తన ప్రదర్శనతో మెప్పించింది. 7 మ్యాచ్‌ల్లో 116 పరుగులు చేసింది. అందులో స్కాట్లాండ్‌పై ఓ అర్ధశతకమూ చేసింది. అవకాశం వచ్చిన ప్రతిసారి సత్తా చాటింది. కీలకమైన ఫైనల్లో తీవ్ర ఒత్తిడిలోనూ గొప్పగా ఆడింది. పిచ్‌ను అర్థం చేసుకుని, పరిస్థితులకు తగినట్లుగా ఆడి జట్టును విజయం వైపు నడిపించింది. సౌమ్య తివారితో కీలక భాగస్వామ్యాన్ని నమోదు చేసి అండర్ 19 వరల్డ్‌కప్‌ను దేశానికి అందిం చింది. ఉమెన్ ఆఫ్ ద సిరీస్‌గా నిలిచిన ఇంగ్లండ్ కెప్టెన్‌ను స్టన్నింగ్ క్యాచ్ ద్వారా ఔట్ చేసి మ్యాచ్‌ను మలుపుతిప్పింది. త్రిష పట్టిన క్యాచ్ ఈ టోర్నీకే హైలెట్‌గా నిలిచింది. దాంతో త్రిష సొంతూరైన భద్రాచలంలో క్రీడాభిమానుల ఆనందానికి హద్దే లేకుండా పోయింది. మ్యాచ్ ఆద్యంతం టీవిల్లో వీక్షించిన అభిమానులు గెలిచిన అనంతరం రోడ్లపైకి వచ్చి సంబరాలు జరిపారు. బాణాసంచా కాల్చుతూ జయహో భారత్ అంటూ నినాదాలు చేశారు. భద్రాచలంలో జిమ్ నిర్వహించే గొంగడి రామిరెడ్డి కుమార్తె అయిన త్రిషను చిన్నతనం నుంచే క్రికెట్‌లో తీర్చిదిద్దారు. ఎనిమిదేళ్ల వయసులోనే జిల్లాస్థాయి క్రికెట్ పోటీ ల్లో రాణించి ఉమెన్ ఆఫ్ ద సిరీస్‌గా నిలిచింది. స్థానిక కళా శాల క్రీడా మైదానంలో త్రిషకు ఓనమాలు నేర్పిన రామిరెడ్డి, తన కూతురును అంతర్జాతీయ క్రీడాకారిణిగా తీర్చిదిద్దేందుకు హైదరాబాద్‌కు కుటుంబాన్ని తరలించి, త్రిషను ఆల్‌రౌండర్‌గా తీర్చిదిద్దారు. కూతురుకు మెరుగైన శిక్షణ ఇప్పించేందుకు ఉద్యోగం కూడా మానేసి ఆమె సక్సెస్ కోసం పరితపించాడు. చివరకు తాను అనుకున్న విధంగా త్రిష అంతర్జాతీయ స్థాయిలో అదరగొట్టడం, మహిళల క్రికెట్‌కు తొలి ఐసిసి టైటిల్ అందించడంతో అతని ఆనందానికి హద్దేలేకుండా పోయింది. మ్యాచ్ అనంతరం అధికారిక బ్రాడ్‌కాస్టర్ యాంకర్‌తో మాట్లాడుతూ భావోద్వేగానికి గురైంది. ప్రపంచకప్ గెలిచిన ఆనందాన్ని మాటల్లో చెప్పలేను. గాల్లో తేలిపోతున్నట్లు ఉంది. టోర్నీలో నాకు వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవడానికి ప్రయత్నించా. స్కాట్లాండ్‌తో మ్యాచ్‌లో ఓపెనర్‌గా పంపించారు. ఆ పిచ్ కాస్త భిన్నంగా స్పందించింది. స్పిన్నర్స్‌కు అనుకూలించింది. అందుకే జాగ్రత్తగా ఆడా. ఈ కప్పు గెలవడమే ఇప్పటి వరకు నా జీవితంలో అత్యుత్తమ క్షణం అని త్రిష చెప్పుకొచ్చింది. తమ విజయానికి కృషి చేసిన కోచ్‌లకు కృతజ్ఞతలు తెలిపింది.



# ఈయన నా కోచ్.. చాహల్‌పై జోకులు పేల్చిన సూర్యకుమార్!

**లక్నో, జనవరి30:** కివీస్‌తో జరిగిన లో స్కోరింగ్ థ్రిల్లర్ మ్యాచ్‌లో భారత జట్టు విజయం సాధించింది. ఈ విజయంలో స్టార్ బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్ పాత్ర చాలా కీలకం. అప్పటికే నాలుగు కీలక వికెట్లు కోల్పోయిన స్థితిలో క్రీజులోకి వచ్చిన అతను తన అలవాటుకు భిన్నంగా చాలా నెమ్మదైన ఇన్నింగ్స్ ఆడాడు. మ్యాచ్ చివర్లో మాత్రమే ఒక్క ఫోర్ కొట్టాడు. అతని ఇన్నింగ్స్‌లో అదే ఒక బౌండరీ. అసలు ఈ మ్యాచ్‌లో ఒక్కటంటే ఒక్క సిక్సర్ కూడా లేదంటే పిచ్ ఎంత కష్టంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ క్రమంలోనే మ్యాచ్‌లో పరిస్థితిపై సూర్యకుమార్ యాదవ్‌ను యుజ్వేంద్ర చాహల్ ఇంటర్వ్యూ చేశాడు. బిసిసిఐ తన సోషల్ మీడియాలో ఈ వీడియోను పంచుకుంది. రెండో టీ20లో మరో వికెట్ పడి ఉంటే టీమిండియా గెలవడం చాలా కష్టమయ్యేది. అలాంటి సమయంలో తన స్వభావానికి భిన్నంగా ఆడి జట్టును గెలిపించిన సూర్యకే ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. దీనిపై మాట్లాడిన చాహల్ నా బ్యాటింగ్ చూసి ఏమైనా నేర్చుకున్నావా? అని సూర్యను సరదాగా అడిగాడు. దీనికి సూర్య ఇచ్చిన సమాధానం ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. దీనికి చాలా సీరియస్‌గా బదులిచ్చిన సూర్య జోకులు పేల్చాడు. లాస్ట్ సిరీస్‌లో నువ్వు ఇచ్చిన సలహా మేరకు చాలా కష్టపడి నా ఆటతీరు మార్చుకున్నా. భవిష్యత్తులో కూడా ఇలాగే మంచి సలహాలు ఇస్తావని ఆశిస్తున్నా. వ్యూయర్స్ దీన్ని సరదాగా తీసుకోవద్దు. ఈయన నా బ్యాటింగ్ కోచ్ అని చెప్పాడు. ఆ తర్వాత మ్యాచ్ గురించి మాట్లాడుతూ క్రీజులో తను, పాండ్యా ఎప్పటికప్పుడు మాట్లాడుకుంటూనే ఉన్నామన్నాడు. ఏదైనా షాట్ కొట్టబోయి ఎవరు మిస్ అయినా విజయానికి ఒక్క బౌండరీ దూరంలోనే ఉన్నామని చెప్పుకుంటూ వచ్చాం. దాంతో అంత ఒత్తిడి లేదు అని చెప్పాడు.

# వాషింగ్టన్ సుందర్ విషయంలో నాదే తప్పు

### వైరల్‌గా మారిన సూర్య వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, జనవరి 30:** ఉత్కంఠభరితంగా సాగిన రెండో టీ20 మ్యాచ్‌లో న్యూజిలాండ్‌పై భారత్ విజయం సాధించింది. దీంతో మూడు టీ20ల సిరీస్‌లో టీమిండియా 1,1తో సమంగా నిలిచింది. ఈ క్రమంలో జట్టును గెలిపించిన సూర్యకుమార్ యాదవ్ చేసిన కీలక వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. పది ఓవర్లు, స్కోరు బోర్డుపై 49 పరుగులు, ఓపెనర్లు అప్పటికే ఔట్. ఇక చివరి 10 ఓవర్లలో భారత్ లక్ష్యం 51. చేతిలో ఇంకా ఏడు వికెట్లు ఉన్నాయనే ధీమా. డ్రింక్స్ బ్రేక్ ముగిసిన తర్వాతి ఓవర్‌లోనే కుదురుగా ఆడుతున్న రాహుల్ త్రిపాఠి పెవిలియన్‌కు చేరాడు. ఆ ఓవర్‌లో రెండే పరుగులు వచ్చాయి. దీంతో విజయసమీకరణం 9 ఓవర్లలో 49 పరుగులకు చేరింది. ఇలాంటి సమయంలో సూర్యకుమార్‌తో కలిసి వాషింగ్టన్ సుందర్ ఇన్నింగ్స్‌ను నిలబెట్టేందుకు ప్రయత్నించాడు. అయితే 36 బంతుల్లో 30 పరుగులుగా భారత విజయ సమీకరణం మారింది. కానీ గ్లెన్ ఫిలిప్స్ బౌలింగ్‌లో



సూర్యకుమార్ చేసిన తప్పిదంతో వాషింగ్టన్ సుందర్ తన వికెట్‌ను త్యాగం చేయాల్సి వచ్చింది. 15వ ఓవర్ మూడో బంతిని ఆడిన సూర్యకుమార్ బాల్ పక్కనే పెట్టుకుని మరీ పరుగు కోసం ముందుకొచ్చేశాడు. అప్పటికీ వాషింగ్టన్ సుందర్ వద్దని చెబుతున్నా సరే ఆగకుండా నాన్‌స్ట్రైకింగ్ వైపు దూసుకొచ్చాడు. దీంతో సూర్యకుమార్ వికెట్ విలువను గుర్తెరిగిన సుందర్ అడుగులు ముందుకేసి రనౌట్ రూపంలో తీవ్ర అసంతృప్తితో డగౌట్‌కు వెళ్లిపోయాడు. ఈ క్రమంలో చివరి వరకూ క్రీజ్‌లో ఉండి భారత్‌ను విజయతీరాలకు చేర్చిన సూర్య కుమార్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకొన్నాడు. ఈ సందర్భంగా వాషింగ్టన్ సుందర్ రనౌట్ విషయంలో తనదే తప్పు అని అంగీకరించాడు. మ్యాచ్ అనంతరం సూర్యకుమార్ మాట్లాడుతూ రనౌట్ విషయంలో పూర్తిగా నాదే తప్పు. బంతి ఎక్కడికి వెళ్లిందనేది నేను గమనించలేదు. అక్కడయితే ఖచ్చితంగా పరుగు రాదు అని వెల్లడించాడు. కఠినమైన పిచ్ మీద ప్రతి పరుగూ రాబట్టడం కష్టంగా మారింది. అయితే చివరి వరకు బ్యాటింగ్ చేసి జట్టును గెలిపించడం ఆనందంగా ఉందని పేర్కొన్నాడు. సుందర్‌ను రనౌట్ చేయడంపై సూర్య చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. నిజాయితీగా అంగీకరించిన సూర్యను అభిమానులు, నెటిజన్లు ప్రశంసించారు. అలాగే టీమిండియాను గెలిపించినందుకు అభినందనలు తెలిపారు.

# 6వేల మందికి ఫిలిప్స్ ఉద్వాసన!

**న్యూఢిల్లీ, జనవరి 30:** ప్రముఖ అంతర్జాతీయ సంస్థ ఫిలిప్స్ మరోసారి కోతలను ప్రకటించింది. ప్రపంచవ్యాప్తంగా తమ కంపెనీలో పనిచేస్తున్న ఉద్యోగుల్లో మరో 6వేల మందిని తొలగిస్తున్నట్లు ప్రకటించింది. కంపెనీ ఉత్పత్తుల్లో ఒకటైన స్లీప్ రెస్పిరేటర్స్‌లో లోపాల కారణంగా భారీ నష్టాలు తలెత్తడంతో ఈ నిర్ణయం తీసుకుంది. కాగా కంపెనీ నుంచి వేల సంఖ్యలో ఉద్యోగుల కోతల ప్రకటన వెలువడడం మూడు నెలల్లో ఇది రెండోసారి. తాజా కోతల గురించి కంపెనీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ రాయ్ జాకోబ్స్ ప్రకటన చేశారు. కఠినమైన నిర్ణయమే అయినప్పటికీ ఉద్యోగుల సంఖ్యను మరింత తగ్గించుకోక తప్పని పరిస్థితి నెలకొందని వెల్లడించారు. మా పనితీరును మెరుగుపర్చుకోవడం, ఉత్పాదకతను పెంచుకోవడానికి మా పని విధానాన్ని సులభతరం చేసుకోవడం ఇప్పుడు అత్యవసరం. అందుకే కష్టమైనా సరే, 2025 నాటికి దాదాపు 6వేలమంది ఉద్యోగులను తొలగించక తప్పట్లేదు అని జాకోబ్స్ ప్రకటించారు. తాజా లేఆఫ్‌ల్లో భాగంగా 2023లోనే దాదాపు 3వేల మందిని విధుల నుంచి తప్పించనున్నట్లు తెలుస్తోంది. కాగా గతేడాది అక్టోబరులో కంపెనీ 4వేల మంది ఉద్యోగులను తొలగిస్తున్నట్లు ప్రకటించిన విషయం విదితమే. సెప్టెంబరుతో ముగిసిన త్రైమాసిక ఫలితాలను ప్రకటిస్తూ సిఇఒ జాకోబ్స్ ఆ నిర్ణయాన్ని ప్రకటించారు. అంటే రానున్న రెండేళ్లలో కంపెనీ మొత్తంగా 10వేల మంది ఉద్యోగులను తొలగించనుంది.





# అదానీకి హిండెన్‌బర్గ్ స్ట్రాంగ్ వార్నింగ్ !

**వాషింగ్టన్, జనవరి 30:** భారత వ్యాపార వేత్త అదానీని హిండెన్‌బర్గ్ ఇటీవల విడుదల చేసిన సంచలన రిపోర్టు కలలను చిదిమేసింది. దీనిపై ఆయన స్పందిస్తూ భారత్‌పై హిండెన్‌బర్గ్ క్యాలిక్యులేటెడ్ దాడి అని అదానీ అన్నారు. వేగవంతమైన భారత వృద్ధిని అడ్డుకునేందుకు చేసిన కుట్రపూరిత చర్య అని అదానీ అభివర్ణించారు. తన రిపోర్టును విడుదల చేసి గంటలు గడచిన తర్వాత కూడా హిండెన్ బర్గ్ అదానీ విషయంలో వెల్ల డించిన రిపోర్టుకు కట్టుబడి ఉన్నట్లు వెల్లడించింది. దాదాపుగా 413 పేజీల రిపోర్టులో అనేక ప్రశ్నలు లేవనెత్తింది. సోమవారం మరోసారి స్పందించిన హిండెన్ బర్గ్ రీసెర్చ్ జాతీయవాదంతో మోసాన్ని కప్పిపుచ్చలేరని ఘాటు వ్యాఖ్యలు చేసింది. అదానీ గ్రూప్ తన సమాధానంలో వాస్తవ సమస్యల నుంచి దృష్టి మరల్చడానికి ప్రయత్నించిందని ఆరోపించింది. ఆరోపణలకు సమాధానం చెప్పకుండా అదానీ గ్రూప్ జాతీయవాదాన్ని ఆశ్రయిస్తోందని హిండెన్‌బర్గ్ మరోసారి వ్యాఖ్యానించింది. అమెరికా సంస్థ రీసెర్చ్ రిపోర్ట్ విడుదలతో అదానీకి కంటి మీద కునుకు లేకుండా పోయింది. దీంతో నష్టనివారణ చర్యలు ప్రారంభించిన అదానీ గ్రూప్ జాతీయ వార్తా పత్రికలను ఆశ్రయించింది. వాటిలోని మొదటి పేజీల్లో పెద్దపెద్ద యాడ్స్‌తో ఇన్వెస్టర్లు, ప్రజల్లో ధైర్యం నింపే ప్రయత్నం చేసింది. అదానీ గ్రూప్ హైడ్రోజన్, విమానాశ్రయాలు, రోడ్లు డేటా సెంటర్లు, డిజిటల్‌పై దృష్టిసారించిన వ్యూహాత్మక వ్యాపార పెట్టుబడులను కలిగి ఉందంటూ ప్రకటనలో పేర్కొంది. రీసెర్చ్ రిపోర్ట్ కారణంగా పతనం కొనసాగడంతో గందరగోళంలో ఉన్న ఇన్వెస్టర్లు అదానీ ఎఫ్‌పిఓకు కొంతదూరం పాటించారు. అయితే సోమవారం అదానీ ఎంటర్‌ప్రైజెస్ స్టాక్ పుంజుకోవడంతో రిటైల్ ఇన్వెస్టర్లు భారీగా కొనుగోళ్లకు మొగ్గుచూపారు.



# కోలుకున్న సెన్సెక్స్, నిఫ్టీ




**ముంబై, జనవరి 30:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిసాయి. గత వారం రెండు సెషన్లలో ఏకంగా రూ.10 లక్షల కోట్లు నష్టపోయిన ఇన్వెస్టర్లకు సోమవారం ట్రేడింగ్ కొంత ఊరటనిచ్చింది. సోమవారం ట్రేడింగ్‌లో మధ్యాహ్నం వరకు కొంత నష్టాల్లో ఉన్నా, ఆ తర్వాత మెల్లగా లాభాల బాటపట్టాయి. అదానీ గ్రూప్‌లోని పలు కంపెనీలు షేర్లు కోల్పోయాయి. చివరికిసెన్సెక్స్ 169 పాయింట్లు పుంజుకొని 59,500 వద్ద, నిఫ్టీ కూడా 44 పాయింట్లు క్షీణించి 17,648 పాయింట్ల వద్ద నిలిచింది. ఒక దశలో అత్యధికంగా సెన్సెక్స్ 550 పాయింట్లు కోల్పోయింది. మళ్లీ చివరికి కోలుకుంది. రిలయన్స్ 1.2శాతం, టెక్ మహీంద్రా 0.8శాతం, హెచ్‌సిఎల్ టెక్ 2శాతం చొప్పున లాభపడ్డాయి. వొడాఫోన్ ఐడియా 6శాతం పెరిగింది. అదానీ ఎనర్జీ, అదానీ టోటల్ గ్యాస్ 20శాతం విలువ కోల్పోయాయి. ఇక అదానీ ట్రాన్స్‌మెషీన్స్ 15శాతం నష్టపోయింది. అదానీ విల్మర్, అదానీ పవర్ షేర్ల విలువ కూడా 5శాతం మేర క్షీణించాయి.

# భారత్ ఎలక్ట్రానిక్స్ తయారీ రూ.1.28 లక్షల కోట్లు!

**న్యూఢిల్లీ, జనవరి 30:** రాబోయే ఆర్థిక సంవత్సరంలో భారత ఎలక్ట్రానిక్స్ తయారీ రూ.1.28 లక్షల కోట్లను దాటుతుందని అంచనా వేస్తున్నట్లు ఎలక్ట్రానిక్స్, ఐటి శాఖ సహాయ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ అన్నారు. ప్రభుత్వం ఎలక్ట్రానిక్స్ రంగాన్ని విస్తరించే చర్యలు తీసుకుంటోందని, ఐటి హార్డ్‌వేర్, కాంపొనెంట్ తయారీదారులకోసం ఉత్పత్తి అనుసంధాన ప్రోత్సాహక (పిఎల్ఐ) పథకాన్ని అమలు చేయనుందని ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. దానివల్ల ఎలక్ట్రానిక్స్ తయారీ వచ్చే యేడాది ప్రారంభానికి రూ.1.28 లక్షల కోట్లకు చేరుకోగలదని అన్నారు. ఇదివరకే మొబైల్‌ఫోన్‌ల ఉత్పత్తి కూడా రూ.లక్ష కోట్లకు అందుకోగలదని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా ఎలక్ట్రానిక్స్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ఈ విభాగం గణనీయంగా వృద్ధి సాధించగలదని తెలిపారు. తయారీకి విలువను జోడించేందుకు ఉత్పత్తిని పెంచాల్సి ఉంటుందని, దీనికోసం తాము కాంపొనెంట్స్, వేరబుల్, ఐటి సర్వర్‌లకు పిఎల్ఐ పథకాన్ని అందించడం లక్ష్యంగా ఉన్నట్లు మంత్రి పేర్కొన్నారు. కాగా ఇప్పటికే ఎలక్ట్రానిక్స్ విడిభాగాల తయారీ సంఘం ఇఎల్‌సిఐఎన్ఎ సెమీకండక్టర్లు కాకుండా ఇతర ఎలక్ట్రానిక్స్ భాగాలు, కీలక మాడ్యూళ్ల తయారీని పెంచేందుకు ఎనిమిదేళ్ల పాటు 80 వేల కోట్ల రూపాయలు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరింది. రాబోయే బడ్జెట్‌లో ఎలక్ట్రానిక్స్ కాంపొనెంట్స్, సెమీ కండక్టర్ తయారీని ప్రోత్సహించే పథకాన్ని మరో నాలుగేళ్ల పాటు పొడిగించాలని అభ్యర్థించింది.




# చిప్‌ల కొరతతో ఉత్పత్తిపై ప్రభావం: మారుతి

**న్యూఢిల్లీ, జనవరి 30:** సెమీకండక్టర్ల కొరత ఇంకా కొనసాగుతూనే ఉందని, చిప్‌ల సరఫరాపైనా అనిశ్చితి నెలకొనే ఉందని ఆటోమొబైల్ దిగ్గజం మారుతీ సుజుకీ ఇండియా సిఎఫ్ఒ అజయ్ సేఠ్ తెలిపారు. ఫలితంగా కార్ల ఉత్పత్తిపై ప్రభావం పడుతోందని ఆయన చెప్పారు. ఈ నేపథ్యంలో అందుబాటులో ఉన్న ఎలక్ట్రానిక్ విడిభాగాలతోనే గరిష్ట స్థాయిలో ఉత్పత్తిని పెంచుకునేందుకు కంపెనీ ప్రయత్నాలు చేస్తోందని అజయ్ వివరించారు. ఈ ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంతో పోలిస్తే మూడో త్రైమాసకంలో సరఫరా కొంత మెరుగుపడినప్పటికీ, ఇంకా పరిస్థితి పూర్తిగా చక్కబడకపోవడంతో డిసెంబర్ త్రైమాసికంలో మారుతి 46వేల పైచిలుకు వాహనాలను ఉత్పత్తి చేయలేకపోయింది. మూడో త్రైమాసికం చివరి నాటికి మారుతి వద్ద 3.63 లక్షల వాహనాలకు ఆర్డర్లు పెండింగ్‌లో ఉన్నాయి. ప్రస్తుతం కంపెనీకి ఉన్న రెండు యూనిట్లకు మొత్తం 15 లక్షల యూనిట్ల ఉత్పత్తి సామర్థ్యం ఉంది. మరోవైపు కొత్తగా ప్రవేశపెడుతున్న జిమ్నీ, ఫ్రాంక్స్ వాహనాల ద్వారా స్పోర్ట్స్ యుటిలిటీ వాహనాల విభాగంలో లీడర్‌గా ఎదగాలని భావిస్తున్నట్లు అజయ్ చెప్పారు. అటు అమ్మకాలపరంగా చూస్తే పరిశ్రమను మించే స్థాయిలోనే తమ సంస్థ విక్రయాల వృద్ధి ఉండగలదని భావిస్తున్నట్లు కంపెనీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రాహుల్ భారతీ తెలిపారు. మూడో త్రైమాసికంలో మారుతీ సుజుకీ ఇండియా మొత్తం 4,65,911 వాహనాలను విక్రయించింది.




# వాణిజ్యం

## అదానీ గ్రూప్‌ను ప్రశ్నించే హక్కు మాకుంది: ఎల్ఐసి

**న్యూఢిల్లీ, జనవరి 30:** హిండెన్ బర్గ్ రీసెర్చ్ దెబ్బకు అదానీ సామ్రాజ్యం షేక్ అవుతోంది. స్టాక్ మార్కెట్లో ఈ కంపెనీ షేర్ల విలువ భారీగా పడిపోతోంది. లక్షల కోట్లు ఆవిరి అయిపోతున్నాయి. అదానీకి సంబంధించిన కంపెనీల్లో లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్‌ఆఫ్‌ఇండియా (ఎల్ఐసి), ఎస్‌బిఐ వంటి ప్రభుత్వ రంగ సంస్థలు కూడా పెట్టుబడులు పెట్టాయి. ఈ నేపథ్యంలో అదానీ గ్రూప్ యాజమాన్యంతో మాట్లాడుతామని ఎల్ఐసి తాజాగా ప్రకటించింది. తాము అదానీ సంస్థల్లో భారీగా పెట్టుబడులు పెట్టామని, అవసరమైన మేరకు ప్రశ్నించే హక్కు తమకు ఉందని వ్యాఖ్యానించింది. ఎల్ఐసి మేనేజింగ్ డైరెక్టర్ రాజ్ కుమార్ సోమవారం మాట్లాడుతూ 'వాస్తవ స్థితి ఏమిటో మాకు తెలియదు, మేం అదానీ గ్రూప్‌లో పెద్ద పెట్టుబడిదారులం. కాబట్టి అవసరమైన ప్రశ్నలు అడిగే హక్కు మాకు ఉంది. మేం కచ్చితంగా వారితో సంప్రదింపులు జరుపుతాం' అని వెల్లడించారు. మరో వైపు తమ కంపెనీపై హిండెన్‌బర్గ్ రీసెర్చ్ సంస్థ చేసిన ఆరోపణలన్నీ అబద్ధాలని అదానీ గ్రూప్ చెప్పింది. తమ గ్రూప్ వ్యాపారాల్లో ఎలాంటి అవకతవకలు కనుగొనలేకపోయిందని అదానీ గ్రూప్ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ జుగేష్ ఇందర్ సింగ్ చెప్పారు. ఈ ఆరోపణలను తమ కంపెనీపై చేసిన దాడిగా మాత్రమే చూడకూడదని, దేశీయ సంస్థల స్వాతంత్ర్యం, సమగ్రత, విశ్వసనీయత, దేశ అభివృద్ధిపై దురుద్దేశపూర్వక దాడిగా చూడాలని కోరారు.

## పతంజలి ఫుడ్స్ నికరలాభం రూ.269 కోట్లు

**న్యూఢిల్లీ, జనవరి 30:** ప్రైవేట్ రంగ సంస్థ పతంజలి ఫుడ్స్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో పటిష్ట ఫలితాలు సాధించింది. అక్టోబర్–డిసెంబర్‌లో నికర లాభం 15శాతం వృద్ధితో 269 కోట్ల రూపాయలకు చేరింది. గతేడాది ఇదే కాలంలో 234 కోట్ల రూపాయలు సాధించింది. మొత్తం ఆదాయం మరింత అధికంగా 26శాతం పెరిగి 7,964 కోట్ల రూపాయలకు చేరింది. గతంలో రుచీ సోయా ఇండస్ట్రీస్‌గా కార్యకలాపాలు సాగించిన కంపెనీ గత మూడవ త్రైమాసికంలో 6,301 కోట్ల రూపాయల టర్నోవర్ సాధించింది. కాగా ఈ యేడాది తొలి 9 నెలల్లో నికర లాభం రూ.572 కోట్ల నుంచి రూ.623 కోట్లకు బలపడింది. మొత్తం ఆదాయం రూ.17,608 కోట్ల నుంచి రూ.23,858 కోట్లకు పెరిగింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.